సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 | వెల: ₹ 6.50

సంపుటి: 18 | సంచిక: 302

శుక్రవారం | 23-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఆధిపత్యం కోసం...

మరో విజయంపై భారత్ గురి.. నేడు న్యూజిలాండ్‌తో రెండో టి20 - 12లో

తగ్గిన ట్రంప్.. మార్కెట్ జంప్

మూడు రోజుల తర్వాత లాభాలు అరశాతం పెరిగిన స్టాక్ సూచీలు -12లో

జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

జార్ఖండ్‌లోని చైబాస అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు.

వివరాలు 16లో ▸



ఛత్తీస్‌లోని స్టీల్ ప్లాంట్‌లో పేలుడు

ఛత్తీస్‌గఢ్‌లోని ఓ ఉక్కు కర్మాగారంలో పేలుడు సంభవించి ఆరుగురు కార్మికులు మృతి చెందగా ఐదుగురు గాయపడ్డారు.

వివరాలు 6లో ▸

కొలువైన ట్రంప్ 'శాంతి మండలి'

దావోస్ నగరంలో 19 దేశాల అగ్రనేతల సమక్షంలో బోర్డ్ ఆఫ్ పీస్(శాంతి మండలి)ని ట్రంప్ అధికారికంగా ప్రకటించారు.

వివరాలు 6లో ▸

ECINET

కొత్త యాప్ ప్రారంభం

ఓటర్లు, రాజకీయ పార్టీలకు సరైన సమాచారమివ్వడానికి ఎన్నికల సంఘం 'ఈసీఐనెట్' యాప్‌ను ప్రారంభించింది.

వివరాలు 6లో ▸

• సమగ్ర భూ రీ సర్వే మహా యజ్ఞం

నాడు దుష్ప్రచారం.. నేడు క్రెడిట్ చోరీ

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

ఏనాడైనా భూ రీసర్వే గురించి ఆలోచించావా?

మేం చేసిన మహా యజ్ఞం క్రెడిట్‌ను నిస్సిగ్గుగా కొట్టేస్తావా?

ఊసరవెల్లి కూడా సిగ్గుపడేలా చంద్రబాబు మాటలు

భూ మండలంపై ఇంతటి క్రెడిట్ చోరుడు ఇంకొకరు ఉండరు

రీసర్వే కోసం మేం చేసిన ప్రతీ ప్రయత్నం ఓ రికార్డు

సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం..

40 వేల మంది సిబ్బందికి 70 సార్లు శిక్షణ

శాశ్వత పరిష్కారానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

- రెండు విమానాలు, నాలుగు హెలికాప్టర్‌లు, 200కు పైగా హైఎండ్ డ్రోన్స్
- అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ ఫీచర్స్, క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాస్ పుస్తకాలు
- అందుబాటులోకి 1,358 మంది మండల మొబైల్ మెజిస్ట్రేట్‌లు
- ఆటోమేటిక్ సబ్ డివిజన్, ప్రొటోకాల్ మ్యుటేషన్ జరిగేలా చర్యలు
- కొన్ని కోట్ల సర్వే రాళ్లను గ్రామాలకు తరలించాం
- సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం.. ఎన్నికల నాటికే 17,461 రెవెన్యూ గ్రామాలకు గాను 6,800 గ్రామాల్లో సర్వే పూర్తి
- కేంద్రం, నీతి ఆయోగ్, ఇతర రాష్ట్ర ప్రభుత్వాల ప్రశంసలు..
- ఇలాంటి రీసర్వేపై భూములు, ఆస్తులు కబ్జా చేస్తున్నారని చంద్రబాబు, ఎల్లో గ్యాంగ్ నాడు దుష్ప్రచారం
- కేంద్రం రూ.400 కోట్లు ప్రకటించగానే క్రెడిట్ కొట్టేయడానికి నానా పాట్లు
- మేమిచ్చిన పాస్‌బుక్‌లు వెనక్కి తీసుకొని.. రంగు మార్చి ఇవ్వడం దారుణం

2 లో

"సీఎం స్థానంలో ఉన్న మనిషి అబద్ధాలు ఆడుతున్నారు. ఆయన మా నాన్నతో సమకాలికుడు. ఆయన కుమారుడి వయసులో ఉన్న నాతో పోటీ పడలేకపోతున్నారు. నేను చేసిన దానిపై క్రెడిట్ కొట్టేయాలని చూస్తు న్నారు. ప్రజలను నమ్మించేందుకు ఒక అబద్ధాన్ని ఈ స్థాయిలో గోబెల్స్ ప్రచారం చేయడం ధర్మమేనా? ప్రజల జీవితాలతో చెలగాటమాడటం న్యాయమేనా? చంద్రబాబు ఒకసారి తన గుండెలపై చేయి వేసుకొని ఆలోచించాలని కోరుతున్నా.

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

సాల్మన్ హత్య కేసులో చంద్రబాబే దోషి!

మాజీ సీఎం వైఎస్ జగన్ నిప్పులు

- అన్నీ చెడ్డ అలవాట్లున్న తప్పుడు మనిషి చంద్రబాబు.. మీరు నాటిన విషపు గింజలు విష వృక్షాలవుతాయి
- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం ఏ స్థాయికి వెళ్లిందో ఇదో ఉదాహరణ
- మా కార్యకర్తలపై దాడులపై ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు చేస్తాం
- మళ్లీ మంచి రోజులు వస్తాయి.. గ్రామంలోకి పునఃప్రవేశం జరుగుతుంది

3 లో

జూదం చట్టబద్ధమా?

- చంద్రబాబు సర్కారుపై వైఎస్ జగన్ మండిపాటు
- సంక్రాంతి రోజు టీడీపీ కూటమి ఎమ్మెల్యేలు దగ్గరుండి నడిపించారు
- జూదాల్లో రూ.2 వేల కోట్లు చేతులు మారాయి
- బాబు, ఎమ్మెల్యేలు, పోలీసులు వాటాలు పంచుకున్నారు
- ఇది ప్రజలను తప్పుడు మార్గంలో దోచుకోవడం కాదా? అవినీతి కాదా?

3 లో

కాలిపోయిన ట్రావెల్స్ బస్సు

నంద్యాల జిల్లాలో ఇద్దరి సజీవ దహనం

15లో

నేటి గ్రుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర లైవ్ బర్డ్	157 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	267 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	184 కిలో	స్కిన్ లెస్	304 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ప్రజల గొంతుక వినిపించండి

పార్లమెంటరీ పార్టీ భేటీలో ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం

రాష్ట్ర ప్రజల సమస్యలను పార్లమెంట్ ఉభయ సభలలో బలంగా ప్రస్తావించాలి

16 లో

- హక్కుల అణచివేతపై ఎలుగెత్తాలి.. భయంకరమైన రుణభారంలో ఏపీ.. యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన
- అత్యంత ఆందోళనకరంగా శాంతి భద్రతలు
- రెడ్ బుక్ పాలనతో రాజకీయ కక్ష సాధింపులు
- చంద్రబాబు సర్కారు అన్యాయాలను ఎండగట్టాలి

జమ్మూలో ఘోరం

లోయలోకి పల్టీకొట్టిన ఆర్మీ వాహనం

10 మంది సైనికుల దుర్మరణం

11 మందికి గాయాలు

6లో

అడ్డగోలు విద్యుత్ చార్జీలపై జనాగ్రహం

- ఎవరో వాడితే ఇంకెవరిపైనో భారం వేయడం సరికాదు
- మిగులు విద్యుత్ ఉండగా బయట నుంచి కొనడమెందుకు?
- 2026–27 టారిఫ్‌పై 'ఏపీఈఆర్‌సీ' బహిరంగ విచారణలో ప్రజలు ధ్వజం

15లో

రైల్వేలో రోబో పోలీస్

విశాఖలో తొలి హ్యూమనాయిడ్ రోబో ఏఎస్‌సీ అర్జున్ ప్రారంభం

16లో

"రీ సర్వే ప్రక్రియ చేపట్టడానికి అత్యున్నత కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే ఆఫ్ ఇండియాతో 2020 డిసెంబర్ 9న ఒప్పందం చేసుకున్నాం. యూరప్, అమెరికాలో వాడే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం రీ సర్వేలో వినియోగించాం. రాష్ట్ర వ్యాప్తంగా 70కిపైగా సీవోఆర్ఎస్‌లు (కంటిన్యూయస్లీ ఆపరేటింగ్ రెఫరెన్స్ స్టేషన్స్) పెట్టాం. లక్ష్యాన్ని చేరుకోవడానికి 3,640 గ్లోబల్ నావిగేషన్ సిస్టమ్ రిసీవర్స్ అందుబాటులోకి తెచ్చాం. కచ్చితత్వం కోసం గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్)ను వాడిన ప్రభుత్వం మాది.

సమగ్ర రీ సర్వే కోసం రెండు విమానాలు, నాలుగు హెలికాప్టర్‌లు, 200కు పైగా హైఎండ్ డ్రోన్స్‌ను తొలిసారిగా వినియోగించాం. దీని మీద అవగాహన కోసం సచివాలయాల్లోని 40 వేల మంది సిబ్బందికి 70 సార్లు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాం. కొన్ని కోట్ల సర్వే రాళ్లను గ్రామాలకు తరలించాం. ఇదెప్పుడూ గతంలో జరగలేదు. ఇంత గొప్ప యజ్ఞం చేశాము కాబట్టే 5 సెంటీమీటర్లు కూడా తేడా లేకుండా కొలతలు వేశాం. అందుకే దీన్ని మహా యజ్ఞం అంటున్నాం.

చంద్రబాబు అనే వ్యక్తికి చిత్తశుద్ధి, బాధ్యత ఉండదు. ఎవరైనా చేస్తే ఆ క్రెడిట్ కొట్టేయడానికి మాత్రం ప్రయత్నిస్తాడు. సాధారణంగా ఆయనకు అవగాహన తక్కువ. సర్వే మీద కూడా అవగాహన తక్కువే. ఎందుకంటే ఆయన ఎప్పుడూ ఇలాంటి సర్వే చేయాలని తపన, తాపత్రయ పడలేదు. సర్వే రాళ్లు లేకుండా సర్వే ఎలా పూర్తవుతుంది? కొన్ని కోట్ల సర్వే రాళ్లను గ్రామాలకు తరలించారని బుద్ధి, అవగాహన, జ్ఞానం లేకుండా మాట్లాడారు." – వైఎస్ జగన్

• సమగ్ర భూ రీ సర్వే మహా యజ్ఞం

నాడు దుష్ప్రచారం.. నేడు క్రెడిట్ చోరీ

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

రైతు, భూ యజమానికి సరిహద్దులు తెలిసేలా రాళ్లను పాతితేనే సర్వే పూర్తయినట్లు. ఆ భూమిలో సర్వే అయినట్టు ప్రత్యేక (డిస్టింక్ట్) రాయి ఉండాలి. ఏ రాయి పడితే ఆ రాయి పెట్టి.. ఇదే సర్వే రాయి అంటే సరిహద్దులు ఎలా ఉంటాయి? అలా చేస్తే కథ మళ్లీ మొదటికి రాదా? అందుకే ప్రత్యేక (డిస్టింక్ట్) తరహాలో సర్వే రాళ్లను ఉచితంగా ప్రభుత్వం రైతులకు సరఫరా చేసింది. ఆ రాళ్ల మీద శాశ్వత భూ హక్కు – భూ రక్ష పేరు పెట్టాం. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో 1923లో బ్రిటీష్ వాళ్లు పెట్టిన రాళ్లు కనిపిస్తాయి. (బ్రిటీష్ హయాంలో పెట్టిన సర్వే రాళ్లు చూపించారు) చంద్రబాబు ఏమో రాళ్లెందుకు అంటాడు.

మేం సంకల్పంతో పని చేస్తుంటే ఈ యజ్ఞ ఫలాలు రైతులు, భూ యజమానులకు అందకూడదని, జగన్‌కు మంచి పేరు వస్తుందని రాక్షసులకన్నా దారుణంగా చంద్రబాబు, ఆయన ఎల్లో గ్యాంగ్ వ్యవహరించారు. యజ్ఞం భగ్నం చేయడానికి విశ్వ ప్రయత్నం చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రధాన రాక్షసుడు.. ఆయన లెఫ్ట్, రైట్‌లో ఉండే ఈనాడు, ఆంధ్రజ్యోతి పిల్ల రాక్షసుల పాత్ర పోషించారు. మీ భూమి మీది కాదు.. కాళ్ల కింది నేల కదిలిపోతోంది! అంటూ అబద్ధాలు, వక్రీకరణలు చేశారు. 2024 మే 13న పోలింగ్ అయితే మే 10వ తేదీన ఈనాడులో 'మీ భూమి మీకు కాకుండా పోతుంది' అంటూ ఏకంగా ఒక ప్రకటన ఇచ్చారు.

కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఢిల్లీలోని గుర్గావ్ నుంచి లక్షలాదిగా ఐవీఆర్ఎస్ కాల్స్ చేయించారు. వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే మీ భూమి మీది కాకుండా పోతుందని విషపూరిత, తప్పుడు ప్రచారాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ చర్యలతో చంద్రబాబు తాత్కాలికంగా రాజకీయ ప్రయోజనం పొంది ఉండొచ్చు. కానీ, అబద్ధాలు ఎంతో కాలం దాగవు. నిజాలు ఇప్పుడు బయటకు వచ్చాయి. భూముల సర్వే విషయంలో జగన్ తీసుకున్న నిర్ణయాలు, దాని ద్వారా భూ యజమానులు, రైతులకు జరిగే మేలు భూములు ఉన్నంత వరకూ నిలిచిపోతాయి.

రీ సర్వేలో ఏపీ ప్లాటినమ్ గ్రేడింగ్ సాధించిందని డిసెంబర్ 2023లో పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. రూ.400 కోట్లు ఎప్పుడు వచ్చాయో తెలుసా? 2025 ఫిబ్రవరి 19న వచ్చాయి. చంద్రబాబు ప్రభుత్వం చేసిన పనికి కేంద్రం ఈ డబ్బులు ఇచ్చిందని క్రెడిట్ చోరీకి పాట్లు పడుతున్నారు. మాకు నాలుగేళ్లు సమయం పడితే.. చంద్రబాబు ఆరు నెలల్లో చేసిన పనికి ప్లాటినమ్ గ్రేడింగ్ ఇచ్చారట! మరి ఎన్నికల ముందు వరకు ఆయన చేసిన ఆరోపణలు ఏమైపోవాలి?
– వైఎస్ జగన్

సాక్షి, అమరావతి : మహోన్నత సంకల్పంతో మేం సమగ్ర భూ రీసర్వే మహా యజ్ఞాన్ని చేపడితే వైఎస్ జగన్‌కు మంచి పేరు వస్తుందనే దుర్బుద్ధితో తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం రాక్షసుడిలా విషం చిమ్మి.. ఇప్పుడు ఆ రీసర్వే నీ ఘనతే అంటూ క్రెడిట్ చోరీకి పాల్పడతావా? అంటూ సీఎం చంద్రబాబును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. భూ మండలంలో అత్యంత దారుణంగా క్రెడిట్ చోరీకి పాల్పడే వారు నిన్ను మించి ఎవరైనా ఉంటారా.. నిన్ను చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. సమగ్ర భూ రీ సర్వేపై చంద్రబాబు చెబుతున్న అబద్ధాల వెనుక దాగిన నిజాలను సాక్ష్యాధారాలతో వివరించారు. ''జగనన్న భూ హక్కు – భూరక్ష'' పథకం అమలు తీరును ప్రశంసిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్లాటినమ్ గ్రేడింగ్ ఇవ్వడాన్ని.. ఈ సర్వే దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందంటూ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్.వి.సింగ్ స్పష్టం చేయడాన్ని, వివిధ రాష్ట్రాలు భూ సర్వేను ప్రశంసిస్తూ తమ రాష్ట్రాల్లో అమలు చేస్తామని ఉద్ఘాటించడాన్ని, నీతి ఆయోగ్ అత్యంత పారదర్శకంగా కచ్చితత్వంతో భూ రీ సర్వే చేశారంటూ కితాబు ఇచ్చిన అంశాలను సాక్ష్యాధారాలతో గుర్తు చేశారు. అప్పట్లో ఈ మహాయజ్ఞంపై ఎల్లో మీడియాతో కలిసి చంద్రబాబు చిమ్మిన విషాన్ని.. నాడు చేసిన భూసర్వేను ప్రశంసిస్తూ కేంద్రం రూ.400 కోట్లు రాయితీ ఇస్తే అది తన ఘనతేనని చంద్రబాబు చేసుకుంటున్న ప్రచారాన్ని తిప్పికొట్టారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

ఏనాడైనా రీసర్వే ఆలోచనైనా చేశావా?

ఈ మధ్య కాలంలో భూముల రీ సర్వేపై చంద్రబాబు మాటలు ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రీ సర్వే క్రెడిట్ అంతా తనదేనంటూ చెబుతున్న మాటలు వింటుంటే.. ఈ భూ మండలం మీద ఇంత దారుణంగా క్రెడిట్ చోరీ చేసే వ్యక్తి ఇంకొకరు ఎవరైనా ఉంటారా.. అనిపిస్తోంది. చివరకు ఊసరవెల్లి కూడా చంద్రబాబును చూసి బహుశా సిగ్గు పడుతుందేమో! అంతటి దారుణమైన మోసాలు.. అబద్ధాలు. నాలుగుసార్లు సీఎం అని చెప్పే చంద్రబాబుకు భూములు రీ సర్వే చేయాలనే కనీస ఆలోచన ఎప్పుడైనా వచ్చిందా? ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని ఏనాడైనా తపన పడ్డావా? ఈ రోజు క్రెడిట్ చోరీ చేస్తూ మాట్లాడుతున్న మాటలకు నిజంగా ఈ పెద్దమనిషి సిగ్గుపడాలి.

6,800 గ్రామాల్లో అన్ని రకాల సర్వే పూర్తి

మా ప్రభుత్వ హయాంలో ఇంత పెద్ద వ్యవస్థను సృష్టించి, డ్రోన్ సర్వే కూడా పూర్తి చేశాం. ఆర్థోరెక్టిఫైడ్ రాడార్ ఇమేజెస్ (ఓఆర్ఐ) అన్ని జిల్లాలకు పంపేశాం. ఎన్నికల నాటికే 17,461 రెవెన్యూ గ్రామాలకు గాను 6,800 గ్రామాల్లో అన్ని రకాల సర్వే పూర్తి చేసేశాం. రైతుల భూ సరిహద్దులను ఖరారు చేశాం. సర్వే రాళ్లను పాతడం పూర్తయింది. ఈ గ్రామాల్లో రికార్డులన్నింటినీ అప్‌డేట్ చేసి, సబ్ డివిజన్స్, మ్యుటేషన్లు పూర్తి చేసి, ప్రతి భూ కమతాకు విశిష్ట నంబర్ (యూనిక్ నంబర్) ఇచ్చాం. భూ కమతా మ్యాప్‌ను కూడా జియో ట్యాగింగ్ చేసి, పాస్‌బుక్‌లో పొందుపరిచి, 30 లక్షల మంది రైతుల సమస్యలు మొబైల్ మెజిస్ట్రేట్‌లతో పరిష్కరించాం. వివాదాలు లేని విధంగా క్యూ ఆర్ కోడ్‌తో, అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చాం. ఈ క్యూ ఆర్ కోడ్ ప్రజలు స్కాన్ చేస్తే మొత్తం భూమి, యజమాని వివరాలు కనిపిస్తాయి. మీ భూమి పోర్టల్ అప్‌గ్రెడేషన్ పూర్తి చేశాం. జియో ట్యాగింగ్ చేసిన క్రమంలో అక్షాంశాలు, రేఖాంశాలతో సహా మొత్తం భూమి వివరాలు వచ్చేస్తాయి. రియల్ టైమ్ అలర్ట్‌లతో.. మీ భూమి ఏపీ గవర్నమెంట్ పోర్టల్‌ను అప్‌గ్రేడ్ చేసి, భూ రికార్డులపై ఆటోమేటిక్‌గా మీకు అలర్ట్‌లు వచ్చే విధంగా మార్పులు తీసుకొచ్చాం. దాదాపు రూ.6 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్న పథకం ఇది. ఇందులో 40 వేల మంది ఉద్యోగుల నాలుగేళ్ల శ్రమ, కష్టం ఉంది. అందుకే ఈ పథకానికి 'జగనన్న భూ హక్కు – భూరక్ష' అని పేరు పెట్టాం.

ఇలా ఏనాడైనా చేశావా బాబూ?

చంద్రబాబూ.. ఇలా ఎప్పుడైనా, ఎక్కడైనా జరిగిందా? మీరు ఎప్పుడైనా చేశారా? రైతు, భూ యజమాని నష్టపోకూడదని, అన్ని రకాలుగా మంచి జరగాలని మీరెప్పుడైనా తాపత్రయ పడ్డారా? ఇంత చేసిన మా గురించి ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇష్టమొచ్చినట్టు మాట్లాడారు. ఎవరు దొంగలో ఇప్పుడు చెప్పండి. ప్రజల ఆస్తులను కొల్లగొట్టాలని అనుకునే ఎవరైనా ప్రత్యేక (డిస్టింక్ట్) రాళ్ల పాతి, భూ కమతాల నలుమూలలా జియో ట్యాగింగ్ చేసి, క్యూ ఆర్ కోడ్‌తో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టాదార్ పాసు పుస్తకాలు ఇస్తారా? చెడు ఉద్దేశాలుంటే ఈ విధంగా మంచి చేస్తారా? అబద్ధాలకు ఒక హద్దు ఉండాలి. మాపై బాబు చేసిన విష ప్రచారం అంతా ఇంతా కాదు. ఒకసారి పాత, కొత్త పాస్ పుస్తకాలను అందరూ గమనించాలి. పాత వాటిలో భూ వివరాలన్నీ చేతితో రాసి ఉంటాయి. ఆ పాత పుస్తకంలో ఎక్కడా మ్యాప్‌లు లేవు. అక్షాంశాలు, రేఖాంశాలతో జియో ట్యాగింగ్ లేదు. మేం సబ్ డివిజన్, మ్యూటేషన్ చేశాక, విశిష్ట భూ కమతా నంబర్, ఏ మాత్రం తేడాలేని కొలతలతో కూడిన జియో ట్యాగింగ్ చేసి, క్యూ ఆర్ కోడ్‌లతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చాం. పాస్‌బుక్ చివరలో రైతులకు సూచనలు చేస్తూ వెబ్‌సైట్‌ను అప్‌గ్రేడ్ చేసి, రైతుల వివరాలు అప్‌డేట్ చేసి, రియల్ టైమ్ అప్‌డేట్స్‌తో అందుబాటులోకి తెచ్చాం. సర్వే పూర్తయిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చాం. దాన్ని పూర్తిగా వదిలేశారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ఎందుకంత ముఖ్యమంటే.. కళ్ల ఎదుటే గ్రామ స్థాయిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతూ, రికార్డులు అప్‌డేట్ అవుతున్నప్పుడు, మోసాలకు ఏ మాత్రం ఆస్కారం ఉండదు కాబట్టి.

నీతి ఆయోగ్ కొనియాడింది..

మేం చేపట్టిన రీసర్వే గొప్పగా జరిగింది కాబట్టే నీతి ఆయోగ్ కొనియాడింది. కేరళ, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు అధ్యయనం చేశాయి. మహారాష్ట్ర వచ్చి ప్రశంసలు కురిపించింది. అసోం బృందం ఏపీలో పర్యటించి, ఏపీ ప్రభుత్వ సహకారం కోరింది. సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్.వి.సింగ్ మా ప్రభుత్వ తీరును మెచ్చుకున్నారు. (వీడియో ప్లే చేసి చూపించారు).

క్రెడిట్ కోసం పడరాని పాట్లు

సమగ్ర భూ సర్వేతో భూములు పోతాయని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులు కబ్జాకు గురవుతాయని నాడు చంద్రబాబు విష ప్రచారం చేశారు. ప్రస్తుతం కేంద్రంలో భాగస్వామిగా ఉండీ ఎందుకు యూటర్న్ తీసుకున్నారని చంద్రబాబును సూటిగా ప్రశ్నిస్తున్నా. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే మెరుగ్గా మా ప్రభుత్వంలో సర్వే చేశామని కేంద్రం రూ.400 కోట్లు రాయితీ ఇస్తే ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని ట్వీట్ చేయడం, చంద్రబాబు థ్యాంక్యూ అని రీ ట్వీట్ చేయడం ఆశ్యర్యంగా ఉంది. క్యూ ఆర్ కోడ్ తానే తెచ్చానంటూ చంద్రబాబు సొల్లు మాటలు చెబుతున్నారు. సీఎం స్థానంలో ఉన్న మనిషి అబద్ధాలు ఆడుతున్నారు.

మేమిచ్చిన పుస్తకాలకే రంగు మార్చి..

మేం ఇచ్చిన 30 లక్షల పాస్ బుక్‌లు వెనక్కి తీసుకొని, వాటికే చంద్రబాబు రంగు మార్చి ఇస్తున్నారు. రంగు మార్చి ఇస్తున్న వాటిలో తేడా ఏముందో చూస్తే.. అదే క్యూ ఆర్ కోడ్, అదే ఫార్మాట్. జీయో కో ఆర్డినేట్స్‌తో భూ కమతా నంబర్, జియో కో ఆర్డినేట్స్ ల్యాండ్ మ్యాప్ ఇలా అన్ని ఒకే విధంగా ఉన్నాయి. చివరి పేజీల్లో చూస్తే వైఎస్సార్‌సీపీ హయాంలో అప్‌గ్రేడ్ చేసిన మీ భూమి పోర్టల్‌ను కాపీ కొట్టి ముద్రించారు. మేం ఇచ్చిన పుస్తకాలకు రంగు మార్చడం తప్ప ఈ 19 నెలల్లో చంద్రబాబు చేసిందేమీ లేదు. రంగు మార్చి ఇచ్చే పుస్తకాల్లోనూ తప్పుల తడకలే. పేర్లు, ఫొటోలు, ఐడీ నంబర్లు, విస్తీర్ణం అన్నింట్లో తప్పులు వస్తున్నాయి. వాటిని సరిచేసుకోవడానికి రైతులు మళ్లీ లంచాలు ఇచ్చుకోవాల్సిన దుస్థితి.

పేర్లు చెరిపేయడానికి రూ.15 కోట్లు

రీ సర్వే చేసి కొన్ని కోట్ల సర్వే రాళ్లను మేము పాతాం. ఆ రాళ్ల మీద ఉండే వైఎస్సార్, జగనన్న భూ హక్కు – భూ రక్ష పేరును రూ.15 కోట్ల డబ్బు ఇచ్చి మెషీన్లు పెట్టి తుడిచేస్తున్నారు. ప్రభుత్వ సొమ్ము వెచ్చించి, ఇంత పనికిమాలిన పని ఎవరైనా చేస్తారా? ఈయన కొత్తగా రాళ్లు ఇవ్వకపోగా, మేం పాతిన రాళ్లపై పేర్లను చెరిపేస్తున్నారు. అంటే అవి భూ రక్ష రాళ్లు కాదని చూపడానికి, అందులో ఉండే ప్రత్యేకతను(డిస్టింక్ట్) దగ్గరుండి తీసివేసే కార్యక్రమం చేస్తున్నాడు. పనికి మాలిన పని కాకపోతే ఇదేంటి? బుద్ధి ఉన్నోడు ఎవడైనా ఇలా చేస్తాడా? విజయవాడలోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర కూడా ఇంతే. విగ్రహం నిర్మాణం ప్రారంభించి, పూర్తి చేసి, ఆవిష్కరించిందీ నేనే. అదే పనిగా అధికారులను పంపి నా పేరును తీయించారు. ఇటువంటి వ్యక్తి ప్రపంచ చరిత్రలో ఎవరూ ఉండరు. నా పేరు తీసేస్తే మాత్రం ఆ అంబేద్కర్ విగ్రహం ఎవరు కట్టారో తెలియదా? రీ సర్వే ఎవరు చేయించారో తెలియదా? ట్యాంపర్‌కు వీల్లేని పాస్ పుస్తకాలు ఎప్పుడు వచ్చాయో తెలియదా? చంద్రబాబు వయసేమో 80 ఏళ్లు. మా నాన్నతో సమకాలికుడు. మా నాన్నతో పోటీ దేవుడెరుగు, ఆయన కుమారుడి వయసులో ఉన్న నాతో పోటీకి అవస్థ పడుతున్నారు.

కమీషన్ కోసం దేన్నీ వదలడం లేదు

→ మా హయాంలో రూ.55.79కు పట్టాదారు పాస్‌బుక్ ఇచ్చాం. కలర్ మార్చి రూ.76కు చంద్రబాబు ఇస్తున్నారు. అంటే రూ.20 కమీషన్. కమీషన్ కోసం దేనినీ వదలడం లేదు. ఇంకో ఆశ్చర్యం చంద్రబాబు 22–ఏ గురించి మాట్లాడటం. 22–ఏ గురించి 2016–17లో ప్రత్యేకంగా జీవోలు ఇచ్చి, నిషేధిత జాబితా కింద పెట్టి, రైతులను, పేదలను, భూ యజమానులను ఇబ్బందులు పెట్టిన ఘనత ఆయనది. తప్పులన్నీ ఆయన చేసి, బురద మాత్రం వేరేవాళ్ల మీద చల్లుతారు.

→ మేం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్ర వ్యాప్తంగా 20.24 లక్షల మంది పేదలు, రైతులకు ఏకంగా 35.44 లక్షల ఎకరాలపై హక్కులు లభించాయి. ఇందులో ప్రధానంగా అసైన్డ్ ల్యాండ్ పొంది 20 ఏళ్లు దాటితే, వారి భూముల మీద పూర్తి హక్కులు కల్పించిన ఘనత మా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది. ఒరిజినల్ అసైనీలకు లేదా వారి వారసులకు మాత్రమే వర్తింపజేస్తూ మేము తీసుకొచ్చిన చట్టం ద్వారా ఏకంగా 15,21,160 మంది అసైన్డ్ నిరుపేదలకు 27,41,698 ఎకరాలపై పూర్తి యాజమాన్య హక్కులు వచ్చాయి.

→ చుక్కల భూములకు సంబంధించి మరో 97 వేలకు పైగా కుటుంబాలకు చెందిన 2,06,171 ఎకరాలకు మేం హక్కులు కల్పించాం. షరతులు కలిగిన భూములకు సంబంధించి 22 వేల మంది రైతులకు మరో 35 వేలకు పైగా ఎకరాల భూమి మీద హక్కులు వచ్చాయి. విలేజ్ సర్వీస్ ఇనాం భూముల కింద 1.58 లక్షల ఎకరాలకు సంబంధించి మరో 1.61 లక్షల మందికి మేలు కలిగిస్తూ హక్కులు కల్పించాం.

→ చంద్రబాబు సృష్టించిన కష్టాల నుంచి మేము పేదలను, రైతులను బయటకు వేశాం. ఇప్పుడేమో ఆ పెద్ద మనిషి 22–ఏ మా హయాంలో పెట్టామని మాట్లాడుతున్నాడు. అబద్ధాలు చెప్పడానికి బుద్ధి, జ్ఞానం ఉండాలి. చంద్రబాబు ప్రభుత్వంలో ఒక్క సెంటు కూడా ఇచ్చిన పాపాన పోలేదు. మా ప్రభుత్వ హయాంలో 42,307 మంది రైతులకు 46,463 ఎకరాల అసైన్డ్ భూములు కొత్తగా మేము పంపిణీ చేశాం. గిరిజన ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల కింద 1.54 లక్షల గిరిజన కుటుంబాలకు 3.26 లక్షల ఎకరాలపై హక్కు కల్పించాం. చంద్రబాబు క్రెడిట్ చోరీలో భాగంగా, 22ఏ మేము పెట్టామని అంటున్నాడు.

ఇంత కచ్చితమైన గ్రామ మ్యాప్స్ దేశంలో తొలిసారి

భారత్‌లో భూ రికార్డులు ఎలా ఉంటాయో మనందరికీ తెలుసు. గ్రామాల్లో పట్వారీ ఉపయోగించే మ్యాప్స్‌ను నిజంగా మ్యాప్‌లు అని కూడా అనలేం. అవి కచ్చితత్వం లేని, తప్పులతో కూడిన మ్యాప్స్. ఈ పరిస్థితిని సరిచేయడానికి 2008లో ఎన్ఎంఎల్ఆర్‌పీ అనే ఒక పథకం వచ్చింది. కానీ ఆ పథకం ద్వారా జరగాల్సిన స్థాయిలో సంస్కరణలు జరగలేదు. ఏపీలో దూరదృష్టి కలిగిన సీఎం వైఎస్ జగన్ సంస్కరణల దిశగా అడుగులు వేశారు. భూ రికార్డులను సంపూర్ణంగా సరిచేయాలన్న దృఢమైన సంకల్పంతో ముందుకు వచ్చారు. మొదటగా 10 వేల మందికిపైగా గ్రామ సర్వేయర్లను నియమిస్తూ అడుగులు వేశారు. రీసర్వే అనే విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూఏవీలు, డ్రోన్స్, హెలికాప్టర్లు, విమానాల సహాయంతో గ్రామాల మ్యాపింగ్ జరుగుతోంది. ఇప్పటి వరకు గ్రామాల్లో ఉన్న మ్యాప్స్‌తో పోలిస్తే, ఇకపై రైతులకు లభించే వివరాలు, మ్యాప్‌లు అత్యంత కచ్చితంగా ఉంటాయి. ఇది దేశంలోనే ఒక మైలు రాయి. ఇంత కచ్చితమైన గ్రామ మ్యాప్స్‌ను రూపొందించడం దేశంలో ఇదే తొలిసారి. 17 వేల గ్రామాలకుగాను ఇప్పటికే 7 వేలకు పైగా గ్రామాల్లో సర్వే పూర్తయింది. ఇంత పెద్ద స్థాయిలో జరుగుతున్న పథకాన్ని సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

– 2022 నవంబర్ 23న నరసన్నపేటలో
సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్.వి.సింగ్
(ఈ వీడియోను మీడియా సమావేశంలో ప్రదర్శించారు)



2019 వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో రాష్ట్రంలోని భూములన్నీ సమగ్ర రీ సర్వే చేయిస్తామని పేర్కొన్న భాగం



9-12-2020న రీ సర్వేపై నాటి సీఎం వైఎస్ జగన్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం, సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం చేసుకుంటున్న అధికారులు

వందేళ్ల కిందట బ్రిటీష్ వారి హయాంలో భూ సర్వే చేసి పాతిన సరిహద్దు రాళ్లు

సమగ్ర రీసర్వే అనంతరం జగన్ ప్రభుత్వం భూరక్ష పథకం కింద పాతిన సరిహద్దు రాళ్లు... చంద్రబాబు ప్రభుత్వం ఆ రాళ్లపై తొలగించిన పేర్లు

గతంలో చేతి రాతతో ఉన్న పాత పాస్ పుస్తకం, వైఎస్సార్‌సీపీ హయాంలో భూ కమతం విస్తీర్ణం, యూనిక్ నంబర్, క్యూఆర్ కోడ్‌తో సహా ముద్రించి ఇచ్చిన పాస్ పుస్తకం



వైఎస్సార్‌సీపీ హయాంలో భూ కమతం విస్తీర్ణం, యూనిక్ నంబర్, ల్యాండ్ మ్యాపింగ్, లాటిట్యూడ్, లాంగిట్యూడ్, క్యూఆర్ కోడ్‌తో సహా ముద్రించి ఇచ్చిన పాస్ పుస్తకం ఇదీ

భూమి సమగ్ర వివరాలు, క్యూఆర్ కోడ్‌తో సహా ముద్రించి వైఎస్ జగన్ ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకం ఇది... వాటిని వెనక్కి తీసుకుని మళ్లీ అవే ఫీచర్స్‌తో రంగు మార్చి చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకం ఇది...

వందేళ్ల తర్వాత చేపట్టిన మహాయజ్ఞం అది

సమగ్ర భూ రీ సర్వేపై వైఎస్ జగన్

- దేశంలో ఇదివరకెన్నడూ లేని విధంగా సర్వే
- భూ సమస్యలతో రైతుల ఇబ్బందులు పాదయాత్రలో కళ్లారా చూశాను
- ఆ రోజుల్లో రాష్ట్రంలో రెవెన్యూ పరిస్థితి ఎంతో దారుణం
- ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా సమగ్ర భూ సర్వే ఆలోచన
- సమగ్ర రీ సర్వే చేయిస్తామని 2019 ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాం
- 100 ఏళ్ల కిందట 1923లో బ్రిటీష్ ప్రభుత్వంలో భూముల సర్వే
- ఆ తర్వాత మేము అధికారంలోకి రాగానే 2020 డిసెంబర్ 21న సమగ్ర భూ రీసర్వేకు శ్రీకారం
- సర్వే కోసం విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు ఉపయోగించాం
- జియో కో ఆర్డినేట్స్ ఆధారంగా పారదర్శకంగా సర్వే.. భూ రికార్డులన్నీ అప్‌డేట్
- ట్యాంపర్ చేయడానికి ఆస్కారం లేని విధంగా భౌతికంగా, డిజిటల్ రూపంలో రికార్డులు
- అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ ఫీచర్స్, క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాస్ పుస్తకాలు
- భూ యజమానులకు ప్రభుత్వమే గ్యారంటీగా క్లియర్ టైటిల్స్
- ఈ స్థాయిలో వ్యవస్థ నిర్వహణ కోసం ఒక వ్యవస్థ ఏర్పాటు
- ఇలా ఎంతో లోతుల్లోకి వెళ్లాం కాబట్టే దీనిని మహాయజ్ఞం అంటున్నాం
- వీటిల్లో ఏ ఒక్కటీ చేయని చంద్రబాబు ఇవాళ క్రెడిట్ చోరీకి పాట్లు

సాక్షి, అమరావతి: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో అత్యాధునిక ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలో ఇదివరకెన్నడూ లేని విధంగా సమగ్ర భూ రీ సర్వేను విప్లవాత్మక రీతిలో చేపట్టడం వల్లే మహా యజ్ఞం అంటున్నామని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే...

వందేళ్ల తర్వాత మహా యజ్ఞం

2019కి ముందు చేపట్టిన నా 3,648 కిలోమీటర్ల పాదయాత్రే భూముల రీ సర్వేకు మూలం. భూములకు సంబంధించిన సమస్యలతో రైతులు, ప్రజలు పడే ఇబ్బందులను పాదయాత్రలో కళ్లారా చూశాను. ఆ రోజుల్లో చంద్రబాబు సీఎంగా ఉన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ పరిస్థితి ఎంతో దారుణంగా ఉండింది. సరిపడా సర్వేయర్లు, సిబ్బంది లేరు. పరికరాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అంతకన్నా లేవు. భూముల క్రయవిక్రయాలు, కుటుంబాల మధ్య భూ పంపిణీ జరిగితే సబ్ డివిజన్, మ్యుటేషన్ ఊసే ఉండేది కాదు. దీనికి తోడు చంద్రబాబు ఎప్పుడు పడితే అప్పుడు భూములను ఎడాపెడా 22–ఏ జాబితాలో పెడుతున్న దుస్థితి అప్పట్లో ఉంది. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా సమగ్ర భూ సర్వే, సమగ్ర భూ సంస్కరణలు చేయాలనే ఆలోచన పుట్టుకొచ్చింది. జియో కో ఆర్డినేట్స్ ఆధారంగా రీ సర్వేను అత్యంత పారదర్శకంగా, అత్యంత కచ్చితత్వంతో చేపట్టాం.

పారదర్శకంగా భూముల సర్వే

- ప్రజలు, రైతులకు వివాదాలు లేకుండా పారదర్శకంగా భూముల సర్వే చేయడంతో పాటు, భూ రికార్డులు అన్నింటినీ అప్‌డేట్ చేయడం.
- ట్యాంపర్ చేయడానికి ఏ మాత్రం ఆస్కారం లేని విధంగా భౌతికంగా, డిజిటల్ రూపంలో రికార్డులను భద్ర పరచడం.
- భూ యజమానులకు, రైతులకు శాశ్వత యాజమాన్య పత్రాలు క్లియర్ టైటిల్స్ ఇవ్వడమే కాకుండా, ఆ క్లియర్ టైటిల్స్‌కు ప్రభుత్వమే గ్యారంటీగా నిలబడుతుంది.అత్యాధునిక ప్రమాణాలు(అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ ఫీచర్స్), క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాస్ పుస్తకాలను ఇచ్చాం.
- భూముల క్రయవిక్రయాలు జరిగినా, లేదంటే తల్లిదండ్రుల నుంచి పిల్లలకు, అన్నదమ్ముల మధ్య భూ పంపిణీ ద్వారా యాజమాన్య హక్కులు మారిన సందర్భాల్లో ఆటోమేటిక్ సబ్ డివిజన్, ప్రొటోకాల్ మ్యుటేషన్ జరిగేలా చేశాం.
- ఇందుకు సంబంధించిన రికార్డులు అన్నీ కూడా ఆ గ్రామ సచివాలయంలోనే ఉంటాయి. సచివాలయాల్లోనే రికార్డులన్నింటినీ ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా, అక్కడే రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభించాం.
- భూముల లావాదేవీలపై రియల్ టైమ్ అలర్ట్స్‌ను మొబైల్ ఫోన్‌కు పంపేలా ప్రభుత్వ పోర్టల్‌ను అభివృద్ధి చేశాం.
- ఈ స్థాయిలో ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, భూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేసి, ట్యాంపర్ చేయడానికి వీల్లేని పత్రాలు చేతిలో పెట్టి, తర్వాత కూడా వ్యవస్థను నిర్వహించాలని తపనపడ్డ మా వంటి ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేదు.
- ఇలా ఎంతో లోతుల్లోకి వెళ్లాం. అందుకే దీన్ని మహాయజ్ఞం అంటున్నాం. అసలు ఎంత లోతుల్లోకి మేం వెళ్లాం.. చిత్తశుద్ధి చూపామనడానికి నాడు చేసి సమీక్షలే నిదర్శనం. (31.03.2022న సమీక్ష వీడియో ప్రదర్శించారు) ఎప్పుడైనా ఇలాంటివి విన్నావా.. చూశావా.. చేశావా.. 80 ఏళ్ల వయసున్న చంద్రబాబూ?
- ఇవన్నీ చేయని చంద్రబాబు ఏ రకంగా రికార్డును తన ఖాతాలోకి వేసుకుంటారు? క్రెడిట్ చోరీకి ఎలా పాల్పడతారు? వీటిలో ఏ ఒక్కటీ ఆయన హయాంలో జరగలేదు. మరి క్రెడిట్ చోరీ చేయడానికి సిగ్గుండాలి.

ప్రతి ప్రయత్నం ఓ రికార్డు

- సమగ్ర భూ సర్వేలో మేం చేసిన ప్రతీ ప్రయత్నం ఓ రికార్డు. 15 వేల గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశాం. ఇది ఒక రికార్డు. ఇది గతంలో ఎన్నడూ జరగలేదు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగుల చొప్పున ఒకే ఒక నోటిఫికేషన్‌తో 1.34 లక్షల ఉద్యోగులను నియమించాం. ఇది ఎవ్వరూ ఎప్పుడూ అధిగమించలేని సూపర్ రికార్డు. ప్రతి సచివాలయంలో వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి), సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్ చొప్పున దాదాపు 40 వేల మంది రీ సర్వేలో పాల్గొన్నారు. సర్వే కోసం విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు ఉపయోగించాం.
- రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని 2019 ఎన్నికల సందర్భంగా మా మేనిఫెస్టోలో సుపరిపాలన అంశంలో రాష్ట్రంలోని భూములన్నింటినీ సమగ్ర రీ సర్వే చేయించి, శాశ్వత భూ యాజమాన్య హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చాం. చెప్పిన మేరకు 2020 డిసెంబర్ 21న రీసర్వే అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించాం. అంతకు ముందు వందేళ్ల కిందట 1923లో బ్రిటీష్ ప్రభుత్వం తర్వాత సమగ్ర భూ సర్వేను మా ప్రభుత్వం చేపట్టింది.

గొప్ప వ్యవస్థను సృష్టించాం

చంద్రబాబులా మేమెప్పుడూ కబుర్లు చెప్పలేదు. గొప్ప వ్యవస్థను సృష్టించి, అత్యాధునిక సాంకేతికతను దత్తత చేసుకుని గొప్పగా అడుగులు వేశాం. అంతటితో ఆగిపోలేదు. ఎక్కడికక్కడ వివాదాల పరిష్కారం కోసం మండలానికి ఇద్దరు అధికారుల చొప్పున 1,358 మండల మొబైల్ మెజిస్ట్రేట్‌లను అందుబాటులోకి తెచ్చాం. రియల్ టైమ్ అప్‌డేట్స్‌తో ఏపీ ప్రభుత్వ 'మీ భూమి' వెబ్ పోర్టల్‌ను అప్‌గ్రేడ్ చేశాం. ల్యాండ్ పార్సిల్స్ (భూ కమతాలు)కు సంబంధించి ఏ లావాదేవీ జరిగినా, యజమానులకు రియల్ టైమ్ అలెర్ట్ వచ్చే విధంగా పోర్టల్‌ను తీర్చిదిద్దాం. చంద్రబాబు అనే వ్యక్తికి చిత్తశుద్ధి, బాధ్యత ఉండదు. ఎవరైనా చేస్తే ఆ క్రెడిట్ కొట్టేయడానికి మాత్రం ప్రయత్నిస్తాడు. రైతు, భూ యజమానికి సరిహద్దులు తెలిసేలా రాళ్లను పాతితేనే సర్వే పూర్తయినట్లు. ఆ భూమిలో సర్వే అయినట్టు ప్రత్యేక (డిస్టింక్ట్) రాయి ఉండాలి. ఏ రాయి పడితే ఆ రాయి పెట్టి.. ఇదే సర్వే రాయి అంటే సరిహద్దులు ఎలా ఉంటాయి? అందుకే ప్రత్యేక (డిస్టింక్ట్) తరహాలో సర్వే రాళ్లను ఉచితంగా ప్రభుత్వం రైతులకు సరఫరా చేసింది. రాళ్ల మీద శాశ్వత భూ హక్కు – భూ రక్ష పేరు పెట్టాం. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో 1923లో బ్రిటీష్ వాళ్లు పెట్టిన రాళ్లు కనిపిస్తాయి. (బ్రిటీష్ హయాంలో పెట్టిన సర్వే రాళ్లు చూపించారు) చంద్రబాబు ఏమో రాళ్లెందుకు అంటాడు?



ఏపీ భూ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్లాటినం గ్రేడ్ పొందినట్లు 2023 డిసెంబర్‌లో ప్రకటించిన కేంద్రం

నాడు వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన భూముల సమగ్ర రీ సర్వేపై మహారాష్ట్ర, అసోం ప్రభుత్వాల ప్రశంసలు

అయినా ఎన్నికల ముందు టీడీపీ, ఎల్లో మీడియా సాగించిన దుష్ప్రచారం ఇదీ..

జూదం చట్టబద్ధమా?

చంద్రబాబు సర్కారుపై వైఎస్ జగన్ మండిపాటు

సాక్షి, అమరావతి: 'జూదం అనేది చట్టబద్ధమా..?' అని చంద్రబాబు సర్కారును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా టీడీపీ కూటమి ఎమ్మెల్యేలు దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ దగ్గరుండి జూదాలు (గ్యాంబ్లింగ్) నడిపించారని.. ఈ వ్యవహారంలో రూ.2 వేల కోట్లు చేతులు మారాయని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇందులో చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యేలు, పోలీసులు కూడా వాటాలు పంచుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే దగ్గరుండి ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలను ప్రోత్సహించడం ఏమిటని నిలదీశారు. ఇది ప్రజలను తప్పుడు మార్గంలో దోచుకోవడం కిందకు రాదా..? ఇది అవినీతి కాదా..? ఇది లూటీ కాదా..? అంటూ సీఎం చంద్రబాబును నిలదీశారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్... విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సూటిగా, స్పష్టంగా సమాధానాలు చెప్పారు.

ఇవన్నీ అవినీతి కాదా..?

కళ్ల ముందు టీడీపీ కూటమి నేతలు చేస్తున్న అవినీతి స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ తాము నిజాయితీపరులమనే భ్రమను కల్పించే యత్నాలు చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'రాష్ట్రంలో ప్రతి గ్రామంలో, వాడవాడనా బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి. పర్మిట్ రూమ్‌లు వెలిశాయి. వాటిలో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం అమ్ముతూ దోచుకుంటున్నారు. ఇది అవినీతి కాదా? ఇసుక అమ్మకాలతో వైఎస్సార్‌సీపీ హయాంలో ఏటా ప్రభుత్వ ఖజానాకు రూ.750 కోట్లు ఆదాయం వచ్చేది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక అని మభ్యపెడుతూ ఎడాపెడా దోచేస్తున్నారు. నాటికీ, నేటికీ ఇసుక ధర చూస్తే రెట్టింపు అయ్యింది. ప్రభుత్వ ఖజానాకు పైసా ఆదాయం రావడం లేదు. దోచేస్తున్న డబ్బు అంతా చంద్రబాబు, టీడీపీ నేతల జేబుల్లోకి వెళ్తోంది. ఇది అవినీతి కాదా? ఇసుకే కాదు.. సిలికా, క్వార్ట్జ్ లేటరైట్ లాంటి సహజ వనరులను ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా తవ్వేస్తూ టీడీపీ మాఫియా దోచుకుంటోంది. ఇది అవినీతి కాదా..? మా హయాంలో విద్యుత్ యూనిట్ అత్యంత చౌకగా రూ.2.49 చొప్పున కొనుగోలు చేస్తే చంద్రబాబు రాద్ధాంతం చేశారు. మరి ఇప్పుడు యూనిట్ రూ.4.60 వంతున కరెంట్ కొనుగోలు చేస్తున్నారు. రూ.2.49 ఎక్కడ..? రూ.4.60 ఎక్కడ..? ఇది అవినీతి కాదా..? అమరావతిలో నిర్మాణాల పేరుతో జరుగుతున్నది ఏమిటి..? నిర్మాణాలకు ఎంత ఖర్చు చేస్తున్నారు? చదరపు అడుగుకు రూ.10 వేలు.. రూ.12 వేలు..

రూ.13 వేలు ఖర్చు చేస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఫైవ్ స్టార్ సదుపాయాలతో చదరపు అడుగు రూ.4 వేలకే నిర్మించి ఇస్తున్నారు. ఇప్పుడు చెప్పండి.. రాజధాని నిర్మాణంలో జరుగుతోంది అవినీతి కాదా..? ఈ అవినీతిపై జర్నలిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ప్రభుత్వాన్ని నిలదీయాలి' అని వైఎస్ జగన్ కోరారు.

బాబు సర్కారు అక్రమాలు, వైఫల్యాలపై నిలదీస్తామనే భయంతోనే..

అసెంబ్లీ సమావేశాలకు వైఎస్సార్‌సీపీ సభ్యులు హాజరవడంపై అనేక సందర్భాల్లో గతంలోనే స్పష్టమైన సమాధానాలు చెప్పానని మరో ప్రశ్నకు జవాబుగా వైఎస్ జగన్ పేర్కొన్నారు. 'అసెంబ్లీలో ఉన్నది రెండే పక్షాలు.. ఒకటి అధికారపక్షం.. రెండోది ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ. మరి.. వైఎస్సార్‌సీపీని ప్రతిపక్షంగా గుర్తించకుండా స్పీకర్‌ను అడ్డుకుంటున్నదెవరు? ప్రతిపక్ష నేత హోదా ఇస్తే, సభా నాయకుడికి మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారో అంత సమయం నాకూ ఇవ్వాల్సి వస్తుంది.. చంద్రబాబు ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, వైఫల్యాలపై నిలదీస్తాననే భయంతోనే ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు జంకుతున్నారు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకుండా 175 మంది ఎమ్మెల్యేల తరహాలోనే కేవలం 5 నిమిషాలే సమయం ఇస్తామంటే ప్రజల గొంతును వినిపించే అవకాశం ఉండదు. ప్రజల గొంతుకను బలంగా వినిపించాలనే లక్ష్యంతోనే ప్రతిపక్ష హోదా కోసం పోరాటం చేయాల్సి వస్తోంది..' అని వైఎస్ జగన్ పునరుద్ఘాటించారు.

సాల్మన్ హత్య కేసులో చంద్రబాబే దోషి!

మాజీ సీఎం వైఎస్ జగన్ నిప్పులు

- అన్నీ చెడ్డ అలవాట్లున్న తప్పుడు మనిషి చంద్రబాబు.. మీరు నాటిన విషపు గింజలు విష వృక్షాలవుతాయి
- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం ఏ స్థాయికి వెళ్లిందో ఇదో ఉదాహరణ
- మా కార్యకర్తలపై దాడులపై ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు చేస్తాం
- మళ్లీ మంచి రోజులు వస్తాయి.. గ్రామంలోకి పునఃప్రవేశం జరుగుతుంది

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో టీడీపీ మూకలు సాగిస్తున్న రాక్షస దాడులపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో దళితుడు సాల్మన్ హత్య కేసులో చంద్రబాబే దోషి అని స్పష్టంచేశారు. 'రెడ్‌బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో ఏ స్థాయికి పోయిందనటానికి ఇదో ఉదాహరణ. గురజాల నియోజకవర్గంలోని పిన్నెల్లి గ్రామంలో సర్పంచ్, ముగ్గురు ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీకి చెందినవారు. ఈ నలుగురితోపాటు 300 పైచిలుకు కుటుంబాలు ఊరు విడిచిపెట్టి వెళ్లేలా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారు. ఊరిలో వారికున్న ఆస్తులు, పొలాలు అన్నింటినీ వదిలేసేలా దౌర్జన్యం చేసి గ్రామాన్ని వీడేలా సాక్షాత్తు చంద్రబాబునాయుడే ప్రోత్సహిస్తున్నారు. పోలీసు భద్రతతో పికెట్ ఏర్పాటుచేసి వారు గ్రామంలోకి తిరిగి వచ్చేలా ఆదేశించాలంటూ హైకోర్టును అభ్యర్థిస్తూ దాఖలైన పిటిషన్ పెండింగ్‌లో ఉంది. ఈ క్రమంలో ఆ గ్రామాన్ని వీడి వెళ్లిపోయిన ఒక దళితుడు, పేదవాడు అయిన సాల్మన్ భార్య తన ఇల్లు చూసుకునేందుకు అక్కడకు వెళ్లింది. అయితే అనారోగ్యం బారిన పడి అక్కడే ఉండిపోవడంతో తన భార్యను చూడటానికి వెళ్లిన సాల్మన్‌పై దాడిచేసి రాడ్లతో దారుణంగా కొట్టి చంపారు. చంపేందుకు పావులుగా వాడిన వ్యక్తులకు, సాల్మన్‌కు ఎలాంటి గొడవలు లేవు. పైనుంచి చెప్పి అతడిని చంపించారు. ఈ హత్యలో సీఐ, ఎస్‌ఐలు, ఎస్పీ, చంద్రబాబునాయుడి ఎమ్మెల్యేలు, సాక్షాత్తూ చంద్రబాబునాయుడు.. వీరంతా దోషులే.

చంద్రబాబు ఓ తప్పుడు మనిషి ..!

ఈ మనిషి చంద్రబాబు.. నాయకుడు, పాలకుడు కాదు. అన్నీ చెడ్డ గుణాలు, చెడ్డ అలవాట్లున్న ఒక తప్పుడు మనిషి. భగవద్గీత చదివినా, బైబిల్ చదివినా, ఖురాన్ చదివినా దేవుళ్లు మనకు చెప్పిందేమిటి..? మోసం చేయకండి, అబద్ధం ఆడకండి.. నిజాయితీగా బతకాలని నేర్పిస్తారు. కానీ చంద్రబాబునాయుడుకున్న అలవాటు, తన కుమారుడికి నేర్పించిన అలవాటు.. చివరికి ఆయన పార్టీ వారికి కూడా చంద్రబాబు చెప్పేదేంటంటే.. దౌర్జన్యం చేయండి, మోసం చేయండి తప్పులేదు! అబద్ధాలు ఆడినా తప్పలేదు... వెన్నుపోటు పొడిచినా తప్పలేదు... అధికారమే ముఖ్యం..! ఇవీ ఆయన నేర్పించేవి! జరుగుతున్న పరిణామాలు కోర్టుల దృష్టికి తీసుకొస్తాం. ఎన్‌హెచ్‌ఆర్సీ(జాతీయ మానవ హక్కుల కమిషన్)కి కూడా ఫిర్యాదు చేస్తాం. కోర్టుల రక్షణ ద్వారా గ్రామస్తులందరికీ మంచి రోజులు వస్తాయి. తిరిగి గ్రామంలోకి పునఃప్రవేశం కూడా జరుగుతుంది. ఎల్లకాలం చంద్రబాబునాయుడు రోజులుండవు. ఇప్పటికే రెండేళ్లయిపోయింది. మరో మూడేళ్లు కూడా అయిపోతాయి. తర్వాత ఇదే చంద్రబాబునాయుడికి తాను వేసిన విత్తనాలు వృక్షాలైతే ఎలా ఉంటుందో తెలుస్తుంది.

పాలకులుగా న్యాయం, ధర్మం వైపు నిలబడాలి

దెబ్బలు తిన్న సాల్మన్‌ను ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆరో రోజు మరణించాడు. చనిపోయిన ఆ మనిషిని సొంత గ్రామంలో ఖననం చేయడానికి కూడా గ్రామంలోకి వెళ్లకూడదని పోలీసులు అడ్డుకున్నారు. ఎలా అడ్డుకుంటారని మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుడి బంధువులు, వేలమంది నిలదీస్తే... తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామంలోకి ప్రవేశానికి అనుమతించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. లేదా? అని ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఆలోచించాలి. ఇలా చేసి తప్పుడు సంప్రదాయానికి బీజం వేస్తున్నారు. ఇదే సంప్రదాయం కొనసాగితే చంద్రబాబు వేసిన విషపు విత్తనాలు రేపు చెట్లు అవుతాయి. మీరు ఏవైతే నాటారో.. అవే పండుతాయి. నష్టపోయిన వారు చూస్తూ ఊరుకోరు. సహజంగా ఇది మానవ నైజం. పాలకులుగా ప్రతి అడుగూ ఆచితూచి వేయాలి. న్యాయం ధర్మం వైపు నిలబడాలి. పాలకులు న్యాయం, ధర్మం తప్పితే విషపు గింజలు నాటినట్లవుతుంది. రేపు ఎవరూ నియంత్రించలేని విధంగా ఆ విషపు బీజాలు చెట్లు అవుతాయి.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

VIKAS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (Autonomous) NUNNA, Vijayawada Rural

HIRING FOR THE BELOW POSITIONS

Position	Department	Qualification	Experience/Skills Set
Assistant / Associate Professor	ECE/EEE Mathematics/ Physics/Chemistry	B.Tech./M.Tech M.Sc.	Freshers also can apply
Controller of Examinations	Admin	Ph.D in Engineering Stream	Prior Examination cell experience in Engineering institutions is must
NCC Certified Discipline Incharge (Ex-Army preferred)	Admin	Min SSC	Relevant previous experience in educational setup
Librarian & Asst. Librarian	Library	MLise/Blisc	Relevant exp as Librarian
Networking/ Hardware Admin	IT	B.Tech/ Any degree	Experience in handling server, router, network
Lab /Programming Assistants	ECE/CSE	B.E/B.Tech/ Diplomo/ITI	Freshers also can apply
Bus Incharge	Admin	Intermediate Mech	Prior experience in logistics field will be preferred
Construction Supervisor	Admin	Min SSC	Relavant Experience
Security Guards	Admin	Min SSC	Prior Security guard exp in education institutions

Contact: 94926 41052 (whatsapp)
Interested candidates may send their detailed resume to hiring@vikasinstitutionsnunna.org

నీకు మేలు చేయుదానిని నీవు ద్వేషించవచ్చు. లేదా, నీకు కీడు చేయుదానిని నీవు ప్రేమించవచ్చు. అది నీకు తెలియకున్నా, అల్లాహ్‌కు తెలుసు కనుక ఆయనపై విశ్వాసం నిన్ను అంటిపెట్టుకుని ఉంటుంది.

– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 23 జనవరి 2026

పొంచివున్న పెనుముప్పు

గుక్కెడు మంచినీళ్ల కోసం మున్ముందు ప్రపంచ ప్రజానీకం ఇక్కట్లు పడాల్సి ఉంటుందని నిపుణులు ఎప్పటినుంచో చేస్తున్న హెచ్చరికలు రేపో మాపో నిజం కాబోతున్నాయని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక హెచ్చరిస్తున్నది. మనిషికే కాదు... సమస్త జీవకోటికీ గాలి తర్వాత నీరే ప్రాణాధారం. కానీ మారుతున్న పర్యావరణం, పెరిగిపోతున్న కాలుష్యంతో పాటు మితిమీరిన వినియోగం కారణంగా నీరు శరవేగంతో అడుగంటి పోతున్నదని ఆ నివేదిక చెబుతోంది. ముంచుకురానున్న ఈ ప్రమాద తీవ్రతను తెలియ జెప్పేందుకు నివేదిక కొత్త పదాన్ని ఎంచుకుంది. జల సంక్షోభం, జలగండం వంటివి అలవాటైన పదాలు. సంక్షోభం అనడంలో దాన్ని అధిగమించగలమన్న భరోసా కూడా ఏదో ఒక మూల ఉంటుంది. గండం అని చెప్పడంలో గట్టెక్కగలమన్న విశ్వాసం ఎంతో కొంత ధ్వనిస్తుంది. కానీ ముంచుకురాబోయే ముప్పు ఇంకెంత మాత్రమూ సాధారణ మైనది కాదు. అందుకే ఆ ముప్పును 'జల దివాళా' అంటోంది నివేదిక. ప్రకృతి మనకు వాన రూపంలో, మంచురూపంలో ప్రసాదించే జలరాశి ఆదాయంతో సమానమని, కానీ పొందుతున్న జలరాశిని మించి... చెప్పాలంటే అవసరాలను మించి నదులు, సరస్సులు, చిత్తడి నేలలు, భూగర్భ జలాశయాలు వగైరాల నుంచి మానవాళి పీల్చేస్తున్నదని నివేదిక రూపొందించిన ఐక్యరాజ్యసమితి యూనివర్సిటీకి చెందిన జల, పర్యావరణ, ఆరోగ్యసంస్థ డైరెక్టర్ కావే మదానీ అంటున్నారు. ఆదాయాన్ని మించి వ్యయం చేస్తే సర్వస్వం కోల్పోయిన విధంగానే కుంచించుకుపోతున్న నదీనదాలూ, సరస్సులు, అడుగంటుతున్న భూగర్భ జలాలు జీవకోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తాయని ఆయన భావన. కనీసం ఈ దశలోనైనా మేల్కొంటే ఆ దివాళాను నివారించటం సాధ్యమేనని ఆయన చెబుతున్నారు.

నివేదికను గమనిస్తే ప్రపంచీకరణకూ, ఆవిరైపోతున్న నీటి వనరులకూ ఉన్న అవినాభావ సంబంధం తెలుస్తుంది. ప్రపంచంలోని అతి పెద్ద సరస్సుల్లో 1990 తర్వాతే నీరు అడుగంటుతున్నదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రధాన భూగర్భ జలాశయాల్లో 70 శాతం క్షీణత కనబడుతోంది. యూరోపియన్ యూనియన్(ఈయూ) భూభాగంతో సరిసమానమైన చిత్తడి నేలలు గత 50 ఏళ్లలో అంతరించగా, 1970 దశకం నుంచి చూస్తే హిమానీనదాలు 30 శాతం మేర కొడిగట్టాయి. నీటి వ్యవస్థపై అంతగా ఒత్తిడి లేని ప్రాంతాల్లో సైతం కాలుష్యం వల్ల మంచినీటి కొరత ఏర్పడటాన్ని ఈ నివేదిక ఎత్తిచూపుతోంది. నీటి కోసం భవిష్యత్తులో దేశాల మధ్యా, దేశాల్లో ప్రాంతాల మధ్యా వైషమ్యాలు పెచ్చరిల్లే అవకాశం ఉండొచ్చని అంచనా వేస్తోంది.

నీటి వనరుల క్షీణత దాదాపు అన్ని ప్రాంతాలకూ వ్యాపించింది. ప్రతియేటా కనీసం ఒక నెలరోజులపాటు 400 కోట్లమంది ప్రజానీకం దాహార్తితో ఉంటున్నారు. అఫ్గాన్ రాజధాని కాబూల్ నగరం నీటి లభ్యతను పూర్తిగా కోల్పోనున్న తొలి ప్రపంచ నగరం కాబోతున్నదని నిపుణులంటున్నారు. మెక్సికో నగరమైతే ఏడాదికి 20 అంగుళాల చొప్పున నీరు కోల్పోతోందని చెబుతున్నారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్, లాస్ వేగాస్ నగరాలు, ఇరాన్ రాజధాని తెహ్రాన్‌లలో నీటి పంపిణీకి పరిమితులు విధించక తప్పని స్థితి ఏర్పడినా పాలకులు మాత్రం వాటి విస్తరణను ఆపడం లేదు. 2003–2019 మధ్య ఇరాన్ 200 ఘన కిలోమీటర్ల (7,062 శతకోటి ఘనపుటడుగుల) నీటి నిల్వను కోల్పోయిందని అంచనా. పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికా తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. దక్షిణాసియాలో పెరుగుతున్న పట్టణీకరణ నీటి వనరుల్ని దెబ్బతీస్తోంది.

మన దేశం సంగతికొస్తే ప్రపంచ జనాభాలో మనం 18 శాతం. కానీ ప్రపంచ స్వచ్ఛనీటిలో మన వాటా 4 శాతం. అమెరికా, చైనాల తర్వాత అత్యంత భారీగా భూగర్భ జలాలను వాడుతున్న దేశం మనది. గంగ, యమున, సబర్మతి నదుల్లో పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు వచ్చి కలుస్తున్నాయి. 56 శాతం జిల్లాల భూగర్భ జలాల్లో నైట్రేట్‌లు కలగలిసివుంటున్నాయని తేలింది. విచ్చలవిడి నీటి వినియోగం, జలకాలుష్యం నివారించటంతోపాటు భూగర్భజలాల పెంపునకు చర్యలు తీసుకుంటేనే సమితి నివేదిక చెప్పిన 'జల దివాళా' నుంచి మనల్ని మనం రక్షించుకోగలం. ముప్పు ముంచుకొచ్చే వరకూ పట్టనట్టు ఉండటం క్షేమం కాదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** శు.పంచమి రా.12.31 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** పూర్వాభాద్ర ప.2.01 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర, **వర్జ్యం:** రా.11.20 నుండి 12.53 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.52 నుండి 9.37 వరకు, తదుపరి ప.12.35 నుండి 1.19 వరకు, **అమృత ఘడియలు:** ఉ.6.06 నుండి 7.41 వరకు, **వసంత పంచమి.**

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.46
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

సోషల్ టాక్

'కృత్రిమ' మేధ



మానవ భావోద్వేగాలు, నాటకీయత, ప్రేమ అనే ప్రాథమిక అంశాలను కృత్రిమ మేధ ఒక 'మూస'లా మాత్రమే సృష్టించగలదు. 'షోలే'లో ఠాకూర్ కుటుంబ ఊచకోత' సన్నివేశాన్ని 'ఏఐ' క్షణాల్లో చిత్రీకరించి నమూనా చూపగలదు. కానీ మాకు 23 రోజులు పట్టింది.

– రమేశ్ సిప్పీ, దర్శకుడు

కఠినం

ప్రతి వ్యక్తికీ కఠినమైన నిర్ణయాలు తీసుకుని తీరవలసిన సమయం ఒకటి వస్తుంది. సమాజం మనుగడ సాగించటానికి, అభివృద్ధి చెందటానికి పాలకులు తీసుకోక తప్పని నిర్ణయాలైతే మరింత కఠినంగా ఉంటాయి. కఠినత్వం మేలు చేసేదైతే, కఠినంగానే ఉండాలి.

– భరత్ జగ్‌దేవ్, గయానా ఉపాధ్యక్షుడు

సంస్కృతి

మన సంస్కృతిని మనం కాపాడుకోవాలంటే, ఆ సంస్కృతిని మోసే భాషను మనం కాపాడుకోవాలి. సంస్కృతం భారతీయ నాగరికత డీఎన్ఏ. సంస్కృతాన్ని నేర్చుకోవటం వరకే కాదు, సంస్కృతంలో మాట్లాడాలి కూడా! అప్పుడే అది ప్రజల భాష అవుతుంది.

– చాము కృష్ణ శాస్త్రి, 'సంస్కృత భారతి' వ్యవస్థాపకుడు

తాండవం

కష్టమైన తాండవ నృత్య రూపకాన్ని నేను ఒక్క రోజులో నేర్చుకున్నాను! ఆలోచిస్తే అది ఎలా సాధ్యమైందా అని ఇప్పటికీ నాకు ఆశ్చర్యంగా ఉంటుంది. లోపల మీకు భయంగా ఉన్నా సరే, మీరు ఇవ్వగలిగింది వంద శాతం ఇవ్వటానికి ప్రయత్నించండి. మీరు సాధిస్తారు.

– కీర్తి నాగపురే, నటి

కేలరీలు

బరువు పెరగటం ఆహారం వల్ల కాదు. ఆహారంలోని గ్లూకోజ్ వల్ల కాదు. అతిగా తినే అలవాటు వల్ల పెరుగుతాం. నాకు 30 వచ్చే లోపు నా మూడంకెల బరువును తగ్గించుకోవాలని గట్టిగా తీర్మానించుకున్నాను. తగ్గాను! కేలరీలు లెక్క చూసి తీసుకోండి. మీరూ తగ్గుతారు.

– ఆశిష్ చంచ్లానీ, యూట్యూబర్

ప్రమాదం

మీరు భిన్నంగా లేకపోతే చాలా త్వరగా గమనింపులోంచి అదృశ్యమైపోతారు. పాండా మాదిరిగా కేవలం వెదురు రెమ్మలు, ఆకులు మాత్రమే తినే ప్రాణిలా ఉండిపోతే మీరు త్వరలోనే అంతరించిపోతారు. పాండాకు అది అవసరం. మీకు ప్రమాదం.

– అజయ్ బంగా, 'మాస్టర్ కార్డ్' మాజీ సీఈవో

అధికారం లేని ఆర్థిక రాజధాని

విశ్లేషణ

అజీత్ రానాడే

ముంబై మునిసిపల్ ఎన్నికలను నాలుగేళ్ళు ఆలస్యంగా నిర్వహించారు. రాజ్యాంగ ఉల్లంఘనతో సమానమైన ఈ జాప్యం భారతీయ ప్రజాస్వామ్యం గురించి చెప్పకనే చెబుతోంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకుండా, పర్యవసానాలపై ధ్యాస లేకుండా భారతదేశపు సంపన్న మునిసిపాలిటీ పాలనను సస్పెన్షన్‌లో ఉంచారు. అయితే, మూడవ అంచెలోని రాజ్యాంగపరమైన స్వయం–పాలనా ప్రభుత్వం ఐచ్ఛికమైనది కాదని మనం గుర్తుంచుకోవాలి.

మొత్తం 227 మంది సభ్యుల బృహన్ ముంబై పాలక సంస్థ (బీఎంసీ)లో బీజేపీ 2017 నాటి (82) స్థితిని మెరుగుపరచుకుని ఈసారి 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. శివసేనలో చీలిక దానికి బాగా ఉపయోగపడింది. మహారాష్ట్రలో ఎన్నికలు జరిగిన ఇతర పురపాలక, నగర పాలక సంస్థల ఎన్నికల్లో కూడా కమలమే ఎక్కువచోట్ల వికసించింది.

కానీ, ముంబై ఫలితం కనీసం ఒక చక్కని రాజకీయ భాష్యానికైనా అనువైనదిగా లేదు. ఎందుకంటే, ముంబై మామూలు నగరం కాదు. అదొక నగర రాజ్యం. దాని బడ్జెట్ ముందు దేశంలోని చాలా రాష్ట్రాల బడ్జెట్లు కూడా తక్కువే. అది భారతదేశపు ఆర్థిక రాజధాని. బాలీవుడ్‌కు నెలవు. కార్మికులు పెద్ద సంఖ్యలో వచ్చి వాలే పెద్ద చెట్టు. సృజనాత్మక కళాకారుల ఆట మైదానం. ఆ విధంగా అది సాంస్కృతిక చోదక శక్తి. దాని బహుళత్వం, విస్తృత దృక్పథ స్వభావం దాని సంపదకు ఏమీ తీసిపోనంత విలువైనవి.

బాధ్యత లేని సంస్థలు

అయినా ఎందుకో నామమాత్రపు జవాబుదారీతనమనే జబ్బుతో, ఈ మహా నగరం బాధపడుతోంది. దాని పాలనా విభాగాలు సాలెగూడును తలపిస్తాయి. బీఎంసీ (పౌర సంస్థ), ఎంఎంఆర్‌డీఏ (ప్రాంతీయ ప్రణాళిక), 'బెస్ట్' (రవాణా), ఎంహెచ్ఏడీఏ (గృహ నిర్మాణం), ఎస్ఆర్ఏ (మురికివాడల వాసులకు పునరావాసం), రైల్వేలు... ఇలా చెప్పుకొనేందుకు చాలా ఉన్నాయి. కానీ, ఏ సంస్థా పూర్తి బాధ్యత తీసుకోదు. ఒకదాని పరిధిలోకి ఒకటి చొరబడే వీలుంటుంది. నింద నుంచి తప్పించుకునే మార్గాలను అవి జాగ్రత్తగా రూపొందించుకున్నాయి. ప్రణాళిక– అమలు, రవాణా–భూవినియోగం, హౌసింగ్–కనెక్టివిటీల మధ్య సంబంధం లేదు. నగరం స్తంభిస్తే ఏ సంస్థనూ బాధ్యురాలిగా చేయడానికి లేదు. కనుక బీఎంసీ ఎన్నికలను పర్మిషన్లు, కాంట్రాక్టులు, భారతదేశపు అత్యంత విలువైన పట్టణ జాగ్రఫీని తీర్చిదిద్దగల హక్కుపై పట్టు సంపాదించడానికి జరిగినవిగా చెప్పుకోవాలి.

ముంబైలో వైచిత్రి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అది అసాధారణమైన సంపదను సృష్టిస్తోంది. అయినా, దాని పౌరులు దుర్బలురు. రియల్ ఎస్టేట్ బంగారం అంత విలువైనది. అయినా, పట్టణ జనాభాలో చెప్పుకోతగినంత మంది మురికి వాడల్లో నివసిస్తున్నారు. దేశం మొత్తంమీద లెక్కకు వచ్చే కుబేరుల్లో కొంతమంది ఇళ్ళు అక్కడే ఉన్నాయి. సాధారణ పౌర జీవనం బీటలువారిన ఫుట్‌పాత్‌లు, క్రిక్కిరిసిన రైళ్ళ గుండా సాగిపోతుంది. వర్షా కాలం వచ్చిందంటే, ఇంట్లోకి వరద నీరు రాదనే గ్యారంటీ లేదు.

◆ ముంబైని అంతర్జాతీయ నగరంగా మార్చాలంటే, నగరంలో పరిస్థితులకు ఒకే సంస్థను బాధ్యత వహించేటట్లు చేయాలి. కోశ సంబంధ స్వయం ప్రతిపత్తి ఉండాలి. నియమ నిబంధనల ననుసరించి అనుమతులు లభిస్తాయనే నమ్మకం కలగాలి.

ముంబైని అంతర్జాతీయ ఫైనాన్సియల్ కేంద్రం (ఐఎఫ్‌సీ)గా తీర్చిదిద్దుతామని 2006లో అప్పటి ప్రధాని వాగ్దానం చేశారు. సింగపూర్, దుబాయ్, హాంగ్‌కాంగ్ లేదా లండన్‌లతో పోటీ పడగలిగిన నగరం ఏదైనా ఉందీ అంటే అది ముంబయ్యే! ప్రణాళికలు రచించారు. కమిటీలు వేశారు. రెండు దశాబ్దాలు గడిచినా, ముంబై అంతర్జాతీయ ఫైనాన్షియల్ సెంటర్ కాలేకపోయింది. అది ఇప్పటికీ భారతదేశపు ఆర్థిక రాజధానిగానే ఉంది. అది దేశం ఇచ్చిన పతకం. అంతర్జాతీయ గమ్యస్థానంగా గౌరవం దక్కనే లేదు.

అంతర్జాతీయ ఆర్థిక కేంద్రం?

ఐఎఫ్‌సీ కల సాకారం కాకపోవడానికి బ్యాంకర్లు, వ్యవస్థాపక సామర్థ్యం ఉన్నవారు, న్యాయవాదులు లేదా మూలధనం కొరవడటం కారణం కాదు. అంతర్జాతీయ నగరాలుగా గుర్తింపు పొందడానికి పొందికతో కూడిన పాలన, ఉత్తమ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు పెద్ద స్థాయిలో ఉండటం అవసరం. అవి కొరవడటం ముంబై వైఫల్యానికి కారణం. ఈ విషయంలో గుజరాత్‌లోని 'గిఫ్ట్' సిటీ ముందంజ వేయగలిగింది. ముంబైకున్న సాంస్కృతిక లేదా మార్కెట్ పరిపూర్ణత దానికి ఉండబట్టి కాదు. స్నేహపూర్వక రెగ్యులేషన్, నగదు ప్రోత్సాహకాలు, ఉన్నత స్థాయి నుంచి లభించిన ప్రోద్బలం ఇతోధికంగా తోడ్పడ్డాయి.

ముంబైకున్న ఆర్థిక స్వయం ప్రతిపత్తి పరిమితం. అక్కడి ఆస్తి పన్ను రేట్లను కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ఆకర్షణీయమైన కోస్టల్ రోడ్ ప్రాజెక్టునకు కేంద్రం నుంచో, ఇతర వనరుల నుంచో నిధులు అందాల్సిందే. మెట్రో నెట్‌వర్క్ కూడా చాలావరకు బాహ్య వనరులపైనే ఆధారపడింది.

నిర్మాణం పూర్తయి, అమ్ముడుకాని ఫ్లాట్లు రెండు లక్షలకు పైగా ఉన్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. సబబైన ధరలకు గృహ సదుపాయం, వరద నియంత్రణ, ఘన వ్యర్థాల నిర్వహణ లేదా రోడ్డు మరమ్మతులు వంటివి ఎన్నికల ప్రణాళికల్లో ప్రముఖంగా కనిపించవు. రాయితీలు, ఉచిత బస్సు ప్రయాణాలు మేనిఫెస్టోలలో కనిపించాయి కానీ, వాటికి నిధులు ఎక్కడ నుంచి తెస్తారో పేర్కొనలేదు. ప్రజలకు అత్యంత సన్నిహితంగా ఉండే పాలనా వ్యవస్థ పురపాలక సంస్థే. కానీ, వాటి రాజకీయాలు కూడా రాష్ట్ర రాజకీయాల్లా తయారయ్యాయి.

స్వయం పాలన సాగినప్పుడే...

ట్రిపుల్ (కేంద్ర, రాష్ట్ర, స్థానిక) ఇంజిన్ నినాదం 2017లో మాదిరిగానే మళ్ళీ పనిచేసింది. చీలికలు పీలికల రాజకీయ పర్వంలో ఓటర్లు సుస్థిరతనే ఎంచుకున్నట్లు సంకేతమిచ్చారు. కాస్మోపాలిట నిజంకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. 'మరాఠీ అస్మిత'కు ముప్పు వాటిల్లుతోందంటూ చూపించబోయిన బూచి పనిచేయలేదు.

ముంబై ప్రధాన సమస్య దాన్ని ఎవరు పాలిస్తున్నారు అన్నది ఒక్కటే కాదు. నికరంగా నగర–ప్రభుత్వానికి ఉన్న అధికారాలు ఏమిటన్నది! భారత పబ్లిక్ ఫైనాన్స్, గవర్నెన్సు... రెండూ కూడా నగరాలను రాష్ట్ర ప్రభుత్వాలకు అనుబంధంగానే చూస్తున్నాయి తప్ప, వాటిని స్వయం ప్రతిపత్తి అవసరమైన ఆర్థిక ఇంజిన్లుగా చూడటం లేదు. వాటికి సామర్థ్యాన్ని సమకూర్చుకునే శక్తినిచ్చి, దీర్ఘకాలిక విస్తృత ప్రణాళికలో భాగం చేయడం లేదు. పట్టణాభివృద్ధి శాఖను ముఖ్యమంత్రే అట్టేపెట్టుకోవడం ఊహించదగిన అంశం అవుతోంది. అది బంగారు బాతు లాంటి శాఖ.

అంతర్జాతీయ నగరంగా మారాలని ముంబై నిజంగా భావించే పక్షంలో, దానిలో సంస్థాగతమైన మార్పులు అవసరం. నగరంలో పరిస్థితులకు ఒకే సంస్థ బాధ్యత వహించేటట్లు చేయాలి. వివిధ ఏజెన్సీలను ఒక కోవలోకి తేవాలి. కోశ సంబంధ స్వయం ప్రతిపత్తి ఉండాలి. నియమ నిబంధనల ననుసరించి పర్మిషన్లు తప్పక లభిస్తాయనే నమ్మకం కలగాలి. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతికే గుమాస్తాలా మునిసిపాలిటీ పరిణమించకూడదు.

వ్యాసకర్త ప్రముఖ ఆర్థికవేత్త

రాజకీయ అసమానతలు లేని బడ్జెట్ కావాలి!

ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ ఆకాంక్షల మధ్య భారత ఆర్థిక వ్యవస్థ కీలక దశలో ఉంది. అమెరికాతో వాణిజ్య చర్చల్లో నెలకొన్న ప్రతిష్టంభన, ట్రంప్ సర్కార్ విధిస్తున్న ప్రతీకార సుంకాలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పతనం వంటి సవాళ్లు దేశ ఆర్థికాభివృద్ధిపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విత్త మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత బడ్జెట్లలో రైతులకు, మహిళలకు, యువతకు, మధ్య తరగతి వర్గాలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం... ఈసారి ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి క్లిష్ట సమస్యల నియంత్రణకు ఎటువంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోబోతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

దేశంలో 40 శాతమున్న మధ్యతరగతిని వృద్ధి చోదక శక్తిగా మార్చుకోవాలి. 'జీరో పావర్టీ' లక్ష్యం చేరాలంటే ఈ వర్గం కొనుగోలు శక్తి పెరగాలి. ఈ క్రమంలోనే వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షల నుండి 15 లక్షల రూపాయలకు పెంచుతారనే ఊహాగానాలున్నాయి. అమెరికా సుంకాల ప్రభావం ఎగుమతులపై పడకుండా, దేశీయ వినియోగాన్ని పెంచేలా జీఎస్టీ శ్లాబుల తగ్గింపు తోడ్పడనుంది. జీ–రామ్–జీ బిల్లు ద్వారా పని దినాలను 125 రోజులకు పెంచడం, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు కొనసాగించడం వల్ల నిరుద్యోగం తగ్గుతుంది. 'ప్రధానమంత్రి స్వానిధి' ద్వారా వీధి వ్యాపారులకు భద్రత, గిగ్ వర్కర్ల ప్రయోజనాల పరిరక్షణ, స్వయం సహాయక బృందాల ప్రోత్సాహం సామాజిక భద్రతను పెంచుతాయి.

గ్రామీణ ఉపాధి హామీ పథకం కేవలం పని దినాల పెంపునకే పరిమితం కాకుండా, గరిష్ఠ సంఖ్యలో ప్రజలకు పని కల్పించేలా ఉండాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన లక్ష్యాలను సకాలంలో చేరాలి. రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయాన్ని 10,000 రూపాయలకు పెంచాలి. 'జల్ జీవన్ మిషన్' విస్తరణ, నైపుణ్యాభివృద్ధి, 'పీఎం ఇంటర్న్‌షిప్' వంటి వాటి ద్వారా యువత స్వయం సమృద్ధిని సాధించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి.

వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో కేవలం అంకెలు పెంచితే సరిపోదు, క్షేత్రస్థాయిలో మార్పులు రావాలి. గతేడాది వ్యవసాయంలో ఆరు పథకాలు ప్రకటించినా, రుణ పరపతి, మద్దతు ధరల విషయంలో పురోగతి ఆశించినంతగా లేదు. రక్షణ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతతో పాటు మానవ వనరుల వికాసానికి తోడ్పడే విద్య, ఆరోగ్య రంగాలకు కేటాయింపులు పెంచాలి. విదేశీ సుంకాల ప్రభావం తగ్గించేందుకు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, కొత్త మార్కెట్ల అన్వేషణ ద్వారా ఎగుమతిదారులను ప్రోత్సహించాలి.

బడ్జెట్‌లో రాజకీయ ప్రాధాన్యాలు ఎక్కువవ్వడంతో ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని రాష్ట్రాలకు నిధులు కుమ్మరిస్తూ, కొన్ని ప్రగతిశీల రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయడం సరికాదు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రం మెట్రో రెండో దశ, సాగునీటి ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్ వంటి అంశాల్లో కేంద్ర సహకారం ఆశిస్తోంది. గతంలో 1.65 లక్షల కోట్ల ప్రతిపాదనలు పంపినా ఒక్క రూపాయి అదనంగా ఇవ్వకపోవడం, దేశంలో పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణకు ఐఐఎం కేటాయించకపోవడం విచారకరం. ఇటువంటి అన్యాయమే చాలా రాష్ట్రాలకు జరుగుతోంది. బడ్జెట్ అంటే కేవలం అంకెల గారడీ కాదు. దేశాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ రూపొందించే ఒక బాధ్యతాయుతమైన పద్దుగానే దాన్ని చూడాలి.

– డా॥ తిరుణహరి శేషు
అర్థశాస్త్ర విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం

ఆర్థిక సార్వభౌమత్వానికి దిక్సూచి

విజయవాడ గడ్డపై ఆరు దశాబ్దాల క్రితం ఒక వినూత్న ఆర్థిక సిద్ధాంతం ఆవిర్భవించింది. 1965 జనవరి 23, 24 తేదీలలో జరిగిన భారతీయ జన సంఘ్ జాతీయ మహాసభల్లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 'ఏకాత్మతా మానవతావాదం'ను ప్రతిపాదించారు. నేటి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి మూల సిద్ధాంతమైన ఈ విధానం... దేశ సంస్కృతి, అవసరాలు, అవకాశాలను ప్రతిబింబించేలా రూపొందింది. పెట్టుబడిదారీ, కమ్యూనిజం, సోషలిజం వంటి పాశ్చాత్య పోకడల లోటుపాట్లను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన దీన్‌దయాళ్, భారత మట్టి వాసన తెలిసిన ఆర్థిక నమూనాను ముందుకు తెచ్చారు. శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మల కలయికతోనే మనిషి సంపూర్ణ వికాసం సాధ్యమని, వీటిని సమన్వయం చేస్తూ ఆర్థిక ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి అందాలన్నదే ఈ సిద్ధాంత సారాంశం.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

భారతదేశ ఆర్థిక స్థితిగతులను విశ్లేషిస్తూ, వ్యవసాయ రంగమే జాతీయ ఆదాయానికి ప్రధాన వనరుగా ఆయన గుర్తించారు. వ్యవసాయం ద్వారా వచ్చే మూలధనంతోనే పారిశ్రామికీకరణకు బలమైన పునాది వేయవచ్చని ఆనాడే అన్నారు. భారీ పరిశ్రమల వల్ల కార్మికులు తమ గ్రామాలు, కుటుంబాలకు దూరమై కేవలం యంత్రాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా భారీస్థాయిలో ఉపాధి కల్పించవచ్చని సూచించారు. స్థానిక సాంకేతికత, శ్రమతో కూడిన ఉత్పత్తి వ్యవస్థలే దేశానికి శ్రీరామరక్ష అని ఆయన బలంగా విశ్వసించారు. ఆర్థిక వ్యవస్థకు 'స్వదేశీ', 'స్వావలంబన' అనేవి జీవ నాడులని ఆయన అభివర్ణించారు.

పాలకులు, సమాజంలోని ధనికులు సరళ జీవనాన్ని ఆదర్శంగా చూపితేనే సాధారణ ప్రజల్లో పొదుపు పట్ల ఆసక్తి పెరుగుతుందనీ, అది ఉత్పత్తికి దోహదం చేస్తుందనీ దీన్‌దయాళ్ హితవు పలికారు. ప్రభుత్వాలను సంపదకు యజమానులుగా కాక, ప్రజల శ్రమకు సంరక్షకులుగా (ట్రస్టీలుగా) మాత్రమే చూడాలన్నారు. విదేశీ సాయంపై అతిగా ఆధారపడటం ఆర్థిక అభివృద్ధికి గొడ్డలిపెట్టు అని ఆయన తన 'ఇండియన్ ఎకనామిక్స్' గ్రంథంలో హెచ్చరించారు. ఆర్థిక కార్యకలాపాల్లో వికేంద్రీకరణ అవసరమని పదేపదే చెప్పారు. ప్రస్తుత ప్రపంచ వాణిజ్య యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ఆరు దశాబ్దాల క్రితం ప్రతిపాదించిన ఈ 'ఏకాత్మతా మానవతావాదం' నేటికీ అత్యంత సమకాలీనంగా ఉంది.

– ఆచార్య వై.వి. రామిరెడ్డి | శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి
(పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'ఏకాత్మతా మానవతా సిద్ధాంతా'నికి నేటితో 60 ఏళ్లు)

ఏడు పదుల ప్రపంచం

ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం, ప్రపంచ సగటు ఆయుర్దాయం 73.33 ఏళ్లు. అత్యధిక ఆయుఃప్రమాణం ఉన్న దేశం మొనాకో (86.37 ఏళ్లు), అత్యల్పం నైజీరియా (54.46). ఇండియాలో ఇది 72 ఏళ్లు.



ప్రధానమైన పది దేశాలు

దేశం	సగటు ఆయుర్దాయం (ఏళ్లలో)
స్విట్జర్లాండ్	84.06
జపాన్	84.04
స్పెయిన్	83.88
ఇటలీ	83.7
కొరియా	83.43
స్వీడన్	83.31
ఇజ్రాయెల్	83.2
కువైట్	83.19
నార్వే	83.11
ఆస్ట్రేలియా	83.05

కర్మ ఆత్మ సంబంధి!

జ్యోతిర్మయం

'ఎల్లవేళలా ధర్మవర్తనులమై జీవనం గడుపుతున్న మేము ఇలా దుఃఖాల పాలవడం; మాకు అన్నిరకాలుగా కీడును కలిగిస్తూ, మమ్మలను ఇబ్బందులకు గురిచేస్తూ పాపకర్ములుగా జీవనం సాగిస్తున్న ధృతరాష్ట్ర కుమారులైన దుర్యోధనాదులు... సదా సుఖాలను అనుభవిస్తూండటం నా మనసును కలతపెట్టగా, నేను ఇలా అనుకుంటూ ఉంటాను: మానవుడు తాను చేసే పాప కర్మలకు ఫలితం ఇక్కడే అనుభవిస్తాడా? లేక పైలోకంలోనా? అలా కాక ఈ లోకంలో కొంత, పై లోకంలో కొంత అనుభవిస్తాడా? మంచి చెడు కర్మల ఫలం ఆ మనిషికి ఎప్పటికైనా చెందకుండా ఉంటుందా? శరీరం నశించడంతోనే కర్మ నశించిపోతుందా?– నా ఈ సందేహాలను తీర్చండి మహాత్మా!' అని అరణ్యవాసంలో మార్కండేయ మహర్షిని అడిగాడు ధర్మరాజు. ఇందులో ధర్మరాజు సందేహాలన్నీ ఒక మామూలు మనిషి ఆలోచనల్లానే ఉంటాయి. ఒక కాలానికి, ఒక యుగానికి అనే పరిమితి లేకుండా, సర్వ కాలాలలోనూ ఈ మామూలు మనిషి ఉంటాడు.

ధర్మరాజు బాధను సానుభూతితో విని అర్థం చేసుకున్న మార్కండేయ మహర్షి ఇలా సమాధానమిచ్చాడని ఆంధ్ర మహాభారతం, అరణ్య పర్వం, చతుర్థాశ్వాసంలోని ఈ కింది పద్యం చెప్పింది.

కం. విను మనుజున కెవ్విధమున / దనజేసిన సుకృతదుష్కృతంబులు నెఱియం / దన కనుభవింప బాలివి; / తనువు సెడుంగాని కర్మతతి సెడ దనఘా! 'ఏ విధంగా చూసినా మానవునికి తాను చేసినట్టి మంచి పనులు, చెడు పనుల ఫలితం పూర్తిగా తానే అనుభవించడానికి వీలయే విధంగా నిర్ణయించబడి ఉంటుంది. శరీరం నశించిపోతుంది కాని చేసిన కర్మల సముదాయం, వాటి ఫలితం ఎప్పటికీ నశించి పోదు!' అని పై పద్యం భావం. కర్మను చేసేది శరీరమే అయినప్పటికీ, కర్మ ఆత్మకు అనుసంధానించబడి ఉంటుంది. శరీరానికి కాదు! ఆ కారణం చేతనే, ఆత్మ ఎలాగయితే అనశ్వరమైనదిగా ఉంటుందో ఆ విధంగానే కర్మల సముదాయం కూడా అనశ్వరమైనవిగా ఉండి ఆత్మతో పాటే ప్రయాణాన్ని సాగిస్తాయి – అని సారాంశంగా తెలుసుకోవాలి.

– భట్టు వెంకటరావు

ఎమ్మెల్యే అండ.. వాగు కబ్జా

రూ.122 కోట్ల వాగు భూమి మాయం

పచ్చపార్టీ నాయకులు పంట పొలాలుగా మార్చిన ఉప్పుటూరు - పోతుకట్ల వాగు ప్రాంతం

- టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి అండతో సుమారు 61 ఎకరాలు దురాక్రమణ
- బాపట్ల జిల్లాలో ఉప్పుటూరు - పోతుకట్ల వాగు కబ్జా
- సాగు భూములుగా మార్చుకున్న కబ్జాదారులు
- వాగు అదృశ్యంతో బ్రిడ్జిలు లేకుండానే వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణం
- దీంతో మొంథా తుపాను సమయంలో పోటెత్తిన వరద
- నీరు వెళ్లే దారిలేక పర్చూరు, నాగులపాలెం జలదిగ్బంధం
- వేల ఎకరాల్లో వరి నీట మునగడంతో అన్నదాతలకు అపార నష్టం
- ఆక్రమణలు తొలగించి వాగును పునరుద్ధరించాలని డిమాండ్

పచ్చ ముఠాల భూ దాహానికి ఓ వాగు పూర్తిగా మాయం కాగా సుమారు రూ.122 కోట్ల విలువ చేసే స్థలం ఆక్రమణల పాలైంది. కబ్జా చేసిన స్థలాన్ని సాగు భూములుగా మార్చేసి పంటలు సాగు చేసుకుంటున్నారు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో మొంథా తుపాను సమయంలో దురాక్రమణ ఫలితం తెలిసివచ్చింది. వాగు ఆక్రమణతో పలు గ్రామాలు, వేలాది ఎకరాల పంట పొలాలు ముంపు బారిన చిక్కుకుని అపారనష్టం వాటిల్లింది. జాతీయ రహదారికి గండ్లు కొట్టించి తాత్కాలికంగా ముంపు ముప్పును తప్పించిన కలెక్టర్ ఆ తర్వాత మళ్లీ ఆక్రమణల జోలికెళ్లలేదు. కబ్జాదారులంతా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అనుచరులు కావడంతోనే ఉన్నతాధికారులు వెనుకడుగు వేస్తున్నారనే చర్చ జరుగుతోంది. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఉప్పుటూరు - పోతుకట్ల వాగు కబ్జా వ్యవహారం ఇది.

సాక్షి ప్రతినిధి, బాపట్ల: ఇసుక నుంచి గనుల దాకా ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న పచ్చముఠాలు వాగులు వంకలను సైతం వదలడం లేదు! బాపట్ల జిల్లా పర్చూరు ప్రాంతంలో ఏకంగా ఉప్పుటూరు – పోతుకట్ల వాగును కబ్జా చేశారు. పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండదండలతో ఉప్పుటూరు గ్రామ సర్వేనంబర్ 13 నుంచి ఉప్పుటూరు వరకు 300 అడుగుల వెడల్పు ఉండే వాగును 2 కి.మీ. పొడవున పూడ్చి చదును చేశారు. వాగు పరిధిలో సర్వే నంబర్లు 8, 12, 13, 13-1, 13 - 4, 13-6, 21-3, 30-1లలో 41 ఎకరాలతోపాటు సమీపంలోనే ఉన్న మరో 20 ఎకరాలు కలిపి సుమారు 61 ఎకరాల వాగు ప్రాంతాన్ని సాగు భూమిగా మార్చి వరి, మొక్కజొన్న తదితర పంటలు పండిస్తున్నారు. వాడరేవు– పిడుగురాళ్ల జాతీయ రహదారి ఈ వాగుమీదుగా వెళ్లడంతో భూముల ధరలు ఆకాశాన్నంటాయి. గతంలో రూ.10 లక్షలు ఉన్న ఎకరం ఇప్పుడు రూ.2 కోట్లు పలుకుతోంది. 60 ఎకరాలకు పైగా ఉన్న ఆక్రమిత భూముల విలువ సుమారు రూ.122 కోట్లు పైమాటే. వాగును పరిరక్షించాల్సిన డ్రైనేజీ, రెవెన్యూ అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని చారిత్రక వాగును పచ్చనేతలకు అప్పగించినట్లు ఆరోపణలున్నాయి. కబ్జాదారులంతా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అనుచరులు కావడంతో ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

మొంథా ముంచేయడంతో..

గత ఏడాది వచ్చిన మొంథా తుపాను ఉప్పుటూరు వాగు కబ్జా వ్యవహారాన్ని బయటపెట్టింది. వాగు కబ్జాకు గురికావడంతో వరదనీరు పర్చూరు, నాగులపాలెం గ్రామాలను చుట్టుముట్టింది. అప్రమత్తమైన కలెక్టర్ వినోద్ కుమార్ పర్చూరు ప్రాంతం మ్యాపును పరిశీలించగా వాగు భౌతికంగా కనిపించలేదు. దీంతో మ్యాపులో చూపించిన ప్రకారం రెండు చోట్ల జాతీయ రహదారికి పెద్ద గండ్లు కొట్టించడంతో గ్రామాలకు వరద ముప్పు తప్పింది. అయితే ఉప్పుటూరు, వీరన్నపాలెం, పోతుకట్లతోపాటు కారంచేడు, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల పరిధిలో 50 వేల ఎకరాల మేర వరి పంట నీట మునిగిపోయింది. పది రోజులపాటు నీటిలోనే ఉన్న వరి కుళ్లిపోవడంతో రైతులు రూ.వందల కోట్ల మేర నష్టపోయారు. ఈ ఉపద్రవానికి ఉప్పుటూరు – పోతుకట్ల వాగు కబ్జానే కారణమని గుర్తించినప్పటికీ ఉన్నతాధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

భూసేకరణలోనూ దాచిపెట్టి..

ఉప్పుటూరు వాగును అధికార పార్టీ నేతలకు అప్పగించిన అధికారులు దానిని కప్పిపుచ్చుకునేందుకు మరో తప్పిదం చేశారు. వాడరేవు – పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణ సమయంలో పర్చూరు ప్రాంతంలో ఉప్పుటూరు – పోతుకట్ల వాగు ఉన్న విషయాన్ని బయటకు పొక్కనివ్వకుండా చేశారు. భూసేకరణలోనూ దీన్ని దాచి పెట్టారు. దీంతో వాగు ఉన్న ప్రాంతంలో బ్రిడ్జిలు, కల్వర్టులు లేకుండానే రహదారిని నిర్మించారు. ఫలితంగా వరద ప్రవాహం గ్రామాలతోపాటు వేల ఎకరాల్లో పంట పొలాలను ముంచెత్తింది.

ఏలూరి ఒత్తిడితో కలెక్టర్ వెనుకడుగు?

శతాబ్దాలుగా సహజసిద్ధంగా ప్రవహిస్తున్న ఉప్పుటూరు – పోతుకట్ల వాగు కబ్జాకు గురైన ప్రాంతాన్ని కలెక్టర్ గుర్తించినప్పటికీ కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. తుపాను సమయంలో పర్చూరు వద్ద జాతీయ రహదారికి గండి కొట్టిన ప్రాంతంలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ ఆదేశించగా, సదరు నిర్మాణ సంస్థ చిన్నపాటి కల్వర్టులు నిర్మించి చేతులు దులిపేసుకుంది. దీంతో వరదనీరు బయటకు వెళ్లే పరిస్థితి లేదు. భవిష్యత్‌లోనూ ముంపు ముప్పు పొంచి ఉంది. జాతీయ రహదారి ప్రాంతంలో ఆక్రమణల్ని తొలగించి వాగును పునరుద్ధరించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకుంటారని భావించినా ఆయన మిన్నకుండిపోవడం చర్చనీయాంశంగా మారింది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఒత్తిళ్లతోనే కలెక్టర్ వెనక్కి తగ్గినట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. రహదారి నిర్మాణ సమయంలో కబ్జాదారులు అడ్డు తగలడంతో జాతీయ రహదారుల సంస్థ బ్రిడ్జిలను నిర్మించలేదని డ్రైనేజీ విభాగం డివిజినల్ అధికారి మల్లిఖార్జునరావు చెబుతుండగా.. పర్చూరు తహసీల్దారు బ్రహ్మయ్యను ఆక్రమణల విషయమై స్పందన కోరేందుకు ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు.

దర్గా ప్రాంగణంలోనూ పచ్చ రాజకీయాలే!

బారాషహీద్ దర్గా వద్ద లోకేశ్ జన్మదిన ఫ్లెక్సీ ఏర్పాటు

నెల్లూరు సిటీ: మంత్రి లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీల ఏర్పాటులో టీడీపీ నేతలు అత్యుత్సాహం ప్రదర్శించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా ప్రాంగణంలో రాజకీయ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. టీడీపీ నేతల తీరుపై ముస్లిం మతపెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు 'సాక్షి' స్టడీ మెటీరియల్ పంపిణీ

దుత్తలూరు: పదో తరగతి విద్యార్థుల కోసం 'సాక్షి' రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను గురువారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలంలోని నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, దుత్తలూరు జెడ్పీహెచ్‌ఎస్, ఏపీ మోడల్ స్కూల్, నర్రవాడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.

టోక్యో ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పోలో మెరిసిన శ్రీసిటీ

శ్రీసిటీ (సత్యవేడు): జపాన్‌లోని టోక్యోలో జరిగిన 'ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో – 2026'లో శ్రీసిటీ మెరిసింది. బుధవారం మొదలైన ఈ ఎక్స్‌పో శుక్రవారం వరకు జరుగుతుంది. ఆసియాలోనే అతి పెద్ద ఆటోమోటివ్ టెక్నాలజీ ఎక్స్‌పో అయిన టోక్యో ఎక్స్‌పోలో శ్రీసిటీ సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశం లభించడంతోపాటు ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్‌కు అంతర్జాతీయ ప్రతినిధుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. శ్రీసిటీలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను సీనియర్ వైస్ ప్రెసిడెంట్(మార్కెటింగ్) ఆర్.శివశంకర్, ఏజీఎం(మార్కెటింగ్)జి.హరి సందర్శకులకు వివరించారు.

సహజీవనం చేస్తున్న మహిళ ముక్కు కోసిన వ్యక్తి

పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మారుతీనగర్‌లో దారుణం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న చెరుకూరి మరియమ్మ, కంపా వెంకట్రావు కొన్నేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. ఇటీవల ఇద్దరికీ తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం మరియమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా వెంకట్రావుతోపాటు రాజేష్ అనే వ్యక్తి తమ వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె ముక్కు కోసి పరారయ్యారు. తీవ్ర రక్తస్రావం కావటంతో స్థానికులు ఆమెను పిడుగురాళ్లలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కన్నుల పండువగా శ్రీరామ శోభాయాత్ర

కడప సెవెన్ రోడ్స్: కడప నగరంలో గురువారం శ్రీరామ మూడో మహా శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో చిన్నచౌకులోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ఉదయం యాత్ర ప్రారంభమై సాయంత్రం హౌసింగ్‌బోర్డు శ్రీ కోదండ రామాలయానికి చేరుకోవడంతో పరిసమాప్తమైంది. తొలుత ప్రత్యేక రథంపై సీతారాముల ఉత్సవ మూర్తులను కొలువు దీర్చారు. అర్చక బృందం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శోభాయాత్ర అత్యంత వైభవంగా కోలాటాలు, కేరళ వాయిద్యాలు, భజరంగి హనుమాన్ విన్యాసాలు, డ్రమ్స్, డీజే, చెక్కభజన, బాణసంచా వంటి పలు ప్రదర్శనలతో కోలాహలంగా సాగింది. డ్రోన్ హనుమంతుడి దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధిక సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కామినేనికి కొల్లేరు వాసుల నిరసన సెగ

- కొల్లేరుపై మీ బూటకపు మాటలు నమ్మం
- మిమ్మల్ని నమ్మి ఓట్లు వేస్తే మా పొట్టలు కొడుతున్నారు
- చెరువుల విషయంలో అటవీ శాఖను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారు?
- వైఎస్సార్‌సీపీ పాలనలో మాకు ఆ ఇబ్బందుల్లేవు
- కామినేనిపై కొల్లేరు పెద్దల ఆగ్రహం

బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌ను నిలదీస్తున్న మాజీ సర్పంచ్ సుబ్బరాజు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఏలూరు జిల్లా కైకలూరు బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌కు కొల్లేరు వాసుల నుంచి నిరసన సెగ తగిలింది. కొల్లేరు చేపల చెరువుల విషయంలో మీ బూటకపు మాటలు నమ్మం..వైఎస్సార్‌సీపీ పాలనలో అటవీ అధికారులు మా చెరువుల దగ్గరకు రాలేదు. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది అంటూ ఎమ్మెల్యే కామినేనిని పెంచికలమర్రు మాజీ సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు నిలదీశారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద 200 మందితో కొల్లేరు పెద్దల సమావేశం గురువారం జరిగింది. కొద్ది రోజులుగా అటవీ శాఖ అధికారులు కొల్లేరులో సాగు చేస్తున్న చేపల చెరువులను ధ్వంసం చేయడానికి ప్రణాళిక రూపొందించారు. దీంతో కొల్లేరు ప్రజలు అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయానికి ఈ నెల 27, 28 తేదీల్లో పాదయాత్ర చేయడానికి సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో కొల్లేరు అంశంపై ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతున్నప్పుడు కొల్లేరు పెద్దలు ఎమ్మెల్యేను నిలదీశారు. కొల్లేరు సమస్యలపై రోడ్లెక్కి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపిస్తే మా పొట్టలు కొడతారా అని ప్రశ్నించారు. వారిని అదుపు చేసే ప్రయత్నం ఎమ్మెల్యే చేసినప్పటికీ ఫలితం లేదు. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి.. చచ్చిపోవాలని ఉంది.. అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌తో కొల్లేరు నాయకులు కలిసే అవకాశం కల్పిస్తానని కామినేని వారికి హామీ ఇచ్చారు.

బీఎస్ఎఫ్ జవాన్‌పై టీడీపీ నేతల దాడి

వెంకటప్రసాద్

సీతారామపురం: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారామపురం మండలంలోని బోడసిద్ధాయపల్లిలో బీఎస్ఎఫ్ జవాన్ జోడు వెంకటప్రసాద్‌పై అదే గ్రామానికి చెందిన టీడీపీ నేతలు దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం మేరకు.. ఒడిశాలో పనిచేస్తున్న ఆయన కుటుంబంతో కలిసి సంక్రాంతికి స్వగ్రామానికి వచ్చారు. ఈ క్రమంలో పాతకక్షలను దృష్టిలో ఉంచుకున్న స్థానిక టీడీపీ నేతలు బంధుగుల ప్రసాద్, శ్రీనివాసులు, వెంకటేష్.. గ్రామ రోడ్డు సెంటర్‌లో ఉన్న జవాన్‌పై మూకుమ్మడిగా దాడి చేసి గాయపర్చారు. అడ్డొచ్చిన తన భార్య లక్ష్మిపై సైతం దాడికి పాల్పడ్డారని ప్రసాద్ వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే స్పందించలేదని, దీంతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. తమ పెద్దల భూమిపై కన్నేసిన పచ్చ నేతలను అడ్డుకుంటున్నాననే నెపంతో కక్ష పెంచుకొని దాడికి పాల్పడ్డారని వాపోయారు. పరస్పర ఫిర్యాదులు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివకృష్ణారెడ్డి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఆర్.సి.నెం. టిఓ/19/2025-26, నిట్ నెం.286 నుండి 295, తేది: 19-01-2026 కార్యపాలక ఇంజినీర్, పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్, నరసరావుపేట వారు గురజాల, వినుకొండ, మాచర్ల నియోజక వర్గములలో 10 పనులకు అంచనా విలువ: రూ.97.00 లక్షలతో ZPGF23%, ZPGF15% W&CW, DMFT క్రింద మంజూరైన పనులకు టెండర్లు తేది: 28-01-2026 నుండి www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.
సం/- కార్యపాలక ఇంజినీర్, పంచాయతీరాజ్ డివిజన్, నరసరావుపేట
DIPR RO No.18848/CL/Advt/1/1/2021-22, Dt: 22-01-2026

ఆవులపై పెద్ద పులి పంజా

బుట్టాయగూడెం: మందలో కట్టేసి ఉన్న ఆవులపై పెద్దపులి దాడి చేసి చంపేసింది. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం, నాగులగూడెం గ్రామాల ప్రజలు ఈ ఘటనతో ఉలిక్కిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట మండలం కావిడిగుళ్ల సమీపంలో ఆవు, లేగదూడపై దాడి చేసి ఏపీలోకి ప్రవేశించిన పెద్ద పులి.. బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం, గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే మార్గంలో గిరిజనులకు బుధవారం కనిపించింది. గురువారం అంతర్వేదిగూడెంలో ఒక ఆవును, నాగులగూడెంలో పొలాల్లో కట్టేసిన ఆవుల మందపై పగటిపూట ఆవు, ఒక లేగ దూడను చంపగా.. రాత్రిపూట మరో రెండు ఆవులను చంపేసినట్లు ములగలంపల్లి సెక్షన్ ఆఫీసర్ కె.రాంబాబు తెలిపారు. ఒకేరోజు పులి రెండుసార్లు దాడి చేయడంతో నాగులగూడెం, చెంచుగూడెం, రేగులకుంట, అంతర్వేదిగూడెం, గాడిదబోరు, పందిరి మామిడిగూడెం, పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

GOVERNMENT OF INDIA
MINISTRY OF TEXTILES
OFFICE OF DEVELOPMENT COMMISSIONER FOR HANDLOOMS
Sant Kabir Handloom Award and National Handloom Award for the year, 2025

Applications duly filled in the prescribed format are invited from the residents of India for the following categories of handloom awards for the year 2025 for their outstanding contribution in the field of Handloom sector. The details are given below:

Sl. No	Name of awards	Category	Sub- Category	No. of Awards
01	Sant Kabir Handloom Award (SKHA)	Weaving	Weaving	03
			Exclusively for women weavers (Sant Kabir Handloom Award-Kamala Devi Chattopadhyay)	01
			Languishing Weaves	01
			Tribal Weaves	01
			Total (A)	**06**
02	National Handloom Award (NHA)	Weaving	Weaving	08
			Exclusively for women weavers (Sant Kabir Handloom Award-Kamala Devi Chattopadhyay)	02
			Young Weavers (age not more than 30years)	01
			Divyang Weavers	01
			Languishing Weaves	01
			Tribal Weaves	01
		Design Development		02
		Marketing of Handloom products		02
		Start-up ventures/ Producer company		01
			Total (B)	**19**
			Total (A + B)	**25**

2. For more information regarding eligibility criteria, age, experience, application form etc., details can be downloaded from the website of Office of the Development Commissioner for Handlooms (www.handlooms.nic.in) For any information assistance, applicant may contact nearest Weavers Service Centre (WSC)
3. Applications are to be submitted in dual mode, i.e., both online and offline. Online applications should be submitted through the My Handlooms portal (https://myhandlooms.gov.in). Additionally, offline applications, duly filled and completed in all respects, along with handwoven samples (wherever applicable), a printout of the online application, and all other required documents, must be submitted to the nearest WSC latest by 23rd March, 2026.

DEVELOPMENT COMMISSIONER (HANDLOOMS)

CBC 41102/11/0008/2526

కొలువైన ట్రంప్ శాంతి మండలి

19 దేశాల అగ్రనేతల సమక్షంలో దావోస్‌లో అధికారికంగా ప్రకటించిన ట్రంప్

- కొత్త కూటమితో ఉక్రెయిన్ యుద్ధం త్వరలో ముగిసిపోనుందన్న ట్రంప్
- ఐరాసతోనూ కలిసి పనిచేస్తానన్న అమెరికా అధ్యక్షుడు
- సభ్యదేశంగా చేరిన పాకిస్తాన్
- గైర్హాజరైన భారత్

దావోస్‌లో బోర్డ్ ఆఫ్ పీస్ చార్టర్‌ను చూపిస్తున్న ట్రంప్

దావోస్/న్యూఢిల్లీ: మాటలతోనే పెనుకుంపట్లు రాజేసే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతికాముకుడి అవతారమెత్తి ప్రపంచ యవనికపై కొత్త కూటమిని కొలువుతీర్చారు. ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశాలు జరుగుతున్న దావోస్ నగరంలో 19 దేశాల అగ్రనేతల సమక్షంలో బోర్డ్ ఆఫ్ పీస్(శాంతి మండలి)ని ట్రంప్ గురువారం అధికారికంగా ప్రకటించారు. అగ్రనేతల సమక్షంలో సంబంధిత పత్రంపై ట్రంప్ సంతకం చేసి కొత్త కూటమిని ఉనికిలోకి తీసుకొచ్చారు. ఐక్యరాజ్యసమితికి ప్రత్యామ్నాయంగా తన కనుసన్నల్లో పనిచేసేలా గాజా పునర్‌నిర్మాణ, అభివృద్ధి మాటున శాంతి మండలిని ఏర్పాటుచేస్తున్నారన్న తీవ్ర ఆరోపణలను ట్రంప్ ఈ సందర్భంగా తోసిపుచ్చారు. '' శాంతి మండలిలో భాగస్వాములుగా ఉండేందుకు ప్రతి దేశం అమితాసక్తి కనబరుస్తోంది. ఇవేగాక మరెన్నో దేశాలతో కలిసి పనిచేస్తాం. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితితో కలిసి పనిచేస్తా. ఇప్పుడిప్పుడే ఎన్నో మంచి విషయాలు జరుగుతున్నాయి. ఐరోపా, అమెరికా, పశ్చిమాసియాలో పరిస్థితులు సద్దుమణుగుతున్నాయి. ఏడాది క్రితం యుద్ధాలతో ప్రపంచం అగ్నిగోళంగా ఉండేది. ఇది చాలా మందికి తెలీదు. సమకాలీన పరిస్థితుల పర్యవసానంగా ఏర్పడిన ఈ 'శాంతి మండలి' అంతర్జాతీయ కూటముల్లో ఒకటిగా గొప్పదిగా ఉండబోతోంది. శాంతి మండలి అనేది ప్రపంచానికి చాలాచాలా ప్రత్యేకమైంది. ఐక్యరాజ్యసమితిలో ఎంతో సత్తా ఉంది. ఒక పశ్చిమాసియాలో ఇజ్రాయెల్–హమాస్ యుద్ధమేకాదు ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల ముగింపు కోసం ఐరాసతో కలిసి పనిచేస్తా. ఐరాస, కొత్త శాంతి మండలి కలిసి పనిచేస్తే అది ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచిపోతుంది. ముఖ్యంగా పశ్చిమాసియాకు కొత్త రోజులొస్తాయి. గాజా యుద్ధం దాదాపు చివరి దశకు చేరుకుంది. అక్కడక్కడా చెదురుమదురు సంఘటనలు జరుగుతున్నా వాటిని మనం ఆపేయబోతున్నాం. వాగ్దానం చేసినట్లు హమాస్ వాళ్లు ఆయుధాలు విడనాడాలి. ఆయుధాలను త్యజించని రోజున అదే వాళ్లకు ఆఖరి రోజు అవుతుంది'' అని ట్రంప్ హెచ్చరించారు. కొత్త కూటమితో ఉక్రెయిన్ యుద్ధం త్వరలో ముగిసిపోనుందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

35 దేశాలతో మొదలు..

35 దేశాలతో శాంతి మండలిని ఆరంభిస్తున్నామని ట్రంప్ తెలిపారు. వేదికపై ఆసీనులైన పలువురు అగ్రనేతలను ట్రంప్ పేరుపేరున పొగిడారు. తనతో కలిసి ముందడుగువేస్తున్నందుకు అభినందించారు.

మండలిలో చేరతామన్న దేశాలు

ఖతార్, సౌదీ అరేబియా, అర్జెంటీనా, మంగోలియా, పాకిస్తాన్, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉజ్బెకిస్తాన్, వియత్నాం, ఇండోనేసియా, జోర్డాన్, అల్బేనియా, అర్మేనియా, అజర్‌బైజాన్, బహ్రెయిన్, బెలారస్, బల్గేరియా, ఈజిప్ట్, హంగేరీ, కజకిస్తాన్, కొసోవో, మొరాకో

సమ్మతి తెలపని దేశాలు..

ఫ్రాన్స్, నార్వే, స్లోవేనియా, స్వీడన్, బ్రిటన్

తటస్థ వైఖరితో ఉన్న దేశాలు

రష్యా, భారత్, సింగపూర్, థాయ్‌లాండ్, ఉక్రెయిన్, ఇటలీ, జర్మనీ, కాంబోడియా, చైనా, క్రొయేషియా, సైప్రస్, గ్రీస్, పరాగ్వే, యూరోపియన్ యూనియన్ కార్యనిర్వాహక విభాగం

''మేమంతా ఎంతో కీలకమైన పనులు చేయబోతున్నాం. ఇంతటి ఘనకార్యాలు చేయడానికి ఇంతకు మించిన వేదిక మరోటి లేదు. వ్యవస్థాపక చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తా. గర్వంగానూ ఉంది'' అని ట్రంప్ అన్నారు. శాంతి మండలి డాక్యుమెంట్‌పై ట్రంప్ సంతకంచేశాక అక్కడి 19 దేశాల అగ్రనేతలను సంతకాలుచేశారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సైతం కార్యక్రమంలో పాల్గొని కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ముష్కరులను ముద్దుచేస్తూ ఉగ్రవాదాన్ని పెంచి అశాంతిని రాజేసే పాకిస్తాన్.. శాంతికాముక బోర్డ్‌లో చేరడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలు దేశాలు శాంతి మండలిలో చేరేందుకు ఆసక్తి చూపించగా ఐరోపా సమాఖ్యలోని కొన్ని సభ్యదేశాలు నిరాకరించాయి. ఆహ్వానం అందుకున్నా ఇంకొన్ని దేశాలు తమ వైఖరిని బయటపెట్టలేదు. భారత్ సైతం ఈ కార్యక్రమం నుంచి దూరంగా ఉండిపోయింది.

గాజా పునర్‌నిర్మాణంలో భాగంగా గాజాను సముద్రతీర ప్రాంతాలకు, రవాణా, ఇంధన మౌలిక వసతులను అద్భుతంగా తీర్చిదిద్దుతామని ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ అన్నారు. ఇదే వేదికపై ఆయన

నేనింకా రియల్ ఎస్టేట్ మనిషినే..

నూతన గాజా ఇలా ఉండబోతోందంటూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. '' సముద్రతీర ప్రాంతం ఎంత బాగుందో చూడండి. బీచ్‌లతో అలరారుతున్న గాజా స్ట్రిప్‌లో ఆకాశహర్మ్యాలను నిర్మించబోతున్నాం. తీరప్రాంత పర్యాటకం ఊపందుకోబోతోంది. ఇన్నాళ్లు ఇదే ప్రాంతంలో కడు పేదరికంలో మగ్గిపోయిన పాలస్తీనియన్లు మేం చేసే అభివృద్ధి తర్వాత అద్భుతజీవనం కొనసాగిస్తారు. భవిష్యత్‌లో సాక్షాత్కారం కాబోయే ఈ భవంతులను చూస్తుంటే నాలోని రియల్ ఎస్టేట్ వ్యాపారి మేల్కొంటున్నాడు. మనస్ఫూర్తిగా చెప్పాలంటే నేను రియల్ ఎస్టేట్ వ్యక్తినే'' అని ట్రంప్ అన్నారు.

కాంగ్రెస్ కార్యక్రమంలో ఉపాధి కూలీల వేషధారణలో రాహుల్, ఖర్గే

ఒక్కటై పోరాడుదాం

- ఉపాధి హామీ కూలీల సదస్సులో రాహుల్ గాంధీ పిలుపు
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి
- వీబీ–జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్

న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. గతంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల వెనుక ఉన్నట్లే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. వీబీ–జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చట్టం రద్దు కోసం కూలీలతో కలిసి పోరాటం సాగించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సందీప్ దీక్షిత్ నేతృత్వంలోని రచనాత్మక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఉపాధి హామీ కూలీల సదస్సులో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి కూలీలు తరలివచ్చారు. తాము పనులు చేసే స్థలాల నుంచి పిడికెడు మట్టి తీసుకొచ్చారు. మొక్కల కుండీల్లో ఈ మట్టిని చల్లారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. పేదలకు హక్కులు కల్పించడమే ఉపాధి హామీ చట్టం అసలు ఉద్దేశమని పేర్కొన్నారు. కూలీలంతా ఏకమై పోరాడితే మోదీ వెనక్కి తగ్గుతారని, ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరిస్తారని చెప్పారు. ఈ సదస్సులో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వ్యవసాయ పనిముట్లను చేతబూని పలుగు పారలు ప్రదర్శించడం విశేషం

పేద కూలీలకు తీవ్ర నష్టం

''పనులు కావాలని కోరుకునేవారు అందుకోసం గౌరవంగా డిమాండ్ చేసే వెసులుబాటు ఉపాధి హామీ పథకంలో ఉంది. పేదలకు పని హక్కు లభిస్తుంది. ఈ ఉద్దేశాన్ని నాశనం చేయడానికి మోదీ సర్కార్ ప్రయత్నిస్తోంది. 2020లో ఇలాగే రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొచ్చింది. పార్లమెంట్ లోపల, బయట రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించాం. దాంతో నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసింది. అప్పుడు రైతులను లక్ష్యంగా చేసుకున్నారు.. ఇప్పుడు పేద కూలీలను టార్గెట్ చేస్తున్నారు. ఉపాధి పనుల కోసం ఏ రాష్ట్రానికి ఎన్ని నిధులు ఇవ్వాలన్నది ఇక కేంద్రమే నిర్ణయిస్తుంది. సహజంగానే బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఎక్కువ నిధులు, విపక్ష పాలిత రాష్ట్రాలకు తక్కువ నిధులు ఇస్తారు. పనులు ఎప్పుడు, ఎక్కడ కల్పించాలి? కూలీలకు ఎంత వేతనం ఇవ్వాలన్నది కేంద్రమే నిర్ణయించబోతోంది. దాంతో కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. స్వాతంత్య్రం ముందునాటి పరిస్థితులను మళ్లీ తీసుకురావాలన్నదే బీజేపీ నాయకుల ఎత్తుగడ. అప్పట్లో రాజు చేతిలోనే మొత్తం అధికారాలు, సంపద ఉండేవి. ఆధునిక భారతదేశ నిర్మాణాన్ని మార్చాలని బీజేపీ పెద్దలు ఆరాటపడుతున్నారు. వారిని అడ్డుకోవాలంటే మనమంతా ఒక్కటై పోరాటం సాగించాల్సిందే. బీజేపీ నాయకులు నిజంగా పిరికిపందలు. మనం కలిసికట్టుగా ముందుకెళ్తే వారంతా పారిపోతారు'' అని రాహుల్ తేల్చిచెప్పారు.

గాంధీజీ పేరును తుడిచిపెట్టే కుట్ర: ఖర్గే

ప్రజల హృదయం నుంచి జాతిపిత మహాత్మాగాంధీ పేరును తుడిచేయడానికి మోదీ ప్రభుత్వం కుట్ర పన్నిందని, అందులో భాగంగానే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని, ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కూలీల సదస్సులో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన అణగారిన వర్గాలను నిర్బంధ కూలీలుగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. పేదలకు ఉపాధి కల్పించే మహత్తర పథకాన్ని రద్దు చేయడం ఏమిటని మండిపడ్డారు. తాను చాయ్‌వాలా అని చెప్పుకుంటున్నారని, నిజానికి ఏనాడూ ఆయన చాయ్ తయారు చేయలేదని, రైళ్లలో తిరుగుతూ విక్రయించలేదని ఖర్గే అన్నారు. చాయ్‌వాలా పేరిట మోదీ చేసేదంతా ఉత్త డ్రామా అని కొట్టిపారేశారు.

సార్వభౌమత్వంపై సంప్రతింపుల్లేవ్

గ్రీన్‌లాండ్ విషయంలో డెన్మార్ ప్రధాని వ్యాఖ్య

కోపెన్‌హాగెన్: తమ దేశ సార్వభౌమత్వ అంశాన్ని ఇతరులతో చర్చించాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని డెన్మార్క్ మహిళా ప్రధాని మెటె ఫ్రెడరిక్సన్ తెగేసి చెప్పారు. పాక్షికంగా డెన్మార్క్ ఏలుబడిలో ఉన్న గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా చేజిక్కించుకుంటామని, ఆర్కిటిక్ ప్రాంతంలో భద్రతపై నాటో కూటమి ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్టేతో సంప్రతింపులు జరిపామని ట్రంప్ ప్రకటించిన వేళ ఫ్రెడరిక్సన్ ఘాటుగా స్పందించారు. '' ఆర్కిటిక్ ప్రాంతంలో భద్రత అనేది నాటో సభ్యదేశాలన్నీ కూర్చుని మాట్లాడుకోవాల్సిన అంశం. నాటో చీఫ్ హోదాలో రుట్టేతో ట్రంప్ మాట్లాడినా ఇబ్బందేంలేదు. కానీ గ్రీన్‌లాండ్ వంటి మాకు సంబంధించిన సార్వభౌమత్వ అంశాలపై ఎవరు మాట్లాడినా ఊరుకోబోం. మా సార్వభౌమత్వ అంశాన్ని ఇంకెవరితోనో చర్చించాల్సిన అగత్యం మాకు లేదు. దావోస్‌లో ట్రంప్, రుట్టే మాట్లాడుకున్నారు. అంతకుముందు, తర్వాత సైతం రుట్టేతో మాట్లాడా. అది కేవలం మర్యాదపూర్వక భేటీ. అందులో గ్రీన్‌లాండ్ అంశం చర్చకు రాలేదు'' అని ఫ్రెడరిక్సన్ స్పష్టంచేశారు.

మన తక్షణ కర్తవ్యమేంటి?

మారిన ట్రంప్ వైఖరితో కొత్త వ్యూహాలపై ఐరోపా దేశాధినేతల చర్చలు

బ్రస్సెల్స్: గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ మొండిపట్టు పట్టడంతో తమ తదుపరి కార్యాచరణపై సమాలోచనలు జరిపేందుకు యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు అత్యవసరంగా సమావేశమయ్యాయి. గురువారం బ్రస్సెల్స్‌లో యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా సారథ్యంలో ఐరోపా మండలి సమావేశాలు ఆరంభమయ్యాయి. డెన్మార్క్ విషయంలో తమకు మద్దతివ్వని ఏడు యూరోపియన్ దేశాలపై 10 శాతం అదనపు సుంకాలను విధిస్తానన్న తన నిర్ణయం నుంచి ట్రంప్ అనూహ్యంగా వెనక్కి తగ్గడంతో ఆయా దేశాలు కాస్తంత ఊపిరిపీల్చుకున్న తరుణంలో ఈ సమావేశాలు జరగడం గమనార్హం. ట్రంప్ శాంతి మండలిలో చేరేందుకు కొన్ని యూరప్‌దేశాలు విముఖత వ్యక్తంచేశాయి. గ్రీన్‌లాండ్ విషయంలోనూ ట్రంప్‌తో విభేదించాయి. ఈ నేపథ్యంలో ఇకమీదట అమెరికాతో ఏదైనా తేల్చుకునేందుకు ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవాలని, ఐక్యంగానే ముందడుగు వేయాలని యూరోపియన్ కౌన్సిల్ సమావేశంలో సభ్యదేశాలు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

మాకు సంబంధం లేదు

గ్రీన్‌లాండ్ వ్యవహారంపై పుతిన్ వ్యాఖ్య

మాస్కో: గ్రీన్‌లాండ్‌ను తమ స్వాధీనం చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చేస్తున్న డిమాండ్‌తో నాటో ఐక్యతకు బీటలు వారుతున్న వేళ ఈ వ్యవహారంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తనదైన శైలిలో స్పందించారు. గ్రీన్‌లాండ్ విషయంలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో తమకు ఎటువంటి సంబంధం లేదని తెగేసి చెప్పారు. బుధవారం రాత్రి మాస్కోలో జరిగిన నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశంలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక కాలనీ మాదిరిగా పరిగణిస్తోంది. అక్కడి ప్రజల విషయంలో క్రూరంగా కాకున్నా, కఠినంగా వ్యవహరించిందన్నది నిజం. అది వేరే విషయం. గ్రీన్‌లాండ్‌పై ఇప్పుడు ఎవరికైనా ఆసక్తి ఉంటుందా అంటే అనుమానమే'అని పేర్కొన్నారు. 'గ్రీన్‌లాండ్‌కు సంబంధించిన పరిణామాలపై మాకెలాంటి ఆందోళన లేదు. ఈ అంశాన్ని వాళ్లే పరిష్కరించుకుంటారని భావిస్తున్నా'అని పుతిన్ తెలిపారు. '1917లో డెన్మార్క్ వర్జిన్ దీవులను అమెరికాకు అమ్మేసింది. ఆ మాట కొస్తే రష్యా 1867లో అలాస్కాను అమెరికాకు 72 లక్షల డాలర్లకు విక్రయించింది'అని ఆయన చరిత్రను గుర్తు చేశారు.

ఆ 100 కోట్ల డాలర్లను గాజాకు ఇచ్చేస్తాం: పుతిన్

మాస్కో: అమెరికా స్తంభింపజేసిన తమ 100 కోట్ల డాలర్ల సొత్తును గాజా పునర్నిర్మాణానికి మళ్లిస్తా మని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన బోర్డ్ ఆఫ్ పీస్ కౌన్సిల్‌కు ఆ ఆస్తులను విరాళంగా అందజేస్తామ న్నారు. బుధవారం మాస్కోలో తనను కలిసిన పాలస్తీనా నేత మహ్మూద్ అబ్బాస్‌కు ఆయనీ విషయం తెలిపారు. ప్రత్యేక పాలస్తీనా దేశం అవతరణ ద్వారానే పశ్చిమాసి యాలో నిజమైన శాంతి, సుస్థిరతలు నెలకొంటాయన్నారు. ఉక్రెయిన్‌పై దురాక్రమణకు పాల్పడినందుకుగాను యూరప్ దేశాలతోపాటు అమెరికా ప్రభుత్వం రష్యా ఆస్తులను స్తంభింపజేయడం తెల్సిందే.

సర్ కారణంగా 110 మంది మృతి

- వారిపై కవితలతో పుస్తకం విడుదల చేస్తా
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల కమిషన్ (ఈసీ) చేపట్టిన ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)తో మానసిక ఒత్తిడులు, భయాందోళన కారణంగా కనీసం 110 మంది ప్రజలు చనిపోయారని సీఎం మమతా బెనర్జీ తెలిపారు. ఈ మరణాలతో తీవ్ర ఆవేదన చెందానన్నారు. ఘటనల నేపథ్యంలో రాసిన 26 కవితల సంకలనాన్ని త్వరలోనే పుస్తకంగా విడుదల చేస్తానన్నారు. గురువారం సీఎం మమత కోల్‌కతాలో 49వ అంతర్జాతీయ పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన సందర్భంగా ఈ విషయం వెల్లడించారు. ఇది తన 162వ పుస్తకం కానుందని చెప్పారు.

జమ్మూలో ఘోరం

- లోయలోకి పల్టీకొట్టిన ఆర్మీ వాహనం
- 10 మంది సైనికుల దుర్మరణం
- 11 మందికి గాయాలు

బందేర్వాహ్/జమ్మూ: ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌లో పాల్గొనేందుకు వెళ్తున్న 10 మంది సైనికులు ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. జమ్మూకశ్మీర్‌లోని డోడా జిల్లాలోని భందేర్వాహ్–ఛంబా అంతర్రాష్ట్ర రహదారిలో 9,000 అడుగుల ఎత్తయిన ఖన్నీ పర్వత ప్రాంతంలో సైనిక వాహనం అదుపుతప్పి లోయలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని భారత ఆర్మీ ఒక ప్రకటనలో పేర్కొంది. విషయం తెల్సిన వెంటనే సైన్యం, పోలీసులు అన్వేషణ, సహాయక చర్యలను ఆరంభించారు. 200 అడుగుల లోతైన లోయలో పడిపోయిన వాహనం నుంచి నలుగురు సైనికుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. 17 మంది సైనికులను ఎలాగోలా పైకి తీసుకొచ్చి ఆస్పత్రుల్లో చేర్పించారు. అయితే వారిలో చికిత్స పొందుతూ ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. సైనిక వాహనం చాలా ఎత్తు నుంచి పల్టీలు కొడుతూ లోయలో పడటంతో ఎక్కువ మంది చనిపోయారని అదనపు డిప్యూటీ కమిషనర్ సుమిత్ భుత్యాల్ వెల్లడించారు.

అసలేమైంది?

ఖన్నీ పర్వతం మీద ఉన్న ఆర్మీ పోస్ట్‌కు చేరుకునేందుకు పలువురు సైనికులు గురువారం మధ్యాహ్నం అత్యంత అధునాతన 'క్యాస్పిర్' ఆర్మీ వాహనంలో బయల్దేరారు. రహదారిలో పాతిపెట్టిన మందుపాతరలు, శక్తివంత పేలుడు పదార్థాలు(ఐఈడీ)లను గుర్తించే, ఉగ్రవాదుల తుపాకీ గుళ్ల వర్షాన్ని సైతం తట్టుకోగల బుల్లెట్‌ప్రూఫ్ వాహనంగా 'క్యాస్పిర్' పేరొందింది. గురువారం అనుకూల వాతావరణంలో వెళ్తున్న సమయంలో డ్రైవర్ చేతుల్లోంచి వాహనం అదుపుతప్పడంతో పక్కనే ఉన్న లోయలో పడిపోయిందని జమ్మూ కేంద్రంగా పనిచేసే వైట్‌నైట్ కోర్ బలగం తన 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్‌పెట్టింది.

దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన ప్రధాని

సైనికుల వీరమరణం ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ''డోడా ఘటన అత్యంత విచారకరం. సాయుధ బలగాల్లో అత్యంత ధైర్యవంతులను కోల్పోయాం. దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన మీ త్యాగాలను జాతిజనులు సదా గుర్తుంచుకుంటారు'' అని ప్రధాని మోదీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తన ఆకాంక్ష తెలియజేశారు. గాయపడిన సైనికులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికార యంత్రాంగానికి ప్రధాని సూచించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రష్యా చమురు నౌక అడ్డగింత!

- బ్రిటన్ నిఘా సమాచారంతో అడ్డుకున్న ఫ్రాన్స్ నేవీ
- నౌకలో భారతీయ సిబ్బంది

పారిస్: ఫ్రాన్స్ నావికాదళం మధ్యధరా సముద్రంలో అనుమానాస్పద చమురు నౌకను అడ్డుకుంది. బ్రిటన్ నిఘా వర్గాలు ఇచ్చిన విశ్వసనీయ సమాచారంతో ఫ్రాన్స్ నేవీ సిబ్బంది గురువారం రంగంలోకి దిగారు. రష్యా నుంచి వస్తున్న నౌకను అడ్డగించి, తదుపరి తనిఖీల కోసం పోర్టుకు తరలించారు. ఆ నౌకపై రష్యా జెండా కాకుండా కొమరోస్ ఐలాండ్స్ జెండా ఉన్నట్లు ఫ్రెంచ్ మారిటైమ్ అధికారులు తెలిపారు. ఇతర దేశాలను తప్పుదోవ పట్టించడానికి తప్పుడు జెండాను ఉపయోగిస్తున్నట్లు వారు అనుమానిస్తున్నారు. నౌకలో భారతీయ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా రష్యా నుంచి చమురు దిగుమతులను చాలాదేశాలు నిలిపివేశాయి. అంతర్జాతీయ చట్టాలను తాము గౌరవిస్తున్నామని, రష్యాపై ఆంక్షలను ప్రభావవంతంగా అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ ఒక పోస్టులో పేర్కొన్నారు. మధ్యధరా సముద్రంలో చమురు నౌకను అడ్డుకోవడంపై ఆయన స్పందించారు. ఫ్రాన్స్ నావికాదళం సిబ్బంది ఆ నౌకపై హెలికాప్టర్‌లో దిగుతున్న ఫొటోను షేర్ చేశారు. ఇదొక షాడో ఫ్లీట్ కావొచ్చని ఆయన పేర్కొన్నారు.

త్రైపాక్షిక చర్చలు మొదలెడతాం

- ఉక్రెయిన్, రష్యా, అమెరికా చర్చలు నేటి నుంచి మొదలు
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో భేటీ
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటన

దావోస్: ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగింపు దిశగా కీలక ముందడుగు వేశామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో గురువారం జెలెన్‌స్కీ ప్రసంగించారు. ''యుద్ధం ముగింపే లక్ష్యంగా శుక్రవారం నుంచి రెండ్రోజులపాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఉక్రెయిన్, రష్యా, అమెరికాల మధ్య త్రైపాక్షిక చర్చలు జరగబోతున్నాయి. అంతకుముందు గురువారమే అమెరికా ప్రతినిధి బృందంతో మేం మంతనాలు జరుపుతాం. మా చర్చల పురోగతిని రష్యాకు వివరించేందుకు మరో అమెరికా బృందం రష్యాకు వెళ్లి పుతిన్ ప్రభుత్వానికి నివేదిస్తుంది. ఆ తర్వాత రష్యా బృందంతో కలిసి అమెరికా, ఉక్రెయిన్ బృందాలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో త్రైపాక్షిక చర్చలు జరుపుతాయి. యుద్ధం పరిసమాప్తి కోసం ఉక్రెయిన్ మాత్రమేకాదు రష్యా సైతం కొన్నిసార్లు త్యాగాలుచేయాల్సి ఉంటుంది. అందుకు రష్యా సిద్ధపడాలి. చర్చలనేవే లేకుండా ఉండటం కంటే ఏదోరకమైన చర్చలకు ప్రయత్నించడం మంచిదే కదా. యుద్ధం ముగిసిపోయేలా మాకు దేవుడి దీవెనలు ఉంటాయని ఆశిస్తున్నా'' అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. '' గత ఏడాది ఇదే వేదికపై ఐరోపా సాయం కోసం వేడుకున్నా. ఆనాడు ఏం మాట్లాడానో అవే మాట్లాడాల్సి వస్తోంది. అప్పటికి ఇప్పటికి పరిస్థితిలో ఏ మార్పూ రాలేదు. 'గ్రౌండ్‌హాగ్ డే' సినిమాలో పాత్రలాగా ఒకే రోజు మళ్లీ మళ్లీ పునరావృతమవుతోంది'' అని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తంచేశారు.

ట్రంప్‌తో జెలెన్‌స్కీ కీలక చర్చలు

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జెలెన్‌స్కీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తర్వాత జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడారు. '' ట్రంప్‌తో భేటీ ఉక్రెయిన్‌కు లబ్ధి చేకూరేలా సాగింది. మేమిద్దరం నేడో, రేపో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమవుతాం. ఆ తర్వాతే త్రైపాక్షిక భేటీ జరగనుంది'' అని అన్నారు. ట్రంప్, జెలెన్‌స్కీ భేటీ వివరాలను పుతిన్‌కు వివరించేందుకు ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ మాస్కోకు వెళ్లనున్నారు. పుతిన్‌తో అమెరికా బృందం భేటీని ట్రంప్ సైతం ధ్రువీకరించారు. ఎలాగైనాసరే ఈసారి చర్చలు విజయవంతంచేసి యుద్ధాన్ని ఆపేస్తామని ట్రంప్ ధీమా వ్యక్తంచేశారు. మరోవైపు దావోస్ పర్యటన ముగించుకుని తిరుగుపయనమైన ట్రంప్‌కు ప్రతికూల వాతావరణం సమస్యగా మారింది. అననుకూల వాతావరణ పరిస్థితుల్లో ట్రంప్ హెలికాప్టర్ ఎగరలేకపోయింది. దాంతో రోడ్డు మార్గంలో ట్రంప్ జ్యూరిచ్‌కు చేరుకుని అక్కడి నుంచి ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానంలో అమెరికాకు తిరుగుపయనమైనట్లు తెలుస్తోంది.

ఒక కేసులో సజ్జన్‌కు విముక్తి

- 1984 సిక్కు వ్యతిరేక జనక్‌పురి అల్లర్ల కేసులో ఢిల్లీ కోర్టు తీర్పు
- సందేహానికి తావులేని రీతిలో ఆధారాల్లేవని జడ్జి వ్యాఖ్య

న్యూఢిల్లీ: 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో ఢిల్లీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌ను నిర్దోషిగా పేర్కొంటూ విడుదల చేసింది. జనక్‌పురి ప్రాంతంలో జరిగిన అల్లర్లకు సజ్జన్ కుమార్ కారణమని సందేహానికి తావులేని రీతిలో నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని పేర్కొంది. బాధితులు, వారి కుటుంబాల ఆవేదనను తాము అర్థం చేసుకోగలమన్న స్పెషల్ కోర్టు జడ్జి దిగ్ వినయ్ సింగ్..భావోద్వేగాలకు అతీతంగా తీర్పు ఉండాలంటూ వ్యాఖ్యానించారు. 'ఈ కేసులో నిందితుడి నేరాన్ని కేవలం సాక్ష్యాధారాల ఆధారంగానే నిర్ధారించాలి. దురదృష్టవశాత్తూ సాక్షులలో ఎక్కువ మంది విన్న మాటలను చెప్పిన వారు, కనీసం నిందితుడి పేరును చెప్పడంలో విఫలమైన వారు ఉన్నారు'అని జడ్జి పేర్కొన్నారు. ఇటువంటి సాక్షులు నిందితుడిని గుర్తించారన్న అంశంపై ఆధారపడటం ప్రమాదకరం, న్యాయం పక్కదారి పట్టడానికి దారితీయవచ్చునని ఆయన అన్నారు. నేరం జరిగిన ప్రాంతంలో సజ్జన్ కుమార్ ఉన్నాడని లేదా అతడిని అక్కడ ఎవరైనా చూశారని చెప్పడానికి ఎటువంటి నమ్మదగిన సాక్ష్యాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. అల్లర్లకు పాల్పడిన గుంపును సజ్జన్ కుమార్ రెచ్చగొట్టినట్లు, ఆ ఘటనకు సంబంధించి ఎటువంటి కుట్ర జరిగినట్లు కూడా ఆధారాలు లేవని 60 పేజీల తీర్పులో తెలిపారు. అందుకే, అతడిని అన్ని ఆరోపణల నుంచి విముక్తి చేస్తూ నిర్దోషిగా ప్రకటిస్తున్నామని తీర్పు వెలువరించారు. సజ్జన్ కుమార్‌కు ఇదివరకే ఇటువంటి నేరాలతో ప్రమేయం ఉందన్న వాదనను న్యాయమూర్తి తిరస్కరించారు. ఒక వ్యక్తి 100 నేరాలలో దోషిగా తేలి ఉండవచ్చు, కానీ 101వ నేరంలో కూడా అతడిని దోషిగా నిర్ధారించాలంటే సందేహానికి తావు లేని బలమైన సాక్ష్యం కచ్చితంగా ఉండాలన్నారు. ఇక్కడ అనుమానాలకు తావుండరాదని తెలిపారు. నిందితుడు సామాన్యుడైనా లేదా పలుకుబడి కలిగిన వ్యక్తయినా చట్టం అందరికీ సమానమేనన్నారు. 'నిందితుడికి భయపడే పరిస్థితులు తగ్గినప్పటికీ, తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన, ఆ ఘటనను స్వయంగా చూసిన సాక్షులు, ఇంత సుదీర్ఘ కాలం తర్వాత కూడా నిందితుడి పేరును చెప్పడంలో ఎందుకు విఫలమయ్యారో చెప్పడానికి తగిన కారణం ఏదీ కనిపించడం లేదు'అని జడ్జి దిగ్ వినయ్ సింగ్ పేర్కొన్నారు. బాధితులు, వారి కుటుంబ సభ్యులు అనుభవించిన మానసిక వేదన అర్థం చేసుకోగలం. కానీ, ఆ వేదన ఈ కోర్టు నిర్ణయానికి అడ్డంకి కాకూడదు. ఈ నిర్ణయం భావోద్వేగాలకు అతీతంగా ఉండాలి'అని ఆయన తెలిపారు. 1984లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అంగరక్షకుల కాల్పుల్లో చనిపోవడంతో ఢిల్లీలో సిక్కులపై దాడులు జరిగాయి. ఢిల్లీలోని జనక్‌పురి, వికాస్‌పురి పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన అల్లర్లకు అప్పటి ఔటర్ ఢిల్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపీగా ఉన్న సజ్జన్ కుమార్ కుట్ర పన్నినట్లు ఆరోపణలున్నాయి. వికాస్‌పురి కేసులో కోర్టు ఇప్పటికీ ఆయన్ను నిర్దోషిగా విడుదల చేసింది. అయితే, సరస్వతీ విహార్ ప్రాంతంలో అల్లర్ల సమయంలో జరిగిన హత్యల్లో ప్రమేయం ఉందన్న ఆరోపణలు రుజువు కావడంతో కోర్టు గతేడాది సజ్జన్ కుమార్‌కు యావజ్జీవ శిక్ష విధించింది. దీంతో, ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నారు.

బాధిత కుటుంబాల తీవ్ర ఆవేదన

సజ్జన్ కుమార్ (ఫైల్)

1984 అల్లర్ల కేసు తీర్పు వెలువడుతుందన్న విషయం తెలిసిన బాధితులు, వారి కుటుంబీకులు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు తరలివచ్చారు. సజ్జన్ కుమార్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాలు లేనందున, ఆయన్ను నిర్దోషిగా విడుదల చేస్తున్నట్లు కోర్టు ప్రకటించగా వారంతా షాక్‌కు గురయ్యారు. 'దుండగులు నిప్పంటించడంతో మా నాన్న నా కళ్లెదుటే మంటలకు ఆహుతయ్యారు. కోర్టుల చుట్టూ తిరిగా. న్యాయం జరుగుతుందని 42 ఏళ్లపాటు ఎదురు చూశా. దశాబ్దాల తరబడి ఆశతో ఎదురుచూసినా, ఇప్పటికీ న్యాయం అందనంత దూరంలోనే ఉంది'అని నిర్మల్ కౌర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల సంఘం కొత్త యాప్ ప్రారంభం

'ఈసీఐనెట్'తో ఇక సరైన సమాచారం లభ్యం

న్యూఢిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ గురువారం కొత్త యాప్ 'ఈసీఐనెట్'ను ప్రారంభించారు. ఓటర్లు, అధికారులు, రాజకీయ పార్టీలకు సరైన సమాచారం అందించడానికే ఈ యాప్‌ను తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. దీంతో తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టడానికి వీలవుతుందన్నారు. ఎన్నికల వ్యవస్థపై ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఇలాంటి యాప్‌ను తయారు చేసుకోవడానికి ఇతర దేశాల ఎన్నికల సంఘాలకు సహకరిస్తామని చెప్పారు. వారి చట్టాల ప్రకారం, వారి భాషల్లోనే యాప్‌ను రూపొందించుకోవచ్చని సూచించారు. ఎన్నికల సంఘానికి సంబంధించి ప్రస్తుతం 40కిపైగా మొబైల్, వెబ్ అప్లికేషన్లు ఉన్నాయి. వీటన్నింటికీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ 'ఈసీ ఐనెట్' యాప్‌ను అభివృద్ధి చేశారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాల సమా చారం ఇందులో ఉంటుంది. వేర్వేరు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొనే అవసరం ఇకపై ఉండదు. కొత్త యాప్‌తో ఓటర్ల డేటాను సులువుగా తెలుసు కోవచ్చు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, ఓటర్ టర్నౌట్ యాప్, సీవిజిల్, సువిధ, సాక్ష్యం, కేవైసీ వంటి యాప్‌లను ఎన్నికల సంఘం ఉపసంహరించుకుంది.

సాక్షి గుంటూరు

శుక్రవారం । 23 । జనవరి । 2026

ఓటరు దినోత్సవంపై అవగాహన

వినుకొండ : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఎస్‌పీ కాలనీ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్నికల అధికారి శ్రీరాములు అవగాహన కల్పించారు.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2,600, గరిష్ట ధర రూ.3,700, మోడల్ ధర రూ.3,000 వరకు పలికింది.

మహాకాళేశ్వరుడికి పూజలు

ఫిరంగిపురం: వేమవరంలోని కోటి ఒక్క లింగాల క్షేత్రం ద్వితీయ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. మహాకాళేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

తిరుమల అన్నప్రసాదానికి రూ.44 లక్షలు విరాళం

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా టీటీడీ నిత్యాన్నదానానికి భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ రూ.44 లక్షలు విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం తిరుమలలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కలిసిన విరాళం మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేశారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఒక రోజు అన్నదాన నిమిత్తం ఈ విరాళాన్ని అందించామని తెలిపారు.

అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు

రొంపిచర్ల: స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో గురువారం ఉదయం అద్భుత దృశ్యం కనపడింది. ఉదయం వేళ గర్భగుడిలో ఉన్న అమ్మవారి మూలవిరాట్‌ను తాకుతూ సూర్యకిరణాలు ప్రసరించాయి. ఈ దృశ్యాన్ని చూసేందుకు ఎక్కువ మంది భక్తులు దేవాలయానికి వచ్చారు. పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేముల బాబు శర్మ పర్యవేక్షించారు.

నేడు కోటప్పకొండలో సామూహిక అక్షరాభ్యాసం



నరసరావుపేట రూరల్: వసంత పంచమిని పురస్కరించుకొని శుక్రవారం కోటప్పకొండ క్షేత్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జెడ్పీ హైస్కూలుకు రూ.1.05 లక్షల విరాళం

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఇరువురు దాతలు రూ.1.05 లక్షల విరాళాన్ని హెచ్‌ఎం కృష్ణానాయక్‌కు అందించారు. గ్రామానికి చెందిన జంపని శ్రీనివాసరావు, కాట్రు కృష్ణారావు గురువారం పాఠశాలను సందర్శించి, విరాళం అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో ప్రహరీ, ప్రార్థన వేదిక, ఓపెన్ ఆడిటోరియం, తదితర నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

రైల్వేగేటు తాత్కాలికంగా మూసివేత

తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేయనున్నట్లు రైల్వే అధికారి కన్నబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు అత్యవసర రహదారి పనుల నిమిత్తం అంజిరెడ్డి కాలనీ, కేసీసీ యార్డ్ మధ్య గల రైల్వే గేటు మీదుగా రాకపోకలను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

బాలకోటి.. ఈ బరితెగింపేంటి?

- పోలీసులతో ఆర్థిక లావాదేవీలు బయటపెట్టిన రౌడీషీటర్
- ఏకంగా సీఐపైనే పీఎస్‌లో ఫిర్యాదు చేయడంలో మతలబేంటో?
- టీడీపీ నేతల అండదండలతోనే అరాచకాలు కొనసాగింపు
- బాపట్ల జిల్లాలో రౌడీషీటర్ వ్యవహారంపై చర్చ

చంద్రబాబు సర్కార్ వచ్చాక పెట్రేగిపోతున్న టీడీపీ రౌడీషీటర్

బాపట్ల జిల్లా చుండూరు మండలం కొత్త నారికేళపల్లి సర్పంచ్‌పై హత్యాయత్నం చేసి, ఆయన తప్పించుకోవటంతో ఆగ్రహం చెందిన టీడీపీ నాయకుడు గుదేటి బాలకోటిరెడ్డి తన అనుచరులతో సర్పంచ్ ఇంటిని ధ్వంసం చేశాడు. ఈ కేసులో ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నాడు. రేపల్లె డీఎస్పీతో తనకు గల ఆర్థిక లావాదేవీలను అతడే స్వయంగా బహిర్గతం చేసి, తాను సాగిస్తున్న అరాచకాలకు పోలీసులతో తనకున్న లాలూచీ వ్యవహారాలను చాటాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. కోడి పందేల కోసం పోలీసు శాఖలో ఒక ఉన్నతాధికారికి రూ.పది లక్షలు ఇచ్చానని బహిరంగంగా చెబుతుండటం ఆ శాఖలో చర్చనీయాంశంగా మారింది.

సాక్షి టాస్క్‌ఫోర్స్: చుండూరుకు చెందిన గుదేటి బాలకోటిరెడ్డి టీడీపీలో తొలుత సాధారణ కార్యకర్త. ప్రస్తుతం బాపట్ల జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎదిగాడు. పదవితోపాటే అతడి ఆగడాలు, అరాచకాలు పెరుగుతూ వచ్చాయి. ఇందుకు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అండదండలు ఉన్నాయని నియోజకవర్గంలో దాదాపు అందరికీ తెలుసు. టీడీపీ ప్రధాన కార్యాలయంపై 2020లో జరిగిన దాడితో బాలకోటిరెడ్డి వెలుగులోకి వచ్చాడు. వైఎస్సార్‌సీపీ అధినేత, అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై బాలకోటిరెడ్డి విమర్శలు చేశాడు. పత్రికల్లో రాయలేని విధంగా దుర్భాషలాడుతూ చెలరేగిపోయాడు. ఆయన వ్యాఖ్యలను పచ్చ మీడియా ప్రముఖంగా ప్రసారం చేసింది.

ముఠా ఏర్పాటు చేసుకుని మరీ..

మండలంలోని ఒక్కో కులానికి చెందిన ఇద్దరు, ముగ్గురు చొప్పున యువకులను దగ్గరకు చేర్చుకుని తనకు తానే బాస్ అయ్యాడు. చిన్న చిన్న పంచాయితీలతో మొదలుపెట్టి ఆర్థిక అవసరాలను తీర్చుకోవటం మొదలుపెట్టాడు. భయానక వాతావరణం సృష్టించి, అందరినీ భయభ్రాంతులు చేయటం ద్వారా పబ్బం గడుపుకోవటం అలవరచుకున్నాడు. ఈ క్రమంలో 2023 జూన్‌లో మోదుకూరులో సొంత మేనత్త ఇంటిపైనే దాడి చేశాడు. మేనత్త కొడుకును కొట్టి, ఆ ఇంటిపై పెట్రోలు బాంబులు వేశాడు. దీనిపై కేసు నమోదైంది. మండలంలోని ఓ గ్రామంలో పుట్టిన రోజు వేడుకలను జరుపుకొన్నపుడు బాలకోటిరెడ్డి కేక్ కట్ చేయకముందే కత్తితో, మరో అనుచరుడు గొడ్డలితో సవాళ్లు చేసిన వీడియో ఇప్పటికీ సోషల్

మీడియాలో ఉంది. చుండూరు మండలంలో టీడీపీకి అతడో కీలక వ్యక్తి అయ్యాడు. అధికార పార్టీ అవసరాలకు నాయకులు అతడిని చేరదీశారు.

అధికారమే అండగా...

చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రౌడీషీటర్ బాలకోటిరెడ్డి మరింత రెచ్చిపోతున్నాడు. వైఎస్సార్‌సీపీ హయాంలో చుండూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి త్రీమెన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన రామిరెడ్డి సుబ్బారెడ్డిపై కొత్తపాలెం రోడ్డులో బాలకోటిరెడ్డి, అతడి అనుచరులు దాడి చేశారు. పోలీసు కేసు పెడితే చంపుతామని బెదిరించారు. సుబ్బారెడ్డి ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా, పోలీసులే అతడిని తీసుకెళ్లి తాడేపల్లిలోని బంధువుల ఇంటి వద్ద విడిచిపెట్టారు. మళ్లీ ఊరిలోకి రావొద్దని ఉచిత సలహా ఇచ్చారు. గత డిసెంబరు 24వ తేదీ రాత్రి అధిక లోడుతో వెళుతున్న లారీ రోడ్డు మార్జినులో ఒరిగింది. ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. అటుగా కారులో వెళుతున్న చుండూరు సీఐ ఆనందరావు కారు ఆపి దిగారు. ఎదురుగా వస్తున్న బాలకోటిరెడ్డి తన వాహనంలో దూసుకొచ్చాడు. 'కారు రోడ్డు మీద ఆపిందెవర్రా' అంటూ గద్దించాడు. ఆ సమయంలో సీఐతో వాగ్వాదం జరిగింది. ఆ క్రమంలో సీఐ కాలర్‌ను పట్టుకున్నాడని ప్రచారం జరిగింది. పైగా సీఐపైనే పోలీస్‌స్టేషనులో ఎదురు కేసు పెట్టటం గమనార్హం. దీనిపై చుండూరు మండలంలో పెద్ద చర్చ నడిచింది.

కోడి పందేల నిర్వహణ

సంక్రాంతి కోడిపందేలు బాలకోటిరెడ్డికి కలిసొచ్చాయి. కొత్తనారికేళ్లపల్లికి దగ్గర్లోనే బరులు ఏర్పాటు చేశాడు. బరి దగ్గరకు ప్రవేశం కూడా టాక్ ఆఫ్ ది మండల్ అయింది. ముందు ఒక వాహనంలో సెక్యూరిటీ వాళ్లు, తర్వాత వాహనంలో గన్‌మెన్ వచ్చాక మూడో వాహనంలో రంగప్రవేశం చేయటం చూసి, అంతా ముక్కున వేలేసుకున్నారట! కోడిపందేలకు బౌన్సర్లనూ నియమించుకున్నాడు. ఆ పందేల తర్వాతనే కొత్తనారికేళపల్లి సర్పంచ్‌పై దాడికి దిగాడు. ఆ చిన్న గ్రామంలోని యాదవ వర్గీయుల్లో పార్టీల విభేదాలను ఆసరాగా తీసుకుని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ ఇంటిపై అనుచరులతో దాడికి తెగబడ్డాడు. ఆ రోజుతో సర్పంచ్ వర్గమంతా గ్రామాన్ని విడిచివెళ్లింది. దాడికి ముందు, తర్వాత కూడా రేపల్లె డీఎస్పీతో ఫోనులో మాట్లాడాడు. ఆ కాల్ హిస్టరీని, డీఎస్పీతో ఆర్థిక లావాదేవీలను బహిర్గతం చేయటం ద్వారా తనను ఈ కేసులోంచి బయటకు తేవాలని పోలీసు అధికారులను బ్లాక్ మెయిల్ చేసినట్టేనని చెబుతున్నారు. ఇకనైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ వసూళ్లు

మండలంలో రేషను బియ్యాన్ని కొనుగోలు చేసి రీసైక్లింగ్‌తో విక్రయిస్తుండే ఒక రైస్‌మిల్లరు నుంచి నెలకు రూ.లక్షకుపైగా మామూళ్లను బాలకోటిరెడ్డి వసూలు చేస్తారని చెబుతారు. మామూళ్లు అందటం ఆలస్యమైతే అసలు సహించడట! అలా జరిగితే మిల్లుకు వెళ్లే విద్యుత్ సరఫరా ఆపించిన ఘనుడని చెప్పుకొంటారు. దీంతోపాటు ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వంలో చుండూరులోని సిండికేట్ చేసిన నాలుగు మద్యం షాపుల్లోనూ ప్రధాన వాటాదారుడని సమాచారం. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆశీస్సులు ఉండటం, పోలీసు అధికారుల సహవాసం, కావాల్సిన ఆదాయం అందుబాటులో ఉండటంతో తన అరాచకాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులు జమ

- మూడు నెలలుగా బిల్లుల కోసం వార్డెన్ల ఎదురుచూపు
- 'సాక్షి' కథనానికి స్పందించిన చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి ఎఫెక్ట్

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లకు గత సంవత్సరం అక్టోబర్ నుంచి డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. బడ్జెట్ ఉన్నప్పటికీ బిల్లులకు సంబంధించిన నిధులు విడుదల చేయకపోవడంతో హాస్టల్ వార్డెన్లు అప్పు చేసి విద్యార్థులు భోజనం పెడుతున్నారు. దీనిపై సాక్షి దినపత్రికలో ఈ నెల 21వ తేదీన 'సంక్షేమం'లో సంక్షోభం అనే కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించి హాస్టళ్లకు డైట్ బిల్లులను 22వ తేదీన ప్రభుత్వం విడుదల చేసింది. వార్డెన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్యవేణి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, వార్డెన్లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. డైట్ బిల్లులు చెల్లింపుల్లో ఆలస్యమైతే, మెను సక్రమంగా అమలు చేయని పక్షంలో వార్డెన్లతో పాటు ఏఎస్‌డబ్ల్యూఓలు, ఆపై అధికారులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు సమాచారం. గుంటూరు జిల్లా సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని సరిదిద్దుకోకపోతే బదిలీ చేయక తప్పదని డెప్యూటీ డైరెక్టర్‌కు చురకలు అంటించారని సమాచారం.

'పది' పైనే గురి

- టెన్త్ పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు
- మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు
- ప్రభుత్వ పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక
- గుంటూరు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల సంఖ్య 490
- పరీక్షలకు హాజరు కానున్న 27,260 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 149 పరీక్ష కేంద్రాలు

గుంటూరు ఎడ్యుకేషన్: మార్చి 16 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు తదేక దీక్షతో సన్నద్ధమవుతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పరీక్షల్లో అధిక మార్కుల సాధన దిశగా వారిపై శ్రద్ధ చూపిస్తున్నారు. గుంటూరు జిల్లాలోని 490 ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్, సాంఘిక, బీసీ సంక్షేమ, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల నుంచి పరీక్షలకు సన్నద్ధమవుతున్న 27,260 మంది విద్యార్థుల కోసం 149 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపారు.

- ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పరిధిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో వంద రోజుల ప్రణాళిక

కను అమలు చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారు.

- మారుమూల ప్రాంతాల నుంచి సుదూర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు వచ్చి సాయంత్రం వరకు తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళ అల్పాహారం లేక అర్ధాకలితో ఉంటున్నారు.
- దీనిపై తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆదేశాలతో ఇటీవల పలు మండలాల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని అల్పాహారం అందజేత ప్రారంభించారు.
- పరీక్షల్లో అధిక మార్కుల సాధన కోసం జిల్లా పరిషత్ ద్వారా ముద్రించిన విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను ప్రభుత్వ పాఠశాలల్లోని టెన్త్ విద్యార్థులకు పంపిణీ చేశారు.
- జెడ్పీ నిధులతో ప్రతి ఏటా స్టడీ మెటీరియల్‌తో పాటు అల్పాహారానికి సైతం నిధులు కేటాయిస్తున్న పరిస్థితుల్లో ఇప్పటి వరకు జెడ్పీ నుంచి అల్పాహారం కోసం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం

బ్యాంకు ఉద్యోగుల నిరసన ర్యాలీ

గుంటూరు నగరంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

కొరిటెపాడు (గుంటూరు వెస్ట్) : బ్యాంకు ఉద్యోగుల డిమాండ్ల సాధనలో భాగంగా గురువారం గుంటూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశంలో తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలు వారి డిమాండ్ల సాధనకు ఈనెల 27న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా బ్యాంకు యూనియన్స్ యునైటెడ్ ఫోరం తరపున దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో నిర్వహించిన ప్రదర్శనలో బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ రంగంలో వారంలో ఐదు రోజుల పనిని అమలు చేయడానికి ప్రభుత్వ అనుమతి కోరారు. ప్రస్తుతం 2, 4వ శనివారాలు ఇప్పటికే సెలవులుగా ఉన్నాయి. మిగిలిన శనివారాలను కూడా సెలవులుగా ప్రకటించాలని కోరారు. గుంటూరులో యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో గుంటూరు మాడ్యూల్ ఎస్.బి.ఐ. ఆఫీసర్స్ అసోసియేషన్ సీఆర్ఎస్ కె.ఆర్.వి.జయకుమార్, ఎస్.బి.ఐ.స్టాఫ్ యూనియన్ డీజీఎస్ కె. కోటిరెడ్డి, ఎ.జి.ఎస్. పి.ఎస్. రంగసాయి, యు.ఎఫ్.బి.యు.అడ్వైజర్ పి.కిషోర్, యు.ఎఫ్.బి.యు. ప్రెసిడెంట్ రవిచంద్రారెడ్డి, యు.ఎఫ్.బి.యు. జిల్లా కన్వీనర్ మహమ్మద్ సయ్యద్ బాషా, యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ సెక్రటరీలు ఎం. రాంబాబు, పి. కళ్యాణ్, ఎ.పి.టి.బి.ఇ.ఎఫ్. ప్రెసిడెంట్ రామకృష్ణ, బెఫి స్టేట్ ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు, ఇతర నాయకులతో పాటు వివిధ శాఖల లోకల్ సెక్రటరీలు, బ్యాంక్ సిబ్బంది పాల్గొని పెద్దఎత్తున తమ నిరస తెలిపారు.

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు - గుంటూరు

మిర్చి యార్డు సమాచారం
(గురువారం ధరలు)



వచ్చిన బస్తాలు	82,779
అమ్మకాలు	79,945
నిల్వ	19,434

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,000–22,000
నంబరు–5	13,500–22,000
341	14,000–25,000

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	12,000–19,800
నంబరు–5	13,000–21,000
341	13,000–23,500

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000 – 21,000
బాడిగ–355	13,500 – 22,500
దేవనూరు డీలక్స్	14,000 – 25,000
ఆర్మూర్	12,000 – 17,500
తాలుకాయలు	6,600 – 11,000

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	12,500–20,000
బాడిగ – 355	12,500–20,500

–కొరిటెపాడు (గుంటూరు)

విజ్ఞాన్‌లో ప్రారంభమైన ‘ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్’

సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్–2026 పోటీలు

జ్యోతి ప్రజ్వలన చేసి ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్

స్పేస్ రాకెట్రీని పరిశీలిస్తున్న అతిథులు

చేబ్రోలు: వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ అకాడమీ మరియు హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్–2026’ను గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్‌ను ‘లెవరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్–2047’ అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఏపీ స్పేస్ టెక్ అకాడమీ ఆధ్వర్యంలో పబ్లిష్ చేసిన ‘స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్’ను ఆవిష్కరించారు. అమరావతిలోని సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ‘సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్–2026’ పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఇందులో కాలేజీ స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, స్కూల్ స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ మాట్లాడుతూ భారత్ ‘స్పేస్ యుబిక్విటీ’ దిశగా దూసుకెళ్తోందని తెలిపారు.

■ ఏపీ ప్రభుత్వ మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో ప్రవేశించే యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు ఎదురుచూస్తున్నాయన్నారు. విద్యార్థులకు పరిశోధన, ఇంజనీరింగ్, డేటా విశ్లేషణ, సాఫ్ట్‌వేర్, ఉపగ్రహాల తయారీ, ప్రయోగ సాంకేతికత వంటి విభాగాల్లో అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

■ విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన ఉన్న పోటీ ఆ దేశ అభివృద్ధి చెందుతుందనే ఒక నానుడిని గుర్తు చేస్తూ, స్పేస్ టెక్నాలజీ కేవలం శాస్త్రవేత్తలకే పరిమితం కాకుండా, సమాజ అభివృద్ధికి ఉపయోగపడే సాధనంగా మారిందన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.శేషగిరిరావులు మాట్లాడారు.

సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్

సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన ‘సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్–2026’లో దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్, డిగ్రీ, స్కూల్, పాలిటెక్నిక్ విద్యాసంస్థల విద్యార్థి బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో భాగంగా విద్యార్థులు స్వయంగా చిన్న రాకెట్ల నమూనాలను రూపకల్పన చేసి, తయారు చేసి, లాంచ్ చేశారు. సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన స్టార్టప్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏపీ సైన్స్ సిటీ సీఈఓ కేశినేని వెంకటేశ్వర్లు, విజ్ఞాన్ సీఈఓ డాక్టర్ కూరపాటి మేఘన, ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, మాజీ డీజీపీ మాలకొండయ్య పాల్గొన్నారు.

ఏపీ గ్రామీణ బ్యాంక్‌తో యూనియన్ ఎంఎఫ్ భాగస్వామ్యం

ఒప్పంద పత్రాలను చూపుతున్న మధు నాయర్, ప్రమోద్‌కుమార్ రెడ్డి

కొరిటెపాడు(గుంటూరు): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డై–ఇచి లైఫ్ హోల్డింగ్ ఇన్ కార్పొరేషన్ స్పాన్సర్ చేస్తున్న యూనియన్ మ్యూచువల్ ఫండ్(యూనియన్ ఎంఎఫ్), ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్(ఏపీజీబీ)తో పంపిణీ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ మేరకు గురువారం గుంటూరులోని ఓ హోటల్‌లో ఏపీజీబీ చైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి, యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్(ఏఎంసీ) సీఈఓ మధు నాయర్‌లు ఒప్పందంపై సంతకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎంసీ సీఈఓ మధు నాయర్ మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31వ తేదీ నాటికి యూనియన్ మ్యూచువల్ ఫండ్ సుమారు రూ.25,636 కోట్ల సగటు నిర్వహణలో ఉన్న ఆస్తులను నిర్వహిస్తోందని తెలిపారు. ఏపీజీబీ చైర్మన్ కె.ప్రమోద్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 1,351 శాఖలు, సుమారు 1.20 కోట్ల మంది ఖాతాదారులతో రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద బ్యాంక్‌గా ఏపీజీబీ ఉందన్నారు.

వైఎస్ జగన్ దృష్టికి అంజుమన్ భూముల విషయం తీసుకెళ్లాం

- నేటి నుంచి ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ
- వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా

మాట్లాడుతున్న నూరిఫాతిమా

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): చినకాకానిలోని అంజుమన్ భూముల విషయాన్ని వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని పార్టీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా చెప్పారు. అంజుమన్ భూముల పరిరక్షణకు ఆయన పూర్తిస్థాయిలో అండగా ఉంటానని భరోసానిచ్చారని తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నూరి ఫాతిమా మాట్లాడారు. అంజుమన్ భూములను కాపాడుకోవటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, దీనిపై ఇప్పటికే తాను స్వయంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేయటం జరిగిందన్నారు. ఈ నెల 30న గుంటూరు నగరంలో భారీ నిరసన శాంతి ర్యాలీ జరుగుతుందని తెలిపారు. దానిలో భాగంగా ఈ నెల 23, 24, 25 తేదీలలో నగరంలో సంతకాల సేకరణ చేపడుతున్నామని వివరించారు. మసీదుల వద్ద మొదలుకుని ముస్లిం మైనారిటీ వర్గాలు అధికంగా నివసించే ప్రాంతాలకు వెళ్లి అంజుమన్ భూములను టీడీపీ ప్రభుత్వం లాక్కునే ప్రయత్నాన్ని వివరించి సంతకాలు సేకరిస్తామని తెలిపారు. 30వ తేదీన జరిగే ర్యాలీకి సంబంధించి 26, 27, 28 తేదీల్లో ముఖ్య సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. 29వ తేదీన మంగళగిరిలోని అంజుమన్ భూముల స్థలాన్ని స్వయంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. 30న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీ జరుగుతున్నట్లు వివరించారు. అంజుమన్ సంస్థకు అధ్యక్షుడిగా ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్‌అహ్మద్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ముస్లీం మైనారిటీ సమాజమంతా చినకాకానిలో 71.57 ఎకరాల అంజుమన్ భూముల పరిరక్షణ కోసం పరితపిస్తోందన్నారు.

ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కేంద్రియ విద్యాలయం వార్షికోత్సవంలో సీజీఎస్‌టీ కమిషనర్ సుజిత్ మల్లిక్

గుంటూరు రూరల్: ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను చేరాలని గుంటూరు సీజీఎస్‌టీ కమిషనర్ సుజిత్‌మల్లిక్ తెలిపారు. గురువారం నల్లపాడు గ్రామంలోని పీఎం కేంద్రియ విద్యాలయం వార్షికోత్సవం నగరంలోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కమిషనర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు, సమాజాభివృద్ధికి అవసరమైన మానవీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ లక్ష్య సాధన దిశగా కృషిచేయాలని తెలిపారు. సీజీఎస్‌టీ జాయింట్ కమిషనర్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు, నృత్యాలు ఎంతో ఆనందాన్ని కలిగించాయన్నారు. ఇదే ఉత్సాహంతో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత, ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బొంతా శేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా విద్యాబోధన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. వివిధ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐస్ స్కేటింగ్‌లో రజతం

జెస్సీ రాజ్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన లడఖ్‌లో ఈ నెల 20న జరిగిన ఖేలో ఇండియా వింటర్ గేమ్స్–2026లో గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన జెస్సీ రాజ్ సీనియర్ గరల్స్ ఫిగర్ స్కేటింగ్ కేటగిరీలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. జెస్సీరాజ్ విజయవాడలోని ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థిని. ఐస్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అమితాబ్ శర్మ, సెక్రటరీ జగరాజ్ సింగ్ సహానీ, ఫిగర్ స్కేటింగ్ హెడ్ నటాలి, ఏపీ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి, సెక్రటరీ ఖాజా, కోచ్ అబ్దుల్ హఫీజ్ వెండి పతకాన్ని సాధించిన జెస్సీరాజ్‌ను అభినందించారు.

ఫిబ్రవరి 22న శాలివాహన వధూవరుల తొలి పరిచయ వేదిక

తెనాలి: శాలివాహన సంఘం (కుమ్మరి), తెనాలి ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల మొదటి శాలివాహన వధూవరుల పరిచయ వేదికను తెనాలిలో నిర్వహించనున్నారు. శాలివాహన సంఘం (కుమ్మరి) నాయకులు గురువారం చెంచుపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలియజేశారు. ఫిబ్రవరి 22వ తేదీన తెనాలి ఎన్జీవో కల్యాణమండపంలో జరిగే వధూవరుల పరిచయవేదిక, శాలివాహన సంఘం, తెనాలి గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి, ఆర్గనైజర్ వేజండ్ల శివన్నారాయణ పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం72044 95747, 92472 71344, 70135 01766 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

న్యాయమూర్తులకు శిక్షణ కార్యక్రమం

శిక్షణ ఇస్తున్న శ్రీలాల్ వారియర్, మిస్ నీనా ఖరే, పాల్గొన్న న్యాయమూర్తులు, తదితరులు

గుంటూరు లీగల్: మధ్యవర్తిత్వంపై 40 గంటల శిక్షణా కార్యక్రమం కొనసాగుతోంది. దీనిలో భాగంగా స్థానిక కోర్టుల ప్రాంగణంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సుప్రీంకోర్టు మీడియేషన్, కాన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ నియమించిన శిక్షకులు శ్రీలాల్ వారియర్, మిస్ నీనా ఖరే ట్రైనీ అడ్వకేట్‌లు గుంటూరు జిల్లా న్యాయమూర్తులకు మీడియేషన్‌పై అవగాహన కల్పించారు. సుప్రీంకోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ, న్యూఢిల్లీ.. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఎంపిక చేసిన న్యాయవాదులు, న్యాయమూర్తులు పాల్గొన్నారు. మధ్యవర్తిత్వం అనేది పూర్తిగా కక్షిదారుల స్వచ్ఛంద ప్రక్రియ అన్నారు. సమస్య పరిష్కారంలో కక్షిదారులే కీలక పాత్ర దారులని, మధ్యవర్తిత్వంలో కక్షిదారుల ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఉంటుందన్నారు. తమకు అనుకూలమైన రీతిలో కక్షిదారులు కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సెటిల్ అయితే కోర్టు ఫీజు రిటర్న్ ఇవ్వబడుతుందని, అగ్రిమెంట్ రాసుకుని సెటిల్ అయితే జడ్జిమెంట్ కూడా అదేవిధంగా ఇవ్వబడుతుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా సెటిల్ అయిన కేసులపై ఎలాంటి అప్పీల్ ఉండదని మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవచ్చని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.శివ సూర్య నారాయణ, ట్రైనర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

27న నిధి ఆప్‌కే నికట్

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరులోని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్) ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 27న నిధి ఆప్‌కే నికట్ కార్యక్రమాన్ని ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఎస్. తానయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఉదయం 9.30 గంటల నుంచి జరుగనున్న సమావేశాల్లో యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు ఇతర వాటాదారులు, లబ్ధిదారులతో పరస్పర ముఖాముఖిగా చర్చలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పీఎంవీబీఆర్వై, ఈఈసీ–2025, కేవైసీ, మొబైల్ నంబరు సీడింగ్, యూఏఎన్‌కు సంబంధించిన అంశాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. పీఎఫ్ భాగస్వాములందరూ ఈ కార్యక్రమానికి విధిగా హాజరై, ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించుకునేందుకు వీలుగా ఉద్యోగులతో పాటు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అదే విధంగా నిధి ఆప్‌కే నికట్ కార్యక్రమానికి హాజరుకాలేని వాటాదారులు, ఇతర శాఖల అధికారులు సూచనలు చేయవచ్చని తెలిపారు. గుంటూరుజిల్లాలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల, కృష్ణాజిల్లా గుడివాడలోని జాన్సర్ ఇండస్ట్రీస్, ఒంగోలులోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల, బాపట్ల జిల్లా కర్లపాలెంలోని సతీష్ మెరైన్ ఎగ్జిమ్ ప్రైవేటు లిమిటెడ్, పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం గోళ్లపాడు గ్రామంలోని ఆక్వా ఫెరిటిలైజర్స్ ప్రైవేటు లిమిటెడ్, ఎన్టీఆర్ జిల్లా కాచవరంలోని పాటెక్స్ స్టీల్ స్ట్రక్చర్స్ ప్రైవేటు లిమిటెడ్‌లో నిర్వహించనున్న నిధి ఆప్‌కే నికట్‌లో యజమానులందరూ పాల్గొని ఫిర్యాదులు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

‘జీడీసీసీ’లో ఆర్థిక నేరాలకు పాల్పడిన నిందితులు అరెస్ట్

గుంటూరు రూరల్: జీడీసీసీ బ్యాంక్ నల్లపాడు బ్రాంచ్‌లో రూ.30 కోట్లకు పైగా జరిగిన భారీ ఆర్థిక మోసానికి సంబంధించి రెండు కేసులు నమోదు చేసి, ఐదుగురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసినట్లు సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ భానోదయ తెలిపారు. గురువారం గుంటూరు డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ ఆర్థిక అవకతవకలకు సంబంధించి జీడీసీసీ బ్యాంక్ అధికారులు ఇచ్చిన రెండు ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాలతో నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో పోలీసులు రెండు కేసులు నమోదు చేశారన్నారు. రెండు కేసుల్లో సుమారు 270 మంది నిందితులుగా ఉన్నారని గుర్తించామన్నారు.

■ మొదటి కేసులో డీఆర్‌డీఏ, మెప్మా, జేఎండీ పథకాలలో నకిలీ స్వయం సహాయక సంఘాలు, నకిలీ రైతుల పేర్లపై రుణాలు, ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధంగా దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసి, మొత్తం రూ.22,25,54,309 మేరకు జీడీసీసీ బ్యాంక్‌కు నష్టం కలిగించినట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో ఇద్దరు బ్యాంకు ఉద్యోగులను అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కేసులో దేవరకొండ అరుణ్ కుమారి, అప్పటి జీడీసీసీ బ్యాంక్ నల్లపాడు బ్రాంచ్ మేనేజర్ దూపాటి గోవింద్ నాయక్, జీడీసీసీ బ్యాంక్ సెంట్రల్ కమిటీ మెంబర్లను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

■ రెండవ కేసులో కోల్డ్ స్టోరేజీలలో లేని మిర్చి నిల్వలకు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి నకిలీ రైతుల పేర్లపై తాకట్టు రుణాలు పొందడం ద్వారా రూ.8,34,46,000 బ్యాంకు నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ కేసులో బచ్చనపల్లి రామచంద్రరావు (ఏ1) మిర్చి వ్యాపారి వణుకూరి వెంకటేశ్వరరెడ్డి (ఏ2) రాఘవేంద్ర కోల్డ్ స్టోరేజ్ మేనేజర్, వల్లా శివనాగిరెడ్డి (ఏ89) రాఘవేంద్ర కోల్డ్ స్టోరేజ్ మేనేజింగ్ డైరెక్టర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ రెండు కేసుల్లో ఇప్పటివరకు మొత్తం 270 మందిని నిందితులుగా గుర్తించగా, వారిలో ఐదు గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించామన్నారు. మిగిలినవారిపై దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.

23,24న ఏఐడీఆర్ఎం, డీహెచ్‌పీఎస్ సమితి సమావేశాలు

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): ఆల్ ఇండియా దళిత రైట్స్ మూమెంట్ (ఏఐడీఆర్ఎం) – దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జాతీయ సమితి సమావేశాలు ఈనెల 23, 24 తేదీలలో గుంటూరులో నిర్వహించనున్నట్లు డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్ తెలిపారు. గుంటూరు బ్రాడిపేటలోని సమితి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ‘మనుస్మృతి – భారత రాజ్యాంగం – అంబేడ్కర్ ఆలోచన’ అనే అంశంపై ముఖ్యమైన సదస్సును నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ జాతీయ సమితి సమావేశాలు, సదస్సులో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ అమరావతి ORR దగ్గరగా సత్తెనపల్లి పట్టణంలో CRDA, RERA అప్రూవల్‌లో మంచినీటి వసతితో 80%లోన్ సౌకర్యంతో చ.గు॥ 10,999/- గల ప్లాట్ల కొరకు సం॥ బాబు – 9912353046

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. ✆ 87907 41166

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368

WANTED

■ అకౌంట్స్ మేనేజర్ కమ్ అకౌంటెంట్ కావలెను. బీకాం, 10సం॥లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ వేయగలిగిన వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

■ గుంటూరులోని కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారికి (M/F) సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. వెంటనే సంప్ర॥ 9701889312

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Academic Incharge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 92487 13335

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంతి ఉద్యోగులు, హౌస్‌వైఫ్స్ 10th పాస్ 50 సం॥పై వయస్సువారు కావలెను. 70367 61665

■ డైరెక్ట్ జాయినింగ్: సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, మెస్ ఇన్‌ఛార్జి, స్టోర్ ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ Ex.ఆర్మీ, ITI (Dip. All) కా. (రూం+భో) PF+ESI జీ: 18 to 32 ✆ 85019 22079

■ తెనాలి, మంగళగిరి ఏరియాలో పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ:డిగ్రీ, జీ: 15000+3000. సంప్ర: 91214 69383

■ శ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ, వ.18-28 సం॥లోపు ✆ 9133444985 / 89

■ అతిథి గృహఫుడ్స్ గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన DTP ఆపరేటర్ (లేడీస్) వెంటనే కావలెను. వయసు:35 సం॥లోపు, టైమ్ 10 to 8, జీతం: 15000/- సంప్ర: 99969 71898

■ ఎలక్ట్రికల్ ఆటోలు & ట్రాక్టర్లు కు గుంటూరు జిల్లాలో బ్రాంచిల కొరకు 1.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ Q: ఏదైనా డిగ్రీ (ఫ్రెషర్ / అనుభవము ఉన్నవారు) కావలెను. సంప్రదించండి. సెల్ : 8008931308, 9133865966, hr.shreelakshmiinfraequipment@gmail.com

■ శ్రీ లక్ష్మి హోంకేర్ సంస్థ Hyd నందు వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు. కావలెను. జీ : 18,000 to 30,000. రూం+మీల్స్ ఫ్రీ. 9347148051

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (ఒక్కొక్క)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేపర్‌లో ప్రకటన కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు వివిధ, వాటిని విశేషంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచి ఆఫీస్: డి.నెం.4-56, ప్లాట్ నెం.59, 2వ అంతస్తు, విద్యుత్ నగర్, అనంతపూర్.

(రూల్ 8 (1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం [illegible] "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు ది. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా [illegible] ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్‌ను చూడగలరు) మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో రుణగ్రహీతలు: 1. [illegible] నివాసం: డి.నెం. 4-8-173, కొరిటెపాడు, అమరావతి రోడ్డు, గుంటూరు-522007. 2. [illegible] నివాసం: డి.నెం. 4-8-173, కొరిటెపాడు, అమరావతి రోడ్డు, గుంటూరు-522007. 3. [illegible] నివాసం: ఫ్లాట్ నెం. 203, [illegible] అపార్ట్‌మెంట్స్, [illegible] కాలనీ, [illegible] రోడ్డు, నెల్లూరు-524001 4. [illegible] నివాసం: ఫ్లాట్ నెం. 203, [illegible] అపార్ట్‌మెంట్స్, [illegible] కాలనీ, [illegible] రోడ్డు, నెల్లూరు-524001 వారు అగ్రిమెంట్ నెం. ANAN2TF1607280004 బాకాయి చెల్లించవలసిన డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం రూ. 1,63,59,189/- [illegible] + వడ్డీ మరియు [illegible] చార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. 23-02-2023న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

[illegible] సెక్షన్ 13(4) ప్రకారం [illegible] ది.29-12-2023 [illegible] రూల్ 8(1) తో పాటు, దాని రూల్ 9 ప్రకారం, 20 జనవరి 2026 న [illegible]

ఈ ఆస్తి విషయమై [illegible] బకాయి మొత్తం రూ. 1,63,59,189/- [illegible]

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, [illegible] డి.నెం. 322లో విస్తీర్ణం 1245 చదరపు గజాల ఖాళీ స్థలం. [illegible] 40 అడుగుల వెడల్పు గల రోడ్డు-60 అడుగులు, [illegible] నరసింహారెడ్డి గారి భూమి-60 అడుగులు, [illegible] భూమి-187 అడుగులు, దక్షిణం: [illegible] గారి ఖాళీ స్థలం-186.6 అడుగులు. ఈ పరిధిలో గల ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం 1245 చదరపు గజాలు లేదా 1040.94 చదరపు మీటర్లు మాత్రమే.

తేది: 20-01-2026 | అధీకృత అధికారి
ప్రదేశం: అనంతపూర్ | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — బ్యాంక్ ఆఫ్ బరోడా

ఏలూరు రోడ్డు బ్రాంచ్, 29-5-21, చెరుకుపల్లి వారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్కాన్ చేయగలరు — నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6) and 9(1)]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1)లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

సాధారణంగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "ఇక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

వ. నెం.	రుణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (శ్రీ దండె వీరాస్వామి గారు తనఖా పెట్టిన ఆస్తి)	తేది.21.01.2026 నాటికి మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
1)	**రుణగ్రహీత :** శ్రీ దండె వీరాసామి, తండ్రి: దండె సుబ్బారావు, డి.నెం.12-457/3/2, ఫ్లాట్ నెం.511, నాల్గవ అంతస్తు, మారుతీ ఎన్‌క్లేవ్, హెచ్‌పి పెట్రోల్ బంకు దగ్గర, తాడేపల్లి టౌన్, గుంటూరు జిల్లా. **సహ-రుణగ్రహీత: శ్రీమతి దండె వెంకట రాజేశ్వరి,** భర్త: దండె వీరాసామి, డి.నెం.12-457/3/2, ఫ్లాట్ నెం.511, నాల్గవ అంతస్తు, మారుతీ ఎన్‌క్లేవ్, హెచ్‌పి పెట్రోల్ బంకు దగ్గర, తాడేపల్లి టౌన్, గుంటూరు జిల్లా.	**షెడ్యూల్-ఎ:** గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామం పంచాయితీ ఏరియా, డి.నెం.58-2, బ్లాకు నెం.1, డోర్‌నెం.1-42, 43, 44లోని 490.5 చ॥గ॥లు లేదా 40.54 చ॥మీ॥ల స్థలం అందు భూమి మరియు భవనం యావత్తు ఆస్తి అన్ని ఈజీమెంట్రీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** పంచాయితీ బజార్, **దక్షిణం:** కోదండ రామాలయం ప్రహరీగోడ, **పడమర :** మట్టా ప్రసాద్ మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** సిగిరిశెట్టి అనిల్ గారి ఆస్తి. **మరల తూర్పు:** సిగిరిశెట్టి సుబ్బారావు గారి ఆస్తి. **మరల ఉత్తరం:** సిగిరిశెట్టి సుబ్బారావు గారి ఆస్తి.	రూ.37,11,213.52/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల పదకొండు వేల రెండు వందల పదమూడు రూపాయలు యాభై రెండు పైసలు మాత్రమే) + తేది.22.01.2026 నుండి వర్తించని వడ్డీ, మరియు ఛార్జీలు & ఖర్చులు మొ॥నవి. స్వాధీనత స్వభావం: భౌతిక	12-02-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) ఆస్తులను తేది.05-02-2026 ఉ॥11.00 గం.ల నుండి మ॥02.00 గం. వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర : రూ.15,17,000/- ధరావతు: రూ.1,51,700/- బిడ్ పెంపుదల రూ.10,000/-
		షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్ ఎ ఆస్తిలోని శ్రీ సాయి రెసిడెన్సీ అనే పేరుగల గ్రూప్ హౌస్ కాంప్లెక్స్‌లో మొదటి అంతస్తు 936 చ॥అ॥లు కామన్ ఏరియాతో సహా గల ప్లింత్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్‌పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.101 అన్ని సదుపాయాలు మరియు ఈజీమెంట్రీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఉమ్మడి కారిడార్, మెట్లు, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.			
2)	**రుణగ్రహీత: శ్రీమతి దండె వెంకట రాజేశ్వరి,** భర్త: దండె వీరాసామి, డి.నెం.12-457/3/2, ఫ్లాట్ నెం.511, నాల్గవ అంతస్తు, మారుతీ ఎన్‌క్లేవ్, హెచ్‌పి పెట్రోల్ బంకు దగ్గర, తాడేపల్లి టౌన్, గుంటూరు జిల్లా. **సహ-రుణగ్రహీత: శ్రీ దండె వీరాసామి,** తండ్రి: దండె సుబ్బారావు, డి.నెం.12-457/3/2, ఫ్లాట్ నెం.511, నాల్గవ అంతస్తు, మారుతీ ఎన్‌క్లేవ్, హెచ్‌పి పెట్రోల్ బంకు దగ్గర, తాడేపల్లి టౌన్, గుంటూరు జిల్లా.	(శ్రీమతి దండె వెంకట రాజేశ్వరి, గారు తనఖా పెట్టిన ఆస్తి) **షెడ్యూల్-ఎ:** గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, తాడేపల్లి మండలం, తాడేపల్లి మున్సిపాలిటీ, తాడేపల్లి టౌన్, ఆర్.ఎస్.నెం.113/1, డి.నెం.12-457/31లోని ఎ.1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥ల స్థలం అందు 45 చ॥గ॥లు లేదా 37.62 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల భూమి మరియు భవనం అన్ని సదుపాయాలు మరియు అన్ని ఈజీమెంట్రీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** లక్ష్మీ రోడ్ వేస్ & ఇతరుల ఆస్తి, **దక్షిణం:** 60 అ॥ల పంచాయితీ రోడ్డు, **పడమర :** బి.వెంకటరెడ్డి గారి ఆస్తి, **ఉత్తరం :** పెట్రోల్ బంక్.	తేది.21.01.2026 నాటికి రూ.35,29,161.42/- (అక్షరాల ముప్పై అయిదు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట అరవై ఒక రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) + తేది. 22.01.2026 నుండి వర్తించని వడ్డీ, మరియు ఛార్జీలు & ఖర్చులు మొ॥నవి. స్వాధీనత స్వభావం: భౌతిక	12-02-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) ఆస్తులను తేది.05-02-2026 ఉ॥11.00 గం.ల నుండి మ॥02.00 గం. వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర : రూ.36,30,000/- ధరావతు: రూ.3,63,000/- బిడ్ పెంపుదల రూ.25,000/-
		షెడ్యూల్-బి: గుంటూరు జిల్లా, తాడేపల్లి టౌన్, మున్సిపాలిటీ, హెచ్‌పి పెట్రోల్ బంకు దగ్గర, పైన తెలిపిన షెడ్యూల్ ఎ ఆస్తి లోని "మారుతీ ఎన్‌క్లేవ్" అనే పేరుగల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో నాల్గవ అంతస్తులో గల రెండు బెడ్ రూమ్‌ల ఫ్లాట్ నెం.511 అన్ని సదుపాయాలు మరియు ఈజీమెంట్రీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నెం.510, **పడమర :** ఉమ్మడి కారిడార్, మెట్లు, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, & ఫ్లాట్ నెం.512.			

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction నందలి చూచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://Baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం.9632369988 ను సంప్రదించగలరు.

తేది : 21-01-2026, ప్రదేశం : విజయవాడ | సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

క్లుప్తంగా

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు గ్రామంలో ఎంపీపీ పాఠశాల(హెచ్ఈ)లో గుంటూరు ఎన్‌టీఎల్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు గురువారం అందజేశారు. ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్మన్ జనాబ్ షేక్.మస్తాన్‌వలి పాల్గొని మాట్లాడారు. సేవాసంస్థ ద్వారా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దార్ల ప్రసాద్‌ను ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్.రత్నబాబు, వైస్ చైర్మన్ షేక్. కరిష్మా, ఉపాధ్యాయులు ఏవీవీ లక్ష్మి, దండే షర్మిల, దండే సమిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అత్యధిక శాతం ఉత్తీర్ణతకు కృషి

ఫిరంగిపురం: విద్యార్థులు అత్యున్నత స్థాయిలో విజయం సాధించేందుకు కృషి చేస్తున్నట్లు సెయింట్‌పాల్స్ హైస్కూల్ హెచ్ఎం వి.శౌరిరాజు అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్‌పాల్స్ పాఠశాలలో జేఈఈ ఎస్ఏ-1లో 500 పైచిలుకు సాధించిన పదో తరగతి విద్యార్థులు ఎ.అల్విన్‌డేవిడ్, సీహెచ్ లూర్దుప్రవీణ్, జి.దోనేశ్వరరెడ్డిలు గుంటూరులోని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శౌరిరాజు, ఉపాధ్యాయులు ఎం.విజయకుమార్ విద్యార్థులను అభినందించారు. అత్యున్నతస్థాయిలో మంచి మార్కులు సాధించాలని కోరారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

తాడేపల్లి రూరల్: హైదరాబాద్‌లో జరుగనున్న 14వ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు గురువారం పిలుపునిచ్చారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని సుందరయ్య నగర్‌లో సంఘం జెండాను స్థానిక కమిటీ కార్యదర్శి జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ కార్యదర్శి ఎస్.గిరిజ మాట్లాడుతూ.. ఎందరో మహిళల త్యాగాలు, పోరాటాల ఫలితంగా పలు చట్టాలను సాధించుకోగలిగామని అన్నారు. ప్రభుత్వాల వైఫల్యం వల్ల మహిళల రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు భ్రమరాంబ, అరుణ, సత్య, సుధ, ఉష తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు

మంగళగిరి టౌన్: రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని మంగళగిరి రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకట్ పలు దుకాణదారులకు సూచించారు. మంగళగిరి మండల ఆత్మకూరు బైపాస్ జంక్షన్ వద్ద పుష్‌కాట్ వ్యాపారులు, పలు దుకాణదారులకు గురువారం ఆయన సూచనలు చేశారు. ఆత్మకూరు జంక్షన్‌లో రోడ్డుపై చిరువ్యాపారులు బండ్లు పెట్టుకోవడం వల్ల రోజూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని.. రోడ్డును ఆక్రమించకుండా నిర్దేశిత స్థలాల్లోనే నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, వాహనదారుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. రద్దీ సమయాల్లో రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల పాదచారులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్‌శాఖకు సహకరించి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బీజేపీ జాతీయ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బ్రహ్మయ్య

తాడికొండ: బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తాడికొండ నియోజకవర్గ భాజపా ఇన్‌చార్జి కంతేటి బ్రహ్మయ్యను నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన కమిటీలో తన నియామకం ఉన్నట్లు తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, జి.మధుకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు తదితరులుకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికులకు పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

తాడికొండ: హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు నెలలు దాటినా జీతాలు చెల్లించడంలేదని.. హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు వెంటనే జీతాలు విడుదల చేయాలని సీఐటీయూ రాజధాని డివిజన్ కన్వీనర్ ఎం.భాగ్యరాజ్ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐ కార్డును వెంటనే ఇవ్వాలని, జీతాలు చెల్లించాలని కోరుతూ గురువారం హైకోర్టు వద్ద గల బస్టాండ్ ఆవరణలో కార్మికులతో కలిసి ఆయన నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టులో ప్రతినెలా 5వ తేదీ లోపు జీతం చెల్లించమని చెప్పినప్పటికీ కాంట్రాక్టర్ తీరు మారడంలేదని, డిసెంబరు నెల జీతం 22వ తారీకు గడిచినప్పటికీ చెల్లించడంలేదని విమర్శించారు. సీఆర్‌డీఏను కాంట్రాక్టర్ నడుపుతున్నారా లేక కాంట్రాక్టర్ సీఆర్‌డీఏను నడుపుతున్నారా అని ప్రశ్నించారు. జీతాలు సమయానికి రాక కార్మికుల కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా మారిందని ఆయన వాపోయారు. జీతాలు చెల్లించాలని అడిగితే సదరు కాంట్రాక్టరు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సదరు కాంట్రాక్టును రద్దు చేయాలని.. ప్రభుత్వ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్‌లోకి ఉద్యోగులను తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

హైకోర్టు వద్ద గల బస్టాండ్ ఆవరణలో నిరసన తెలియజేస్తున్న కార్మికులు

415వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

తాడేపల్లి రూరల్: బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు గురువారం నాటికి 415వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు కె.ఆదినారాయణ నాయకులు టి.నాగేశ్వరరావు, ఆశీర్వాదం, బి.అంకయ్యలతో కలిసి శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేసి మాట్లాడారు. సుదీర్ఘకాలం పాటు పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవ చూపించి కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. దీక్షల్లో అన్నమ్మ, సువర్ణకుమారి, శారద, లక్ష్మి, రిబ్కా కూర్చొన్నారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, హనుమంతరావు, కొండ, ఏసోబు, శారమ్మ, శారద, నాగమల్లేశ్వరీ, ఇమాంబి, కాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మానందపురంలోని దీక్షా శిబిరంలో ఏసీసీ కార్మికులు

ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పు ఓటుతోనే సాధ్యం

లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ

తాడేపల్లి రూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పు రావాలంటే ఓటుతోనే సాధ్యమని విశ్రాంత ఐఏఎస్ అధికారి, లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ స్పష్టం చేశారు. గురువారం వడ్డేశ్వరంలోని కేఎల్ వర్సిటీలో జాతీయ ఓటర్ల దినోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయప్రకాష్ మాట్లాడుతూ.. తాత్కాలికమైన తాయిలాలకు ఆశపడి ఓటు అనే ఆయుధాన్ని దుర్వినియోగం చేయడం తమని తాము మోసం చేసుకోవడమే అని అన్నారు. ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు మాట్లాడుతూ.. కులం, మతం, డబ్బు, ప్రాంతం, భాష వంటి ఆకర్షణలకు లోనుకాకుండా భావి సమాజాన్ని ఓటు ద్వారా మనమే నిర్మించుకోవాలని అన్నారు. బీఏ(ఐఏఎస్) విభాగ అధిపతి డాక్టర్ కె.అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ఓటుహక్కు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని వివరించారు. అనంతరం ఓటు ప్రాధాన్యాన్ని వివరిస్తూ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం జయప్రకాష్ నారాయణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రకాష్ నారాయణను సత్కరిస్తున్న కేఎల్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే ఉపేక్షించం

అదనంగా విద్యుత్ వాడుతున్న 74 మందికి రూ.5.27 లక్షల జరిమానా

మంగళగిరి టౌన్: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవని విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగ పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎల్ఎన్ మూర్తి, ఆపరేషన్ విభాగ సీఈఈ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.శ్రీనివాసరావు హెచ్చరించారు. వీరి ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి టౌన్, బేతపూడి, కృష్ణాయపాలెం, నవులూరు, నిడమర్రు, యర్రబాలెంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 37 మంది అధికారులు, 112 మంది సిబ్బందితో 37 బృందాలుగా ఏర్పడి 2,350 సర్వీసులను తనిఖీ చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కరీమ్, డీఈఈ ఆపరేటివ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంజీవరావు పేర్కొన్నారు. అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారుడికి రూ.50 వేల అపరాధ రుసుము విధించామని అన్నారు. అనుమతించిన లోడ్ కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 74 మందికి రూ.5.27 లక్షలు.. మొత్తంగా రూ.5.75 లక్షల అపరాధ రుసుము విధించినట్లు అధికారులు తెలియజేశారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 94408 12263, 94408 12360 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తనిఖీల్లో ఆపరేషన్ విభాగ డీఈఈ జి.సురేష్‌బాబు, డీపీఈలు(విజిలెన్స్) రవికుమార్, మల్లిఖార్జున ప్రసాద్, శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఫిరంగిపురం: గుర్తుతెలియని వాహనం ఢీకొని గాయాలపాలైన వ్యక్తి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 20న రేపూడి గ్రామంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఓ వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వ్యక్తిని 108లో గుంటూరు జీజీహెచ్‌కి చికిత్స కోసం తరలించారు. చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతిచెందారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలు తెలియరాలేదని తెలిసినవారు ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

పెనుమూలిలో రైతులకు అవగాహన

దుగ్గిరాల: మొక్కజొన్న పంటలో రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని ఇన్‌చార్జి ఏడీఆర్.విజయబాబు తెలిపారు. గురువారం పెనుమూలి గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ విధిగా విత్తన శుద్ధి చేయాలని, తద్వారా పంట తెగుళ్లు రాకుండా అరికట్టడానికి వీలుపడుతుందని అన్నారు. పంటలో సమీకృత యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాలల రక్షణకు గుడ్ షెపర్డ్ ముందడుగు

తాడికొండ: బాలబాలికల రక్షణ, అభివృద్ధి కోసం పనిచేయడంలో గుడ్ షెపర్డ్ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని సంస్థ సభ్యులు పి.అనీల్‌కుమార్ అన్నారు. తుళ్లూరు మండలం దొండపాడు గ్రామంలో గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన, బాలికలపై జరిగే లైంగిక దాడుల నుంచి రక్షణ, ఆడపిల్లలపై జరిగే వేధింపుల నుంచి రక్షణ పొందడం అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కె.ధరణీకుమారి, మహిళా పోలీసు యు.రాణి, ఉపాధ్యాయులు టి.భాస్కరరావు, వై.లక్ష్మీ కనకదుర్గ పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాల అందజేత

తాడికొండ: రాజధాని అమరావతిలోని ఉద్దండరాయునిపాలెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ పరిపాలనా కార్యాలయాన్ని నిర్మించేందుకు సిద్ధమైంది. కార్యాలయ ఏర్పాటు కార్యాచరణలో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ మధ్య గురువారం ఒప్పందం కుదిరింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ పరిపాలన కార్యాలయ ఏర్పాటుకు ఏపీసీఆర్‌డీఏ ఉద్దండరాయుని పాలెంలో 0.4 ఎకరాల స్థలం కేటాయించింది. ఈ మేరకు ఒప్పంద పత్రాలను ఏపీ సీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్, చీఫ్ మేనేజర్లు శ్రీకాంత్, నరసింహారెడ్డిలకు అందజేశారు.

సెటిల్‌మెంట్ చేస్తానంటూ రూ.1.83 లక్షల వసూలు

విడతల వారీగా స్వర్ణకారుడికి జనసైనికురాలు టోకరా

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలోని ఓ స్వర్ణకారుడిని తాను జనసైనికురాలిని అంటూ.. ఒక కేసు నుంచి స్వర్ణకారుడిని బయటకు తెస్తానంటూ నమ్మబలికి బాధితుడి దగ్గర నగదు వసూలు చేశారు. దీనిపై మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన ఆలస్యంగా గురువారం వెలుగు చూసింది. సేకరించిన వివరాల ప్రకారం.. మంగళగిరి చెందిన ఉమా నాగరాజు గతేడాది ఓ వ్యక్తి వద్ద బంగారం ముడిసరుకు తీసుకుని తిరిగి ఇవ్వలేదంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో నాగరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసు విషయమై పోలీసులతో మాట్లాడి సెటిల్ చేస్తానని.. జనసేన నాయకురాలిని అని.. గతంలో మంగళగిరి రూరల్‌లో నివాసం ఉండి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న మోదుగు సుమలత నమ్మబలికింది. డీపీజీకి, సీఐకి డబ్బులు ఇవ్వాలంటూ విడతల వారీగా నాగరాజు వద్ద నుంచి రూ.1.83 లక్షలు తీసుకుంది. నాగరాజుపై వచ్చిన ఫిర్యాదును స్వర్ణకారుల సంఘంలో పెట్టి నాగరాజు పరిష్కరించుకున్నాడు. సుమలతను డబ్బులు ఇవ్వాలని అడగ్గా నాకు డీజీపీ తెలుసు.. ఎస్పీ తెలుసు.. ప్రజాప్రతినిధులు తెలుసంటూ బెదిరింపులకు పాల్పడుతోందని నాగరాజు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళగిరి రూరల్ పోలీసులు సుమలతపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా సుమలతపై గతంలోనూ పలు ఫిర్యాదులు అందాయని సమాచారం.

ఎస్ఆర్ఎంలో 3వ జాతీయ పుస్తక ప్రదర్శన

మంగళగిరి టౌన్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 3వ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభమయ్యిందని వర్సిటీ వీసీ ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ గురువారం తెలిపారు. బుక్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగుతోందని పేర్కొన్నారు. విశాఖకు చెందిన పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్ ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇంజినీరింగ్, మెడికల్ ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే అకడమిక్ పాఠ్యపుస్తకాలు, రిఫరెన్స్ పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలు, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి పుస్తకాలతో పాటు చారిత్రక విశేషాలు తెలియజేసే గ్రంథాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచామని పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ వెంకట్ పేర్కొన్నారు. ఈ పుస్తక ప్రదర్శనకు మొత్తం 20 మంది పబ్లికేషన్స్ ప్రతినిధులు విచ్చేశారని అన్నారు. కార్యక్రమంలో వర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ జానకి రామన్, ఉద్యోగులు శ్రీనివాసరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పుస్తకాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

రోడ్డుపై మురుగుతో ఇబ్బందులు

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి సెంటర్‌లో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో పలు ప్రాంతాల్లో మురుగు రోడ్డుపైకి వచ్చి చేరుతోంది. మురుగు వల్ల దుర్వాసన వస్తోందని పలువురు పేర్కొంటున్నారు. ఉండవల్లి సెంటర్ నుంచి అమరావతి వెళ్లే రహదారిలో ఎడమచేతి వైపున ఉండవల్లి పంచాయతీగా ఉన్న సమయంలో సీసీ రోడ్డు, డ్రెయిన్‌లు ఏర్పాటు చేశారు. అనంతరం ఉండవల్లిలోని అమరావతి ప్రధాన రహదారి సీసీ రోడ్డుగా మార్చి రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీని ఏర్పాటు చేశారు. ఎడమచేతి వైపు రోడ్డు అమరావతి రోడ్డు కన్నా పల్లంగా ఉండడంతో మురుగు ముందుకు పారడం కష్టతరంగా మారింది. ప్రధాన డ్రెయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోతే ఈ రహదారిలో తరచూ మురుగునీరు నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు ప్రధాన రహదారిలో ఉన్న డ్రెయిన్‌లో చెత్తాచెదారం తొలగించి మురుగు పారేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగు

శ్రీ భావనాఋషి కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు పూర్తి

మంగళగిరి టౌన్: పాత మంగళగిరిలో శుక్రవారం శ్రీ పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో జరుగనున్న శ్రీ భావనాఋషి స్వామివార్ల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు పూర్తయినట్లు సంఘ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరాజా తెలిపారు. ఈ మేరకు ఉత్సవాలకు సంబంధించిన వివరాలను గురువారం స్థానిక కల్యాణ మండపంలో వెల్లడించారు. శుక్రవారం ఉదయం స్వామివారి పెండ్లికుమారుడి ఉత్సవంతో పూజలు ప్రారంభమవుతాయని అన్నారు. రాత్రి శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగనున్నట్లు పేర్కొన్నారు. మహోత్సవాన్ని పురస్కరించుకుని రాత్రి బోసుబొమ్మ సెంటర్‌లో చిన్నారుల కూచిపూడి నృత్యప్రదర్శన, మ్యూజికల్ నైట్ వంటి సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. కల్యాణం అనంతరం శనివారం ఉదయం స్వామివారు పులి వాహనంపై గ్రామోత్సవం జరుగుతుందని, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 29న జరిగే స్వామివారి పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయని.. మంగళగిరి, పరిసర ప్రాంతాల్లోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ, అన్నప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఊట్ల వెంటక సాంబశివరావు, శ్రీమన్నారాయణ, జంజనం వెంకట సాంబశివరావు, నాగేశ్వరరావు, లక్ష్మీ కుమారస్వామి, నరసింహరావు, చంద్రశేఖర పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను వివరిస్తున్న నాయకులు

సమ్మె నోటీసు అందజేత

తాడేపల్లి రూరల్: ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగనున్న సమ్మెలో వివిధ రంగాల సంస్థల కంపెనీలు పాల్గొనాలని కోరుతూ తాడేపల్లి పట్టణ పరిధిలోని పలు కంపెనీలకు ప్రజా సంఘాల నాయకులు గురువారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిన విధానాన్ని రద్దు చేస్తూ పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్లతో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమ్మెకు అందరూ సహకరించాలని కోరారు. మందుల తయారీ కంపెనీ, మహాలక్ష్మి ట్రాన్స్‌పోర్ట్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కంపెనీ, ఎల్‌టీసీ పెట్రోల్ బంకు, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులకు నోటీసులు అందజేశామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, వైఎస్సార్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూ సంఘాల నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వరయ్య, శ్రీనివాసరాజుపాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సాంబయ్యకు వేమారెడ్డి నివాళులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సీపీ అభిమాని గురువారం మృతిచెందడంతో పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి నివాళులర్పించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని రజకుల బజారులో నివాసం ఉండే తాడేపల్లి సాంబయ్య(98) మొదటి నుంచి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ అభిమానిగా ఉన్నారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న వేమారెడ్డి సాంబయ్య నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులల్పించారు. సాంబయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వేమారెడ్డి వెంట మంగళగిరి నియోజకవర్గ సాంస్కృతిక కళ అధ్యక్షులు సురేష్, తాడేపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు ఉన్నారు.

సాంబయ్య పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

సరైన పత్రాలు లేకుండా ఉపఆరోగ్య కేంద్రం నిర్మాణం

దుగ్గిరాల: సరైన ధృవపత్రాలు లేకుండా చిలువూరు ఉపఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపడుతున్నారని ఏపీ ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు ఆరోపించారు. ఎటువంటి కచ్చితమైన పత్రాలు లేకుండా ఉపఆరోగ్య కేంద్రం నిర్మించడం సరైంది కాదని పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని దుగ్గిరాల తహసీల్దారు, ఎంపీడీఓ, సబ్ ఇన్‌స్పెక్టర్, చిలువూరు పంచాయతీ కార్యదర్శిలకు సమాచారం ఇచ్చామని అన్నారు. ఆయన వెంట కొమరాల శ్రీనివాసరావు, ఏటుకూరి విజయ కుమార్, ఉన్నం ధర్మారావు, వడ్డేశ్వవరపు రజనీ కాంత్, కావూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

దుగ్గిరాల: మ్యాథ్స్, ఫిజిక్స్‌లో విద్యార్థులు రాణించాలన్న ఉద్దేశ్యంతో జగతి పబ్లికేషన్ లిమిటెడ్ సీఎస్ఆర్ వారి సౌజన్యంతో 10వ తరగతి విద్యార్థులకు గురువారం మెటీరియల్‌ను పంపిణీ చేశామని దుగ్గిరాల మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.శోభాదేవి తెలిపారు. అలానే పెదపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి బుల్లా మరియదాసు విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ సౌజన్యంతో మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం వై.శ్రీనివాసరావు, ఉన్నం ప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ M/s. Shriram Finance Ltd, Patamata Branch, VJA. వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా

గుంటూరు జిల్లా, మంగళగిరి కాపురస్థులు ఫణిదపు రామచంద్రరావు గారి కుమారుడు ఫణిదపు మల్లేశ్వరరావు గారు దఖలు దస్తావేజు నెం. 3279/ 2023 (SRO-మంగళగిరి) ద్వారా పొందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ కు మార్టిగేజు వేసుకుని ఫణిదపు మల్లేశ్వరరావు గారి పేరు మీద లోన్ పొంద నున్నారు. సదరు ఫణిదపు మల్లేశ్వరరావు గారి పేరు మీద లోన్ ఇచ్చుటకు ఎవరికైనను ఎటువంటి కోర్టు అటాచ్మెంట్లు గాని, క్లెయిమ్స్ గాని మరియు ఏ ఇతర అభ్యంతరములు ఉన్న యెడల వారి అభ్యంతరములను ఈ క్రింది అడ్రస్ కు 7 రోజులలో Regd. Post with ack due ద్వారా తెలియజేయ గలరు. ఆ పై వచ్చు క్లెయిమ్ లు గాని, అభ్యంతరములు గాని నా క్లయింట్ ను బైండ్ చేయజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్: గుంటూరు డి. మంగళగిరి సబ్ డి ఇలాకా, మంగళగిరి మున్సిపల్ ఏరియాలో చేరిన మంగళగిరి రెవెన్యూ గ్రామం సర్వే నెం. 232/1ఎఫ్2రు దాఖలా డోరు నెం. 1-70/జిరు, అసెస్మెంటు నెం. 1023000302రు దాఖలా చ॥గ॥ 80.0లో వున్న ఎ.సి.సి. సిమెంటు రేకుల ఇంటికి హద్దులు: తూర్పు: దాసరోయిన శ్రీనివాసరావు గారి ఇంటి హద్దు; దక్షిణం: పల్లా కృష్ణకుమారి గారి ఇంటి హద్దు; పడమర: మున్సిపల్ బజారు హద్దు; ఉత్తరం: మున్సిపల్ బజారు హద్దు.

Y.VIJAYA KUMAR - Advocate
Near Lotus Land Mark, Santhi Nagar, VIJAYAWADA-3. ✆ 9949077010

మేరికపూడిలో పశు ఆరోగ్యశిబిరం

ఫిరంగిపురం: మండలంలోని మేరికపూడిలో నుదురుపాడు పశువైద్యశాల ఆధ్వర్యంలో గురువారం పశు ఆరోగ్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ కంజుల పద్మావతి ప్రారంభించి మాట్లాడారు. పశువుల వైద్యశిబిరాన్ని పాడిరైతులు వినియోగించుకోవాలని తెలిపారు. పశువైద్యాధికారి షేక్.పీర్ అహ్మద్ మాట్లాడుతూ.. పాడి రైతులు పశువులకు పశుబీమా పథకం కింద ఇన్సూరెన్సు చేయించుకోవాలన్నారు. దీని ద్వారా పశువులకు వ్యాధి వచ్చి ప్రమాదవశాత్తు మరణిస్తే బీమా కింద రూ.లక్ష వరకు నగదు వస్తుందని వివరించారు. శిబిరంలో 40 పశువులకు చూడి, గర్భకోశవ్యాధి పరీక్షలు, ఎద ఇంజెక్షన్లు చేశారు. 35 దూడలు, 300 పశువులకు నట్టల నివారణ మందు అందజేశారు. 15 పశువులకు సాధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ అసిస్టెంట్ ఆర్.వినీల, నాయకులు బైరాగిరెడ్డి, డి.మస్తాన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

దూడలకు మందు వేస్తున్న పశువైద్యాధికారి అహ్మద్

ఘనంగా చలపతి విద్యా సంస్థల చైర్మన్ జన్మదినం

తాడికొండ: చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఆంజనేయులు, అనంతకుమారి దంపతులు మొక్కలు నాటి వేడుకలు ప్రారంభించారు. రెయిన్‌బో బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. విద్యా సంస్థల అభివృద్ధిలో వైవీ ఆంజనేయులు తనదైన ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు, డీన్‌లు డాక్టర్ కిరణ్‌కుమార్, శివప్రసాద్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌వీ రామారావులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెన్నా సాంబిరెడ్డి, శివరామయ్య పలువురు నాయకులు, పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

వచ్చే మంగళవారం బాబు సర్కారు మళ్లీ అప్పు
సెక్యూరిటీల వేలం ద్వారా మరో రూ.2,500 కోట్ల రుణం

సాక్షి, అమరావతి: అప్పుల క్యాలెండర్ అములులో సీఎం చంద్రబాబు సర్కారు దూసుకుపోతోంది. వచ్చే మంగళవారం మరో రూ.2,500 కోట్లు అప్పుచేస్తోంది. తొమ్మిదేళ్ల కాల వ్యవధిలో రూ.1,000 కోట్లు, 17 ఏళ్ల కాల వ్యవధిలో రూ.1,500 కోట్లు చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేయడం ద్వారా ఆర్‌బీఐ ఈ అప్పును సమీకరించి బాబు సర్కారుకు సమకూర్చనుంది. ఈ మేరకు ఆర్‌బీఐ గురువారం నోటీపై చేసింది. ఈనెల 6వ తేదీ మంగళవారం చంద్రబాబు సర్కారు రూ.6,500 కోట్ల అప్పుచేసిన విషయం తెలిసిందే. మళ్లీ ఈ మంగళవారం చేసే అప్పుతో ఈ నెలలోనే మొత్తం రూ.9,000 కోట్ల అప్పు చేసినట్లు అవుతోంది. ఒకే నెలలో భారీ ఎత్తున అప్పులు చేయడంలో చంద్రబాబు సర్కారు రికార్డులు సాధిస్తోంది.

మిథున్‌రెడ్డి బెయిల్ షరతులు సడలింపు

విజయవాడ లీగల్: అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో బెయిల్‌పై ఉన్న వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి బెయిల్ షరతులపై విజయవాడలోని ఏసీబీ కోర్టు సడలింపు ఇచ్చింది. మిథున్‌రెడ్డి ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ఈ నెల 23న జరిగే ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో, 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనాల్సి ఉన్నందున బెయిల్ షరతుల సడలింపు కోరుతూ ఆయన తరపు న్యాయవాది చంద్రగిరి విష్ణువర్ధనరావు ఏసీబీ న్యాయస్థానంలో దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ న్యాయమూర్తి భాస్కరరావు గురువారం ఆదేశాలు జారీ చేశారు. బెయిల్ షరతుల ప్రకారం ప్రతి సోమ, శుక్రవారాల్లో విచారణాధికారి ముందు హాజరు కావాలనే నిబంధన ఉన్న విషయం విదితమే. ఇదే కేసులో రిమాండ్‌లో ఉన్న అనిల్‌చోక్రా, రోణక్‌కుమార్ పాల్గాటి తరపున దాఖలైన బెయిల్ పిటిషన్లపై విచారణ ముగిసింది. తీర్పును ఈ నెల 27వ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

వైఎస్ జగన్‌పై కోపంతోనే చంద్రబాబు పీపీపీ జపం
సీపీఐ నేతలు రామకృష్ణ, ఈశ్వరయ్య

సాక్షి, అమరావతి: ప్రపంచవ్యాప్తంగా పీపీపీ అనేది ఎక్కడా సక్సెస్ కాలేదని, వైఎస్ జగన్ మెడికల్ కాలేజీలు తెచ్చారు కాబట్టి ఆయనపై కోపంతోనే మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తానని చంద్రబాబు ప్రకటిస్తున్నారని సీపీఐ నేతలు రామకృష్ణ, ఈశ్వరయ్య అన్నారు. గురువారం విజయవాడలోని సీపీఐ రాష్ట్ర కమిటీ కార్యాలయంలో వీరు మీడియాతో మాట్లాడారు. మరో వందేళ్లకు స్ఫూర్తి నింపేలా ఖమ్మంలో ఈ నెల 18న జరిగిన సీపీఐ శతవార్షికోత్సవ ముగింపు సభ జరిగిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ చెప్పారు. పబ్లిక్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కూడా అతి త్వరలోనే ఎవరికో ఒకరికి అప్పజెప్పుతారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ..మంత్రి లోకేశ్ ఇటీవల 99 పైసలకే భూములు ఇస్తామని మాట్లాడుతున్నారని, పారిశ్రామిక వర్గాలన్నింటికీ ఇష్టానుసారంగా భూములు ఇస్తామంటే ఇది ఎవరి జాగీరు కాదని గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

టాటా గ్రూప్ ప్రాజెక్టులను వేగవంతం చేయండి: సీఎం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులను వేగవంతం చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ని కోరారు. దావోస్ పర్యటనలో భాగంగా చంద్రశేఖరన్‌తో సీఎం భేటీ అయ్యారు. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతి క్వాంటం వ్యాలీ, కర్నూలులో తలపెట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. రాష్ట్రంలో టాటా గ్రూపు చేపట్టిన టూరిజం ప్రాజెక్టులు వేగవంతం చేయాలని సీఎం కోరారు. 2025 దావోస్ పర్యటనలో జరిపిన చర్చల్లో ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ చేసినట్లు చంద్రశేఖరన్‌కు చంద్రబాబు వివరించారు.

నేడు రాష్ట్రానికి తిరిగి రాక..

నాలుగు రోజుల దావోస్ పర్యటనను ముగించుకుని గురువారం రాష్ట్రానికి సీఎం తిరుగు ప్రయాణమయ్యారు. హైదరాబాద్‌కు శుక్రవారం ఉ.8.25కు, అక్కడ నుంచి అమరావతికి బయల్దేరి ఉ.11.30కు సచివాలయానికి చేరుకుంటారు.

దాహం తీర్చండి.. మహాప్రభో!

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు.. ఖాళీ బిందెలతో ఆందోళన

సత్యసాయి జిల్లాలో రెండుచోట్ల నిరసన

రొళ్ల మండలం కేజీ గుట్ట కాలనీ వద్ద జాతీయ రహదారిపై మహిళల నిరసన

ఖాళీ బిందెలతో మడకశిర వడ్రపాళ్యం కాలనీ మహిళల నిరసన

రొళ్ల/మడకశిర: శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. వేసవి రాకముందే పలు గ్రామాల్లో తీవ్ర నీటిఎద్దడి నెలకొంది. దీంతో తరచూ ఏదో ఒక గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. తాజాగా గురువారం మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం కాలనీ, రొళ్ల మండలం కొడగార్ల గుట్ట (కేజీ గుట్ట) కాలనీ మహిళలు రోడ్డెక్కి ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మడకశిర వడ్రపాళ్యం కాలనీలో 20 రోజులుగా తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోరు మోటారు కాలిపోవడంతో సమస్య ఏర్పడింది. అప్పటి నుంచి రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి ద్విచక్ర వాహనాలపై నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహించిన మహిళలు గురువారం ఖాళీ బిందెలతో మడకశిర–హిందూపురం ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. దీంతో గంటల తరబడి వాహన రాకపోకలు స్తంభించిపోయాయి. పోలీసులు వచ్చి ఆందోళన విరమించాలని కోరగా.. సమస్య పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని మహిళలు భీష్మించారు. చివరకు మున్సిపల్ అధికారులు వచ్చి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు.

కేజీ గుట్టలోనూ ఇదే సమస్య

మరోవైపు రొళ్ల మండలం కొడగార్ల గుట్ట (కేజీ గుట్ట) కాలనీకి వారం రోజులుగా నీటి సరఫరా బంద్ అయ్యింది. 10 రోజుల క్రితం వాటర్‌స్కీమ్ బోరుబావి వద్ద కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించుకుపోవడంతో సమస్య తలెత్తింది. అప్పటినుంచి సమస్య పరిష్కారానికి ఎవరూ చొరవ చూపలేదు. దీంతో ఆగ్రహించిన మహిళలు గురువారం రొళ్ల–మడకశిర జాతీయ రహదారి (544ఈ)పై ఖాళీ బిందెలు, మొద్దులు, రాళ్లు, ముళ్లకంపలు ఉంచి రాస్తారోకో చేపట్టారు. దీంతో రహదారికి ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఎస్ఐ గౌతమి సిబ్బందితో వచ్చి మహిళలతో మాట్లాడారు. నీటి సమస్య తీర్చే వరకు కదలబోమని వారు తెగేసి చెప్పగా.. ఎస్ఐ సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో సంప్రదింపులు జరిపారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇప్పించారు. దీంతో మహిళలు అక్కడి నుంచి ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని అధికారులకు సమస్యను వివరించారు. ఒక్క రోజులోనే సమస్య పరిష్కరిస్తామని డిప్యూటీ ఎంపీడీఓ సుధాకర్ హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు.

దళితులను కొట్టి.. ధనికులకు పెట్టి..

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు సర్కారు దగా

- ఫిఫో విధానానికి తిలోదకాలిచ్చి బడా కంపెనీలకు భారీగా ప్రోత్సాహకాల చెల్లింపులు
- చట్టప్రకారం చిన్న మొత్తాలు పొందాల్సిన దళితుల నోట్లో మట్టి
- మంత్రి కుటుంబానికి చెందిన టీజీవీ సార్క్ కంపెనీకి రూ.36.68 కోట్లు చెల్లింపు
- మోహన్ స్పిన్‌టెక్స్‌కు రూ.60.50 కోట్లు.. అమరరాజా గ్రూపునకు రూ.15.60 కోట్లు..
- లాభాల్లో నడిచే కియా మోటార్స్‌కు ఏకంగా రూ.175 కోట్లు..
- టీడీపీ ఎంపీ బీద మస్తాన్‌రావు కంపెనీకి రూ.3.47 కోట్లు..
- కానీ, రెండువేల మంది ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు చిల్లిగవ్వ విదల్చని చంద్రబాబు సర్కారు
- ప్రభుత్వ తీరుపై రగిలిపోతున్న దళిత పారిశ్రామికవేత్తలు

సాక్షి, అమరావతి: మంత్రిగారి కంపెనీకి సబ్సిడీ ఇవ్వడానికి రూ.కోట్లుంటాయి. కానీ, ప్రభుత్వం సాయం చేస్తుందని నమ్మి చిన్నాచితకా వ్యాపారాలు చేసుకునే దళితులకు ఇవ్వడానికి పైసా ఉండదు. పేదలకు అందులోనూ ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను కూడా పదవిని, పార్టీని చూసి పంచేసే దుర్మార్గం చరిత్రలో ఇదే మొదటిసారి. 'మా రాయితీలు మాకు ఇప్పించండి మహాప్రభో' అంటూ వారంరోజులుగా గజగజ వణికిస్తున్న చలిని సైతం లెక్కచేయకుండా గత నవంబరులో ఏపీఐఐసీ కార్యాలయం ముందు దళిత కుటుంబాలు ధర్నా చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. పైగా.. 'ఖజానాలో డబ్బుల్లేవు, ఇక్కడి నుంచి వెళ్లకపోతే ఈ టెంట్ కూడా పీకించేస్తా'మంటూ మంత్రిగారి బెదిరింపులు. ఇదేనా మంచి ప్రభుత్వం అంటే? ఇదేనా ఈ ప్రభుత్వానికి దళితుల మీద ఉన్న ప్రేమ? కాళ్లరిగేలా తిరుగుతున్న దళిత పారిశ్రామికవేత్తలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వకుండా డబ్బులొచ్చినప్పుడు ఇస్తామంటూ ఒకపక్క పరిశ్రమల మంత్రి టీజీ భరత్ చెబుతూనే తన కుటుంబానికి చెందిన కంపెనీలకు ఏకంగా రూ.36.68 కోట్ల విలువైన ప్రోత్సాహకాలు విడుదల చేసుకోవడంపై దళిత పారిశ్రామికవేత్తలు రగిలిపోతున్నారు. అధికారంలోకి రాగానే పారిశ్రామిక ప్రోత్సాహకాల బకాయిలు చెల్లించడంతోపాటు, సకాలంలో ఎప్పటికప్పుడు చెల్లిస్తామంటూ హామీ ఇచ్చిన బాబు సర్కారు.. అధికారం చేపట్టిన తర్వాత బడుగులను నిండా ముంచేసింది. 40 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నిబంధనలను ఉల్లంఘించి పారిశ్రామికవేత్తలపై రాజకీయముద్ర వేస్తూ ప్రోత్సాహకాలు విడుదల చేయడంపై వీరు మండిపడుతున్నారు.

నిధులన్నీ వాళ్ల వాళ్లకే..

పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద సుమారు రూ.12,000 కోట్లు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నవంబరులో సీఐఐ పెట్టుబడుల సదస్సు ముందు మొక్కుబడిగా రూ.1,174.76 కోట్లు చెల్లించి చేతులు దులిపేసుకుంది. వాస్తవంగా 17,116 క్లెయింలకు సంబంధించి రూ.2,194.30 కోట్ల ప్రోత్సాహకాలు విడుదల చేయడానికి పరిపాలన అనుమతి తీసుకున్నా కేవలం రూ.1,174.76 కోట్లతోనే సరిపెట్టేశారు. ఇందులో కూడా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి నిబంధనలకు విరుద్ధంగా చెల్లించారు. ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ (ఫిఫో) విధానంలో ఇన్నాళ్లు ప్రోత్సాహకాలు విడుదల చేస్తున్న పరిశ్రమల శాఖ.. తొలిసారిగా ఆ నిబంధనలను ఉల్లంఘించింది. చంద్రబాబు సర్కారు విడుదల చేసిన ప్రోత్సాహకాల జాబితా పరిశీలిస్తే ఎన్ని అవకతవకలు జరిగాయో తెలుస్తుంది. అప్పుల్లో కూరుకుపోయిన దళిత పారిశ్రామికవేత్తలకు ఇవ్వాల్సిన చిన్న మొత్తాలను చెల్లించకుండా భారీ లాభాలు ఆర్జించే కంపెనీల నుంచి లంచాలు తీసుకుని వారికి చెల్లించారని బాధిత పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు. ఉదా..

- ➤ మంత్రి టీజీ భరత్ కంపెనీకి రూ.36.68 కోట్లు..
- ➤ టీడీపీ మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కు చెందిన అమరరాజా గ్రూపులకు రూ.15.60 కోట్లు..
- ➤ అదే పార్టీకి చెందిన మరో ఎంపీ బీద మస్తాన్‌రావుకు చెందిన బీఎంఆర్‌కు రూ.3.47 కోట్లు..
- ➤ అధికార పార్టీకి అనుకూలంగా ఉండే అవంతీ ఫీడ్స్‌కు రూ.2.53 కోట్లు..
- ➤ వల్లభనేని సుధాకర్ చౌదరికి చెందిన మోహన్ స్పిన్‌టెక్స్‌కు రూ.60.50 కోట్లు చెల్లించేశారు.
- ➤ ఇక కొరియాకు చెందిన కియా మోటార్స్‌కు అయితే ఏకంగా రూ.175 కోట్లు చెల్లించారు.. ఈ విధంగా మొత్తం జాబితా పరిశీలిస్తే తనకు కావాల్సిన వారికి బాబు సర్కారు ఏ విధంగా నిధులు అడ్డగోలుగా చెల్లించిందో అర్థంచేసుకోవచ్చు.

8,000 మంది దళిత పారిశ్రామికవేత్తలు బజారుపాలు..

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న ఆశతో కారు, జేసీబీ, బస్సులు కొనుగోలు చేసి వ్యాపారం చేసుకుంటున్న దళితుల వెన్నును చంద్రబాబు సర్కారు విరిచేసింది. సుమారు 8,000 మంది దళిత పారిశ్రామికవేత్తలకు చెల్లించాల్సిన రూ.600 కోట్ల బకాయిలను చెల్లించకుండా వారిని బజారుకు లాగేసింది. ఇందులో కనీసం రెండువేల మందికి ఇంతవరకు ఒక్కపైసా కూడా చెల్లించలేదంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. 2023–24, 2024–25 ఆర్థిక సంవత్సరాలకు చెందిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు ముందుగా చెల్లించాల్సి ఉంది. కానీ, వీరికి కాకుండా అస్మదీయులకు ప్రస్తుత ఏడాది ప్రోత్సాహకాలను సైతం విడుదల చేశారంటే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థంచేసుకోవచ్చు. ఉదా.. శ్రీ పాలెతమ్మ తల్లి ట్రాన్స్‌పోర్టుకు 2025–26కు సంబంధించి రూ.1,44,000 చెల్లించారు. జ్యోతీ ఇండస్ట్రీస్‌కు రూ.36,566, ఆరాధ్య ఇండస్ట్రీస్‌కు రూ.17,71,137 చెల్లించడానికి డబ్బులు వస్తే అంతకుముందు సంవత్సరాలకు సంబంధించిన తారేశ్వర స్పిన్నింగ్, సినర్జీ రెమిడీస్, ఎన్‌జీ ఫెర్టిలైజర్స్, అమృతవర్షిణి గ్రానైట్, సునీతా పాలిమర్స్ వంటి కంపెనీలకు డబ్బులు లేవంటూ ఆపేశారు.

నిర్దాక్షిణ్యంగా జైలుకు..

పిల్లలకు తిండి కూడా పెట్టలేకపోతున్నాం.. అప్పులు పుట్టడంలేదు, ఈఎంఐలు కట్టలేకపోతున్నామంటూ దళిత పారిశ్రామికవేత్తలు ఏపీఐఐసీ ఎదుటే ధర్నా చేస్తుంటే బాబు సర్కారు కనికరం చూపించకపోగా నిర్దాక్షిణ్యంగా వీరిని జైలుకు పంపుతోంది. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడం అటుంచితే.. బాబు సర్కారు ఇంటికో భిక్షగాడిని తయారుచేస్తోందంటూ వీరు ఆరోపిస్తున్నారు. దళితులకు ఇవ్వడానికి డబ్బులుండవుగానీ, ఎన్నారై పారిశ్రామికవేత్తలకు రూ.50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటుచేస్తున్నానంటూ చంద్రబాబు దావోస్‌లో చేసిన వ్యాఖ్యలపై మండిపడుతున్నారు.

స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి సమ్మె నోటీసు

స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ జీఎంకు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మిక నాయకులు

ఉక్కునగరం (విశాఖపట్నం): విశాఖ స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాలు గురువారం యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేశాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వ్యూహాత్మక అమ్మకాన్ని ఉపసంహరించుకోవాలని, స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో కలపాలని, ప్లాంట్‌ను బలోపేతం చేయడానికి ఆప్టిమైజ్ చేయాలని, యాజమాన్యం ప్రకటించిన ఈవోఐలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. కార్మికులకు పూర్తి జీతం చెల్లించాలని, ఉత్పత్తి ఆధారిత వేతనం ఉత్తర్వులు రద్దు చేయాలని, హెచ్‌ఆర్‌ఏను పునరుద్ధరించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని, గ్రాట్యుటీ రూ. 25 లక్షలకు పెంచాలని, ప్లాంట్‌లోని ఖాళీలను నిర్వాసితులతో భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో కూడిన నోటీసును హెచ్‌ఆర్ ఇన్‌చార్జ్ జీఎం బినయ్ ప్రసాద్‌కు అందజేశారు. ఈ డిమాండ్లపై ఫిబ్రవరి 12 ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ ఉదయం 6 గంటల వరకు సమ్మె చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కె.ఎస్.ఎన్.రావు, రమణమూర్తి, జె.అయోధ్యరామ్, దాలినాయుడు, సన్యాసిరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి ఇవ్వాల్సిన ఇంజక్షన్ మరొకరికి..

- తలకు దెబ్బతగిలిన బాలుడికి కుక్క కాటు ఇంజెక్షన్
- బాలుడికి అస్వస్థత.. బంధువుల ఆందోళన

బాధిత బాలుడు

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పత్రి (రిమ్స్)లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి తేటతెల్లమైంది. క్యాజువాలిటీలోని స్టాఫ్ నర్సు ఒక బాలుడికి చేయాల్సిన ఇంజక్షన్‌ను గురువారం రాత్రి మరొక బాలునికి చేయడంతో అతను అస్వస్థతకు గురయ్యాడు. దీంతో బాలుని బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. వివరాలివీ.. బలగ ప్రాంతానికి చెందిన సాధు శ్యామ్ (11) పడిపోవడంతో తలకు గాయమైంది. తండ్రి సాధు విష్ణుమూర్తి బాలుడ్ని రిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ గాయానికి చికిత్స చేసి మందుల చీటీ రాసిచ్చారు. విష్ణుమూర్తి తన కుమారుడిని వార్డు బయట కూర్చోబెట్టి మందులు తెచ్చేందుకు వెళ్లాడు. ఈలోగా బాలుని వద్దకు ఓ స్టాఫ్ నర్సు వచ్చి వార్డులోకి తీసుకెళ్లి రెండు ఇంజెక్షన్లు చేశారు. ఇంతలో విష్ణుమూర్తి వచ్చి తన కుమారునికి మరో రెండు ఇంజెక్షన్లు చేసిన విషయం తెలుసుకుని వైద్యులను, సిబ్బందిని ప్రశ్నించినప్పటికీ వారు బదులివ్వలేదు. మరోవైపు.. బాలుడు వణుకుతూ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. విష్ణుమూర్తి బంధువులు ఆస్పత్రికి చేరుకుని నిలదీయడంతో వైద్యులు అసలు విషయాన్ని వివరించారు. శ్యామ్‌కు చికిత్స చేస్తున్న సమయంలో కుక్క కరిచిన గాయంతో మరో బాలుడు వచ్చాడని, అతనికి ఇవ్వాల్సిన ఇంజెక్షన్‌ను శ్యామ్‌కు ఇచ్చేశారని చెప్పారు. దీంతో బాలుడి బంధువులు ఆస్పత్రి వద్ద బైఠాయించారు. ఆర్ఎంఓ డాక్టర్ సుభాషిణి వచ్చి బాలుడిని పరీక్షించి ఆరోగ్యం నిలకడగా ఉందని.. వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతామని చెప్పారు. పోలీసులు కూడా బాధిత బంధువులతో మాట్లాడారు. అయితే, బాలుడి ఆరోగ్యంపై లిఖితపూర్వకంగా భరోసా ఇవ్వాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చివరికి.. సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసన్నకుమార్ శుక్రవారం విచారణ జరిపించేందుకు నిశ్చయించి కమిటీని నియమించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

రెండో విడత రాయితీల విడుదల అబద్ధం

మంత్రి ప్రకటనపై ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల జేఏసీ భగ్గు

- మొదటి విడతలో సాంకేతికంగా ఆగిపోయిన వారికే విడుదల
- మొత్తం రాయితీలు వచ్చేవరకు ఉద్యమం ఆగదు
- ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల జేఏసీ స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: బడా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఓ వైపు రూ.వందల కోట్లు చెల్లించి మరోవైపు దళిత వర్గాల పొట్టకొట్టడంపై ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఐక్యకార్యాచరణ కమిటీ (జేఏసీ) మండిపడుతోంది. చట్టప్రకారం రావాల్సిన బకాయిల కోసం తాము పోరాడుతుంటే రెండో విడత పారిశ్రామిక రాయితీలు విడుదల చేశామంటూ ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనపై జేఏసీ రగిలిపోతోంది. అక్టోబరులో విడుదల చేసిన ప్రోత్సాహకాల్లో సాంకేతిక కారణాలతో ఆగిపోయిన వారికి విడుదలచేసి దానినే రెండోసారి విడుదల చేశామంటూ అసత్యాలతో తప్పుదోవ పట్టించడంపై జేఏసీ అధ్యక్షులు ఈడుపుగంటి అనార్‌బాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. నీరుకొండలో రూ.1,750 కోట్లతో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడానికి డబ్బులు సమకూర్చుకుంటూ ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేయటం సరికాదని హెచ్చరించారు. తక్షణం పారిశ్రామిక ప్రోత్సాహకాలు విడుదల చేయాలంటూ వరుసగా మూడోరోజు మంగళగిరి ఏపీఐఐసీ కార్యాలయం ముందు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ధర్నాచేశారు. తమకు రావాల్సిన రాయితీలను నూరు శాతం విడుదల చేసేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని, అరెస్టులకు భయపడేదిలేదని వారు తేల్చిచెప్పారు.

కులాల పేరుతో వివక్ష..

ఇదిలా ఉంటే.. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం రూ.రెండు వేల కోట్లు అప్పు తీసుకుంటున్నామని.. ఇందులో రూ.1,500 కోట్లు ఎంఎస్ఎంఈలకు ఇస్తామంటూ ముఖ్యమంత్రి చెప్పి చివరికి సింహభాగం బడా పరిశ్రమలకు కట్టబెట్టడంపై దళిత పారిశ్రామికవేత్తలు రగిలిపోతున్నారు. సబ్ ప్లాన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాల్సిన రాయితీలను ఇవ్వకుండా ఎనిమిది నెలల నుంచి మభ్యపెడుతూ, మాటతప్పడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అంతేకాక.. తొలిసారిగా పారిశ్రామికవేత్తలకు రాయితీల విడుదలలో కులాల పేరుతో వివక్ష ప్రదర్శించడంపై వారు ధ్వజమెత్తారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఇదేమని అడిగిన వారిని అరెస్టులు చేయించి పోలీసు స్టేషన్ల చుట్టూ తిప్పడం భావ్యం కాదన్నారు.

నేడు మంత్రితో సమావేశం..

గురువారం ఈ ధర్నా శిబిరాన్ని తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సందర్శించి మద్దతు తెలిపారు. పారిశ్రామికవేత్తల ప్రోత్సాహకాల విడుదలపై శుక్రవారం సచివాలయంలో ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. మరోవైపు.. మంత్రితో జరిగే ఈ చర్చలలో వంద శాతం రాయితీల సాధనే ఎజెండాగా ముందుకు సాగుతామని జేఏసీ ప్రకటించింది. ప్రభుత్వం కూడా ఇందుకు తమ ఎజెండాను సిద్ధం చేసుకోవాలని.. మొత్తం రాయితీలు విడుదల చేయకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఈడుపుగంటి అనార్‌బాబు, కార్యదర్శి ఈరా రాజశేఖర్, సహాయ కార్యదర్శి పినమాల నాగకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత నీటి వాడకానికి రక్షణ కల్పించాలి

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట ఏపీ ప్రభుత్వ వాదన



సాక్షి, అమరావతి: కృష్ణాబేసిన్ లోపల, వెలుపలి ప్రాంతాల్లోని ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుతం తాము చేస్తున్న నీటివినియోగానికి రక్షణ కల్పించాలని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ట్రిబ్యునళ్ల సాధారణ నిబంధనలు, హెల్సింకీ నియమాలు, బెర్లిన్ నియమాలు, జాతీయ జల విధానం, అంతర్‌రాష్ట్ర నదీజల వివాదాల చట్టం, ఏపీ పునర్విభజన చట్టం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ట్రిబ్యునల్ ఎదుట ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది జైదీప్‌గుప్తా, న్యాయవాది ఉమాపతి వాదనలు వినిపించారు. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణాజలాల పునఃపంపిణీపై జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలో ఎస్.తాళపత్ర, జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి సభ్యులుగా ఏర్పాటైన ట్రిబ్యునల్ ఎదుట ఏపీ తరఫున తుది వాదనల్ని వీరు రెండోరోజు గురువారం కొనసాగించారు. బేసిన్ వెలుపల, బయట అనే తేడా లేకుండా ప్రస్తుత వినియోగానికి రక్షణ కల్పించాల్సిందేనని ట్రిబ్యునల్ అడిగిన ఓ ప్రశ్నకు బదులిచ్చారు. కావేరి ట్రిబ్యునల్‌లో చర్చ తర్వాత ప్రస్తుత వినియోగానికి రక్షణ కల్పిస్తూ తీర్పువచ్చిందని గుర్తుచేశారు. ప్రత్యామ్నాయ జలవనరులున్నా కృష్ణా జలాలను వాడుకుంటున్న ఏపీలోని బేసిన్ వెలుపలి ప్రాంతాలతో పోలిస్తే.. అత్యంత నీటి ఆవశ్యకత ఉన్న తెలంగాణలోని బేసిన్ లోపలి ప్రాంతాలే నీటికేటాయింపులకు అర్హత కలిగి ఉంటాయని తెలంగాణ చేస్తున్న వాదనను ట్రిబ్యునల్ గుర్తుచేయగా.. బేసిన్ వెలుపలి ప్రాంతాలకు ప్రత్యామ్నాయ జలవనరులు ఉన్నాయనడం పూర్తిగా అవాస్తవమని జైదీప్‌గుప్తా స్పష్టం చేశారు. రాయలసీమలో సరిపడ నీటిలభ్యత ఉందని పేర్కొంటూ ఆ ప్రాంతానికి కేటాయించిన జలాలను తెలంగాణకు పునఃకేటాయించాలని ఆ రాష్ట్రం చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చాలని కోరారు. కృష్ణాజలాలను ఉమ్మడి ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రకు పంపిణీ చేస్తూ కృష్ణా ట్రిబ్యునల్–2 గతంలో ఇచ్చిన తుది నివేదికకు తెలంగాణ సైతం కట్టుబడి ఉండాల్సిందేనని.. లేకుంటే కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీకి తిరిగి కేటాయింపులు చేయాల్సి ఉంటుందని వాదించారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపుల మేరకు ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించాలని కోరారు. తుది వాదనలను శుక్రవారం కూడా జైదీప్‌గుప్తా, ఉమాపతి కొనసాగించనున్నారు.

పట్టాభి ప్రశ్నల వర్షం.. గుండెపోటుతో కుప్పకూలిన ఎస్ఈ

తీవ్ర ఒత్తిడితో ప్రాణాలు కోల్పోయిన జీవీఎంసీ అధికారి

గాజువాకలో నిర్వహించిన సమావేశంలో విషాదం



కుప్పకూలిన ఎస్ఈ గోవిందరావు

గాజువాక: స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, గాజువాక టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి నిర్వహించిన సమావేశంలో ప్రశ్నలమీద ప్రశ్నలతో తీవ్ర ఒత్తిడికి గురైన ఎస్ఈ కుప్పకూలిపోయారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదఘటన గురువారం విశాఖపట్నంలో జరిగింది. విశాఖ మహానగర పాలకసంస్థ (జీవీఎంసీ) మెకానికల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) గోవిందరావు తీవ్ర ఒత్తిడికి గురై మృతిచెందారు. పట్టాభి సంధించిన ప్రశ్నలు, ఆయన అడిగిన తీరువల్లే ఎస్ఈ గుండెపోటుకు గురై మృతిచెందారని జీవీఎంసీ అధికారవర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. చెత్త పెరిగిపోయి దుర్వాసన ప్రబలుతోందంటూ నగరంలోని 76వ వార్డులో స్వతంత్రనగర్ వద్ద గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు స్థానికులు తాళాలు వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పట్టాభి గురువారం జీవీఎంసీ గాజువాక జోన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమాధానాలు చెబుతున్నా.. ఎస్ఈపై ప్రశ్నలమీద ప్రశ్నలు వేశారు. డంపింగ్ యార్డులో చెత్త నిల్వలు ఎందుకు ఎక్కువ ఉన్నాయి? కాంట్రాక్టర్ రాసా సంస్థ వర్క్ ఆర్డర్ తీసుకున్న తరువాత కరెక్టుగా పనిచేయాలి కదా? పనిచేయకపోతే మీరేం చేస్తున్నారు? తమాషాలు చూస్తున్నారా.. అంటూ పట్టాభి ఆగ్రహంతో ప్రశ్నలు అడిగారు. దీంతో తీవ్ర ఒత్తిడికి గురైన ఎస్ఈ తనకు దాహం వేస్తోందని సైగ చేయగా, పక్కనున్న అధికారులు అందుబాటులో ఉన్న కొబ్బరి నీళ్లను ఇచ్చారు. అప్పటికే షుగర్ ఉండటం, విపరీతమైన టెన్షన్‌కు గురై ఎస్ఈ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అధికారులు ఆయన్ని నగరంలోని ఇండస్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స ప్రారంభిస్తుండగానే ఆయన ప్రాణాలు విడిచారు.

సత్యమేవ జయతే
భారత ప్రభుత్వం

దక్షిణ భారత కలలు మరియు ఆకాంక్షల సాకారం!

సమాచార, శాస్త్ర మరియు అనుసంధాన రంగాల్లో నూతన ఉత్తేజం

జాతికి అంకితం

CSIR-NIIST ఇన్నోవేషన్

సాంకేతికత మరియు ఉద్యమ శీలత హబ్

&

రేడియో సర్జరీ కేంద్రం

శ్రీ చిత్ర తిరునాల్ ఇన్స్టిట్యూట్ ఫర్
మెడికల్ సైన్సెస్ & టెక్నాలజీ వద్ద

శంకుస్థాపన

పూజప్పుర హెడ్ పోస్ట్ ఆఫీస్ భవనం

(తిరువనంతపురం)

ఆవిష్కరణ

క్రెడిట్ కార్డు మరియు రుణాల పంపిణీ

1 లక్ష లబ్ధిదారులకు రుణాల పంపిణీ ప్రధాన మంత్రి స్వనిధి స్కీమ్ ద్వారా

&

ప్రారంభోత్సవం

అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

తిరువనంతపురం - తాంబరం
తిరువనంతపురం - చర్లపల్లి
నాగర్‌కోయిల్ - మంగళూరు జంక్షన్

ప్యాసింజర్ రైలు

త్రిసూర్ - గురువాయూర్

ప్రయోజనాలు

రైల్వే మౌలిక సదుపాయాలు & కొత్త రైలు సేవలు
- రాష్ట్రాల మధ్య మరియు రాష్ట్రాంతర మెరుగైన రైలు అనుసంధానం
- పర్యాటకం, వ్యాపారం మరియు ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం
- కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్లతో మెరుగైన రైలు కనెక్టివిటీ
- వేగవంతమైన, సురక్షితమైన, నమ్మకమైన ప్రయాణం ద్వారా ఆర్థిక వృద్ధి & పర్యాటక ప్రేరణ.

ప్రధాన మంత్రి స్వనిధి - వీధి వ్యాపారులు మరియు నగర జీవనోపాదులు
- వడ్డీ రహిత, UPI-లింక్ క్రెడిట్ మరియు ఆర్థిక సమగ్రతను కల్పించడం
- వీధి వ్యాపారులు మరియు పట్టణ అసంఘటిత కార్మికుల జీవనోపాదికి ఊతం

సైన్స్, ఇన్నోవేషన్ మరియు స్టార్టప్స్ (CSIR-NIIST హబ్)
- అధునాతన పరిశోధన, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడం
- అంకుర సంస్థల స్థాపనకు మరియు పరిశోధనలను మార్కెట్ పరిష్కారాలుగా మార్చడానికి తోడ్పాటు.

అధునాతన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు
- SCTIMSTలో ఖచ్చితమైన గామా క్నైఫ్ చికిత్స ద్వారా అధునాతన ఆరోగ్య సంరక్షణ అందుబాటును సులభతరం చేస్తుంది.
- ప్రాంతీయ తృతీయ ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది.

పౌర కేంద్రీకృత తపాలా మరియు డిజిటల్ సేవలు
- అధునాతన తపాలా, బ్యాంకింగ్ మరియు డిజిటల్ సేవల లభ్యతను మెరుగుపరచడం
- ప్రజా సేవల పంపిణీలో సామర్థ్యం మరియు నాణ్యతను మెరుగుపరచడం.

నరేంద్ర మోదీ

భారత ప్రధాన మంత్రి

వారి అమృత హస్తాల మీదుగా

శుక్రవారం 23 జనవరి, 2026 | ఉదయం 10:45 గం॥లకు | పుతరికందం గ్రౌండ్, తిరువనంతపురం

వీరి ఘనమైన సమక్షంలో

రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్
గవర్నర్, కేరళ

పినరయి విజయన్
ముఖ్యమంత్రి, కేరళ

జ్యోతిరాదిత్య ఎం. సింధియా
కేంద్ర కమ్యూనికేషన్ల మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

డాక్టర్ జితేంద్ర సింగ్
కేంద్ర సైన్స్ & టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ (స్వతంత్ర ప్రతిపత్తి), ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది & పెన్షన్లు మరియు అటామిక్ ఎనర్జీ శాఖల సహాయ మంత్రి

డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని
కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి.

వి. సోమన్న
కేంద్ర రైల్వే మరియు జలశక్తి శాఖల సహాయ మంత్రి

రవ్నీత్ సింగ్
కేంద్ర రైల్వే మరియు ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ శాఖల సహాయ మంత్రి

వి. శివన్ కుట్టి
కేరళ రాష్ట్ర సాధారణ విద్యా మరియు కార్మిక శాఖ మంత్రి

Adv. వి. వి. రాజేష్
మేయర్, తిరువనంతపురం

డా. శశి థరూర్
పార్లమెంట్ సభ్యులు

భారతీయ రైల్వే

DD న్యూస్ లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

www.indianrailways.gov.in

అనుసరించండి /RailMinIndia

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
398	132
82,307	25,290

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	23,483	▲	260
డోజోన్స్	49,586	▲	509
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,155	▲	17
డాక్స్	24,938	▲	377
షాంఘై	4,123	▲	6
నికాయ్	53,689	▲	914

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	91.10	92.12
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	121.50	124.55
€	యూరో	ఎస్‌బీఐ	105.70	108.50
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.14	58.52
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	60.07	63.98
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.10	72.82
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.54	25.05
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	24.06	25.32
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.26	14.09

ఫోన్‌పేలో తగ్గనున్న వాల్‌మార్ట్ వాటా

- 12% తగ్గించుకునే చాన్స్
- ఐపీవోలో టైగర్ గ్లోబల్, మైక్రోసాఫ్ట్ సైతం షేర్ల ఆఫర్

న్యూఢిల్లీ: ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే తలపెట్టిన భారీ పబ్లిక్ ఇష్యూ ద్వారా, కంపెనీలో భాగస్వాములైన కొన్ని సంస్థలు తమ వాటాలను పూర్తిగా విక్రయించి తప్పుకోనుండగా, ప్రధాన వాటాదారు అయిన అమెరికన్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ తన వాటాలను 12 శాతం మేర తగ్గించుకోనుంది. దీనికి సరిసమానమైన 4.59 కోట్ల షేర్లను ఐపీవోలో విక్రయించనుంది. ప్రస్తుతం డబ్ల్యూఎం డిజిటల్ కామర్స్ హోల్డింగ్స్ ద్వారా ఫోన్‌పేలో వాల్‌మార్ట్‌కి 71.77 శాతం వాటాలు ఉన్నాయి. ముసాయిదా ప్రాస్పెక్టస్ ప్రకారం టైగర్ గ్లోబల్, మైక్రోసాఫ్ట్ 10.39 లక్షల షేర్లను, మైక్రోసాఫ్ట్ గ్లోబల్ ఫైనాన్స్ 36.78 లక్షల షేర్లను విక్రయించి తప్పుకోనున్నాయి. 15 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో 5.08 కోట్ల షేర్ల విక్రయం ద్వారా ఫోన్‌పే దాదాపు 1.5 బిలియన్ డాలర్లు సమీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మధ్య నాటికి లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. 1.7 బిలియన్ డాలర్ల టాటా క్యాపిటల్ ఇష్యూ తర్వాత ఇది అతి పెద్ద ఐపీవోగా నిలవనుంది. డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవలు అందించే ఫోన్‌పేకి 65.76 కోట్ల మంది రిజిస్టర్డ్ యూజర్లు, యూపీఐ లావాదేవీల్లో 45 శాతం మార్కెట్ వాటా ఉంది. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన 6 నెలల వ్యవధిలో రూ. 3,919 కోట్ల ఆదాయంపై రూ. 1,444 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఫ్లిప్‌కార్ట్ ఇండియా నుంచి విడదీసిన ఫోన్‌పే 2016 నుంచి ఇప్పటివరకు రూ. 18,000 కోట్లు సమీకరించింది.

ఇండిగో లాభాలకు ఎమర్జెన్సీ ల్యాండింగ్

- ఫ్లైట్స్ ఫుల్లయినా ప్రాఫిట్ అంతంతే
- క్యూ3లో రూ. 549 కోట్లకు పరిమితం
- విమాన సర్వీసుల్లో అంతరాయాల ఎఫెక్ట్
- కొత్త కార్మిక చట్టాల అమలు ప్రభావం కూడా

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో విమానయాన రంగ దిగ్గజం ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 78 శాతం పడిపోయి రూ. 549 కోట్లకు పరిమితమైంది. విమాన సర్వీసుల అంతరాయాలకుతోడు కొత్త కార్మిక చట్టాల అమలు లాభాలను దెబ్బతీశాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 2,449 కోట్లు ఆర్జించింది. విమాన సర్వీసుల్లో అవాంతరాల కారణంగా రూ. 577 కోట్లు, కొత్త కార్మిక చట్టాల అమలుతో రూ. 969 కోట్లు చొప్పున వ్యయాలు నమోదైనట్లు కంపెనీ పేర్కొంది. వెరసి దాదాపు రూ. 1,547 కోట్లమేర కేటాయింపులు చేపట్టినట్లు వెల్లడించింది. సర్వీసుల్లో అంతరాయాలపై రూ. 22 కోట్లకుపైగా జరిమానాకు సైతం గురైనట్లు తెలియజేసింది.

ఆదాయం అప్

తాజా సమీక్షా కాలంలో ఇండిగో బ్రాండ్ విమాన సర్వీసుల కంపెనీ మొత్తం ఆదాయం మాత్రం రూ. 22,993 కోట్ల నుంచి రూ. 24,541 కోట్లకు ఎగసింది. డిసెంబర్ 3–5 కాలంలో పలు సర్వీసులు నిలిచిపోవడంతో సమస్యలు ఎదుర్కొన్నట్లు కంపెనీ సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలియజేశారు. ఈ కాలంలో 2,507 సర్వీసులు రద్దుకాగా.. మరో 1,852 సర్వీసులు ఆలస్యమయ్యాయి. ఇలాంటి నిర్వహణ సంబంధ సవాళ్లలోనూ ఇండిగో పటిష్ట ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. కాగా.. 2026 ఫిబ్రవరి 10 తదుపరి సర్వీసుల రద్దు ఉండబోదని ఇండిగో హామీఇచ్చినట్లు ఒక ప్రకటనలో డీజీసీఏ పేర్కొనడం గమనార్హం. 2025 డిసెంబర్ 31 కల్లా కంపెనీ నగదు నిల్వలు రూ. 51,607 కోట్లకు చేరగా.. లీజ్ చెల్లింపులతో కలిపి మొత్తం రుణ భారం రూ. 76,858 కోట్లుగా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో ఇండిగో షేరు బీఎస్‌ఈలో 1.2 శాతం లాభంతో రూ. 4,914 వద్ద ముగిసింది.

సిల్వర్ స్పీడుకు బ్రేక్

కేజీకి రూ.14,300 డౌన్

న్యూఢిల్లీ: ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో పసిడి, వెండి ధరల పరుగుకు కాస్త బ్రేక్ పడింది. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛమైన పుత్తడి 10 గ్రాముల ధర రూ. 2,500 తగ్గి రూ. 1,57,200 వద్ద ముగిసింది. అటు తొమ్మిది రోజుల పాటు ర్యాలీ చేసిన వెండి ధర కిలోకి రూ. 14,300 క్షీణించి రూ. 3,20,000కి పరిమితమైంది. రికార్డు బ్రేకింగ్ ర్యాలీల తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో బంగారం, వెండి ధరల్లో కరెక్షన్ వచ్చినట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. యూరప్ దేశాలపై టారిఫ్‌ల బెదిరింపులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తీసుకున్న నేపథ్యంలో రెండు మెటల్స్ కాస్త నెమ్మదించినట్లు వివరించారు. భౌగోళిక–రాజకీయ రిస్కులపై ఆందోళన కొంత తగ్గడంతో దేశీ మార్కెట్లలో పాక్షికంగా లాభాల స్వీకరణ చోటు చేసుకున్నట్లు ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది తెలిపారు. అటు అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో పసిడి ఔన్సు (31.1 గ్రాములు) ధర 8.80 డాలర్లు తగ్గి 4,822.65 వద్ద ట్రేడయ్యింది. వెండి మాత్రం 0.27 శాతం పెరిగి 93.36 డాలర్ల వద్ద ట్రేడయ్యింది. అమెరికాలో ద్రవ్యోల్బణ గణాంకాలు, బ్యాంక్ ఆఫ్ జపాన్ మానిటరీ పాలసీ నిర్ణయాల వెల్లడికి ముందు ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని, దీంతో పసిడి, వెండి రేట్లలో హెచ్చుతగ్గులు చోటు చేసుకునే అవకాశం ఉందని కోటక్ సెక్యూరిటీస్ ఏవీపీ కాయ్‌నాత్ చైన్‌వాలా తెలిపారు.

మెప్పించని వినోదం

- జీ ఎంటర్‌టైన్‌మెంట్ లాభం డీలా
- క్యూ3లో రూ. 155 కోట్లు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో మీడియా రంగ దిగ్గజం జీ ఎంటర్‌టైన్‌మెంట్(జీల్) ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 5 శాతం నీరసించి రూ. 155 కోట్లకు పరిమితమైంది. నిర్వహణ వ్యయాలు పెరగడం ప్రభావం చూపింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 164 కోట్లు ఆర్జించింది. నిర్వహణ ఆదాయం మాత్రం 15 శాతం బలపడి రూ. 2,299 కోట్లకు చేరింది. సబ్‌స్క్రిప్షన్‌సహా ఇతర అమ్మకాలు, సర్వీసులు ఇందుకు దోహదపడ్డాయి. మూవీ హక్కులు కొనుగోలు చేయడం, ఐఎల్ టీ20 లీగ్ మ్యాచ్‌లలో మార్పులు, కొత్త కంటెంట్‌ను ప్రవేశపెట్టడం తదితరాల నేపథ్యంలో నిర్వహణ వ్యయాలు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. వెరసి మొత్తం వ్యయాలు 20 శాతంపైగా పెరిగి రూ. 2,087 కోట్లను దాటాయి. ఈ కాలంలో సబ్‌స్క్రిప్షన్ నుంచి 7 శాతం అధికంగా రూ. 1,050 కోట్ల ఆదాయం సాధించగా.. ప్రకటనల నుంచి 9 శాతం తక్కువగా రూ. 852 కోట్లు అందుకుంది. ఇతర అమ్మకాలు, సర్వీసుల నుంచి ఆదాయం ఆరు రెట్లు ఎగసి రూ. 378 కోట్లను అధిగమించింది.

జీల్ షేరు బీఎస్‌ఈలో 4 శాతం జంప్‌చేసి రూ. 85 వద్ద ముగిసింది.



సాయి పేరెంటరల్స్ లిస్టింగ్‌కు సై

ఐపీవోకు సెబీ గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్: ఫార్మాస్యూటికల్ రంగ హైదరాబాద్ కంపెనీ సాయి పేరెంటరల్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఐపీవోలో భాగంగా కంపెనీ రూ. 285 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో 35 లక్షల ఈక్విటీ షేర్లను ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ఇష్యూ ద్వారా రూ. 425 కోట్లు సమీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈక్విటీ జారీ నిధులను వృద్ధి అవకాశాలకు, తయారీ సామర్థ్యాల విస్తరణకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. మార్కెట్ పరిస్థితులు, ఇతర అనుమతుల ఆధారంగా వచ్చే నెల(ఫిబ్రవరి) మూడో వారంలో కంపెనీ ఐపీవో చేపట్టవచ్చని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కంపెనీ బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలలో లిస్టు కానుంది.

తగ్గిన ట్రంప్..మార్కెట్ జంప్

- మూడురోజుల తర్వాత లాభాలు
- అమెరికా–భారత్‌ల మధ్య ట్రేడ్ డీల్‌పై ఆశలు
- అరశాతం పెరిగిన స్టాక్ సూచీలు

ముంబై: మూడు రోజుల వరుస నష్టాల తర్వాత ఎట్టకేలకు దేశీయ స్టాక్ మార్కెట్ గురువారం అరశాతం మేర లాభపడింది. గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గడం, అమెరికా–భారత్ ట్రేడ్ డీల్ ఖరారవుతుందనే అంచనాలు, ఫారెక్స్ మార్కెట్లో రూపాయి స్వల్ప రికవరీ, క్రూడాయిల్ ధరలు దిగిరావడం తదితర అంశాలు కలిసొచ్చాయి. ఫలితంగా సెన్సెక్స్ 398 పాయింట్లు లాభపడి 82,307 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 132 పాయింట్లు పెరిగి 25,290 వద్ద నిలిచింది. ఉదయమే లాభాలతో మొదలైన సూచీలు... రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. ముఖ్యంగా ఇటీవల 3రోజుల మార్కెట్ పతనంలో భాగంగా కనిష్టాలకు దిగివచ్చిన నాణ్యమైన షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపారు. ఒక దశలో సెన్సెక్స్ 874 పాయింట్లు ఎగసి 82,783 వద్ద, నిఫ్టీ 278 పాయింట్లు ర్యాలీ చేసి 25,434 వద్ద ఇంట్రాడే గరిష్టాలు అందుకున్నాయి. గ్రీన్‌ల్యాండ్ విషయంలో ఈయూ దేశాలపై విధించిన టారిఫ్‌లను ఎత్తివేస్తున్నట్లుగా ట్రంప్ ప్రకటించడంతో అంతర్జాతీయ ఉద్రిక్తతలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి. ఆసియాలో జపాన్, చైనా, కొరియా, హాంగ్‌కాంగ్ సూచీలు 1% వరకు లాభపడ్డాయి. యూరప్ మార్కెట్లు 1.50% పెరిగాయి. అమెరికా స్టాక్ సూచీలు అరశాతం లాభాల్లో ట్రేడవుతున్నాయి.

- కన్జూమర్, రియల్టీ షేర్లు మినహా అన్ని రంగాల షేర్లకూ కొనుగోళ్ల మద్దతు లభించింది. బీఎస్‌ఈలో రంగాల వారీ ఇండెక్సుల్లో పీఎస్‌యూ బ్యాంక్ 2.43%, క్యాపిటల్ గూడ్స్ 2.03%, ఇండస్ట్రియల్స్ 1.78%, యుటిలిటి 1.45%, విద్యుత్ 1.43%, మెటల్స్ 1.34%, ఎఫ్ఎంసీజీ 1.22%, కమోడిటీస్ 1.15%, ఫార్మా 1.11 శాతం లాభపడ్డాయి. మిడ్, స్మాల్ క్యాప్‌లు వరుసగా 1.28%, 1.13 శాతం పెరిగాయి.
- డిసెంబర్ క్వార్టర్ ఆర్థిక ఫలితాలు నిరాశపరచడంతో పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ షేరు 8% క్షీణించి రూ.859 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఏకంగా 10% పతనమై రూ.838 వద్ద లోయర్ సర్క్యూట్ తాకింది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
పన్ను రాయితీలకు ఎగుమతిదారుల డిమాండ్ | ఎమిరేట్స్ బ్యాంక్ చేతికి ఆర్‌బీఎల్ బ్యాంక్

సింధు ఖాతాలో 500వ విజయం

జకార్తా: భారత మహిళల బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు గొప్ప మైలురాయిని అందుకుంది. అంతర్జాతీయ మహిళల బ్యాడ్మింటన్‌లో 500 సింగిల్స్ మ్యాచ్‌ల్లో గెలిచిన తొలి భారతీయ షట్లర్‌గా రికార్డు నెలకొల్పింది. జకార్తాలో జరుగుతున్న ఇండోనేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్–500 టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరడం ద్వారా సింధు ఈ ఘనత సాధించింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో సింధు 21–19, 21–18తో లైన్ హొమార్క్ జార్స్‌ఫెల్ట్ (డెన్మార్క్)పై గెలుపొందింది. మహిళల బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో అత్యధిక విజయాలు సాధించిన క్రీడాకారిణుల జాబితాలో సింధు ఆరో స్థానంలో ఉంది. ఆ జాబితాలో రచనోక్ (థాయ్‌లాండ్; 576), తై జు యింగ్ (చైనీస్ తైపీ; 570), అకానె యామగుచి (జపాన్; 532), కరోలినా మారిన్ (స్పెయిన్; 526), పెత్యా నెదెల్‌చెవా (బల్గేరియా; 503) వరుసగా తొలి ఐదు స్థానాల్లో ఉన్నారు.

ఆసిఫ్ నజ్రుల్

'మేం భారత్‌లో ఆడం'

- పంతం వీడని బంగ్లాదేశ్

ఢాకా: టి20 వరల్డ్ కప్‌నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడం ఇక లాంఛనంగానే కనిపిస్తోంది! ఒకరోజు సమయమిచ్చి తుది నిర్ణయం తీసుకోవాలంటూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చేసిన హెచ్చరికను బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) పట్టించుకోలేదు. భద్రతా కారణాల వల్ల తాము భారత్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఆడబోమని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ పునరుద్ఘాటించారు. 'ఇది మా దేశ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని స్పష్టంగా చెప్పదల్చుకున్నాం. భద్రత విషయంలో మా భయం వాస్తవం. ఐసీసీ నుంచి మాకు ఇప్పటి వరకైతే న్యాయం దక్కలేదు. మా ఆందోళనను వారు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని నజ్రుల్ వ్యాఖ్యానించారు.

భారత్‌కు అవకాశం ఇవ్వలేదా!

భద్రతాపరమైన కారణాలతో వేదికలు మార్చడం గతంలో చాలాసార్లు జరిగిందని, ఇటీవల చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్‌లోనే ఆడేలా భారత్‌కు అనుమతి ఇచ్చారని బీసీబీ అధ్యక్షుడు అమీనుల్ ఇస్లామ్ గుర్తు చేశారు. 'ఐసీసీ ఎప్పుడో 1996, 2003లో జట్లు కొన్ని వేదికల్లో ఆడటానికి ఇష్టపడక పాయింట్లు చేజార్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తోంది. ఎప్పటి మాటలో ఎందుకు? 2025 చాంపియన్స్ ట్రోఫీని పాకిస్తాన్‌లో ఆడబోమని భారత్ చెబితే వారి మ్యాచ్‌లను తరలించలేదా? అన్ని మ్యాచ్‌లు ఒకే వేదికపై ఆడి, ఒకే హోటల్‌లో జట్టు బస చేయడం వారికి కల్పించిన ప్రత్యేక సౌకర్యం కాదా? శ్రీలంక పేరుకే సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది కానీ ఒక జట్టు కోసమే (పాకిస్తాన్) హైబ్రిడ్ మోడల్‌లో మ్యాచ్‌లు అక్కడ పెట్టారు. ఐసీసీ స్థాయి సంస్థ 24 గంటల గడువు ఇవ్వడం అనేది అర్థరహితం. ఈ విషయంలో మేం పోరాడతాం' అని అమీనుల్ స్పష్టం చేశారు.

ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు...

నేడు న్యూజిలాండ్‌తో భారత్ రెండో టి20 ● జోరు మీదున్న టీమిండియా

● రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియోహాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

రాయ్‌పూర్: న్యూజిలాండ్‌తో తొలి టి20లో ఘన విజయం తర్వాత భారత్ మరో విజయంపై గురి పెట్టింది. గత పోరులో అన్ని రంగాల్లో సమష్టిగా రాణించిన జట్టు 2–0తో ఆధిక్యం అందుకోవాలని భావిస్తోంది. మరో వైపు న్యూజిలాండ్ కోలుకునే ప్రయత్నంలో ఉంది. ఈ నేపథ్యంలో ఇరు జట్ల మధ్య నేడు షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో రెండో టి20 మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. తొలి మ్యాచ్‌లో ఆటగాళ్ల ప్రదర్శనను బట్టి చూస్తే భారత్ తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే అక్షర్ పటేల్ గాయం నుంచి కోలుకున్నాడా లేదా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు.

సామ్సన్, ఇషాన్‌లపై దృష్టి...

తొలి టి20లో భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ చెలరేగగా, సూర్యకుమార్ కూడా చాలా కాలం తర్వాత చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజ్‌లో ఉన్నంత సేపు పాండ్యా ప్రభావం చూపించగా... ఫినిషర్‌గా రింకూ సింగ్ తన పేరును నిలబెట్టుకున్నాడు. అయితే సామ్సన్, ఇషాన్ కిషన్ మాత్రమే ప్రభావం చూపలేకపోయారు. గిల్‌ను తప్పించడంతో టి20 టీమ్‌లో ఓపెనర్‌గా తన స్థానం చేసుకున్న సామ్సన్ అంచనాలకు తగినట్లుగా ఆడాల్సి ఉంది. అదే విధంగా వరల్డ్ కప్ టీమ్‌లో కూడా చోటు దక్కించుకున్న ఇషాన్ కిషన్‌పై నమ్మకంతో మేనేజ్‌మెంట్ మూడో స్థానంలో ఆడే అవకాశం కల్పించింది. ఒక్క మ్యాచ్‌లో వైఫల్యం సమస్య కాకపోయినా... చెత్త షాట్‌లతో వీరు వికెట్లు సమర్పించుకున్నారు. ఈసారి తప్పులు దిద్దుకునే అవకాశం వీరికి ఉంది. పేస్ బౌలింగ్‌లో మరోసారి అర్ష్‌దీప్, బుమ్రా ప్రదర్శనపై జట్టు ఆధారపడి ఉండగా, పాండ్యా కూడా కీలక పాత్ర పోషిస్తాడు. స్పిన్నర్లుగా వరుణ్, అక్షర్ ప్రత్యర్థిపై పైచేయి సాధించగలరు. అయితే తొలి మ్యాచ్‌లో చేతికి గాయంతో బౌలింగ్ నుంచి తప్పుకున్న అక్షర్ ఆడకపోతే మరో స్పిన్నర్ బిష్ణోయ్‌కు చోటు లభించవచ్చు.

తుది జట్టులోకి బ్రేస్‌వెల్!

భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ గత మ్యాచ్‌లో న్యూజిలాండ్ పోరాడినా ఫలితం లేకపోయింది. అయితే ఈసారి మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చి సిరీస్‌ను సమం చేయాలని జట్టు ఆశిస్తోంది. టాప్–3 విఫలం కావడంతో జట్టును దెబ్బ తీసింది. వన్డే సిరీస్‌లో కూడా ఘోరంగా విఫలమైన కాన్వే ఇప్పటికైనా రాణించాలని టీమ్ కోరుకుంటోంది. రచిన్‌పై కూడా ప్రధాన బాధ్యత ఉండగా, రాబిన్సన్ దూకుడుగా ఆడగల సమర్థుడు. ఫిలిప్స్, చాప్‌మన్ మరోసారి కీలకం కానుండగా, వన్డే ఫామ్‌ను కొనసాగిస్తున్న మిచెల్ ఈ సారైనా జట్టును గెలిపించాలని పట్టుదలగా ఉన్నాడు. గాయంతో ఆల్‌రౌండర్ బ్రేస్‌వెల్ గత మ్యాచ్‌కు దూరం కావడం కివీస్‌ను బలహీనపర్చింది. అతను కోలుకొని ఈ సారి బరిలోకి దిగే అవకాశం ఉంది. ముగ్గురు పేసర్లలో క్లార్క్‌ను తప్పించి బ్రేస్‌వెల్‌ను ఆడించవచ్చు. ఇతర స్పిన్నర్లు సాంట్నర్, సోధి ఏమాత్రం ప్రభావం చూపిస్తారనేది చూడాలి.

తుది జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్, సామ్సన్, ఇషాన్ కిషన్, పాండ్యా, దూబే, రింకూ సింగ్, అక్షర్/బిష్ణోయ్, అర్ష్‌దీప్, వరుణ్, బుమ్రా.

న్యూజిలాండ్: సాంట్నర్ (కెప్టెన్), కాన్వే, రాబిన్సన్, రచిన్, ఫిలిప్స్, చాప్‌మన్, మిచెల్, క్లార్క్/బ్రేస్‌వెల్, జేమీసన్, సోధి, డఫీ.

పిచ్, వాతావరణం

బ్యాటింగ్‌కు బాగా అనుకూలమైన పిచ్. ఈ మైదానంలో రెండేళ్ల క్రితం జరిగిన ఏకైక టి20లో ఆస్ట్రేలియాపై భారత్ గెలిచింది. మంచు ప్రభావం చాలా ఎక్కువ. కాబట్టి ఛేదన సులువు. ఇటీవల భారత్‌పై వన్డేలో దక్షిణాఫ్రికా 358 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

'వావ్'రింకా | గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో అత్యధిక ఐదు సెట్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా రికార్డు
మరిన్ని క్రీడా వార్తలు | సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సోఫీ డివైన్ ఆల్‌రౌండ్ ప్రదర్శన

యూపీ వారియర్స్‌పై గుజరాత్ జెయింట్స్ గెలుపు

సోఫీ డివైన్

వడోదర: ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో వరుసగా మూడు పరాజయాల తర్వాత గుజరాత్ జెయింట్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. ఆరు మ్యాచ్‌ల తర్వాత మూడో విజయంతో ఆ జట్టు ప్రస్తుతం రెండో స్థానానికి చేరింది. గురువారం జరిగిన పోరులో గుజరాత్ 45 పరుగుల తేడాతో యూపీ వారియర్స్‌ను ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. సోఫీ డివైన్ (42 బంతుల్లో 50 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ నమోదు చేసింది. అనంతరం యూపీ 17.3 ఓవర్లలో 108 పరుగులకే కుప్పకూలింది. రాజేశ్వరి (3/16) ప్రత్యర్థిని పడగొట్టగా... సోఫీ డివైన్, రేణుకా సింగ్ చెరో 2 వికెట్లు తీశారు. **నేడు డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లకు విరామం. శనివారం జరిగే పోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడుతుంది.**

స్కోరు వివరాలు

గుజరాత్ జెయింట్స్ ఇన్నింగ్స్: మూనీ (సి) నవ్‌గిరే (బి) ఎకెల్‌స్టోన్ 38; డానీ వ్యాట్ (బి) క్రాంతి 14; అనుష్క (సి) శ్వేత (బి) క్రాంతి 14; గార్డ్‌నర్ (బి) దీప్తి 5; సోఫీ డివైన్ (నాటౌట్) 50; భారతి (రనౌట్) 5; కనిక (సి) నవ్‌గిరే (బి) ట్రయాన్ 6; కాశ్వీ (బి) ఎకెల్‌స్టోన్ 11; రేణుక (రనౌట్) 1; హ్యాపీ కుమారి (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 153. వికెట్ల పతనం:** 1–23, 2–43, 3–65, 4–93, 5–105, 6–115, 7–131, 8–145. **బౌలింగ్:** క్రాంతి 4–0–18–2, శిఖ 4–0–53–0, దీప్తి 2–0–16–1, ఎకెల్‌స్టోన్ 4–0–22–2, ట్రయాన్ 4–0–32–1, శోభన 2–0–11–0.

యూపీ వారియర్స్ ఇన్నింగ్స్: లానింగ్ (బి) కాశ్వీ 14; నవ్‌గిరే (స్టంప్డ్) మూనీ (బి) రేణుక 0; లిచ్‌ఫీల్డ్ (సి) రేణుక (బి) గార్డ్‌నర్ 32; హర్లీన్ (సి) గార్డ్‌నర్ (బి) రేణుక 3; ట్రయాన్ (నాటౌట్) 30; దీప్తి (ఎల్బీ) (బి) రాజేశ్వరి 4; శ్వేత (స్టంప్డ్) మూనీ (బి) రాజేశ్వరి 3; శోభన (సి) గార్డ్‌నర్ (బి) రాజేశ్వరి 7; ఎకెల్‌స్టోన్ (సి అండ్ బి) డివైన్ 1; శిఖ (రనౌట్) 1; క్రాంతి (బి) డివైన్ 1; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (17.3 ఓవర్లలో ఆలౌట్) 108. వికెట్ల పతనం:** 1–2, 2–39, 3–57, 4–59, 5–67, 6–79, 7–93, 8–94, 9–97, 10–108. **బౌలింగ్:** రేణుక 4–0–20–2, కాశ్వీ 3–0–31–1, డివైన్ 3.3–0–16–2, గార్డ్‌నర్ 3–0–23–1, రాజేశ్వరి 4–0–16–3.

నాలుగు వికెట్లతో రాణించిన కేఎస్‌ఎన్ రాజు

సాక్షి, అనంతపురం: రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీలో భాగంగా విదర్భతో జరుగుతున్న పోరులో ఆంధ్ర బౌలర్ కలిదిండి నరసింహ (కేఎస్‌ఎన్) రాజు (4/51) మెరిశాడు. కట్టుదిట్టమైన బంతులతో ప్రత్యర్థిని కట్టిపడేశాడు. ఫలితంగా గ్రూప్ 'ఎ'లో భాగంగా గురువారం ప్రారంభమైన మ్యాచ్‌లో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 81 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. యశ్ రాథోడ్ (104 బ్యాటింగ్; 12 ఫోర్లు) అజేయ శతకంతో ఆదుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచే ఆంధ్ర బౌలర్లు కట్టిపడేయడంతో విదర్భ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. ఈ సీజన్‌లో దంచి కొడుతున్న అమన్ మోఖడే (21), దానిశ్ మాలేవర్ (0), అథర్వ తైడె (13), సమర్థ్ (9)లను కేఎస్‌ఎన్ రాజు తన వరుస ఓవర్లలో అవుట్ చేశాడు. దీంతో విదర్భ ఒక దశలో 45/4తో కష్టాల్లో పడింది. ఈ సమయంలో యశ్ రాథోడ్ గొప్ప సంయమనం కనబర్చాడు. మొదట రోహిత్‌తో ఐదో వికెట్‌కు 93 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్ అండతో జట్టును ముందుకు నడిపాడు. ఆంధ్ర బౌలర్లలో నితీశ్ రెడ్డి, సాయితేజ, సౌరభ్ తలా ఒక వికెట్ తీశారు.

How many multiples of 4 lie between 10 and 250?

ARITHMETIC PROGRESSIONS

Arithmetic Progression (A.P.)

An arithmetic progression (A.P.) is a list of numbers in which each term is obtained by adding a fixed number "d" to the preceding term, except the first term. The fixed number "d" is called the 'common difference'.

» Let $a_1, a_2, a_3, \dots a_k, a_{k+1}, \dots a_n, \dots$ be an A.P.
Let its common difference be d, then
$d = a_2 - a_1 = a_3 - a_2 = \dots = a_{k+1} - a_k = \dots$

» If the first term is 'a' and the common difference is "d" then a, a + d, a + 2d, a + 3d, … is an A.P.

General term of an A.P.

Let "a" be the first term and "d" be the common difference of an A.P. Then, its n^{th} term or general term is given by $a_n = a + (n-1)d$

» If the number of terms of an A.P. is finite, then it is a finite A.P.

» If the number of terms of an A.P. is infinite, then it is an infinite A.P.

» Three numbers in A.P. should be taken as a –d, a, a + d.

» Four numbers in A.P. should be taken as a –3d, a – d, a + d, a + 3d.

» Five numbers in A.P. should be taken as a – 2d, a – d, a, a + d, a + 2d

» Six numbers in A.P. should be taken as a – 5d, a – 3d, a – d, a + d, a + 3d, a + 5d

» If a, b, c are in A.P., then $b = \frac{a+c}{2}$ is called the arithmetic mean of "a" and "c".

» The sum of the first "n" terms of an A.P. is given by $s_n = \frac{n}{2}[2a + (n-1)d]$

» If the first and last terms of an A.P. are "a" and "l", the common difference is not given then $s_n = \frac{n}{2}(a + l)$

» $a_n = s_n - s_{n-1}$

» The sum of first "n" positive integers $s_n = \frac{n(n+1)}{2}$

1 MARK QUESTIONS

1. **Which of the following is an A.P. whose common difference is 4** (C)
A) 2, 5, 8, 11, .. B) 4, 5, 6, 7, ...
C) 3, 7, 11, 15, ... D) All the above

2. **Sum of first n terms of an A.P. s_n = —** (D)
A) $s_n = \frac{n}{2}[2a + (n-1)d]$
B) $s_n = \frac{n}{2}[a + l]$
C) $s_n = \frac{n}{2}[a + a_n]$
D) all the above

3. **Match the following** (C)
a) d — i) $n/2\ [2a + (n-1)d]$
b) a_n — ii) $a_n - a_{n-1}$
c) s_n — iii) $a + (n-1)d$
A) a-i, b-ii, c-iii B) a-iii, b-ii, c-i
C) a-ii, b-iii, c-i D) a-ii, b-i, c-iii

4. **If k - 1, k + 1 and 2k + 3 are in AP, then find the value of K**

Sol: k – 1, k + 1, 2k + 3 are in AP
In A.P common difference is same
(k + 1) – (k –1) = (2k + 3) – (k + 1)
k + 1 – k + 1 = 2k + 3 – k –1
2 = k + 2, k = 2 – 2 = 0
∴ k = 0

5. **Write an A.P. having 4 as the first term, –3 as the common difference.**

Sol: The A.P. with first term a and common difference d is given by a, a + d, a + 2d, a + 3d,….
Here a = 4, d = –3
So, the A.P. is
4, 4+(–3), 4 + 2(–3), 4 + 3(–3),
….. 4, 1, –2, –5, ….

6. **Which term of the sequence –1, 3, 7, 11, ….is 95?**

Sol: a = –1, d = 3–(–1) = 4
Let 95 be the n^{th} term of the given A.P. then $a_n = 95$
a + (n –1)d = 95
–1+ (n – 1) 4 = 95 ⇒ 4(n–1) = 96
$\Rightarrow n - 1 = \frac{96}{4} = 24$
n = 25
Thus, 95 is 25^{th} term of the given sequence

7. **The 17^{th} term of an A.P. exceeds its 10^{th} term by 7. Find the common difference.**

Sol: According to the question
$a_{17} = a_{10} + 7$
a + 16d = a + 9d + 7
16d – 9d = 7 ⇒ d = 1
Hence, the common difference is 1

8. **Write the first four terms of the A.P. when first term a = –1 and common difference is $d = \frac{1}{2}$**

Sol: Given that $a = -1,\ d = \frac{1}{2}$

Second term $a_2 = a + d = -1 + \frac{1}{2} = \frac{-1}{2}$

$a_3 = a_2 + d = \frac{-1}{2} + \frac{1}{2} = 0$

$a_4 = a_3 + d = 0 + \frac{1}{2} = \frac{1}{2}$

∴ First four terms of the A.P. are $-1, -\frac{1}{2}, 0, \frac{1}{2}$

9. **If an A.P a_n = 6n+2. Find the common difference.**

Sol: $a_n = 6n + 2$
$a_1 = 6(1) + 2 = 8$
$a_2 = 6(2) + 2 = 14$
Common difference $d = a_2 - a_1 = 14 - 8 = 6$

10. **Find the sum of the first 12 terms of the AP –37, –33, –29, ...**

Sol: Here a = –37, d = –33–(–37)= 4, n = 12

$s_n = \frac{n}{2}[2a + (n-1)d]$

$s_{12} = \frac{12}{2}[2(-37) + (12-1)4]$

=6 (–74 + 44) = 6 (–30) = –180

11. **Given a = 7, a_{13} = 35, find d and s_{13}**

Sol: a = 7, a_{13} = a + 12d = 35

$7 + 12d = 35,\ d = \frac{35-7}{12} = \frac{28}{12} = \frac{7}{3}$

$s_n = \frac{n}{2}[2a + (n-1)d]$

$s_{13} = \frac{13}{2}\left[2(7) + (13-1)\frac{7}{3}\right]$

$= \frac{13}{2}[14 + 28] = \frac{13}{2} \times 42 = 13 \times 21 = 273$

12. **Write the formula for sum of n terms in A.P. and explain the terms in it.**

Sol: Sum of n terms of A.P. $s_n = \frac{n}{2}[2a + (n-1)d]$

Here a = first term
d = common difference
n = number of terms

4 MARKS QUESTIONS

1. **State the formulae for the n^{th} term and the sum of first n terms of an arithmetic progression (A.P.). Then using the formula, find the 10 term and sum of first 10 terms of the A.P. 2, 7, 12, ...**

Sol: n^{th} term of an A.P. is $a_n = a + (n-1)d$
Sum of first n terms is
$s_n = \frac{n}{2}[2a + (n-1)d]$
Given A.P. : 2, 7, 12....
In the A.P. a = 2, common difference
= 7 – 2 = 5
10^{th} term in A.P.
$a_{10} = a + (n-1)d$
= 2 + (10 – 1) 5 = 2 + 45 = 47
Sum of first 'n' terms $s_{10} = \frac{10}{2}[2a + (n-1)d]$
$= \frac{10}{2}[2(2) + (10-1)5]$
= 5 [4 + 45] = 5(49) = 245

2. **Which term of the A.P. 45, 41, 37, 33, …. is the first negative term?**

Sol: Given A.P. 45, 41, 37, 33,…..
Here a = 45, d = 41–45 = –4
Let n^{th} term be the first negative term
$a_n < 0 \Rightarrow a + (n-1)d < 0$
$\Rightarrow 45 + (n-1)(-4) < 0$
$\Rightarrow 45 < 4(n-1)$
$n - 1 > \frac{45}{4}$
$\Rightarrow n > \frac{45}{4} + 1 \Rightarrow n > \frac{49}{4}$ $n > 12\frac{1}{4}$
∴ Least positive integral value of n = 13
Hence, 13^{th} term is the first negative term.

3. $\sqrt{2}, \sqrt{8}, \sqrt{18}, \sqrt{32}, \dots$ **Given terms form an. A.P. or not. If they form an AP. Find the common difference and write three more terms**

Sol: Given terms : $\sqrt{2}, \sqrt{8}, \sqrt{18}, \sqrt{32}, \dots$

$\sqrt{2}, \sqrt{2\times4}, \sqrt{2\times9}, \sqrt{2\times16}\dots$

$\sqrt{2}, 2\sqrt{2}, 3\sqrt{2}, 4\sqrt{2}, \dots$

$d = a_2 - a_1 = 2\sqrt{2} - \sqrt{2} = \sqrt{2}$

$a_3 - a_2 = 3\sqrt{2} - 2\sqrt{2} = \sqrt{2}$

$a_4 - a_3 = 4\sqrt{2} - 3\sqrt{2} = \sqrt{2}$

Given terms form an A.P

∴ *Common difference* $d = \sqrt{2}$

Continued on next page..

$$a_5 = a_4 + d = 4\sqrt{2} + \sqrt{2} = 5\sqrt{2}$$

$$a_6 = a_5 + d = 5\sqrt{2} + \sqrt{2} = 6\sqrt{2}$$

$$a_7 = a_6 + d = 6\sqrt{2} + \sqrt{2} = 7\sqrt{2}$$

$\therefore$ *Three more terms are* $5\sqrt{2}, 6\sqrt{2}, 7\sqrt{2}$

4. Determine the A.P. Whose 3rd term is 5 and the 7th term is 9.

Sol: Given that 3rd term = $a_3 = a + 2d = 5 \rightarrow (1)$
7th term = $a_7 = a + 6d = 9 \rightarrow (2)$
subtraction
$4d = 4 \qquad d = \frac{4}{4} = 1$
Substitute d = 1 in eq (1), we get
a + 2 (1) = 5, a = 5–2, a = 3
Hence, the required A.P. is 3, 4, 5, ...

5. Which term of the AP: 3, 8, 13, 18, ... 78?

Sol: Given terms in AP: 3, 8, 13, 18, ...
a = 3, d = 8 –3 = 5
Let $a_n = 78$
a +(n–1)d= 78
3 + (n–1) 5 = 78
$n - 1 = \frac{78-3}{5} = 15$
n = 15+1 = 16
$\therefore$ 16th term of A.P is 78.

6. Find the 34 + 32 + 30 + ... +10

Sol: Given terms are in A.P.
Here a = 34, d = 32 –34 = –2
Let $a_n = 10$
a + (n – 1)d = 10
34 + (n – 1) (–2) = 10
$n - 1 = \frac{10-34}{-2} = 12$
$n = 13, \quad s_n = \frac{n}{2}[2a + (n-1)d]$
$\therefore$ sum of 13 terms
$s_{13} = \frac{13}{2}[2(34) + (13-1)(-2)]$
$= \frac{13}{2}[68 - 24] = \frac{13}{2} \times 44 = 13 \times 22 = 286$
$\therefore$ 34 + 32 + 30 + ... +10 = 286.

7. Check whether – 150 is a term of the A.P. 11, 8, 5, 2, ..

Sol: Here a = 11, d = 8 –11 = – 3
Let $a_n = -150$
a + (n–1) d = – 150
11 + (n – 1) (– 3) = – 150
$n - 1 = \frac{-150-11}{-3} = \frac{-161}{3}$
$n = \frac{-161}{3} + 1 = \frac{-161+3}{3} = \frac{-158}{3}$
But n should be a possible
So, – 150 is not a term of the given list numbers.

8. How many multiples of 4 lie between 10 and 250?

Sol: Multiples of 4 lie between 10 and 250 are
4, 8, 12, 16, ... 248
Above terms are in A.P.
Here a= 4, d = 8 – 4 = 4
Let $a_n = 248$
a + (n– 1) d = 248
4 + (n –1)4 = 248
$n - 1 = \frac{248-4}{4} = 61$
n = 61+ 1 = 62
$\therefore$ 62nd term of A.P. is 248
There are 62, multiples of 4 lie between 10 and 250

9. Find the 20th term from the end of the A.P. 3, 8, 13, ... 253

Sol: A.P: 3, 8, 13, ...253
Here a = 3, d =8 –3 =5,
last term $l = a_n = 253$
$a_n = 253$, a + (n – 1)d = 253
3 + (n –1)5 = 253
$n - 1 = \frac{253-3}{5} = 50$
n = 50+1 = 51.
So, there are 51 terms in the given A.P.
The 20th term from the end will be the 32nd term from the first term ($\therefore$ 51– 20 + 1 = 32)
$\therefore a_{32} = a + 31d = 3 + 31 \times 5 = 158$.

10. Find the sum of 51 terms of an A.P. whose second and third terms are 14 and 18 respectively

Sol: second term $a_2 = a + d = 14 \rightarrow (1)$
Third term $a_3 = a + 2d = 18 \rightarrow (2)$
Subtracting (1) from (2), we get d = 4
Subtract d = 4 in eq (1)
a + 4 = 14
a = 14 – 4 = 10
Sum of n terms $s_n = \frac{n}{2}[2a + (n-1)d]$
Sum of 51 *terms* $s_{51} = \frac{51}{2}[2(10) + (51-1)4]$
$= \frac{51}{2}[20 + 200] = 51 \times 110$
= 5610
$\therefore$ Sum of 51 terms is 5610.

11. How many three- digit numbers are divisible by 7?

Sol: Three digit numbers which are divisible by 7 are 105, 112, 119, ... 994
The above terms are in A.P
Here a = 105, d = 112 – 105 = 7
Let $a_n = 994$, a + (n–1)d = 994,
105 + (n–1)7 = 994
$n - 1 = \frac{994-105}{7} = \frac{889}{7} = 127$
n = 127 +1 = 128
$\therefore$ three digit terms are divisible by 7are 128

12. How many terms of the AP: 24, 21, 18, ... must be taken so that their sum is 78?

Sol: Given AP: 24, 21, 18, ... $s_n = 78$
Here a= 24, d = 21 – 24 = –3
$s_n = 78, \frac{n}{2}(2a + (n-1)d) = 78$
$\frac{n}{2}[2 \times 24 + (n-1)(-3)] = 78$
$\frac{n}{2}(48 - 3n + 3) = 78$
n(51–3n) = 2 × 78
3n (17–n) = 2 × 78
$n(17-n) = \frac{2 \times 78}{3} = 2 \times 26 = 52$
$17n - n^2 - 52 = 0$
$n^2 - 17n + 52 = 0$, $n^2 - 13n - 4n + 5n = 0$
n(n – 13) – 4(n – 13) = 0, (n – 13)(n – 4) =0, n = 13 or 4
Both values of n are admissible. So the no. of terms is either 13 or 4.

8 MARKS QUESTIONS

1. 200 logs are staked in the following manners: 20 logs in the bottom row, 19 in the next row, 18 in the row next to it and so on. In how many rows are the 200 logs placed and how many logs are in the top row.

Sol: Given the number of logs
in the first row = 20
logs in the second row = 19
logs in the third row = 18
from the given data
logs in rows 20, 19, 18, ... form an A.P, here a = 20, d = – 1
Total logs in all rows $s_n = 200$
$s_n = \frac{n}{2}[2a + (n-1)d]$
$200 = \frac{n}{2}[2(20) + (n-1)(-1)]$
200 × 2 = n[40 – n + 1]
$400 = n[41 - n] = 41n - n^2$
$n^2 - 41n + 400 = 0$
$n^2 - 25n - 16n + 400 = 0$
n(n – 25) – 16(n–25) = 0
(n – 25)(n–16) = 0
n = 25, n = 16
n ≠ 25 (25 rows not exist)
n = 16
$\therefore$ 200 logs are placed in 16 rows
No. of logs in 16th row
$a_{16} = a + (n-1)d$
= 20 + (16–1)(–1)
= 20 – 15 = 5
$\therefore$ No. of logs in top row (16th row) = 5

2. The sum of the 4^{th}, 8^{th} terms of an A.P. is 24, the sum of the 6^{th}, 10^{th} terms is 44. Find the first three terms of the A.P.

Sol: Given an A.P. in which
$a_4 + a_8 = 24$
(a + 3d) + (a + 7d) = 24
2a + 10d = 24
$a + 5d = 12 \rightarrow (1)$
$a_6 + a_{10} = 44$
(a + 5d) + (a + 9d) = 44
2a + 14d = 44
$a + 7d = 22 \rightarrow (2)$
eq (2) – eq(1),
We get $2d = 10 \Rightarrow d = 5$
From eq (1) a + 5×5 = 12
$\Rightarrow a = -13$
The first three terms of the A.P. are a, a+d, a + 2d
$\Rightarrow -13, -13 + 5, -13 + 2(5)$
$\Rightarrow -3, -8, -3.$

Y. Vanamraj
Subject Expert
Kurnool

Daily Quiz

1. In an Arithmetic Progression, what is the "common difference"?
A) The ratio between any two consecutive terms.
B) The constant value added to each term to get the next term.
C) The sum of all terms in the sequence.
D) The average of the first and last terms.

2. What is the common difference of the A.P.: 5, 2, -1, -4, ...?
A) 3 B) -3
C) 2 D) -2

3. Find the 10th term of the A.P. where a = 2 and d = 5.
A) 52
B) 45
C) 47 D) 50

4. If the 3rd term of an A.P. is 8 and the 4th term is 11, what is the first term?
A) 2 B) 5
C) 3 D) 1

5. The sum of the first n terms (S_n) can be calculated using which formula?
A) S_n = a + (n-1)d
B) S_n = n/2 [2a + (n-1)d]
C) S_n = n/2 [a + (n+1)d]
D) S_n = n [a + (n-1)d]

సమాధానాలు రాయడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

అడ్డగోలు విద్యుత్ చార్జీలపై జనాగ్రహం

ఎవరో వాడితే ఇంకెవరిపైనో భారం వేయడం సరికాదు

మిగులు విద్యుత్ ఉండగా బయట నుంచి ఎందుకు కొనడం

ఏపీఈఆర్సీ సభ్యుడు పీవీఆర్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

విద్యుత్ భారాలు తగ్గించాలని కోరుతూ విజయవాడలో నిరసన తెలుపుతున్న సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచేశారని, అద్దె ఇళ్లలో ఎవరో ఎప్పుడో వాడిన విద్యుత్‌కు ఇప్పుడు ఉన్న వారిమీద చార్జీల భారం వేయడం అన్యాయమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ తూర్పు(ఏపీఈపీడీసీఎల్), మధ్య (ఏపీసీపీడీసీఎల్), దక్షిణ(ఏపీఎస్పీడీసీఎల్) విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు సమర్పించిన ఆదాయ, అవసరాల నివేదిక (ఆగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్–ఏఆర్ఆర్), రిటైల్ టారిఫ్ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) గురువారం విజయవాడలో బహిరంగ విచారణ నిర్వహించింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు ధర్నా చేశాయి. అనంతరం వివిధ వర్గాల ప్రజల నుంచి ఏపీఈఆర్సీ సభ్యుడైన పీవీఆర్ రెడ్డి, ఇన్‌చార్జ్ చైర్మన్ హోదాలో ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. సర్దుబాటు చార్జీలు అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని, వాడుకున్న 80 యూనిట్లకు రూ.30 చార్జి అయితే రూ.400పైగా సర్దుబాటు చార్జీలు వేశారని పల్నాడు జిల్లాకు చెందిన షేక్ బాజిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క యూనిట్ విద్యుత్ వినియోగించకపోయినా రూ.వందల్లో బిల్లులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇవేనా మీరు చేసిన సంస్కరణలు

డిస్కంల అప్పుల భారం రూ.92 వేల కోట్లు ఉంటే, రూ.30 వేల కోట్ల నష్టాలతో నడుస్తున్నాయని విద్యుత్‌రంగ నిపుణుడు ఎ.పున్నారావు చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణలు విజయవంతమయ్యాయని చెప్పుకుంటున్న నేతలు దీనికి ఏం సమాధానం చెబుతారని ఆయన పరోక్షంగా సీఎం చంద్రబాబును నిలదీశారు. థర్మల్ విద్యుత్‌ను 85 శాతం సామర్థ్యంతో ఉత్పత్తి చేసే అవకాశం రాష్ట్రంలో ఉన్నందున దానిని వినియోగించుకుని, బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు తగ్గించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ప్రతి మూడు నెలలకోసారి చెల్లించాలన్నారు. రైల్వే విద్యుత్ వినియోగానికి గతంలో యూనిట్‌కు రూ.7 చెల్లిస్తే.. ప్రస్తుతం రూ.9.50 చెల్లిస్తున్నామని, దానివల్ల ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నామని దక్షిణ మధ్య రైల్వే తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ సీహెచ్ దినేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోల్చినా ఏపీలోనే విద్యుత్ చార్జీలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ, కర్ణాటకలో యూనిట్ రూ.7 ఉంటే, మహారాష్ట్రలో యూనిట్ రూ.6.50 మాత్రమేనని పేర్కొన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సవరణ బిల్లు 2025ని రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.కాశీనాథ్ డిమాండ్ చేశారు. వినియోగదారులకు భారంగా మారిన ట్రూఅప్, సర్దుబాటు చార్జీల విధానాన్ని ఎత్తివేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు చెల్లించాల్సిన రూ.25 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తు రుసుం రూ.1.50 లక్షలా?

పారిశ్రామిక విద్యుత్ సర్వీసులు మంజూరు చేయడానికి ముప్పు తిప్పలు పెడుతున్నారని, దరఖాస్తు రుసుం ఏకంగా రూ.1.50 లక్షలు వసూలు చేస్తున్నారని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. విద్యుత్ లైన్లు ఉన్నా కొత్త సర్వీస్‌కు కొత్త లైన్ వేయాలంటున్నారని, అందుకోసం తమ వద్ద నుంచి దాదాపు రూ.43 లక్షలు తీసుకున్నారని రాఘవయ్య అనే ఓ పరిశ్రమ నిర్వాహకుడు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం లేదని రైతు చెరుకూరి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. భవ్య హెల్త్ సర్వీసెస్ సంస్థ నకిలీ డాక్యుమెంట్లతో టెండర్లు పొంది రూ.500 కోట్లు కొట్టేసిందని ఆరోపిస్తూ కరపత్రాలను ముద్రించి, సభలో పంచిపెట్టారు. సోలార్ ద్వారా ఇచ్చిన విద్యుత్‌ను ఆఫ్ పీక్‌లోనే తీసుకోమంటున్నారని, దాని వల్ల నష్టం వాటిల్లుతోందని సోలార్ వెండర్స్ అసోసియేషన్ ప్రతినిధి తేజ కుమార్ వివరించారు. మధ్యాహ్నం నుంచి ఆన్‌లైన్ ద్వారా అభిప్రాయాలను ఏపీఈఆర్సీ చైర్మన్ స్వీకరించారు. శివకుమార్, అమిత్ గోయెంక, ఎన్.రవిచంద్ర తదితరులు తమ అభ్యంతరాలను వెల్లడించారు. కార్యక్రమంలో డిస్కంల సీఎండీలు పి.పుల్లారెడ్డి, ఐ.పృథ్వీతేజ్, శివశంకర్, ఏపీఈఆర్సీ జాయింట్ డైరెక్టర్ డి.రమణయ్యశెట్టి, కార్యదర్శి పి.కృష్ణ, విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, సీజీఎంలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా శుక్రవారం కూడా బహిరంగ విచారణ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కొనసాగనుంది.

చంద్రబాబు కబంధ హస్తాల్లో ఏపీఈఆర్సీ

రూ.వేలకోట్లకు సంబంధించిన విచారణలను ఒకే అధికారితో జరిపిస్తున్న ప్రభుత్వం

- ఇప్పటికే సాంకేతిక పరిశీలన చేయకుండానే డిస్కంల ప్రతిపాదనలకు ఆమోదం
- మొక్కుబడి బహిరంగ విచారణకు హాజరవుతున్నది పదిమందిలోపే
- న్యాయమూర్తి స్థాయి చైర్మన్‌తో నడిపించాల్సిన మండలిని భ్రష్టుపట్టించిన సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ముఖ్యమంత్రి చంద్రబాబు కబంధహస్తాల్లో బందీ అయింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ శాఖలో దోపిడీకి తెరలేపిన పాలకులు తమకు అనుకూలంగా ఆదేశాలు వెలువరించేందుకు వీలుగా ఏపీఈఆర్సీని భ్రష్టుపట్టిస్తున్నారు. రూ.వేలకోట్ల విద్యుత్‌సంస్థల లావాదేవీలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు వంటి ఆర్థిక విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తీర్పులు ఇవ్వడం ఈ కమిషన్‌పై ఉన్న అతిపెద్ద బాధ్యత. ఇంతటి ప్రాముఖ్యం ఉన్న ఏపీఈఆర్సీకి ఇప్పుడు పెద్దదిక్కు లేకుండా పోయింది. ఏడాదికిపైగా చైర్మన్ లేరు. 11 నెలలుగా ఒకే ఒక్క సభ్యుడితో నెట్టుకొస్తోంది.

చైర్మన్ వస్తే కష్టమని..

చైర్మన్, ఇద్దరు సభ్యులు ఉండే ఏపీఈఆర్సీకి 2024 అక్టోబర్ నుంచి పూర్తిస్థాయి చైర్మన్ లేరు. గతేడాది ఫిబ్రవరిలో మరో సభ్యుడు కూడా పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి ఒకే ఒక్కరు ఇన్‌చార్జ్ చైర్మన్‌గా, సభ్యుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది జూలైలో ఒక సభ్యుడి నియామక ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం దాన్ని కూడా సాగదీస్తోంది. చట్టబద్ధమైన సంస్థకు చైర్మన్‌ను నియమించడానికి చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తిని ఏపీఈఆర్సీకి చైర్మన్‌గా నియమించాల్సి ఉంది. అయితే ఆ స్థాయివారు చైర్మన్‌గా ఉంటే తామనుకున్న పనులు జరగవని కూటమి నేతలు భావిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కొంతకాలం కిందట ఈ విషయంపై సాక్షాత్తు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కలుగజేసుకుంది. ఏపీఈఆర్సీ చైర్మన్‌ను ఎప్పటిలోగా నియమిస్తారో చెప్పాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అయినా చంద్రబాబు సర్కారులో చలనం లేదు.

గత ప్రభుత్వంలో ఏపీఈఆర్సీకి వెలుగు

1999 మార్చిలో హైదరాబాద్ కేంద్రంగా ఏపీఈఆర్సీ ఏర్పడింది. రాష్ట్ర విభజన తరువాత అమరావతి ప్రాంతానికి తరలిస్తూ 2014 ఆగస్టులో ఆదేశాలు జారీ అయ్యాయి. అప్పుడు అధికారంలో ఉన్నది చంద్రబాబే. కానీ మండలి హైదరాబాద్ కేంద్రంగానే పనిచేస్తూ వచ్చింది. అప్పుడు ఏపీకి తీసుకురాలేకపోయారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చొరవతో ఏపీఈఆర్సీ ప్రధాన కార్యాలయం కర్నూలులో ఉండాలని 2023 ఆగస్టు 25న నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. కమిషన్‌కు రెండెకరాల స్థలంలో రూ.25 కోట్లకుపైగా నిధులు వెచ్చించి 15 వేల చదరపు అడుగుల కార్యాలయ భవనం, 5వేల చదరపు అడుగుల అతిథిగృహం నిర్మించింది. కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు అందుబాటులో ఉండేలా విశాఖలో ఏపీఈఆర్సీ క్యాంపు కార్యాలయాన్ని గత ప్రభుత్వ హయాంలోనే 2023 ఆగస్టు 18న ప్రారంభించారు.

అన్నిటికీ ఒక్కరే

విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు సమర్పించిన ఆదాయ, అవసరాల నివేదిక (ఏఆర్ఆర్)లపై ఈ నెల 20 నుంచి ఏపీఈఆర్సీ విజయవాడ, కర్నూలు, తిరుపతిల్లో బహిరంగ విచారణ చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని సైతం ఇన్‌చార్జి చైర్మన్‌గా ఉన్న సభ్యుడితోనే పూర్తి చేయిస్తోంది. ఆ క్రమంలోనే అనతి కాలంలోనే పలు ప్రైవేటు సంస్థలతో అత్యధిక ధరలకు కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు మండలి నుంచి ఆమోదం తెచ్చుకుంది. సాంకేతిక పరిశీలన వంటివి లేకుండానే విద్యుత్ సంస్థల పిటిషన్లను యథాతథంగా అంగీకరిస్తూ ఉత్తర్వులు ఇచ్చే పరిస్థితి తెచ్చింది. బహిరంగ విచారణలు సైతం మొక్కుబడిగానే అరకొరగా జరుగుతున్నాయి. అదికూడా ఆన్‌లైన్ విధానంలోనే. విచారణకు వస్తున్నవారు కూడా పదిమందికి మించి ఉండటం లేదు. తమకు మేలు చేయాల్సిన ఏపీఈఆర్సీని చంద్రబాబు ఇష్టానుసారం నడిపిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుంది

- ఒక వ్యక్తి కులంతో అధికారులు విభేదిస్తే.. వారే నిరూపించాలి
- ఎస్టీ వ్యక్తి కుల ధ్రువీకరణను రద్దు చేయడంపై హైకోర్టు తీర్పు
- జేసీ, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు రద్దు

సాక్షి, అమరావతి: ఒక వ్యక్తి కులంతో అధికారులు విభేదిస్తున్నప్పుడు, అతడు ఫలానా కులానికి చెందిన వ్యక్తి కాదని నిరూపించాల్సిన బాధ్యత కూడా ఆ అధికారులదేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ వ్యక్తి తన కులాన్ని రుజువు చేసే డాక్యుమెంట్లు సమర్పించలేదన్న కారణంతో అతడు ఫలానా కులానికి చెందిన వాడుకాదని చెప్పలేరని పేర్కొంది. తండ్రిది ఏ కులమైతే పిల్లలకు అదే కులం వర్తిస్తుందని, ఈ విషయాన్ని సుప్రీంకోర్టు, హైకోర్టులు గతంలోనే స్పష్టంగా చెప్పాయని గుర్తుచేసింది. పిటిషనర్ అట్లపాకాల రామకృష్ణ తండ్రి, నాయనమ్మ కొండకాపు కులానికి చెందిన వారనేందుకు ఆధారాలున్నా.. భూ రికార్డులను మాత్రమే ఆధారంగా చేసుకుంటూ రామకృష్ణ కొండకాపు కులానికి చెందినవ్యక్తి కాదంటూ అధికారులు ఉత్తర్వులు ఇవ్వడాన్ని తప్పుపట్టింది. రామకృష్ణ కొండకాపు (ఎస్టీ) కులస్తుడు కాదు, కాపు అంటూ సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లాస్థాయి పరిశీలన అధికారి హోదాలో తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను రద్దుచేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి ఇటీవల తీర్పు చెప్పారు.

ఏకపక్షంగా కుల ధ్రువీకరణ రద్దుపై పిటిషన్

కొండకాపు (ఎస్టీ) కులానికి చెందిన అట్లపాకాల రామకృష్ణ పూర్వీకులు తూర్పు గోదావరి ఏజెన్సీ ప్రాంతంలో నివశించారు. వారు ఎస్టీగానే చెలామణి అయ్యారు. రామకృష్ణ విద్యాభ్యాసం మొత్తం ఎస్టీగానే సాగింది. రామకృష్ణ బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సు చదువుతున్న సమయంలో అధికారులు అతడి కులధ్రువీకరణపై విచారణ జరిపారు. అతడు ఇచ్చిన డాక్యుమెంట్లను కాకుండా 1938 సంవత్సరానికి చెందిన భూ రికార్డులను ఆధారంగా చేసుకుని రామకృష్ణ కొండకాపు కులస్తుడు కాదంటూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి తెలిపారు. తరువాత రామకృష్ణకు నోటీసు కూడా ఇవ్వకుండానే అతడి ఎస్టీ కులధ్రువీకరణ పత్రాన్ని 2005లో కలెక్టర్ రద్దు చేశారు. దీనిపై రామకృష్ణ అప్పీలు చేయగా.. కలెక్టర్ ఉత్తర్వులను సమర్థిస్తూ సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి 2009లో ఉత్తర్వులిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రామకృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి తుది విచారణ జరిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. పిటిషనర్ తండ్రి, నాయనమ్మ కొండకాపులంటూ 1966లోనే అధికారులు రెవెన్యూ రికార్డుల్లో పొందుపరిచారని తెలిపారు. గిరిజన సంక్షేమ డిప్యూటీ కలెక్టర్ 2004లో జారీచేసిన ఉత్తర్వుల్లో కూడా రామకృష్ణ తండ్రి, నాయనమ్మలను గిరిజనులుగా పేర్కొన్నారని చెప్పారు. ఈ ఆధారాలన్నీ చూపినా అధికారులు పట్టించుకోకుండా, కేవలం 1938 నాటి రెవెన్యూ రికార్డును ఆధారంగా తీసుకోవడాన్ని తప్పుబట్టారు. రామకృష్ణ కులధ్రువీకరణ పత్రాన్ని రద్దుచేస్తూ జాయింట్ కలెక్టర్, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జారీచేసిన ఉత్తర్వులను రద్దుచేశారు.

విద్యుత్ మీటర్ రీడర్లను రోడ్డుపాలు చేయొద్దు

- స్మార్ట్ మీటర్లు బిగించి మమ్మల్ని తొలగించడం అన్యాయం
- ఇప్పటికే పనిదినాలు తగ్గించి ఆర్థికంగా చిదిమేస్తున్నారు
- విద్యుత్ మీటర్ రీడర్ల ఆవేదన
- తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న మీటర్ రీడర్లు

తిరుపతి రూరల్: స్మార్ట్ మీటర్లు బిగించి చాలాకాలంగా పని చేస్తున్న తమను తొలగించడం అన్యాయమని విద్యుత్ మీటర్ రీడర్లు ఆవేదన వ్యక్తంచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద గురువారం విద్యుత్ మీటర్ రీడర్స్ ధర్నా చేశారు. చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ చాలాకాలం నుంచి పని చేస్తున్న మీటర్ రీడర్లను విధుల నుంచి తొలగించి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే తమకు పనిదినాలు తగ్గించి ఆర్థికంగా చిదిమేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి మీటర్ రీడర్లకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా చేస్తున్న వారికి మద్దతు తెలిపిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రాధాకృష్ణ మాట్లాడుతూ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

తల్లిరొయ్యల దిగుమతులను అడ్డుకోండి

కేంద్రానికి రొయ్యల రైతుల జాతీయ సమాఖ్య విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: ఆగ్నేయాసియా దేశాల నుంచి తల్లిరొయ్యల దిగుమతులను అడ్డుకోవాలని రొయ్య రైతుల సంఘాల ప్రతినిధులు ముక్తకంఠంతో నినదించారు. గురువారం కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్ తదితర ఆక్వా ఆధారిత రాష్ట్రాలకు చెందిన ఆక్వా రైతులు తమ వాదన గట్టిగా వినిపించారు. ఈ సమావేశంలో ఏపీ మినహా మిగతా రాష్ట్రాలు ప్రభుత్వపరంగా కూడా వాదనలు వినిపించాయి. ఏపీ ప్రభుత్వం తరపున అధికారులెవరూ ఈ సమావేశానికి హాజరు కాలేదని తెలిసింది. పలు రాష్ట్రాల రొయ్య రైతు సంఘాల ప్రతినిధులు థాయ్‌లాండ్, వియత్నాం వంటి ఆగ్నేయాసియా దేశాల నుంచి తల్లి రొయ్యల దిగుమతులపై తమ అభ్యంతరాలను తెలియజేస్తూ కేంద్ర మత్స్యశాఖ మంత్రి, కార్యదర్శులకు వినతిపత్రాలను సమర్పించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. తల్లిరొయ్యల దిగుమతి వల్ల ఏర్పడే బయో సెక్యూరిటీ ముప్పును అంచనా వేసేందుకు జాతీయ స్థాయిలో కమిటీ వేస్తామని ప్రకటించగా, అందులో తమకు భాగస్వామ్యం కల్పించాలని జాతీయ రొయ్యల రైతుల సమాఖ్య (పీఎఫ్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. గతంలో విదేశాల నుంచి వచ్చిన తల్లిరొయ్యల ద్వారా సంక్రమించిన వ్యాధుల వల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. బ్రూడ్‌స్టాక్ దిగుమతులు, బయోసెక్యూరిటీ నిబంధనలపై స్పష్టమైన విధానాలు అవసరమని సూచించారు.

కంటెయినర్ లారీని ఢీకొని..

కాలిపోయిన ట్రావెల్స్ బస్సు

ముగ్గురు మృతి.. వారిలో ఇద్దరు సజీవ దహనం

- మృతుల్లో బస్సు డ్రైవర్, కంటెయినర్ డ్రైవర్, క్లీనర్
- 12 మందికి గాయాలు
- బస్సు క్లీనర్ అప్రమత్తతతో ప్రాణాలు దక్కించుకున్న ప్రయాణికులు
- నంద్యాల జిల్లా శిరివెళ్ల వద్ద ఘోర ప్రమాదం

సజీవ దహనమైన డ్రైవర్లు భాస్కర్, నవీన్ (ఫైల్)

అభిషేక్ (ఫైల్)

కాలిపోయిన బస్

బస్సులో చెలరేగిన మంటలు

శిరివెళ్ల: నంద్యాల జిల్లా శిరివెళ్ల మెట్ట వద్ద కర్నూలు–కడప జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. నెల్లూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్స్ బస్సు ముందు టైర్ పేలిపోవడంతో అదుపుతప్పి డివైడర్‌ను, ఆ తర్వాత రహదారికి అవతలవైపు వెళుతున్న డీసీఎం కంటెయినర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. బస్సు డ్రైవర్, కంటెయినర్ లారీ డ్రైవర్ సజీవ దహనమయ్యారు. తీవ్రంగా గాయపడిన కంటెయినర్ క్లీనర్ కూడా మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. నెల్లూరుకు చెందిన ఏఆర్‌బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ వెళుతుండగా.. బుధవారం అర్ధరాత్రి 1.05 గంటలకు శిరివెళ్ల మెట్ట సమీపంలో ముందు టైర్ పేలిపోవడంతో డివైడర్‌ను ఢీకొట్టింది. అంతటితో ఆగకుండా డివైడర్‌కు అవతలి వైపున హైదరాబాద్ నుంచి పోరుమామిళ్లకు దివ్యాంగుల ఎలక్ట్రిక్ స్కూటర్స్ లోడుతో వెళ్తున్న కంటెయినర్ లారీని కూడా ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. బస్సు క్లీనర్ సురేంద్రారెడ్డి అప్రమత్తమై బయటకు దూకి ఎమర్జెన్సీ డోర్‌ను పగులగొట్టాడు. అదే సమయంలో రోడ్డుపై వాహనాల్లో వెళ్తున్నవారు కూడా వచ్చి బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు బయటకు దూకేశారు. బస్సు పూర్తిగా కాలిపోయింది. కంటెయినర్ లారీ ముందు భాగం దహనమైంది.

రెండు వాహనాల డ్రైవర్లు మంటల్లోనే...

బస్సు డ్రైవర్ దుస్సా ఓబులేసు అలియాస్ భాస్కర్ (52), కంటెయినర్ లారీ డ్రైవర్ బంధం నవీన్ (22) కూడా మంటల్లో చిక్కుకుని మరణించాడు. ప్రాణభయంతో కిందకు దూకేసిన కంటెయినర్ క్లీనర్ అభిషేక్ (23)కు తీవ్ర గాయాలు కావడంతో మృతిచెందాడు. బస్సులో మొత్తం 36 మంది ప్రయాణికులు ఉండగా.. ప్రమాదంలో 12 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని 108లో నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కంటెయినర్ లారీలోని 18 దివ్యాంగుల ఎలక్ట్రిక్ స్కూటర్లు కాలిపోయాయి. బస్సు డ్రైవర్ భాస్కర్ స్వస్థలం కడప కాగా, అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కంటెయినర్ లారీ డ్రైవర్ అభిషేక్, క్లీనర్ నవీన్ వరుసకు బావామరుదులు కాగా, ఇద్దరికి వివాహాలు కాలేదు. ఎస్పీ సునీల్ షెరాన్ గురువారం ఘటనాస్థలాన్ని పరిశీలించారు. బస్సులోని ప్రయాణికురాలు వైభవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు. బస్సు రెండవ డ్రైవర్, క్లీనర్లను పోలీసుల అదుపులో ఉన్నారు.

క్లుప్తంగా...

29న భారత్‌కు మత్స్యకారులు

మహారాణిపేట: బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న మత్స్యకారులను ఈ నెల 29న భారత్‌కు పంపడానికి అక్కడి కోస్ట్‌గార్డ్ నిర్ణయం తీసుకున్నట్టు వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోర్డ్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ వెల్లడించారు. గత ఏడాది అక్టోబర్ 22న బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ అరెస్టు చేసిన 23 మంది భారతీయ మత్స్యకారులను విడుదల చేయడానికి బంగ్లాదేశ్ కేంద్ర హోం శాఖ నిర్ణయం తీసుకుని జనవరి 15న ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. ఈ మేరకు ఆ దేశంలోని బాగరహాట్ జిల్లా కోర్టు ఈ నెల 19న మత్స్యకారులను విడుదల చేస్తూ ఆర్డర్ ఇచ్చిందన్నారు. వీరిలో ఏపీకి చెందిన 9 మంది, పశ్చిమ బెంగాల్‌కు చెందిన 14 మంది ఉన్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ తిరుపతి ఎంపీ గురుమూర్తి కూడా దీనిపై భారత విదేశీ వ్యవహారాల శాఖకు లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

లిక్కర్ కేసుతో నాకు సంబంధం లేదు

- ఆ విషయాలు జగన్‌మోహన్‌రెడ్డికి తెలియదు
- ఈడీ విచారణ అనంతరం మీడియాతో మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి

సాక్షి, హైదరాబాద్: 'లిక్కర్ కేసుతో నాకు సంబంధం లేదు. లిక్కర్ స్కామ్ గురించి నాకు తెలియదు. జగన్ మోహన్‌రెడ్డికి తెలిసి అలాంటిది ఏమీ జరిగి ఉండదు. జగన్ మోహన్‌రెడ్డికి తెలిసి అటువంటిది జరిగితే ఆయన ఊరుకోరు' అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పారు. లిక్కర్ కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. గురువారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి చేరుకున్న విజయసాయిరెడ్డిని ఈడీ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. రాత్రి 8 గంటలకు ఆయన విచారణ ముగిసింది. అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. విశాఖపట్నంలో తాను ఆస్తులు కూడగట్టుకున్నట్లు చంద్రబాబు ప్రభుత్వం వేసిన సిట్ ఒక నీచమైన రిపోర్ట్ తయారు చేసిందన్నారు. అందులో పేర్కొన్న ఆస్తులన్నీ తనవే అని చంద్రబాబు, సిట్ చీఫ్ నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల్లోంచి తప్పుకుంటానని చాలెంజ్ చేశారు. నరేంద్ర మోదీ ప్రపంచంలోనే ఉత్తమ ప్రధానమంత్రిగా దేశీయంగా, అంతర్జాతీయంగా ప్రతీ విషయంలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మెజార్టీ ప్రజలు మోదీని అభినందిస్తున్నారన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధ్వానంగా ఉందని, పక్షపాత ధోరణి, కులవివక్ష, అసమర్థతతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అనుమానిత ఫోన్ నంబర్లపై నిఘా

ఏపీ ఎల్ఎస్ఏ అడిషనల్ డైరెక్టర్ మణికొండ నాగేష్‌రావు

సాక్షి, అమరావతి: ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట వేస్తూ పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలతో టెలికాం సేవలను అందించడానికి కృషి చేస్తున్నామని, ఇందుకోసం ఏఐ, డిజిటల్ ఇంటెలిజెన్స్ సేవలను వినియోగిస్తున్నామని ఏపీ లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియా (ఏపీ ఎల్ఎస్ఏ) అడిషనల్ డైరెక్టర్ మణికొండ నాగేష్‌రావు తెలిపారు. గురువారం విజయవాడలో మీడియాతో ఆయన మాటాడుతూ.. ఈ టెక్నాలజీ ద్వారా 36,49,493 అనుమానిత ఫోన్ నంబర్లపై నిఘా పెట్టి 17,27,096 కనెక్షన్లు తొలగించినట్లు తెలిపారు. వీటితోపాటు 282 సిమ్ సెల్లింగ్ సెంటర్స్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడంతో పాటు ఇప్పటికే 63 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు. అలాగే బ్యాంకులను ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ)లోకి తీసుకురావడం ద్వారా ఆర్థిక మోసాలను అరికడుతున్నట్లు తెలిపారు. ఏపీలో 41 అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్‌లను ఎఫ్ఆర్ఐ పరిధిలోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 30 వేల మొబైల్ టవర్స్, 1.30 లక్షల ట్రాన్సివర్ స్టేషన్స్‌లో రేడియేషన్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలి

హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్

మాట్లాడుతున్న చౌహాన్

చేబ్రోలు: అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలని హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్–2026' గురువారం ప్రారంభమైంది. విజ్ఞాన్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 'సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్–2026' పోటీలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో అంతరిక్ష సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ కేవీ కృష్ణకిషోర్, పావులూరి సుబ్బారావు, వి.శేషగిరిరావు పాల్గొన్నారు.

రైల్వేలో రోబో పోలీస్

తొలి హ్యూమనాయిడ్ రోబో ఏఎస్‌సీ అర్జున్ ప్రారంభం

రోబో పనితీరును వివరిస్తున్న సిబ్బంది

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల భద్రత, రక్షణ, సేవల నిర్వహణను మరింత మెరుగుపర్చేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించే దిశగా ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజన్ అడుగులు వేసింది. భారతీయ రైల్వేలోనే తొలిసారిగా హ్యూమనాయిడ్ రోబో ''ఏఎస్‌సీ అర్జున్''ను విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో రైల్వే భద్రతా దళం ప్రవేశపెట్టింది. ఈ రోబోను ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అలోక్ బోహ్రా, డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమాండెంట్ (ఆర్పీఎఫ్) ఎ.కె.దూబె సమక్షంలో విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో గురువారం సాయంత్రం ప్రారంభించారు. పూర్తిగా విశాఖపట్నంలోనే సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో దాదాపు ఏడాది పాటు కృషిచేసి, అభివృద్ధి చేసిన ఈ రోబోను ఆర్పీఎఫ్ ఆధునికీకరణ, డిజిటల్ మార్పు కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభించారు. ఈ ఏఎస్‌సీ అర్జున్ ఏఐ, ఐఓటీ, రియల్‌టైం మేనేజ్‌మెంట్ పర్యవేక్షణ, సామర్థ్యాలతో ఫేస్ ఐడెంటిటి ద్వారా నేరస్తుల గుర్తింపు, కదలికలు, అక్రమ చొరబాట్లు, ప్రయాణికుల రద్దీ, ప్రమాదాలు, నేరాలు వంటివి ముందుగానే గుర్తించి ఆర్పీఎఫ్ సిబ్బందికి సమాచారం అందజేస్తుంది.

దివ్యాంగుడు మృత్యుంజయుడు

తాడిపత్రి రూరల్: అనంతపురం జిల్లా తాడిపత్రి రైల్వే స్టేషన్‌లో గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో ప్రతాప్ అనే దివ్యాంగుడు పెద్ద ప్రమాదం నుంచి త్రుటిలో బయటపడ్డాడు. అతను రెండో ప్లాట్‌ఫాంపైకి వెళ్లేందుకు మొదటి ప్లాట్ ఫాంపై నిలబడిన గూడ్స్ రైలు కిందికి వెళ్లాడు. అదే సమయంలో సిగ్నల్ రావడంతో గూడ్స్‌రైలు కదిలింది. ఈ హఠాత్పరిణామానికి భయకంపితుడైన ప్రతాప్ వెంటనే అప్రమత్తమై రెండు పట్టాల మధ్యలో రైల్వేలైన్‌పై బిక్కుబిక్కుమంటూ పడుకున్నాడు. ఈ ఘటనను తిరుపతి- నిజామాబాద్ మధ్య నడిచే రాయలసీమ ఎక్స్‌ప్రెస్ కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు ఊపిరి బిగపట్టి చూశారు. గూడ్స్ వెళ్లిన తరువాత ప్రతాప్ క్షేమంగా బయట పడడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజల గొంతుక వినిపించండి

పార్లమెంటరీ పార్టీ భేటీలో ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంబంధించిన ప్రతి ముఖ్యమైన సమస్యను పార్లమెంట్ వేదికగా ఉభయ సభలలో సమర్థవంతంగా.. ధైర్యంగా లేవనెత్తాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ పార్టీ ఎంపీలకు సూచించారు. రాష్ట్ర ప్రజల కష్టాలు, సమస్యలు, ఆకాంక్షలను జాతీయ స్థాయిలో వినిపించే బాధ్యత వైఎస్సార్‌సీపీ ఎంపీలదేనని గుర్తుచేశారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి వైఎస్సార్‌సీపీ ఎంపీలు హాజరయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్లమెంటు ఉభయసభలలో వ్యవహరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదలు, బడుగు–బలహీన వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని, ఆయా వర్గాలకు చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలు, అన్యాయం, నిర్లక్ష్యాన్ని పార్లమెంట్ వేదికగా ఎండగట్టాలని ఎంపీలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటినీ టీడీపీ కూటమి సర్కారు నిర్వీర్యం చేయడం, ప్రజల హక్కులను కాలరాస్తున్న తీరును కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. దీంతోపాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, అప్పులు చేయడంలో యథేచ్ఛగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, దీంతో ఏపీ భయంకరమైన రుణభారంలో కూరుకుపోతుండటాన్ని ప్రస్తావించాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. టీడీపీ అమలు చేస్తున్న రెడ్‌బుక్ పాలన కారణంగా రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు పెరిగిపోయాయని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు, అక్రమ కేసులు, వేధింపులు కొనసాగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులను టీడీపీ కూటమి నాయకులు కాలరాస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల పల్నాడు జిల్లాలో వైఎస్సార్‌సీపీకి చెందిన దళిత కార్యకర్త మందా సాల్మన్‌పై జరిగిన దాడి, హత్య ఘటనను ప్రస్తావించిన వైఎస్ జగన్.. రాష్ట్రంలో దళితులపై దాడులు, అక్రమ కేసులు, వేధింపులు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఈ ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీలు

న్యాయం జరిగే వరకు పోరాటమే..

ఏపీలో దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్‌ను కలిసి సమగ్ర నివేదికతో వినతిపత్రం అందజేయాలని పార్టీ ఎంపీలను వైఎస్ జగన్ ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, వేధింపులపై రాజ్యాంగబద్ధ సంస్థలు తక్షణమే స్పందించి జోక్యం చేసుకోవాలన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపవద్దని ఎంపీలకు స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌ను ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగించుకోవాలని, కేంద్రంపై నిరంతర ఒత్తిడి తెచ్చే విధంగా పని చేయాలని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని.. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం అంకితభావంతో పని చేస్తుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

సాక్షి
SAKSHI.COM
సాక్షి టీవీ ప్రసారాలను నిలిపివేయడం..
చట్టరీత్యా నేరం...
సాక్షి టీవీ ప్రసారాలు మీ హక్కు..
ప్రసారాలను అడ్డుకోవడం చట్టవిరుద్ధం...
ప్రజల కోసమే మా పోరాటం ప్రజా గొంతుకై నినదిస్తాం
వార్తల వెనుక వాస్తవాలు తెలియాలంటే
సాక్షి టీవీ చూడండి
సాక్షి టీవీ ప్రసారాల కోసం...
మీ స్థానిక కేబుల్ ఆపరేటర్‌ను వెంటనే సంప్రదించండి.
డీటీహెచ్‌లో సాక్షి ప్రసారాల కోసం
1456 2449
airtel 907
SUN 184
ఇంటర్నెట్‌లో సాక్షి ప్రసారాల కోసం
youtube.com/SakshiNews
Jio Fiber
airtel xstream
సత్యమేవ జయతే

విజయ్ పార్టీకి విజిల్ గుర్తు

కమల్‌కు మళ్లీ టార్చ్‌లైట్.. సీఈసీ నిర్ణయం

సాక్షి, చెన్నై: సినీ నటుడు విజయ్ తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి కేంద్ర ఎన్నికల కమిషన్ (సీఈసీ) గురువారం కామన్ చిహ్నం విజిల్ గుర్తును కేటాయించింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజిల్ చిహ్నంతో అన్ని నియోజకవర్గాల్లో పోటీచేయనున్నారు. 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి తమకు ఒకే చిహ్నం ఇవ్వాలని విజయ్ కేంద్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేస్తూ ఇటీవల లేఖ రాశారు. ఆయన ఆశించినట్లుగానే కామన్ సింబల్ విజిల్ ఆయన పార్టీకి దక్కింది. ఇక 'మక్కల్ నీది మయ్యం' నేత కమల్‌హాసన్‌కు గతంలో కేటాయించిన టార్చ్‌లైట్ చిహ్నాన్నే సీఈసీ మళ్లీ కేటాయించింది.

జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 16 మంది మావోల మృతి

మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు అనల్‌దా

- ఆయనపై రూ. కోటి రివార్డు
- భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాల స్వాధీనం
- ఒక్కొక్కరుగా ఒరుగుతున్న అగ్రనేతలు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. జార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లా చోటానాగ్రా పోలీస్‌స్టేషన్ పరిధిలో కుంబాదీహ్ గ్రామ సమీపంలో గల చైబాస అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పతిరాం మాంఝీ అలియాస్ అనల్‌దా మృతి చెందాడు. ఆయనపై రూ.కోటి రివార్డు ఉంది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో 16 మంది మావోయిస్టులు చనిపోయారు. ఈ ఘటనలో భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలతోపాటు నిత్యావసర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో అనల్ దా మృతిచెందినట్టు కొల్హాన్ డివిజన్ డీఐజీ అనురంజన్ కిస్పొట్టా ధ్రువీకరించారు. జార్ఖండ్‌లోని పిట్రాండ్‌కు చెందిన అనల్ దా 1987 నుంచి క్రియాశీలకంగా ఉన్నాడు.

టార్గెట్ మిసిర్ బెస్రా

ఆపరేషన్ కగార్ మొదలైన తర్వాత మావోయిస్టులకు దండకారణ్యంలో ఉన్న సేఫ్ జోన్లు ప్రమాదంలో పడ్డాయి. దీంతో ఒకప్పటి పీపుల్స్‌వార్‌కు చెందిన మావోయిస్టుల్లో ఎక్కువ మంది ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకోగా, మావోయిస్టు పార్టీలో విలీనమైన ఎంసీసీ (మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్)కి సంబంధించిన కీలక నేతలు ఒడిశా–జార్ఖండ్ సరిహద్దులో విస్తరించిన శరందా అడవులను షెల్టర్ జోన్‌గా మార్చుకున్నారు. చోటానాగ్రా సమీపంలోని దట్టమైన అడవుల్లో మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మిసిర్ బెస్రా ఉన్నాడనే సమాచారంతో బుధవారం రాత్రి భద్రతా దళాలు భారీ ఆపరేషన్ మొదలుపెట్టాయి.

అంబూష్‌ను ఛేదించి

ఇప్పటికే దండకారణ్యంపై పట్టు కోల్పోయిన మావోయిస్టులు శరందా అడవులను చేజార్చుకోవద్దనే ఉద్దేశంతో ఉన్నారు. ఆకురాలే కాలం మొదలైన తర్వాత కచ్చితంగా భద్రతా దళాలు అడవిలోకి వస్తాయనే అంచనాతో అంబూష్ దాడికి వల పన్నారు. దీంతో గురువారం ఉదయం చైబాస దగ్గర ఇరువర్గాలు ఎదురుపడటంతో కాల్పులు మొదలయ్యాయి. విడతల వారీగా చోటుచేసుకున్న ఈ కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు అనల్‌దాతోపాటు మరో 15 మంది మావోయిస్టులు మరణించారు. అగ్రనేత అనల్‌దాను భద్రతా దళాలు గుర్తించగా, మిగిలిన వారిని గుర్తించాల్సి ఉంది. మావోయిస్టులు అంబూష్ ఏర్పాటు చేసిన ప్రాంతం కావడంతో భద్రతా దళాలు ఆచితూచి సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో పోలీసు, సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 1,500 మంది బలగాలు పాల్గొన్నాయి.

అనల్ దా మృతదేహం

హింసను వీడాలి: అమిత్‌షా

మావోయిస్టులు హింసాత్మక భావజాలాన్ని విడనాడి, జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. నక్సల్‌రహిత సమాజాన్ని సాధించడంలో సంయుక్త బలగాలు మరో భారీ విజయం సాధించాయని ఆయన సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దేశంలో మార్చి 31 లోగా నక్సలిజాన్ని పారద్రోలాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

ఒక్కొక్కరుగా..

దేశంలో సాయుధ పోరాట పంథాను అనుసరిస్తున్న విప్లవ పార్టీల్లో ప్రధానంగా ఉత్తర భారత దేశానికి చెందిన మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్(ఎంసీసీ), ఉమ్మడి ఏపీకి చెందిన పీపుల్స్‌వార్ (పీడబ్ల్యూ) పార్టీలు విలీనం కావడంతో 2004లో సీపీఐ (మావోయిస్టు) పార్టీ ఏర్పాటైంది. అయితే, ఆపరేషన్ కగార్ మొదలైన తర్వాత ఇటు ఎంసీసీతోపాటు అటు పీడబ్ల్యూకు చెందిన సీనియర్ నాయకులు వరుస ఎన్‌కౌంటర్లలో చనిపోతున్నారు. జార్ఖండ్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రయాగ్‌మాంఝీ మృతిచెందగా ఆ తర్వాత సెప్టెంబర్‌లో పర్వేశ్ మరణించారు. ఇప్పుడు అనల్‌దా కూడా చనిపోయారు. దీంతో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఎంసీసీకి చెందిన కీలక నేతల్లో పొలిట్‌బ్యూరో సభ్యుడు మిసిర్ బెస్రా మినహా మిగిలిన అగ్రనేతలు మరణించినట్టయింది. ఇటు పీడబ్ల్యూకు సంబంధించి తిప్పిరి తిరుపతి ఒక్కరే ఆ పార్టీకి చివరి ఆశగా మిగిలాడు. సీనియర్ నేతలు గణపతి, సంగ్రామ్, విశ్వనాథ్‌లు వయోభారంతో ఇబ్బంది పడుతున్నారు. ఇక ఛత్తీస్‌గఢ్ కేడర్ నుంచి పాపారావు దండకారణ్యంలో ఆ పార్టీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్నారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

వ్యవసాయ యాంత్రీకరణ బహుళ ప్రయోజనాలను అందిస్తుంది. మన దేశంలోని 85 శాతం భూకమతాల్లో సేద్యం చేస్తున్నది చిన్న, సన్నకారు రైతులే. వీరిలో ఎక్కువ మంది వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు. వ్యవసాయ యాంత్రీకరణతో పెద్ద, మధ్యతరగతి రైతులకు ఎన్ని ప్రయోజనాలున్నా సగటు బడుగు రైతుకు అది భారంగా మారకుండా సహాయకారిగా మారాలంటే గ్రామ గ్రామాన అద్దె యంత్రాల లభ్యతను పెంచాలి. చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా సేవలందించేందుకు కస్టమ్ హైరింగ్ సెంటర్లు దోహదం చేస్తాయి. రైతులకు పెట్టుబడి భారాన్ని తగ్గించడం, యంత్ర వినియోగాన్ని మెరుగుపరచడం, యూనిట్ ఖర్చులను తగ్గించడం, ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంలో ఖచ్చితత్వంతో సకాలంలో పనులు పూర్తిచేసుకోవచ్చు. అయితే, మన దేశ వ్యవసాయ రంగంలో ఏయే రాష్ట్రాల్లో యాంత్రీకరణ ఎంత? ఏయే పంటల్లో ఏ స్థాయిలో ఉంది? అవరోధాలు, అవకాశాలేమిటి?.. ఈ కథనంలో పరిశీలిద్దాం...

చిన్న రైతుకు చేదోడు!

మన దేశ వ్యవసాయ రంగంలో అరవయ్యో దశకం నుంచి మెరుగైన సాంకేతికతల వినియోగంతో వ్యవసాయోత్పత్తి అనేక రెట్లు పెరిగింది. అయితే, ఉత్పాదకాలన్నిటినీ అంగట్లో కొని వాడుతున్న ఈ రోజుల్లో సాగు ఖర్చు భారీగా పెరిగిపోయింది. రైతుకు సౌలభ్యాన్ని కల్పించటంతో పాటు లాభదాయకతను పెంచే ప్రక్రియలో వ్యవసాయ యంత్రాల పాత్ర అత్యంత కీలకమైనది.

మన దేశంలో వ్యవసాయంలో సగటున 47% పనులను మాత్రమే యంత్రాలతో చేయగలుగుతున్నాం. చైనా, బ్రెజిల్ 70% ముందంజలో ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాలను అందుబాటులోకి తేవటం విధానపరమైన లక్ష్యం మాత్రమే కాదు ఒక జాతీయ అనివార్యతగా ఆ దేశాలు ముందే గుర్తించగలగటం వల్లనే ఇది సాధ్యమైందని నిపుణుల విశ్లేషణ.

యాంత్రీకరణ ప్రయోజనాలివీ:

➜ యంత్రాలతో వేయటం వల్ల విత్తనాలు, ఎరువులు 15-20% ఆదా అవుతున్నాయి

➜ పొలంలో ఒకే పంటకు బదులుగా రెండు లేక మూడు పంటలు కలిపి వరుసలుగా విత్తుకోవటం వల్ల పంటల సాంద్రత 5-20% పెరుగుతోంది

➜ పని పూర్తయ్యే కాలం, మానవ శ్రమ 20-30% తగ్గుతోంది. గ్రామాల్లో వ్యవసాయ పనులు చేసే మనుషుల అందుబాటు తగ్గిపోతున్న దశలో ఇది రైతుకు ఎంతో ఊరట.

➜ మొత్తంగా పొలాల ఉత్పాదకత 10-15% పెరిగింది. ఆ మేరకు ఆహార భద్రత, రైతుకు ఆదాయ భద్రత చేకూరుతోంది.

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్) గణాంకాల ప్రకారం.. పంటల సాంద్రత 1975-76లో 120% నుంచి 2021-22 నాటికి 142%కు పెరిగింది. అత్యధికంగా ట్రాక్టర్లు ఉత్పత్తి, ఎగుమతి చేస్తున్న దేశం మనది. మన రైతులు యంత్రాలతో చేస్తున్న 80% పనుల్లో ట్రాక్టర్లనే వాడుతున్నారు. మిగతా 20% పనులతో పవర్ టిల్లర్లు, డీజిల్ ఇంజన్లు, విద్యుత్ మోటార్లతో చేస్తున్నారు.

యంత్రాలతో చేసే రకరకాల వ్యవసాయ పనుల్లో యంత్రాల వాడకంలో అంతరాలు ఎక్కువగా ఉన్నాయి. అంటే.. దుక్కి, రవాణా, నీటి పంపింగ్, మిల్లింగ్, పంట కోత వంటి ఎక్కువ శక్తి అవసరమయ్యే, ఖచ్చితత్వం అంతగా అవసరం లేని పనుల్లో యంత్రాలను ఎక్కువగా వాడుతున్నారు. విత్తటం, పిచికారీ, అంతర సేద్యం వంటి పనుల్లో యంత్రాల వాడకం మధ్యస్థంగా ఉంది. ఖచ్చితత్వం ఎక్కువ, శక్తి తక్కువ అవసరమయ్యే మొక్కలు నాటడం, కూరగాయ మొక్కలు నాటడం, పండ్ల కోత పనుల్లో యంత్రాల వాడకంలో మనం చాలా వెనుకబడి ఉన్నాం. అవసరమైన చిన్న యంత్రాల కొరత అందుకు ఓ ముఖ్య కారణం.

సగటు భూకమతం విస్తీర్ణం 1970-71లో 2.82 హెక్టార్ల నుంచి 2021-22లో 0.74 హెక్టార్లకు తగ్గింది. పెద్ద రైతుల్లాగా వీరు సొంతంగా ఖరీదైన ట్రాక్టర్లు, లేజర్ లెవలర్లు, కంబైన్ హార్వెస్టర్లు కొనుక్కోలేరు. కొన్న వాళ్లు కూడా వీటిని తగినంత పనిచేయించలేకపోతున్నారని, లాభదాయకంగా నడపలేకపోతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లను ఏటా వెయ్యి గంటలు వాడుకోవటానికి అవకాశం ఉన్నప్పటికీ 600 గంటలకన్నా తక్కువగానే వాడుతున్నారు.

యంత్రీకరణలో అంతరాలు

సకాలంలో వ్యవసాయ పనులు జరగడానికి కీలకమైన యాంత్రాలు, విద్యుత్తు, జంతువులు, పని వారి లభ్యత ఆధారంగా హెక్టారుకు ఎన్ని కిలోవాట్ల ఫామ్ పవర్ అందుబాటులో ఉందో లెక్కగడతారు. సగటున హెక్టారుకు పంజాబ్‌లో అత్యధికంగా 6, హర్యానాలో 5.49 కిలోవాట్ల ఫామ్ పవర్ అందుబాటులో ఉంది. తెలంగాణలో 3.4, ఆంధ్రప్రదేశ్‌లో 2.48 మాత్రమేనని ఐసీఏఆర్ గణాంకాలు చెబుతున్నాయి.

Crop	Mechanisation Level
Wheat	69 %
Rice	53 %
Pulses	46 %
Oilseed	41 %
Cotton	39 %
Sugarcane	36 %
Sorghum	35 %

Crop-wise mechanization level of major crops in India
(Source: Standing committee on agricultural, animal husbandry, and food processing, 2022-23, Research and development in farm mechanization for small and marginal farmers in the country; https://sansad.in/getFile/lsscommittee/Agriculture)



Variations in farm power availability among different states of India
(Source: Standing committee on agricultural, animal husbandry, and food processing, 2022–23, Research and development in farm mechanization for small and marginal farmers in the country; https://sansad.in/getFile/lsscommittee/Agriculture)

మన దేశంలో వ్యవసాయ యాంత్రీకరణలో రాష్ట్రాలు, పంటల మధ్య పెద్ద అంతరాలు ఉన్నాయి. గోధుమలో 69%, వరిలో 53% పనులను చెయ్యటానికి అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. పప్పుధాన్యాల్లో 46%, నూనెగింజల్లో 41%, పత్తిలో 39%, చెరకులో 36%, జొన్నలో 35% పనులు చెయ్యటానికి మాత్రమే యంత్రాలు ఉన్నాయి. పండ్లు, కూరగాయ తోటలు, ముఖ్యంగా మెట్ట పంటల సాగులో ఉపయోగపడే ఆధునిక యంత్రాల లభ్యత మన దేశంలో ఇప్పటికీ చాలా తక్కువగానే ఉంది. ఆయా పంటల ప్రత్యేక అవసరాలకు తగిన చిన్న తరహా యంత్రాలు లేకపోవటం, వేర్వేరు నేలలకు అనుకూలంగా ఉండే యంత్రాల్లేకపోవటం వల్ల ఈ అంతరాలు ఉన్నాయి.

అద్దె యంత్రాల వాడకం 63%

ట్రాక్టర్లు, కోత యంత్రాలు, డ్రోన్ల వంటి యంత్రాలను 63.5% భారతీయ రైతులు అద్దెకు తీసుకొని వాడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. కస్టమ్ హైరింగ్ సెంటర్ల ప్రయోజనాలను రైతులు గుర్తిస్తున్నారు. కాబట్టి కస్టమ్ హైరింగ్ సెంటర్లపై ఆధారపడటమే మేలు. సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు/కంపెనీలు, పంచాయతీ రాజ్ సంస్థలు, మహిళా స్వయం సహాయక బృందాలు.. వీటిని ఏర్పాటు చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వం సబ్‌మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ 80% వరకు ఆర్థిక సాయం చేస్తోంది. వ్యక్తిగత రైతులకు యంత్రాల కొనుగోలుపై 40-50% సబ్సిడీ ఇస్తోంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు ప్రోత్సాహాలు ఇస్తున్నాయి.

ఆధునిక అవకాశాలు

ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణలో ఏఐ ఆధారిత తెగుళ్ల/పురుగుల గుర్తింపు, జీపీఎస్ సహాయంతో విత్తటం, డ్రోన్ పిచికారీ, సెన్సార్ల సమాచారం మేరకు నీటి సరఫరా వంటి ఆధునిక యాంత్రీకరణ అవకాశాలు ముందుకొస్తున్నాయి. 2,800కి పైగా ఏర్పాటైన వ్యవసాయ స్టార్టప్ సంస్థలు పనిచేస్తున్నాయి.

సాధికారతా సాధనం

వ్యవసాయ యాంత్రీకరణ, అద్దె యంత్ర సేవల విస్తరణ కార్యక్రమాన్ని కేవలం 'యాంత్రీకరణ' దృష్టితోనే కాకుండా గ్రామీణ రైతు సాధికారతా సాధనంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

- డా. ప్రమోద్ కుమార్ సాహు, అధిపతి, వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం, ఐసీఏఆర్ - భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ

అద్దె యంత్ర సేవలను గ్రామీణ ప్రాంతాల్లో ఇతోధికంగా విస్తృతం చేస్తేనే చిన్న, సన్నకారు రైతులకు ఈ సేవలు అందుతాయి. వ్యవసాయ యాంత్రీకరణను పెంచితే ఉత్పాదకత 30%, సాగు ఖర్చులు 20% తగ్గించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనుల్లో సౌలభ్యం పెరుగుతుంది, కష్టం తగ్గుతుంది, మహిళల భాగస్వామ్యం తగ్గుతుంది. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా భూమిలో కలియదున్నటానికి లేదా ముక్కలు చేసి అక్కడే ఆచ్ఛాదనగా వేయటానికి యంత్రాలు ఉపకరిస్తాయి. నీరు, విత్తనం, వ్యవసాయ రసాయనాలను తగుమాత్రంగా అవసరం మేరకు వాడుకోవటం కూడా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

– నిర్వహణ:
పంతంగి రాంబాబు
సాక్షి సాగుబడి డెస్క్



కొబ్బరికి తెల్లదోమ కాటు!

కొబ్బరితో పాటు అరటి, తాటి తదితర పంటలపై కూడా దాడి

దిగుబడి నష్టాలతో కుదేలవుతున్న రైతులు

దేశంలోని కొబ్బరి తోటలు రుగోస్ స్పైరలింగ్ తెల్లదోమ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నాయి. కొబ్బరి తోటల ఉత్పాదకతను తెల్లదోమ గత కొన్నేళ్లుగా దారుణంగా దెబ్బతీస్తున్నది. పదేళ్ల క్రితం వెలుగులోకి వచ్చింది. ఏపీ సహా అనేక రాష్ట్రాల్లో కొబ్బరి రైతులు ఆర్థికంగా ఏటేటా భారీగా నష్టపోతున్నారు. కొబ్బరి నుంచి అరటి, పామాయిల్, తాటి తదితర పంటలకు కూడా ఈ తెల్లదోమ సోకుతోంది. దీని నియంత్రణలో ఎదురవుతున్న సవాళ్లేమిటి? జీవ నియంత్రణ ప్రయోగం విఫలమైందా? సామూహిక నియంత్రణ చర్యలు అమలు సాధ్యమేనా?

రుగోస్ స్పైరలింగ్ తెల్లదోమ మన దక్షిణాదిలో 2016లో మొట్టమొదటి సారి కొబ్బరి తోటల్లో బయటపడింది. పదేళ్లయినా దీన్ని నియంత్రణలోకి తెచ్చుకోలేకపోయాం. కొబ్బరితో పాటు అరటి, తాటి, ఇతర పంటలపై కూడా దాడి చేసే రుగోస్ స్పైరలింగ్ తెల్లదోమ అనే తెగులు కారణంగా దిగుబడి తీవ్రంగా తగ్గుతున్నట్లు రైతులు వాపోతున్నారు. అంతర్జాతీయంగా ఈ తెగులును మొదట నమోదు చేసింది అమెరికాలోని ఫ్లోరిడాలో. అక్కడ కొబ్బరి మొక్కల్ని ఉద్యానవనాల్లో అందం కోసం పెంచుకుంటారు. పరాన్నజీవులను ఉపయోగించి కేవలం నాలుగేళ్లలోనే అక్కడ జీవ నియంత్రణ సాధించారు. కానీ, కొబ్బరిని ఏకపంటగా భారీ విస్తీర్ణంలో జీవనాధార తోటగా సాగు చేసే భారతీయ రైతులు ఇప్పటికీ ఆదాయాలు కోల్పోతున్నారు నిస్సహాయంగా. నిపుణుల సలహాలు పనిచేయక పదేపదే వైఫల్యాలను అనుభవిస్తున్నారు. వాతావరణ మార్పు, నియంత్రణ చర్యల్లో సమన్వయం లోపించటం ఇందుకు కారణమవుతున్నాయి. రైతులందరూ ఏకకాలంలో నియంత్రణ చర్యలు చేపట్టలేకపోవటం తెల్లదోమ నియంత్రణలో కీలక అవరోధంగా పనిచేస్తోంది.

ఉత్పత్తి 10%, ఉత్పాదకత 14% తగ్గింది

దక్షిణ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు కొబ్బరి కేంద్రంగా ఉంది. 2023-24లో దక్షిణాదిలోని నాలుగు రాష్ట్రాల్లో దాదాపు 20 లక్షల హెక్టార్లలో కొబ్బరి సాగైంది. కేరళ 7.65 లక్షల హెక్టార్లతో ముందుంది. కర్ణాటకలో 5.64 లక్షల హెక్టార్లు, తమిళనాడులో 4.93 లక్షల హెక్టార్లు, ఆంధ్రప్రదేశ్‌లో 1.07 లక్షల హెక్టార్లలో సాగవుతోంది. కొబ్బరి అభివృద్ధి బోర్డు డేటా ప్రకారం, ఈ రాష్ట్రాల్లో దేశంలో మొత్తం కొబ్బరి పండించే ప్రాంతంలో 80% కంటే ఎక్కువ విస్తీర్ణం ఉంది.

అతి వర్షపాతం, కరువు, వేడిగాలులు వంటి వాతావరణ విపత్తుల దాడితో వరి, చెరకు, అరటి సాగును ప్రమాదకరంగా మార్చడంతో, కరువును తట్టుకునే కొబ్బరి సాగును రైతులు ఆశ్రయించారు. దీంతో గత పాతికేళ్లలో కొబ్బరి సాగు విస్తీర్ణం 19%, ఉత్పత్తిని 69% పెరిగింది. అయితే, 2016 నుంచి కొబ్బరి అభివృద్ధి బోర్డు డేటా ప్రకారం ఉత్పత్తి 10% పైగా తగ్గింది. ఉత్పాదకత 14% తగ్గింది.

దిగుబడి తగ్గడానికి రుగోస్ తెల్లదోమ ఒక ముఖ్య కారణమని రైతులు చెబుతున్నారు. 'తెల్లదోమ దాడి' అప్పుడప్పుడు వచ్చే తెగుళ్ల భయంలాంటిది కాదని, ఏడాది పొడవునా భయపెడుతోందని వారు అంటున్నారు.

2010 నుంచే తెల్లదోమ దెబ్బ...

మన దేశంలో తమిళనాడు కోయంబత్తూర్ జిల్లా పొల్లాచిలో రుగోస్ తెల్లదోమను 2016లో అధికారికంగా తొలిసారిగా నమోదు చేశారు. కానీ అక్కడి రైతులు ఈ తెగులు అప్పటికి చాలా సంవత్సరాల ముందే కనిపించిందని చెబుతున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా కొబ్బరి సాగు చేస్తున్న 68 ఏళ్ల ఎ.ఇ. శ్రీనివాసన్ తోటలోనే దీన్ని తొలుత శాస్త్రవేత్తలు నమోదు చేశారు. ఆయన బి.ఎస్.సి. వ్యవసాయ గ్రాడ్యుయేట్ కూడా. తాను మొదటిసారిగా 2010వ దశకం ప్రారంభంలోనే తెల్లదోమ లక్షణాలను చూశానని, హైబ్రిడ్ కొబ్బరి రకాలు ఎక్కువగా దీని బారినడ్డాయన్నారు. ఆకులు నల్లగా మసి పూసినట్టయి చెట్టు బలహీనపడుతుంది. దిగుబడి తగ్గుతున్నది అన్నారాయన. ప్రారంభ సంవత్సరాల్లో, ఈ తెగులును తీవ్రమైన ముప్పుగా పరిగణించలేదన్నారు. మొదట ఎవరూ దీన్ని పెద్ద సమస్యగా చూడలేదు. ప్రభుత్వం దాన్ని సరిగ్గా గుర్తించే సమయానికి, అప్పటికే ప్రతి చోటా వ్యాపించింది. ప్రతి రాష్ట్రం నెమ్మదిగా స్పందించింది. ఇప్పుడు తెల్లదోమ శాశ్వత సమస్యగా మారింది అన్నారు.

రైతులు ఏకతాటిపైకి వస్తే నియంత్రణ సాధ్యమే

కేరళ కాసర్‌గోడ్‌లోని ఐసీఏఆర్ సంస్థ 'సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్'లో సస్య రక్షణ విభాగాధిపతి డాక్టర్ వినాయక్ హెగ్డే 'మోంగాబే-ఇండియా'తో మాట్లాడుతూ తెల్లదోమ నియంత్రణలోకి రావాలంటే, ఒక ప్రాంతంలోని ప్రతి రైతు ఒకేసారి చెప్పినట్లు చెయ్యాలి. కొందరు అలా చేయకపోయినా తెగులు తిరిగి వస్తుంది. మన దేశంలో రైతులను కూడగట్టి ఒకేసారి చేయించటం చాలా కష్టం అన్నారు. ఉష్ణోగ్రత, తెల్లదోమ తీవ్రత, ఎన్‌కార్సియా బదనికలు క్షేత్రస్థాయిలో పనిచేయగల సామర్థ్యం వంటి అంశాలు ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. రైతులను ఏకతాటి పైకి తేలేకపోవటం వల్ల దేశంలో ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో స్థిరమైన ఫలితాలను సాధించలేకపోవడానికి ఒక ప్రధాన కారణం' అన్నారు డా. హెగ్డే.

సగానికి తగ్గిన దిగుబడి

శ్రీనివాసన్ తోటలో ఒకప్పుడు హైబ్రిడ్ చెట్టుకు సంవత్సరానికి 200-300 కొబ్బరి కాయలు పండించేవాడు. కానీ ఇప్పుడు అతనికి 100-120 కాయలు వస్తున్నాయంతే. సాంప్రదాయ పొడవు కొబ్బరి చెట్లు 90-120 కాయలు కాచేవి. ఇప్పుడు 50-70 కాస్తే గొప్ప. నాణ్యత కూడా పడిపోయిందని ఆయన చెప్పారు.

'లేత కొబ్బరికాయ ఆకారం, రుచి, నీటి శాతాన్ని కోల్పోతోంది. తెల్లదోమ సోకిన కాయలను వినియోగదారులు తీసుకోవటం లేదు. పసుపు జిగురు అట్టలు, వేప నూనె స్ప్రే, వాటర్ జెట్టింగ్, ఎన్‌కార్సియా రెక్కల పురుగుల విడుదల వంటి ప్రభుత్వ సిఫార్సులు పనిచేయడం లేదు. నేను వీటిని 10 సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నా ఎటువంటి ఫలితం లేదు. నా పొలంలో ఏదీ పనిచేయలేదు. కాల్షియం నైట్రేట్, మెగ్నీషియం సల్ఫేట్, ఎన్‌పీకే, సిలికాన్ ఎరువులు, వేప చక్క, సేంద్రియ ఎరువులు వేసుకుంటూ చెట్లను కాపాడుకుంటున్నాను' అన్నారు శ్రీనివాసన్.

బిజినెస్ రీల్

ఉత్పత్తి పెంపుపై కామధేను ఫోకస్

ముంబై: టీఎంటీ బార్స్ సంస్థ కామధేను వచ్చే ఏడాది వ్యవధిలో తమ కలర్ కోటెడ్ షీట్స్ ఉత్పత్తి సామర్థ్యాలను 20 శాతం మేర పెంచుకోనున్నట్లు వెల్లడించింది. ఇటీవలి కాలంలో తెలంగాణలో ఈ ఉత్పత్తులకు డిమాండ్ నెలకొన్న నేపథ్యంలో దానికి అనుగుణంగా వ్యాపార వ్యూహాలను అమలు చేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ తెలిపారు. వచ్చే ఏడాది అమ్మకాలను 2,500 మెట్రిక్ టన్నుల నుంచి 3,000 మెట్రిక్ టన్నులకు పెంచుకోనున్నట్లు వివరించారు. కామధేను కలర్ కోటెడ్ ఉత్పత్తులను పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర ప్రాజెక్టుల్లో ఉపయోగిస్తున్నారని, తెలంగాణలో హౌసింగ్, ఇన్‌ఫ్రా రంగంలో డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

జీఆర్‌టీ జ్యువెలర్స్ దాతృత్వం

3 ఆరోగ్య సంరక్షణ సంస్థలకు రూ.66 లక్షల విరాళం

చెన్నై: విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్ జీఆర్‌టీ జ్యువెలర్స్ సామాజిక బాధ్యతలో భాగంగా చెన్నైలోని మూడు ఆరోగ్య సంరక్షణ సంస్థలకు రూ.66 లక్షల విరాళం అందించింది. పమ్మల్‌లోని శంకర ఐ హాస్పిటల్‌కు అత్యాధునిక ఆప్టికల్ బయోమీటర్ కొనుగోలుకు రూ.26 లక్షలు, అడయార్‌లోని శ్రీ మాతా ట్రస్ట్‌కు పేద క్యాన్సర్ రోగులు, వృద్ధుల సంరక్షణ కోసం రూ.20 లక్షలు, సెంబాక్కంలో శృంగేరీ శారదా ఏక్విటాస్ హాస్పిటల్‌కు క్యాన్సర్ చికిత్సల కోసం మరో రూ.20 లక్షలు ఇచ్చింది. ''సరైన సమయంలో నాణ్యమైన వైద్యం అందితే జీవితాలు మారతాయి. అత్యంత క్లిష్టమైన సవాళ్లు ఎదురైన కాలాన్ని దాటేందుకు రోగులు, కుటుంబాలకు మా వంతు సహకారం అందించగలుగుతున్నాము'' అని జీఆర్‌టీ ఎండీ జీ.ఆర్. 'ఆనంద్' అనంత పద్మనాభన్ తెలిపారు.

రిలయన్స్ డిజిటల్ ఇండియా సేల్

ముంబై: ఆకర్షణీయమైన ఆఫర్లతో రిలయన్స్ డిజిటల్ ఇండియా సేల్ ప్రకటించింది. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై రూ.26,000 వరకు తక్షణ డిస్కౌంట్లు పొందవచ్చు. కన్జూమర్ డ్యూరబుల్ రుణాలపై రూ.30,000 వరకు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. యూపీఐ చెల్లింపులపై 5% అపరిమిత డిస్కౌంట్ అందిస్తుంది. స్మార్ట్ టీవీలు, ఐఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు, ఐపాడ్, ఏసీలు... తదితర ఎన్నో రకాలైన ఎలక్ట్రానిక్, డిజిటల్ వస్తువులతో ఈ రాయితీలు లభిస్తాయని వివరించింది. జనవరి 26 వరకు ఈ సేల్ అందుబాటులో ఉంటుంది. ఈ ఆఫర్లు రిలయన్స్ డిజిటల్ లేదా మై జియో స్టోర్స్‌లో లభిస్తాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

23-1-2026

విశాఖ	475-00
చిత్తూరు	523-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	475-00
విజయవాడ	500-00
రిటైల్ ధర (డజను)	75-00
హైదరాబాద్	470-00
వరంగల్	472-00
రిటైల్ ధర	5.30

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
DRREDDY	1,218.60	5.31
BEL	417.8	3.76
ADANIENT	2,088.20	2.76
ADANIPORTS	1,416.10	2.72
TATASTEEL	189.4	2.71

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ETERNAL	276.5	-2.47
SBILIFE	2,024.90	-1.48
TITAN	4,022.10	-1.4
EICHERMOT	7,046.00	-1.32
MAXHEALTH	999.5	-0.47

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	9,486
ఎన్ఎస్ఈ	1,29,533
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	5,03464
ఎఫ్ఐఐ	- 2,550
డీఐఐ	+ 4,223

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	59.15 (రాత్రి 11.30కు)	$ 60.62 (క్రితం ముగింపు)
బ్రెంట్	63.90 (రాత్రి 11.30కు)	$ 65.24 (క్రితం ముగింపు)

పన్ను రాయితీలు కల్పించాలి

- సుంకాలను క్రమబద్ధీకరించాలి
- బ్రాండింగ్, మార్కెటింగ్ సహకారం కావాలి
- బడ్జెట్‌పై ఎగుమతిదారుల డిమాండ్లు

న్యూఢిల్లీ: వచ్చే బడ్జెట్‌లో తమకు పన్నుల్లో రాయితీలు కల్పించాలని, సుంకాలను క్రమబద్ధీకరించాలని, అంతర్జాతీయంగా బ్రాండింగ్, మార్కెటింగ్‌కు సహకారం అందించాలని ఎగుమతి దారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇన్వర్టెడ్ కస్టమ్స్ డ్యూటీ స్ట్రక్చర్ పరంగా ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. తుది ఉత్పత్తుల కంటే విడిభాగాలు, ముడి సరుకులపై పన్ను రేట్లు అధికంగా ఉండడాన్ని ఇన్వర్టెడ్ కస్టమ్స్ డ్యూటీ స్ట్రక్చర్‌గా చెబుతారు. ఎగుమతులకు ఉద్దేశించిన కీలక విడిభాగాలు, ముడి సరుకుల దిగుమతులపై సుంకాలను క్రమబద్ధీకరించాలని, దీని వల్ల తయారీ వ్యయాలు దిగొస్తాయని ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) పేర్కొంది. తుది వస్త్రాల కంటే సింథటిక్ యార్న్, ఫైబర్‌పై కస్టమ్స్ డ్యూటీ అధికంగా ఉన్నట్టు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇది టెక్స్‌టైల్ వ్యాల్యూ చైన్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తోందని పేర్కొంది. అలాగే, ఎలక్ట్రానిక్స్ తుది ఉత్పత్తుల కంటే ఎలక్ట్రానిక్స్ విడిభాగాలైన ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, కనెక్టర్లు, సబ్ అసెంబ్లీలపై అధిక సుంకాలు పడుతున్నాయంటూ.. ఇది దేశీయంగా వ్యాల్యూ చైన్‌పై ప్రభావం చూపిస్తున్నట్టు వివరించింది. కెమికల్, ప్లాస్టిక్స్ రంగంలోనూ ముడి పదార్థాలైన కెమికల్స్, పాలీమర్స్‌పై అధికంగా సుంకాలు అమలవుతున్నాయని, లెదర్ పరిశ్రమలోనూ ఇదే విధానం ఉన్నట్టు తెలిపింది. ''కనుక ముడి సరుకులపై సుంకాలను తగ్గించడం ద్వారా ఈ లోపాలకు చెక్ పెట్టాలి. దీనివల్ల తయారీ వ్యయాలు తగ్గుతాయి. మూలధన నిధుల పరంగా ఒత్తిళ్లు తగ్గుతాయి. దేశీ తయారీకి ప్రోత్సాహం లభిస్తుంది. భారత ఎగుమతుల పోటీతత్వం పెరుగుతుంది''అని ఎఫ్ఐఈవో ప్రెసిడెంట్ ఎస్‌సీ రల్హాన్ పేర్కొన్నారు.

ప్రపంచస్థాయి షిప్పింగ్ లైన్స్..

ప్రపంచ స్థాయి షిప్పింగ్ లైన్స్ (ఆపరేటర్లు) అభివృద్ధికి విధానపరమైన, ద్రవ్యపరమైన మద్దతు అందించాలని ఎఫ్ఐఈవో ప్రెసిడెంట్ రల్హాన్ కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం విదేశీ షిప్పింగ్ లైన్స్‌పై ఆధారపడడం వల్ల రవాణా కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వస్తున్నట్టు చెప్పారు. సరఫరా వ్యవస్థలో సమస్యలను, రవాణా చార్జీల్లో ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తున్నట్టు తెలిపారు. ఇక కొత్త తయారీ యూనిట్లకు 15 శాతం రాయితీ కార్పొరేట్ పన్ను రేటును మరో ఐదేళ్ల కాలానికి పొడిగించాలని కూడా కోరారు. రాయితీ రేట్లపై రుణాలను అందించాలని వస్త్ర ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఏఈపీసీ) కేంద్రానికి సూచించింది. టెక్స్‌టైల్ మెషినరీపై జీఎస్‌టీని తగ్గించాలని, చిన్న యూనిట్లకు టెక్నాలజీ నవీకరణ కోసం పథకాన్ని ప్రకటించాలని ఏఈపీసీ చైర్మన్ శక్తివేల్ డిమాండ్ చేశారు.

మౌలిక ప్రాజెక్టులకు రూ.1.5 లక్షల కోట్లు

- భారీ సంస్కరణలు చేపట్టాలి
- బడ్జెట్‌పై లాజిస్టిక్స్ రంగం డిమాండ్

న్యూఢిల్లీ: మౌలిక రంగ ప్రాజెక్టుల కోసం రూ.3 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని లాజిస్టిక్స్ రంగ నైపుణ్య మండలి (ఎల్ఎస్‌సీ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. మౌలిక రంగానికి సంబంధించి భారీ సంస్కరణలు చేపట్టాలని, బడ్జెట్‌లో కేటాయింపులను పెద్ద మొత్తంలో పెంచాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు వడ్డీ రహిత రుణాల కోసం, రహదారుల నిర్మాణం, పట్టణరవాణా, స్మార్ట్ సిటీల కోసం రూ.1.5 లక్షల కోట్లు కేటాయించగా, ఈ విడత రెట్టింపు చేయాలన్నది లాజిస్టిక్స్ రంగం డిమాండ్‌గా ఉంది. దేశ ఆర్థిక వృద్ధిలో లాజిస్టిక్స్ రంగం కీలక పాత్ర పోషిస్తున్నట్టు లాజిస్టిక్స్ రంగ నైపుణ్య మండలి సీఈవో రవికాంత్ యమర్తి తెలిపారు. బడ్జెట్ 2026 వృద్ధి, ఉపాధి కల్పన, ఆత్మనిర్భర్ భారత్ దిశగా కొత్త బెంచ్‌మార్క్ ఏర్పాటుకు ఒక అవకాశమని చెప్పారు. జాతీయ రహదారులు, రైల్వేలు, లాజిస్టిక్స్ కారిడార్లపై కొన్నేళ్లుగా చేస్తున్న పెట్టుబడులను గుర్తు చేస్తూ.. ఈ రంగానికి కేటాయింపులను రెట్టింపు చేయడం ద్వారా సరఫరా వ్యవస్థ బలపడుతుందని, అంతర్జాతీయంగా పోటీతత్వం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు, పోటీతత్వాన్ని పెంచేందుకు, అన్ని ప్రాంతాలకు అభివృద్ధి ప్రయోజనాలను అందించేందుకు స్థిరమైన మౌలిక సదుపాయాల ప్రణాళికలు అవసరమమంటూ పరిశ్రమ ప్రభుత్వానికి సూచించింది.

వినియోగానికి ఊతం..

వినియోగం తదుపరి దశ వృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన కీలకమని గోదావత్ గ్రూప్ ఎండీ శ్రేణిక్ గోదావత్ పేర్కొన్నారు. ''రిటైల్ ఆధారిత సదుపాయాల కల్పనకు వచ్చే బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా ఆధునిక గోదాములు, కోల్డ్ చైన్ సదుపాయాలు, మారుమూల ప్రాంతాలకు రవాణా సదుపాయాల విస్తరణ కారిడార్లకు ప్రాధాన్యం ఇవ్వాలి''అని కోరారు.

ఈఎన్‌బీడీ చేతికి ఆర్‌బీఎల్ బ్యాంక్

- మెజారిటీ వాటా కొనుగోలుకి సీసీఐ ఓకే
- అపోలో హెల్త్‌లో వాటా కొనుగోలుకీ సై

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ సంస్థ ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేసేందుకు ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్(ఈఎన్‌బీడీ)కు అనుమతి లభించింది. ఎమిరేట్స్ ఎన్‌బీడీ చేసిన ఈ ప్రతిపాదనకు కాంపిటీషన్ కమిషన్(సీసీఐ) తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో 3 బిలియన్ డాలర్లు(రూ. 26,850 కోట్లు) వెచ్చించి మెజారిటీ వాటా కొనుగోలు చేసేందుకు ఈఎన్‌బీడీ తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందుకు ఈఎన్‌బీడీతోపాటు ఆర్‌బీఎల్ బ్యాంక్ బోర్డులు ఆమోదముద్ర వేసినట్లు 2025 అక్టోబర్‌లో ఈఎన్‌బీడీ వెల్లడించింది. నియంత్రిత సంస్థల అనుమతుల తదుపరి ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా ఆర్‌బీఎల్‌లో 60 శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు ఈఎన్‌బీడీ అక్టోబర్‌లో వెల్లడించింది. తద్వారా ప్రతిపాదిత పెట్టుబడులను వెచ్చించనుంది. అంతేకాకుండా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మార్గదర్శకాల ప్రకారం ఆర్‌బీఎల్ బ్యాంక్ సాధారణ వాటాదారులకు ఓపెన్ ఆఫర్ సైతం ప్రకటించవలసి ఉంది. వెరసి పబ్లిక్ నుంచి 26 శాతం వాటా కొనుగోలుకి తప్పనిసరిగా ఓపెన్ ఆఫర్ ఇవ్వవలసి ఉంది. కాగా.. అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్‌లో నిర్ధారిత వాటా కొనుగోలుకి అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్‌కు కూడా సీసీఐ అనుమతి మంజూరు చేసింది. దీంతో అపోలో హెల్త్‌లో అపోలో హాస్పిటల్స్ 30.58 శాతం వాటా సొంతం చేసుకోనుంది. తద్వారా అపోలో హెల్త్‌లో వాటాను ప్రస్తుత 68.84 శాతం నుంచి 99.42 శాతానికి అపోలో హాస్పిటల్స్ పెంచుకోనుంది. అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ ప్రైమరీ, సెకండరీ హెల్త్‌కేర్ సర్వీసులకు వీలు కల్పించడంతోపాటు, డయాగ్నొస్టిక్, టెలిమెడికల్ కన్సల్టేషన్ సర్వీసులు అందిస్తున్న విషయం విదితమే.

ఐటీసీ హోటల్స్ లాభం అప్

క్యూ3లో రూ. 237 కోట్లు



ముంబై: ఆతిథ్య రంగ సంస్థ ఐటీసీ హోటల్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 10 శాతం పుంజుకుని రూ. 237 కోట్లను తాకింది. ఆదాయం బలపడటం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 216 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 1,015 కోట్ల నుంచి రూ. 1,231 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు కూడా రూ. 740 కోట్ల నుంచి రూ. 870 కోట్లకు పెరిగాయి. కొత్త కార్మిక చట్టాల అమలు కారణంగా రూ. 55.4 కోట్ల వన్‌టైమ్ ప్రభావం పడనున్నట్లు కంపెనీ అంచనా వేసింది. శ్రీలంకలో దిత్వా తుఫాన్ కారణంగా రూ. 28.6 కోట్ల నష్టం వాటిల్లవచ్చని, బీమా ప్రక్రియ పూర్తికావలసి ఉన్నదని తెలియజేసింది. ప్రీమియం గదులకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో టైర్–2, టైర్–3 పట్టణాలలో ఆతిథ్య రంగ సౌకర్యాలు కలిగిన సంస్థలతో జత కడుతున్నట్లు వెల్లడించింది. ఈ కాలంలో బోధ్‌గయ, రిషికేష్, సిల్గురి, సిర్మౌర్, దుంగార్పూర్, జైపూర్‌లలో కొత్త హోటళ్లకు తెరతీసినట్లు పేర్కొంది. 2025లో 28 హోటళ్లతో ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా 2,790 గదులు నిర్వహణలోకిరాగా.. క్యూ3లో 150 హోటళ్ల నిర్వహణ మైలురాయిని అధిగమించినట్లు తెలియజేసింది. వెరసి 2025 డిసెంబర్31కల్లా 14,000 గదులు తమ నిర్వహణలో ఉన్నట్లు తెలియజేసింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 1.5 శాతం నష్టంతో రూ. 185 వద్ద ముగిసింది.

హైదరాబాద్‌లో ఇళ్ల అమ్మకాలు భళా!

- 6 శాతం అధికంగా 54,271 యూనిట్లు
- చెన్నై, బెంగళూరులోనూ జోరుగా విక్రయాలు
- 2025పై ప్రాప్ టైగర్ నివేదిక

న్యూఢిల్లీ: హైదరాబాద్ ఇళ్ల మార్కెట్ 2025లో మెరిసింది. అమ్మకాలు 6 శాతం పెరిగి 54,271 యూనిట్లుగా ఉన్నాయి. 2024లో విక్రయాలు 51,337 యూనిట్లుగా ఉన్నాయి. దక్షిణాదిన హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో అమ్మకాలు గతేడాది 15 శాతం పెరిగి 1.33 లక్షల యూనిట్లకు చేరినట్టు ప్రాప్‌టైగర్ సంస్థ తెలిపింది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా టాప్–8 నగరాల్లో ఇళ్ల అమ్మకాలు 2025లో 3,86,365 యూనిట్లుగా ఉన్నట్టు, 2024లో విక్రయాలు 4,36,992 యూనిట్లతో పోల్చితే 12 శాతం తగ్గినట్టు పేర్కొంది.

- బెంగళూరులో 54,414 యూనిట్ల ఇళ్ల అమ్మకాలు 2025లో నమోదయ్యాయి. 2024లో విక్రయాలు 48,272 యూనిట్ల కంటే 13 శాతం పెరిగాయి.
- చెన్నైలోనూ గతేడాది ఇళ్ల విక్రయాలు 55 శాతం దూసుకెళ్లి 24,892 యూనిట్లకు చేరాయి.
- కోల్‌కతాలో విక్రయాలు 15,172 యూనిట్లుగా ఉన్నాయి. 2024తో పోల్చితే 12 శాతం పెరిగాయి.
- ముంబై రీజియన్‌లో విక్రయాలు 26 శాతం తగ్గి 1,05,595 యూనిట్లకు పరిమితమయ్యాయి.
- ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో విక్రయాలు 13 శాతం తగ్గాయి. 35,711 యూనిట్లు అమ్ముడయ్యాయి.
- పుణెలో అమ్మకాలు 12 శాతం తగ్గి 29,223 యూనిట్లకు పరిమితమయ్యాయి.
- అహ్మదాబాద్‌లో ఇళ్ల అమ్మకాలు 12 శాతం తగ్గి 37,087 యూనిట్లుగా ఉన్నాయి.
- టాప్–8 నగరాల్లో కొత్త ఇళ్ల సరఫరా 6 శాతం తగ్గి 2025లో 3,61,096 యూనిట్లుగా ఉంది. 2021 తర్వాత ఇదే కనిష్ట సరఫరా అని ప్రాప్ టైగర్ నివేదిక తెలిపింది.

డిమాండ్ దెబ్బతినలేదు..

''2025 సంవత్సరంలో డిమాండ్‌కు విఘాతం కలగలేదు. సర్దుబాటు జరిగిందంతే. కొనుగోలుదారుల్లో ఉత్సాహం నెలకొంది. డెవలపర్లు మాత్రం సరఫరా పరంగా సమయోచితంగా వ్యవహరించారు. ఈ ధోరణి నిల్వపరమైన ఒత్తిళ్లు తగ్గి, ధరలు స్థిరంగా ఉండేలా సాయపడింది''అని ఆరమ్ ప్రాప్‌టెక్ ఈడీ ఓంకార్ షెట్యే తెలిపారు.

క్యూ3 ఫలితాలు

డీఎల్ఎఫ్ లాభం జూమ్ — రూ. 1,203 కోట్లు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో రియల్టీ రంగ దిగ్గజం డీఎల్ఎఫ్ పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 14 శాతం జంప్‌చేసి రూ. 1,203 కోట్లను అధిగమించింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 1,059 కోట్లు ఆర్జించింది. అయితే అమ్మకాల బుకింగ్స్ భారీగా పడిపోయి రూ. 419 కోట్లకు పరిమితమయ్యాయి. గత క్యూ3లో రికార్డ్ నెలకొల్పుతూ రూ. 12,039 కోట్ల ముందస్తు బుకింగ్స్ సాధించింది. కాగా.. మొత్తం ఆదాయం రూ. 1,737 కోట్ల నుంచి రూ. 2,480 కోట్లకు బలపడింది. ఈ కాలంలో పటిష్టస్థాయిలో రూ. 3,876 కోట్ల నగదు ఆర్జనను సాధించినట్లు కంపెనీ పేర్కొంది. వెరసి స్థూలంగా రుణరహితంగా ఆవిర్భవించినట్లు తెలియజేసింది. రూ. 11,660 కోట్ల నికర నగదు నిల్వలు నమోదైనట్లు వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో డీఎల్ఎఫ్ షేరు బీఎస్ఈలో 0.7 శాతం నష్టంతో రూ. 614 వద్ద ముగిసింది.

ఇండియన్ బ్యాంక్ లాభం ఓకే — రూ. 3,061 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం ఇండియన్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 7 శాతం వృద్ధితో రూ. 3,061 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 2,852 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 17,912 కోట్ల నుంచి రూ. 19,663 కోట్లకు బలపడింది. నికర వడ్డీ ఆదాయం 8 శాతం ఎగసి రూ. 6,896 కోట్లకు చేరింది. గత క్యూ3లో రూ. 6,415 కోట్ల ఆదాయం సాధించింది. ప్రొవిజన్లు. కంటింజెన్సీలు రూ. 1,059 కోట్ల నుంచి రూ. 857 కోట్లకు క్షీణించాయి. స్థూల మొండిబకాయిలు 3.26 శాతం నుంచి 2.23 శాతానికి దిగివచ్చాయి.

ఫలితాల నేపథ్యంలో ఇండియన్ బ్యాంక్ షేరు బీఎస్ఈలో 6% జంప్‌చేసి రూ. 897 వద్ద ముగిసింది.

ఎంఫసిస్ లాభం ఫ్లాట్ — రూ. 442 కోట్లు

న్యూఢిల్లీ: సాఫ్ట్‌వేర్ సేవల కంపెనీ ఎంఫసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం వార్షికంగా 3 శాతం స్వల్ప వృద్ధితో రూ. 442 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 428 కోట్లు ఆర్జించింది. అయితే మొత్తం ఆదాయం 12 శాతం ఎగసి రూ. 4,003 కోట్లకు చేరింది. గత క్యూ3లో రూ. 3,561 కోట్ల టర్నోవర్ సాధించింది. ఈ ఏడాది క్యూ2(జులై–సెప్టెంబర్)తో పోలిస్తే నికర లాభం 6 శాతం క్షీణించగా.. ఆదాయం 3 శాతం పుంజుకుంది. కాగా.. ఈ కాలంలో 42.8 కోట్ల డాలర్ల విలువైన కాంట్రాక్టులు పొందింది. వీటిలో 62 శాతం ఏఐ ఆధారితమని కంపెనీ పేర్కొంది. వీటిలో 5 కోట్ల డాలర్ల విలువైన రెండు భారీ డీల్స్ ఉన్నట్లు వెల్లడించింది. కాగా.. కొత్త కార్మిక చట్టాల అమలుకు రూ. 35 కోట్లమేర వన్‌టైమ్ కేటాయింపులు చేపట్టినట్లు కంపెనీ వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో ఎంఫసిస్ షేరు బీఎస్ఈలో 0.8 శాతం లాభంతో రూ. 2,813 వద్ద ముగిసింది.

సైయెంట్ లాభం రూ. 92 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇంజినీరింగ్ సర్వీసుల కంపెనీ సైయెంట్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 92 కోట్ల నికర లాభం (కన్సాలిడేటెడ్) ప్రకటించింది. గత క్యూ3లో నమోదైన రూ. 122.3 కోట్లతో పోలిస్తే లాభం సుమారు 25 శాతం తగ్గింది. కొత్త లేబర్ కోడ్ అమలుకు సంబంధించి వన్–టైమ్ ప్రొవిజన్ చేయడం ఇందుకు కారణమని సంస్థ తెలిపింది. మరోవైపు, సమీక్షాకాలంలో ఆదాయం 4 శాతం క్షీణించి రూ. 1,926 కోట్ల నుంచి రూ. 1,848 కోట్లకు తగ్గింది. త్రైమాసికాలవారీగా చూస్తే లాభం 28 శాతం, ఆదాయం 3.7 శాతం తగ్గింది. కొత్త లేబర్ కోడ్‌కి సంబంధించి కంపెనీ రూ. 42.3 కోట్ల ప్రొవిజనింగ్ చేసింది. ప్రతికూల పరిస్థితుల్లోనూ మెరుగైన పనితీరు సాధించగలిగినట్లు సైయెంట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ అట్ల తెలిపారు.

గురువారం బీఎస్ఈలో సైయెంట్ షేరు 1.14 శాతం పెరిగి రూ. 1,135.55 వద్ద ముగిసింది.

ఉజ్జీవన్ స్మాల్ బ్యాంక్ లాభం జూమ్ — రూ. 186 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ సంస్థ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 71 శాతం జంప్‌చేసి రూ. 186 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 109 కోట్లు ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం 13 శాతం ఎగసి రూ. 1,000 కోట్లకు చేరింది. ఇది బ్యాంక్ చరిత్రలోనే అత్యధికం కాగా.. డిపాజిట్లు 22 శాతం వృద్ధితో రూ. 42,223 కోట్లను తాకాయి. స్థూల లోన్ బుక్ 22 శాతం బలపడి రూ. 37,057 కోట్లకు చేరింది. ఈ కాలంలో రూ. 8,293 కోట్లమేర రుణ మంజూరీ ఇందుకు దోహదపడింది. ఒక త్రైమాసికంలో ఇవి బ్యాంక్ చరిత్రలోనే అధికంకాగా.. అనిరుద్ధ పాల్‌ను మూడేళ్ల కాలానికి స్వతంత్ర డైరెక్టర్‌గా బోర్డు ఎంపిక చేసినట్లు బ్యాంక్ పేర్కొంది. 2026 జనవరి 22 నుంచి బాధ్యతలు నిర్వహించనున్నట్లు తెలియజేసింది.

ఫలితాల నేపథ్యంలో బ్యాంక్ షేరు బీఎస్ఈలో 7.4 శాతం జంప్‌చేసి రూ. 62 వద్ద ముగిసింది.

స్ట్రింగ్ మెటావర్స్ ఆదాయం రూ. 279 కోట్లు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో స్ట్రింగ్ మెటావర్స్ సంస్థ ఆదాయం రూ. 279 కోట్లుగా, లాభం రూ. 28 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ3లో ఇవి వరుసగా రూ. 116 కోట్లు, రూ. 10 కోట్లుగా ఉన్నాయి. తొమ్మిది నెలల కాలానికి గాను ఆదాయం రూ. 711 కోట్లకు లాభం రూ. 68 కోట్లకు చేరాయి. తమ బ్లాక్‌చెయిన్ ఆధారిత మౌలిక సదుపాయాల ప్లాట్‌ఫాం ద్వారా లావాదేవీలు గణనీయంగా పెరుగుతుండటం మెరుగైన పనితీరుకు దోహదపడినట్లు సంస్థ తెలిపింది. టోకెనైజేషన్ యాజ్ ఎ సర్వీస్ ప్లాట్‌ఫాంను మరింతగా విస్తరిస్తున్నట్లు వివరించింది.

వారీ ఎనర్జీస్ లాభం రెట్టింపు — రూ. 1,107 కోట్లు



న్యూఢిల్లీ: విద్యుత్ రంగ పరికరాల తయారీ దిగ్గజం వారీ ఎనర్జీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం రెట్టింపై రూ. 1,107 కోట్లకు చేరింది. సోలార్ మాడ్యూల్స్ అమ్మకాలతోపాటు, ఈపీసీ బిజినెస్ పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 507 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం దాదాపు రెట్టింపై రూ. 7,761 కోట్లను తాకింది. గత క్యూ3లో రూ. 3,545 కోట్ల టర్నోవర్ అందుకుంది. విభాగాలవారీగా చూస్తే ప్రధానంగా సోలార్ ఫొటోవోల్టాయిక్ మాడ్యూల్ బిజినెస్ ఆదాయం రూ. 3,109 కోట్ల నుంచి రూ. 6,990 కోట్లకు జంప్ చేసింది. ఈపీసీ ఆదాయం సైతం రూ. 351 కోట్ల నుంచి రూ. 838 కోట్లకు ఎగసింది. రికార్డ్ స్థాయిలో ఆర్డర్లు లభించడంతో మొత్తం ఆర్డర్ బుక్ విలువ రూ. 60,000 కోట్లకు చేరినట్లు కంపెనీ తెలియజేసింది. ఈ కాలంలో అదనంగా చిక్లీలో 2.1 గిగావాట్లు, సామఖియాలీలో 3 గిగావాట్ల సోలార్ మాడ్యూల్ తయారీ ప్లాంట్లను ప్రారంభించినట్లు వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 9.3 శాతం దూసుకెళ్లి రూ. 2,640 వద్ద ముగిసింది.

‘వావ్’రింకా...

- గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో అత్యధిక ఐదు సెట్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా రికార్డు
- ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మూడో రౌండ్‌కు చేరిన స్విట్జర్లాండ్ వెటరన్ స్టార్
- 1978 తర్వాత గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మూడో రౌండ్ చేరుకున్న అతిపెద్ద వయస్కుడిగా ఘనత

మెల్‌బోర్న్: నాలుగు పదుల వయసు దాటినా తనలో సత్తా తగ్గలేదని స్విట్జర్లాండ్ వెటరన్ టెన్నిస్ స్టార్ స్టానిస్లాస్ వావ్రింకా నిరూపించాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ‘వైల్డ్ కార్డు’తో బరిలోకి దిగిన మాజీ చాంపియన్ మరో అద్భుత విజయంతో మూడో రౌండ్‌లోకి దూసుకెళ్లాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో వావ్రింకా 4-6, 6-3, 3-6, 7-5, 7-6 (10/3)తో క్వాలిఫయర్ ఆర్థర్ గియా (ఫ్రాన్స్)పై గెలుపొందాడు. తద్వారా కెన్ రోజ్‌వాల్ (ఆస్ట్రేలియా–1978లో 44 ఏళ్లు) తర్వాత ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మూడో రౌండ్‌కు చేరుకున్న అతి పెద్ద వయస్కుడిగా వావ్రింకా (40 ఏళ్ల 296 రోజులు) గుర్తింపు పొందాడు. అంతేకాకుండా 1987లో నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో 128 మందితో ‘డ్రా’ రూపొందించడం మొదలయ్యాక ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన అతిపెద్ద వయస్కుడిగానూ వావ్రింకా ఘనత వహించాడు. దాంతోపాటు గ్రాండ్‌స్లామ్ టోర్నీల చరిత్రలో అత్యధిక ఐదు సెట్‌ల మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గానూ వావ్రింకా రికార్డు నెలకొల్పాడు. ‘గ్రాండ్’ టోర్నీల్లో వావ్రింకా ఐదు సెట్‌ల మ్యాచ్‌లు ఆడటం ఇది 49వసారి కాగా... స్విట్జర్లాండ్ దిగ్గజం రోజర్ ఫెడరర్ (48 సార్లు) పేరిట ఉన్న రికార్డును వావ్రింకా బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో నొవాక్ జొకోవిచ్ (47 సార్లు), లీటన్ హెవిట్ (45 సార్లు), ఫెర్నాండో వెర్డాస్కో (45 సార్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఓవరాల్‌గా వావ్రింకా కెరీర్‌లో ఐదు సెట్‌ల మ్యాచ్‌లు ఆడటం ఇది 58వసారి. ఇది కూడా రికార్డే. ఇందులో అతను 31 సార్లు గెలిచి, 27 సార్లు ఓడిపోయాడు. ఈ ఏడాది తర్వాత టెన్నిస్‌కు వీడ్కోలు పలుకుతున్న వావ్రింకాకు ఆస్ట్రేలియన్ ఓపెన్ నిర్వాహకులు ‘వైల్డ్ కార్డు’ కేటాయించారు. ఈ అవకాశాన్ని వదులుకోకుండా తన శక్తినంతా ధారపోసి ఆడుతున్న వావ్రింకాకు మూడో రౌండ్‌లో కఠినపరీక్ష ఎదురుకానుంది. మూడో రౌండ్‌లో తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)తో వావ్రింకా తలపడతాడు. ఆర్థర్ గియాతో జరిగిన మ్యాచ్‌లో వావ్రింకా 11 ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. 63 విన్నర్స్ కొట్టడంతోపాటు 69 అనవసర తప్పిదాలు చేశాడు. తన సర్వీస్‌ను నాలుగుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేశాడు. నిర్ణాయక ఐదో సెట్ ‘సూపర్ టైబ్రేక్’లో వావ్రింకా పైచేయి సాధించి విజయాన్ని ఖరారు చేసుకున్నాడు.

జొకోవిచ్ 399వ విజయం

పురుషుల సింగిల్స్‌లోనే డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినెర్ (ఇటలీ) మూడో రౌండ్‌లోకి అడుగు పెట్టాడు. రెండో రౌండ్‌లో సినెర్ 6-1, 6-4, 6-2తో జేమ్స్ డక్‌వర్త్ (ఆస్ట్రేలియా)పై గెలిచాడు. 10సార్లు చాంపియన్, మాజీ నంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ (సెర్బియా) 6-3, 6-2, 6-2తో ఫ్రాన్సిస్కో మెస్ట్రెలి (ఇటలీ)పై నెగ్గాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో జొకోవిచ్‌కిది 399వ విజయం. మరో మ్యాచ్‌లో గెలిస్తే గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో పురుషుల సింగిల్స్‌లో 400 విజయాలు నమోదు చేసుకున్న తొలి ప్లేయర్‌గా జొకోవిచ్ రికార్డు సృష్టిస్తాడు. ఇతర రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో ఐదో సీడ్ ముసెట్టి (ఇటలీ) 6-3, 6-3, 6-4తో లొరెంజో సొనెగో

(ఇటలీ)పై, ఎనిమిదో సీడ్ బెన్ షెల్టన్ (అమెరికా) 6-3, 6-2, 6-2తో స్వీనీ (ఆస్ట్రేలియా)పై, టేలర్ ఫ్రిట్జ్ 6-1, 6-4, 7-6 (7/4)తో విట్ కొప్రివా (చెక్ రిపబ్లిక్)పై, 12వ సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే) 6-3, 7-5, 6-4తో మునార్ (స్పెయిన్)పై గెలిచారు.

నిశేష్ నిష్క్రమణ

వరుసగా రెండో ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడిన తెలుగు సంతతికి చెందిన అమెరికన్ ప్లేయర్ నిశేష్ బసవారెడ్డి పోరాటం ముగిసింది. రెండో రౌండ్‌లో నిశేష్ 1-6, 4-6, 3-6తో 15వ సీడ్ ఖచనోవ్ (రష్యా) చేతిలో ఓడిపోయాడు. కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో రెండో రౌండ్‌కు చేరిన నిశేష్ 1 గంట 57 నిమిషాల్లో ఖచనోవ్ చేతిలో ఓటమి చవిచూశాడు. 10 ఏస్‌లు సంధించిన నిశేష్, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. 31 విన్నర్స్ కొట్టి, 37 అనవసర తప్పిదాలు చేశాడు. నెట్ వద్దకు 25 సార్లు దూసుకొచ్చి 18 సార్లు పాయింట్లు గెలిచిన నిశేష్ తన సర్వీస్‌ను నాలుగుసార్లు కోల్పోయాడు. రెండో రౌండ్‌లో ఓడిన నిశేష్‌కు 2,25,000 ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ. 1 కోటీ 40 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

‘మిక్స్‌డ్’లో యూకీ జోడీ ఓటమి

భారత డబుల్స్ నంబర్‌వన్ యూకీ బాంబ్రీకి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో నిరాశ ఎదురైంది. తొలి రౌండ్‌లో యూకీ (భారత్)–నికోల్ మెలిచార్ మార్టినెజ్ (అమెరికా) ద్వయం 6-3, 1-6, 6-10తో ఆరో సీడ్ టిమ్ పుట్జ్ (జర్మనీ)–జాంగ్ షుయె (చైనా) జంట చేతిలో ఓడిపోయింది.

పదో సీడ్ బెన్‌చిచ్ అవుట్

మహిళల సింగిల్స్ విభాగంలో పదో సీడ్ బెలిండా బెన్‌చిచ్ (స్విట్జర్లాండ్) రెండో రౌండ్‌లో నిష్క్రమించగా... డిఫెండింగ్ చాంపియన్ మాడిసన్ కీస్ (అమెరికా), రెండో ర్యాంకర్ ఇగా స్వియాటెక్ (పోలాండ్), మాజీ విజేత నయోమి ఒసాకా (జపాన్) మూడో రౌండ్‌లోకి ప్రవేశించారు. బెన్‌చిచ్ 3-6, 6-0, 4-6తో క్వాలిఫయర్ నికోలా బర్తున్‌కోవా (చెక్ రిపబ్లిక్) చేతిలో ఓడిపోయింది. కీస్ 6-1, 7-5తో ఆష్లిన్ క్రుగెర్ (అమెరికా)పై, స్వియాటెక్ 6-2, 6-3తో బుజ్‌కోవా (చెక్ రిపబ్లిక్)పై, ఒసాకా 6-3, 4-6, 6-2తో సొరానా కిర్‌స్టియా (రొమేనియా)పై నెగ్గారు. ఇతర రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో నాలుగో సీడ్ అనిసిమోవా (అమెరికా) 6-1, 6-4తో సినియకోవా (చెక్ రిపబ్లిక్)పై, ఐదో సీడ్ రిబాకినా (కజకిస్తాన్) 7-5, 6-2తో వర్వరా గ్రాచెవా (ఫ్రాన్స్)పై, ఆరో సీడ్ జెస్సికా పెగూలా (అమెరికా) 6-0, 6-2తో మెకార్ట్‌నీ కెస్లెర్ (అమెరికా)పై గెలిచారు.

వెల్లలాగె

శ్రీలంక బోణీ

తొలి వన్డేలో ఇంగ్లండ్ ఓటమి

కొలంబో: సొంతగడ్డపై సమష్టి ప్రదర్శనతో సత్తా చాటిన శ్రీలంక జట్టు తొలి వన్డేలో 19 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. కుశాల్ మెండిస్ (117 బంతుల్లో 93 నాటౌట్; 11 ఫోర్లు) సెంచరీకి ఏడు పరుగుల దూరంలో నిలిచిపోగా... జనిత్ లియనాగె (53 బంతుల్లో 46; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. క్రీజులోకి వచ్చిన ప్రతి ఒక్కరూ తలా కొన్ని పరుగులు చేయడంతో లంక మంచి స్కోరు చేయగలిగింది. కమిల్ మిశ్రా (27), నిసాంక (21), కెప్టెన్ అసలంక (17), దునిత్ వెల్లలాగె (25 నాటౌట్) ఫర్వాలేదనిపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 49.2 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. బెన్ డకెట్ (76 బంతుల్లో 62; 5 ఫోర్లు, 1 సిక్స్), జో రూట్ (90 బంతుల్లో 61; 5 ఫోర్లు) హాఫ్ సెంచరీలతో పోరాడారు. ఈ ఇద్దరూ రాణించడంతో ఒక దశలో 129/1తో పటిష్టంగా కనిపించిన ఇంగ్లండ్... ఆ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (6), జాక్ క్రాలీ (6), జోస్ బట్లర్ (19), సామ్ కరన్ (5) విఫలమయ్యారు. జేమీ ఓవర్టన్ (17 బంతుల్లో 34; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), రేహన్ అహ్మద్ (27; 5 ఫోర్లు) మెరుపులు ఓటమి అంతరాన్ని తగ్గించేందుకే పరిమితమయ్యాయి. లంక బౌలర్లలో ప్రమోద్ 3 వికెట్లు పడగొట్టగా... దునిత్, జెఫ్రీ వండర్సె చెరో రెండు వికెట్లు తీశారు. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన దునిత్ వెల్లలాగెకు ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య శనివారం రెండో వన్డే జరగనుంది.

ఒకే రోజు 23 వికెట్లు

- సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 172 ఆలౌట్
- పంజాబ్ తొలి ఇన్నింగ్స్‌లో 139 ఆలౌట్
- సౌరాష్ట్ర రెండో ఇన్నింగ్స్‌లో 24/3
- హర్‌ప్రీత్‌కు 6 వికెట్లు
- పార్థ్‌కు 5 వికెట్లు

జడేజా

హర్‌ప్రీత్

పార్థ్ భట్

రాజ్‌కోట్: టీమిండియా వన్డే, టెస్టు జట్ల సారథి శుబ్‌మన్ గిల్... దేశవాళీ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో ప్రభావం చూపలేకపోయాడు. గ్రూప్ ‘బి’లో భాగంగా గురువారం సౌరాష్ట్రతో ప్రారంభమైన పోరులో పంజాబ్ కెప్టెన్‌గా బరిలోకి దిగిన గిల్ (0) రెండు బంతులు ఎదుర్కొని పార్థ్ బౌలింగ్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇరు జట్ల బ్యాటర్లు సైతం స్పిన్నర్లను ఎదుర్కోవడంలో విఫలమవడంతో ఈ మ్యాచ్ తొలి రోజే 23 వికెట్లు నేలకూలాయి. మొదట సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 47.1 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌటైంది. జయ్ గోహిల్ (117 బంతుల్లో 82; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒక్కడే అర్ధశతకంతో రాణించగా... తక్కినవాళ్లంతా విఫలమయ్యారు. టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (7) నిరాశ పర్చగా.. హార్విక్ దేశాయ్ (13), చిరాగ్ జానీ (8), అర్పిత్ (2), సమర్ (0) ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు వరుసకట్టారు. ప్రేరక్ మన్కడ్ (32) ఫర్వాలేదనిపించాడు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ 38 పరుగులిచ్చి 6 వికెట్లతో అదరగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన పంజాబ్ తీవ్రంగా తడబడింది. 40.1 ఓవర్లలో 139 పరుగులకే ఆలౌటైంది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (60 బంతుల్లో 44; 7 ఫోర్లు), అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (34 బంతుల్లో 35; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. గిల్‌తో పాటు హర్‌నూర్ సింగ్ (0), నేహల్ వధేరా (6), ప్రేరిత్ దత్తా (11), ఉదయ్ శరణ్ (23) విఫలమయ్యారు. సౌరాష్ట్ర బౌలర్లలో పార్థ్ భట్ 33 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టగా... రవీంద్ర జడేజా, ధర్మేంద్ర జడేజా చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన సౌరాష్ట్ర తొలి రోజు ఆట ముగిసే సమయానికి 6 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 24 పరుగులు చేసింది. హార్విక్ దేశాయ్ (6), చిరాగ్ జానీ (5), జయ్ గోహిల్ (8) అవుటయ్యారు. చేతిలో 7 వికెట్లు ఉన్న సౌరాష్ట్ర ఓవరాల్‌గా 57 పరుగుల ఆధిక్యంలో ఉంది. ధర్మేంద్ర జడేజా (5 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఇదే గ్రూప్‌లో భాగంగా మహారాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్‌లో గోవా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 82.1 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌటైంది. మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేసింది. కర్ణాటకతో జరుగుతున్న మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ 90 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. చండీగఢ్‌తో మ్యాచ్‌లో కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 56 ఓవర్లలో 139 పరుగులకు ఆలౌటైంది. చండీగఢ్ 34 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 142 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది.

సుదీప్ అజేయ శతకం

కోల్‌కతా: ఓపెనర్ సుదీప్ చటర్జీ (226 బంతుల్లో 140 బ్యాటింగ్; 12 ఫోర్లు, 1 సిక్స్) అజేయ శతకంతో కదంతొక్కడంతో బెంగాల్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. గ్రూప్ ‘సి’లో భాగంగా సర్వీసెస్‌తో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో... టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన బెంగాల్ గురువారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి 86 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 340 పరుగులు చేసింది. కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ (152 బంతుల్లో 81; 9 ఫోర్లు, 1 సిక్స్) కూడా హాఫ్‌సెంచరీతో రాణించాడు. గాయం నుంచి కోలుకొని తిరిగి జట్టులోకి వచ్చిన సీనియర్ బ్యాటర్ సుదీప్... చక్కటి సెంచరీతో ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. సుదీప్, అభిమన్యు జంట తొలి వికెట్‌కు 151 పరుగులు జోడించి బలమైన పునాది వేయగా... అనుస్తుప్ మజుందార్ (27; 4 ఫోర్లు), షాబాజ్ అహ్మద్ (38; 5 ఫోర్లు), సుమంత్ గుప్తా (31 బ్యాటింగ్; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. సర్వీసెస్ బౌలర్లలో జయంత్, ఆదిత్య, మోహిత్ అహ్లావత్ తలా ఒక వికెట్ పడగొట్టారు.

ఇదే గ్రూప్‌లో భాగంగా ఉత్తరాఖండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో త్రిపుర తొలి ఇన్నింగ్స్‌లో 82.5 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఉత్తరాఖండ్ 3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 7 పరుగులు చేసింది. హరియాణాతో పోరులో అస్సాం తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లలో 6 వికెట్లకు 187 పరుగులు చేసింది. రైల్వేస్‌తో మ్యాచ్‌లో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 55.4 ఓవర్లలో 175 పరుగులకు ఆలౌటైంది. అనంతరం రైల్వేస్ తొలి ఇన్నింగ్స్‌లో 26 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది.


సుదీప్

శ్రీకాంత్ అవుట్

క్వార్టర్స్‌లో లక్ష్య సేన్

జకార్తా: ఇండోనేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్–500 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత నంబర్‌వన్ లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లగా... ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్ పోరాటం ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 21–10, 21–11తో జేసన్ గుణవాన్ (హాంకాంగ్)పై గెలుపొందగా... శ్రీకాంత్ 11–21, 10–21తో నాలుగో సీడ్ చౌ టియెన్ చెన్ (చైనీస్ తైపీ) చేతిలో ఓటమి పాలయ్యాడు. మహిళల సింగిల్స్‌లో భారత రైజింగ్ స్టార్ అన్‌మోల్ ఖరబ్ 21–16, 14–21, 11–21తో ప్రపంచ మాజీ చాంపియన్ నొజోమి ఒకుహారా (జపాన్) చేతిలో పోరాడి ఓడిపోయింది. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో హరిహరన్–అర్జున్ (భారత్) ద్వయం 17–21, 21–9, 16–21తో మాన్ వె చోంగ్–కాయ్ వున్ టీ (మలేసియా) జంట చేతిలో పరాజయం పాలైంది. నేడు జరిగే సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో పానిత్‌చపోన్ (థాయ్‌లాండ్)తో లక్ష్య సేన్; చెన్ యు ఫె (చైనా)తో పీవీ సింధు తలపడతారు. ముఖాముఖి రికార్డులో లక్ష్య సేన్ 1–0తో పానిత్‌చపోన్‌పై ఆధిక్యంలో ఉండగా... సింధు 6–7తో చెన్ యు ఫె చేతిలో వెనుకబడి ఉంది.

గుకేశ్‌కు తొలి గెలుపు

విక్ ఆన్ జీ (నెదర్లాండ్స్): టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో క్లాసికల్ ఫార్మాట్ ప్రపంచ చాంపియన్, భారత గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ తొలి విజయం అందుకున్నాడు. భారత కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి దాటాక ముగిసిన ఐదో రౌండ్ గేమ్‌లో గుకేశ్ 51 ఎత్తుల్లో థాయ్ డాయ్ వాన్ నుగుయెన్ (చెక్ రిపబ్లిక్)పై గెలుపొందాడు. తొలి నాలుగు రౌండ్ గేమ్‌లను గుకేశ్ ‘డ్రా’గా ముగించడం గమనార్హం. 14 మంది మేటి గ్రాండ్‌మాస్టర్ల మధ్య 13 రౌండ్లపాటు ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. ఐదో రౌండ్ తర్వాత భారత గ్రాండ్‌మాస్టర్లు గుకేశ్ 3 పాయింట్లతో ఐదో స్థానంలో... ఇరిగేశి అర్జున్ 2.5 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో... అరవింద్ చిదంబరం 1.5 పాయింట్లతో 11వ స్థానంలో, ప్రజ్ఞానంద 1.5 పాయింట్లతో 12వ స్థానంలో ఉన్నారు. గురువారం విశ్రాంతి దినం తర్వాత నేడు ఆరో రౌండ్ గేమ్‌లు జరుగుతాయి.

అమెరికాలోని మియామి బీచ్ నుంచి మియామీ నగరం వైపు కొత్తగా ప్రారంభించిన మియామి బీచ్ వాటర్ ట్యాక్సీ పయనం

కోల్‌కతాలోని సంస్కృత కాలేజీ యూనివర్సిటీ ఆవరణలో గురువారం సరస్వతీపూజను పురస్కరించుకుని ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

అమెరికాలోని మినియాపోలిస్‌లో వలసదారుడనే అనుమానంతో ఓ వ్యక్తిని నిర్బంధంలోకి తీసుకుంటున్న ఫెడరల్ పోలీసులు

భోజ్‌శాలలో పూజలు, నమాజ్‌కు ఓకే

- సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం దాకా హిందువులకు అనుమతి
- మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల దాకా నమాజ్‌కు అంగీకారం
- ఇరువర్గాలకు ప్రత్యేకంగా స్థలం కేటాయించాలి
- శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి
- అధికారులకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలు

న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్‌శాల–కమల్ మౌలా మసీదు వద్ద పూజల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వసంత పంచమి రోజు(శుక్రవారం) హిందువులు అక్కడ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం దాకా పూజలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. అలాగే ముస్లింలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల దాకా నమాజ్ చేసుకోవచ్చని సూచించింది. ముస్లిం వర్గం నుంచి నమాజ్‌లో పాల్గొనేవారి పేర్ల జాబితాను జిల్లా అధికార యంత్రాంగానికి అందజేయాలని ఆ వర్గాన్ని ఆదేశించింది. భోజ్‌శాల కాంప్లెక్స్ వద్ద పూజలు, ప్రార్థనలు అనుమతి ఇవ్వాలని కోరుతూ హిందువులు, ముస్లింలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ నిర్వహించుకుంటామని హిందువులు విజ్ఞప్తిచేశారు. ఈ పిటిషన్లపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఇరు వర్గాల వినతిని మన్నించింది. పరస్పరం గౌరవించుకోవాలని పేర్కొంది. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని సూచించింది. ''భోజ్‌శాల కాంపౌండ్‌లో వద్ద నమాజ్‌కు ఎంతమంది హాజరవుతారో తెలుసుకొని దాన్ని బట్టి ప్రత్యేక స్థలం కేటాయించాలి. నిర్దేశిత సమయంలో వారు అక్కడ నమాజ్ చేసుకోవచ్చు. అలాగే హిందువులు సంప్రదాయ పూజలు చేసుకోవడానికి అక్కడ ప్రత్యేక స్థలం కేటాయించాలి. హిందువులు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం దాకా పూజలు, ముస్లింలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 3 గంటల దాకా నమాజ్ చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. జిల్లా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి. శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగడానికి వీల్లేదు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి. పూజలు, ప్రార్థనలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి. సందర్శకులకు ఉచితంగా పాసులు మంజూరు చేసే అంశం పరిశీలించాలి''అని ధర్మాసనం స్పష్టంచేసింది.

ఏమిటీ భోజ్‌శాల?

11వ శతాబ్దానికి చెందిన ఈ కట్టడాన్ని హిందువులు పరమ పవిత్రంగా భావిస్తారు. ఇది వాగ్దేవి(సరస్వతి) మందిరంగా కొలుస్తుంటారు. భారత పురావస్తు సర్వే విభాగం (ఏఎస్ఐ) ఈ కట్టడాన్ని పరిరక్షిస్తోంది. మరోవైపు ముస్లింలకు కూడా ఇది పవిత్రమైనదే. దశాబ్దాల క్రితమే కమల్ మౌలా మసీదుగా ప్రకటించారు. నిత్యం నమాజ్ చేస్తుంటారు. 2003 ఏప్రిల్ 7న ఏఎస్ఐ ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. భోజ్‌శాలలో హిందువులు ప్రతి మంగళవారం పూజలు చేసుకోవచ్చు. ముస్లింలు శుక్రవారం నమాజ్ చేసుకోవాలి. ఈసారి వసంత పంచమి శుక్రవారం రావడంతో సందిగ్ధత నెలకొంది. పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ హిందూ ఫ్రంట్ ఫర్ జస్టిస్ అనే సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ముస్లింలు యథాతథంగా నమాజ్ చేసుకోవడానికి అనుమతించాలంటూ మసీదు కమిటీ పిటిషన్ దాఖలు చేసింది.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

భోజ్‌శాల–కమల్ మౌలా మసీదు వద్ద ఒకేరోజు పూజలు, నమాజ్ చేసుకోవడానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు, పారామిలటరీ సిబ్బంది పెద్ద సంఖ్యలో మోహరించారు. సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్ జవాన్లు కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ముస్లిం వర్గం ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు కమల్ మౌలా నమాజ్ ఇంతెజామియా కమిటీ చీఫ్ జుల్ఫీకర్ పఠాన్ చెప్పారు. శుక్రవారం శాంతియుతంగా నమాజ్ చేసుకోవాలని ముస్లింలను కోరారు. సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ణయాన్ని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ స్వాగతించారు.

చికెన్ ముక్క చిక్కుల్లో ఎయిర్ ఇండియా

చికెన్ అడిగితే వార్నింగ్ లెటర్ ఇచ్చారు

- విమాన ప్రయాణికుడికి చుక్కలు

ఎయిర్ ఇండియా విమానం ఎక్కారా? అయితే మీ ఆకలిని అణచుకోండి.. లేదంటే 'కోడ్ ఆఫ్ కాండక్ట్' హెచ్చరిక లేఖ అందుకునేందుకు సిద్ధంగా ఉండండి.. బ్యాంకాక్ నుంచి ఢిల్లీ వస్తున్న అభిషేక్ చౌదరి అనే ప్రయాణికుడికి ఎయిర్ ఇండియా సిబ్బంది చుక్కలు చూపించారు. ముందుగా బుక్ చేసుకున్న మీల్ అడిగినందుకు తనను వేధించారంటూ ఆయన సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశాడు. తన యూట్యూబర్ ఫ్రెండ్ ఆకాష్ గుప్తాతో కలిసి దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేశాడు.

నాన్‌వెజ్ భోజనం బుక్ చేసినా..

జనవరి 19న జరిగిన ఈ ప్రయాణంలో అసలు రచ్చ అంతా నాన్ వెజ్ భోజనం దగ్గర మొదలైంది. అభిషేక్ తన తమ్ముడి కోసం ముందుగానే నాన్–వెజ్ భోజనం బుక్ చేసుకున్నాడు. కానీ ఆహారం అందించే సమయానికి.. అది అయిపోయిందని సిబ్బంది చెప్పారు. దీనిపై ప్రశ్నిస్తే, కనీస మర్యాద లేకుండా 'నీ టికెట్ చూపించు'అంటూ ఎయిర్ హోస్టెస్ మొరటుగా ప్రవర్తించిందని అభిషేక్ ఆరోపించాడు. పక్కనే ఉన్న ఓ ఫ్రెంచ్ ప్రయాణికుడికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. 'క్షమాపణ చెప్పాల్సింది పోయి, చాలా దురుసుగా మాట్లాడారు'.. అని ఆ విదేశీ ప్రయాణికుడు కూడా వీడియోలో వాపోయాడు.

బెదిరింపులు.. ఆంక్షలు

అభిషేక్ ఈ విషయాన్ని సీనియర్ క్రూ మెంబర్ దృష్టికి తీసుకెళ్తే, ఆమె ఇంకా సీరియస్‌గా 'నువ్వు నోరు మూసుకో'అని గద్దించిందట. విచిత్రం ఏంటంటే, అభిషేక్ ఈ గొడవను వీడియో తీస్తున్నాడని తెలియగానే, ఫ్లైట్‌లో లైట్లు డిమ్ చేసేశారట. విమానం ఢిల్లీలో ల్యాండ్ అయ్యాక అభిషేక్ దిగకుండా గ్రౌండ్ స్టాఫ్ ఆపేశారు. అతని ఫోన్ లాక్కుని చెక్ చేశారు. 'జరిగిందేదీ సోషల్ మీడియాలో పెట్టను'.. అని బలవంతంగా రాయించుకున్నారట. పైగా అతను తాగి ఉన్నాడని తప్పుడు ఆరోపణలు చేశారట. చివరగా, పైలట్ సంతకంతో కూడిన ఒక 'కోడ్ ఆఫ్ కండక్ట్ వార్నింగ్ లెటర్'కూడా చేతిలో పెట్టారు.

మొక్కుబడి స్పందన

ఈ వీడియో వైరల్ అవ్వడంతో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పందించింది. దీనిపై పూర్తి విచారణ జరుపుతున్నామని, తప్పు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

'ధురంధరుడీ' పెళ్లికొడుకు!

బారాత్‌లో 'ధురంధర్' స్టెప్పులు

గుర్రం ఎక్కలేదు.. కారు రాలేదు.. అక్షయ్ ఖన్నాలా అదిరిపోయే ఎంట్రీ ఇచ్చాడు ఓ పెళ్లికొడుకు. పెళ్లంటే కాస్త హడావుడి, బోలెడంత సందడి ఉండాలి. కానీ ఈ పెళ్లి కొడుకు చేసిన పనికి సోషల్ మీడియా షేక్ అవుతోంది. ఏకంగా ధురంధర్ సినిమాలోని క్రేజీ డాన్స్ స్టెప్పును దించేసి, నెటిజన్ల మనసు గెలుచుకున్నాడు.

ఏమిటా 'ధురంధర్' మాయ?

షోయబ్ ఖురేషీ అనే వ్యక్తి తన పెళ్లి బారాత్‌లో 'ధురంధర్'సినిమాలోని అక్షయ్ ఖన్నా ఐకానిక్ డాన్స్ వాక్‌ను పునఃసృష్టించాడు. ఎఫ్ఏ9ఎల్ఏ పాటకు ఎంతో క్యాజువల్‌గా, భుజాలు ఎగరేస్తూ అతను వేసిన అడుగులు చూసి బంధుమిత్రులే కాదు, ఇంటర్నెట్ లోకం కూడా ఫిదా అయిపోయింది.

ఎందుకీ సీన్ అంత ప్రత్యేకం?

నిజానికి సినిమాలో అక్షయ్ ఖన్నా ఆ స్టెప్పును ఏ ప్రణాళిక లేకుండా అప్పటికప్పుడే ఏదో అలా సరదాగా వేసేశారట. అదే ఇప్పుడు ఒక 'మీమ్' మెటీరియల్‌గా మారి ట్రెండ్ అవుతోంది. ఇప్పుడు మన వరుడు కూడా అదే ఆత్మవిశ్వాసంతో పెళ్లి వేదిక మీదకు వస్తుంటే.. నెటిజన్లు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. 'పెళ్లి కూతురు గారూ.. మీరు ఒక లైఫ్ టైమ్ ఎంటర్‌టైనర్‌ని పెళ్లి చేసుకున్నారు!'.. అని ఒకరు, 'నువ్వు తోపు బ్రదర్.. అందరికీ స్ఫూర్తి ఇచ్చావు'.. అని మరొకరు ప్రశంసించారు. పాప్ సంస్కృతిని పాకెట్‌లో పెట్టుకుని, పక్కా స్టైల్‌తో వరుడు ఇచ్చిన ఎంట్రీ ఇప్పుడు వెడ్డింగ్ ఫొటోగ్రఫీ ప్రపంచంలో ఒక కొత్త మైలురాయి. గుర్రాలు, ఏనుగులు కంటే ఈ 'ధురంధర్'నడకే వెరీ వెరీ స్పెషల్!

– సాక్షి, నేషనల్ డెస్క్

పిల్ల.. పట్టేసింది రసగుల్లా!

క్రికెట్ మైదానంలో ధోనీ మెరుపు వేగంతో స్టంపింగ్ చేయడం చూశాం..కానీ, పెళ్లి మండపంలో ఒక వధువు అంతకంటే వేగంగా స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెళ్లి కూతురంటే సిగ్గుతో తలవంచుకుని కూర్చుంటుందనుకుంటే పొరపాటే.. ఈ వధువు వేగం చూస్తే నిష్ణాతులైన క్రికెటర్లు కూడా షాక్ అవ్వాల్సిందే.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో.. పెళ్లి తంతులో భాగంగా వరుడి తల్లి.. తన కుమారుడికి ప్రేమతో రసగుల్లా తినిపించబోయింది. ఆ మిఠాయి నోటి దగ్గరకు వెళ్లేలోపే స్పూన్ పైనుంచి జారి కింద పడబోయింది.

వధువు మెరుపు క్యాచ్!

ఆ రసగుల్లా నేలను తాకడానికి ముందే.. పక్కనే ఉన్న వధువు రెప్పపాటు కాలంలో స్పందించింది. తన చేతిని చాచి, గాలిలోనే ఆ రసగుల్లాను అద్భుతంగా క్యాచ్ పట్టింది. ఆ మిఠాయి కింద పడి వరుడి దుస్తులు పాడవకుండా, ఫంక్షన్ మధ్యలో ఇబ్బంది కలగకుండా తన 'వికెట్ కీపింగ్' నైపుణ్యంతో కాపాడేసింది.

ధోనీ కూడా గర్వపడతాడు

ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారు. 'ఈమె స్పందన చూస్తుంటే సాక్షాత్తూ ఎంఎస్ ధోనీ గుర్తొస్తున్నాడు'.. అని ఒకరు.. 'ఫీల్డింగ్‌లో ఈమె ముందు సీజన్డ్ ప్లేయర్లు కూడా సరిపోరు'.. అని మరొకరు ప్రశంసించారు. 'బహుశా ఆ రసగుల్లా అంటే వధువుకు చాలా ఇష్టమేమో.. అందుకే అంత ఫోకస్‌తో క్యాచ్ పట్టింది'.. అంటూ సరదాగా ఆట పట్టిస్తున్నారు. పెళ్లి వేడుకలో ఈ చిన్న పొరపాటు జరిగి ఉంటే కాసేపు గందరగోళం ఏర్పడేది. కానీ వధువు సమయస్ఫూర్తి ఆ క్షణాన్ని ఒక మధుర జ్ఞాపకంగా, ఒక 'మ్యాచ్ విన్నింగ్' మూమెంట్‌గా మార్చేసింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

బైక్ రైడ్ కాదు.. 'లైఫ్' రైడ్!

వెరైటీగా పెళ్లి ప్రపోజల్

ప్రేమలో పడటం సులభమే కానీ.. ఆ ప్రేమను వ్యక్తపరచడమే ఒక పెద్ద టాస్క్! మన వీరేంద్ర కువేల్కర్ మాత్రం రొటీన్‌కు భిన్నంగా ఆలోచించి, తన గర్ల్ ఫ్రెండ్ కోసం ఒక అదిరిపోయే 'బైక్ డ్రామా'ప్లాన్ చేశాడు. ఇన్‌స్ట్రాగామ్‌లో ఇప్పుడు ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది.

అసలేం జరిగింది?

సాదాసీదాగా బైక్ మీద షికారు వెళ్తున్నట్టు బిల్డప్ ఇచ్చాడు వీరేంద్ర. పాపం ఆ అమ్మాయి వెనకాల కూర్చుని ప్రశాంతంగా గాలి పీల్చుకుంటోంది. కానీ వీరేంద్ర మాత్రం అటు ఇటు దిక్కులు చూస్తూ ఏదో 'సిగ్నల్'కోసం వెయిట్ చేస్తున్నాడు. సీన్ కట్ చేస్తే.. ముందుగా ఒక బైకర్ వచ్చి ఓవర్‌టేక్ చేసి ముందు నిలబడ్డాడు. అతని టీషర్ట్ వెనకాల 'విల్'అని ఉంది. వెంటనే రెండోవాడు వచ్చాడు.. అతని టీ షర్ట్‌పై 'యూ'అని ఉంది. మరో ఇద్దరు తోడయ్యారు.. వారి టీ షర్టులపై 'మ్యారీ', 'మి'అని ఉంది. అక్షరాలు కలిపి చదివితే.. టడడడాయ్! 'విల్ యూ మ్యారీ మీ'.. అని ఒక గాలిలో తేలే ప్రపోజల్ సిద్ధమైంది. ఆ నలుగురు బైకర్లు వరుసగా కళ్లముందు వెళ్తుంటే, ఆ అమ్మాయి షాక్ నుంచి తేరుకుని నవ్వే లోపే.. మన హీరో వీరేంద్ర జేబులోంచి మెరిసే ఉంగరం తీసి ఆఫర్ ఇచ్చేశాడు!

మాకూ ఇలాంటి గ్యాంగ్ కావాలి

ఈ వీడియో చూసిన నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. ముఖ్యంగా బైకర్స్ కమ్యూనిటీ అంతా 'బ్రదర్‌హుడ్ అంటే ఇదీ!'అంటూ పండగ చేసుకుంటున్నారు. 'రింగు తెచ్చాడు.. దానికి థ్రిల్ కూడా అటాచ్ చేశాడు!'.. అని ఒకరు.. 'ఆయన హ్యాపీ, ఆమె హ్యాపీ, బైకర్స్ అందరూ హ్యాపీ!'.. అని మరొకరు కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఖరీదైన రెస్టారెంట్లు, లగ్జరీ సెటప్‌లు లేకపోయినా.. నలుగురు దోస్తులు, రెండు లీటర్ల పెట్రోల్ ఉంటే చాలు, ఇలాంటి అందమైన జ్ఞాపకాలను సృష్టించవచ్చని ఈ జంట నిరూపించింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తతలు

మెయితీని కాల్చి చంపిన కుకీలు!

ఇంఫాల్/చురాచంద్‌పూర్: మణిపూర్‌లో జాతుల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రమయ్యాయి. కుకీల ఆధిపత్యం ఉన్న చురాచంద్‌పూర్‌లో మెయితీకి చెందిన వ్యక్తి హత్యకు గురయ్యారు. కుకీ మిలిటెంట్లు ఆయనను అపహరించి కాల్చి చంపారని అనుమానిస్తున్నారు. తుయిబాంగ్‌కు చెందిన మయాంగ్లంబమ్ రిషికాంత సింగ్‌ను బుధవారం అతని ఇంటి నుంచి కిడ్నాప్ చేసి, నాట్‌జాంగ్ గ్రామ సమీపంలో కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. కిడ్నాపర్లు యునైటెడ్ కుకీ నేషనల్ ఆర్మీ (యూఎన్‌కేఏ) సభ్యులని అనుమానిస్తున్నారు. కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం, కుకీ–జో మిలిటెంట్ గ్రూపుల మధ్య కుదిరిన ఒప్పందం సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్‌పై సంతకం చేయకపోవడం గమనార్హం. మిలిటెంట్లు ఆ వ్యక్తిని, అతని భార్యను కూడా అపహరించారని, హెంగ్లెప్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాట్‌జాంగ్ వైపు తీసుకెళ్లారని, అక్కడ అతన్ని కాల్చి చంపినట్లుఅనుమానిస్తున్నారు. తరువాత అతని భార్యను విడిచి పెట్టారని చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించిన ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో సింగ్ చేతులు జోడించి తన ప్రాణాల కోసం వేడుకుంటుండగా, వారు అతన్ని కాల్చి చంపడం కనిపిస్తుంది. ఒక కాల్ వచ్చిన తర్వాత నాట్‌జాంగ్‌లో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. చురాచంద్‌పూర్‌కు చెందిన చింగ్ను హావోకిప్‌ను కాక్చింగ్ జిల్లాలోని కాక్చింగ్ ఖునౌకు చెందిన సింగ్ వివాహం చేసుకున్నారు. అనంతరం గిరిజన పేరు అయిన గిమ్మిన్‌థాంగ్‌గా మార్చుకున్నాడు. ఉదోయయగ రీత్యా నేపాల్ వెళ్లిన ఆయన.. సెలవుల రీత్యా చురాచంద్‌పూర్‌కు తిరిగొచ్చాడని పోలీసులు బావిస్తున్నారు. ఆయన జనవరి 19న నేపాల్ నుంచి చురాచంద్‌పూర్‌కు తిరిగి వచ్చారు. అతని భార్య కుకీ కావడంతో వారు స్థానికంగా ఉండటానికి అనుమతించారు. 2023 మేలో జాతి ఘర్షణల్లో 260 మందికి పైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ హింస తర్వాత రాష్ట్రం జాతి ప్రాతిపదికన విడిపోయింది. కుకీలు, మెయితీలు ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లడం లేదని అధికారులు తెలిపారు.

24 ఏళ్ల తర్వాత నిర్దోషిగా జైలు నుంచి విడుదల

బరేలీ: జీవిత కాలంలో దాదాపు సగభాగం జైలులోనే గడిపిన ఓ వ్యక్తిని అలహాబాద్ హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. దీంతో, బరేలీ సెంట్రల్ జైలు అధికారులు మైన్‌పురి జిల్లాకు చెందిన ఓ వ్యక్తిని విడుదల చేశారు. కట్రా గ్రామానికి చెందిన ఆజాద్ ఖాన్‌ను పోలీసులు 2001లో దోపిడీ కేసులో అరెస్ట్ చేశారు. మైన్‌పురిలోని ప్రత్యేక న్యాయస్థానం అతడికి జీవిత కాల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ 2002లో తీర్పు వెలువరించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండేళ్లు జైలులోనే ఉండాలని పేర్కొంది. మరో హత్యాయత్నం కేసులో మైన్‌పురిలోని అదనపు జిల్లా కోర్టు ఆయుధాల చట్టం కింద ఆజాద్ ఖాన్‌కు పదేళ్ల జైలు శిక్ష, రూ.7 వేల జరిమానా విధించింది. ఈ రెండు కేసుల్లోనూ జైలు శిక్షలను ఆజాద్ బరేలీ సెంట్రల్ జైలులోనే పూర్తి చేశాడు. అయితే, దోపిడీ కేసులో సరైన సాక్ష్యాధారాలు లేవనే కారణంతో ఆజాద్‌ను నిర్దోషిగా పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టు గతేడాది డిసెంబర్ 19వ తేదీన తీర్పు ఇచ్చింది. తీర్పు కాపీ అందకపోవడంతో జైలు అధికారులు అతడిని విడుదల చేయలేదు. ఆజాద్ ఖాన్ విషయంలో జైలు సూపరింటెండెంట్ జోక్యం చేసుకుని మైన్‌పురి ప్రత్యేక కోర్టు జడ్జితో మాట్లాడారు. దీంతో, ఆజాద్ ఖాన్ బుధవారం ఉదయం 9 గంటలకు జైలు నుంచి బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టాడు. రెండు కేసుల్లో ఆజాద్ చెల్లించాల్సిన జరిమానాలకు గాను అతడి సోదరుడు మస్తాన్ ఖాన్ రూ.20 వేలు వ్యక్తిగత పూచీకత్తు కింద ఇవ్వగా, మరో రూ.7 వేలను ఓ ఎన్జీవో, జైలు సిబ్బంది కలిసి చెల్లించారని బరేలీ సెంట్రల్ జైలు జైలర్ నీరజ్ కుమార్ చెప్పారు. తనకు సాయం చేసిన అధికారులకు ఆజాద్ ఖాన్ ధన్యవాదాలు తెలిపాడు.

మహిళలపై సీఎం నితీశ్ అసహనం

సివాన్: బిహార్ సీఎం నితీశ్‌కుమార్ మహిళలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను గురించి సభలో వివరిస్తుండగా కొందరు మహిళలు లేచి వెళ్లిపోతుండటంపై ఆయన చిరాకు పడ్డారు. 'మహిళలూ... మీరంతా లేచి పరుగు పరుగున ఎందుకు వెళ్లిపోతున్నారు? మీరు ఇక్కడ కూర్చుని, చెప్పేది వినకుంటే మేం ఏం చేసేదీ మీకెలా తెలుస్తుంది?'అంటూ ప్రశ్నించారు. సమృద్ధి యాత్రలో భాగంగా గురువారం ఆయన సివాన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. మహిళల సాధికారిత కోసం పలు కార్యక్రమాలను చేపట్టిన సీఎంగా నితీశ్ కుమార్‌కు మంచి పేరుంది.

నేడు కేరళ, తమిళనాడుల్లో ప్రధాని మోదీ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం కేరళ, తమిళనాడుల్లో జరిగే బీజేపీ ఎన్నికల ప్రచార ర్యాలీల్లో పాల్గొననున్నారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగే అధికార కార్యక్రమంలో కొత్త రైళ్లకు జెండా ఊపడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా జరిగే ర్యాలీలో ప్రసంగించనున్నారు. అనంతరం తమిళనాడులోని చెంగల్పట్టులో జరిగే సభలో ప్రసంగిస్తారు. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీలకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి.

రిపబ్లిక్ డే నాడు ఐఏఎఫ్ 'సింధూర్' ఫార్మేషన్

న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవం రోజున సోమవారం భారత వైమానిక దళం (ఐఏఎఫ్) 'సింధూర్'ఫార్మేషన్ ఫ్లైపాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. ఈ ఫ్లైపాస్ట్‌లో 2 రఫేల్, 2 సుఖోయ్–30, ఒక జాగ్వార్, 2 మిగ్–29 యుద్ధ విమానాలు సహా మొత్తం 29 విమానాలు పాలుపంచుకుంటాయని ఓ అధికారి తెలిపారు. సింధూర్‌తోపాటు ధ్వజ్, ప్రహార్, గరుడ్, అర్జున్, వరుణ, వజ్రాంగ్ తదితర ఫార్మేషన్లు కూడా వినువీధిలో ఆహూతులను అలరిస్తాయన్నారు. ఫ్లైపాస్ట్‌లో అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు(ఏఎల్‌హెచ్‌లు), అపాచీ, నేవీ పీ81, ఎంఐ–17 హెలికాప్టర్లు సైతం ఉంటాయని వివరించారు.

ఐఐటీ–కాన్పూర్ విద్యార్థుల ఆత్మహత్యపై విచారణ కమిటీ

న్యూఢిల్లీ: ఐఐటీ–కాన్పూర్‌లో నెల రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడటంపై కేంద్రం అప్రమత్తమైంది. ఈ ఘటనపై విచారణకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ప్రకటించింది. ఆత్మహత్యల ఘటనలపై విచారణ జరపడంతోపాటు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం మెరుగుపర్చేందుకు, వారికి మద్దతుగా నిలిచేందుకు చేపట్టాల్సిన చర్యలను కమిటీ సూచిస్తుంది. నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం చైర్మన్ అనిల్ సహస్రబుద్ధే సారథ్యంలోని ఈ కమిటీలో మానసిక వైద్య నిపుణుడు జితేంద్ర నాగ్‌పాల్, ఉన్నత విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. 15 రోజుల్లోగా కమిటీ విచారణ నివేదికను అందజేయాల్సి ఉంటుంది.

ఆటో నుంచి దూకి బాలికపై దాడిచేసి..

భయోత్పాతం సృష్టించిన ఆడ సింహం

లాహోర్: సింహాన్ని దాని యజమాని ఆటోలో తరలిస్తుండగా అది తప్పించుకుని దారిన పోతున్న ఒక బాలికపై దాడి చేసిన దారుణ ఘటన పాకిస్తాన్‌లోని లాహోర్‌లో జరిగింది. గురువారం పంజాబ్ ప్రావిన్సులో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఒక వ్యక్తి తన పెంపుడు ఆడసింహాన్ని ఆటోలో తీసుకెళ్తుండగా చికాకుతో అది అందులోంచి బయటకు దూకింది. అటుగా వెళ్తున్న ఐదేళ్ల బాలికపై దాడిచేసి తిన్నంత పనిచేసింది. ఈ హఠాత్పరిణామం నుంచి తేరుకున్న యజమాని వెంటనే సింహాన్ని అదుపుచేశాడు. తీవ్రంగా గాయపడిన బాలికను ఆస్పత్రిలో చేర్పించారు. బాలిక ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిందని వైద్యులు ప్రకటించారు. విషయం తెల్సి పోలీసులు ఆ యజమాని, ఇద్దరు సహాయకులను అరెస్ట్‌చేశారు. తర్వాత అతనికి చెందిన స్థలాల్లో ఆకస్మిక సోదాలు చేసి మరో ఐదు ఆడ సింహాలు, మూడు మగ సింహాలు, మూడు కూనలను స్వాధీనంచేసుకున్నారు.

ఆస్ట్రేలియాలో కాల్పుల కలకలం ముగ్గురు మృతి, ఒకరికి గాయాలు

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాలోని న్యూసౌత్ వేల్స్ గురువారం సాయంత్రం జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. లేక్ కారెగల్లిగో పట్టణంలోని రెండు ప్రాంతాల్లో కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఒక జంట, ఒక మహిళ, ఒక పురుషుడిపై కాల్పులు జరిగాయని అధికారులు తెలిపారు. ఘటనల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు చనిపోగా గాయపడిన మరో వ్యక్తిని ఆస్పత్రికి తరలించామన్నారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తి గురించి తమ వద్ద సమాచారం ఉందన్నారు. వాహనంలో పరారైనట్లుగా భావిస్తున్న దుండగుడి కోసం గాలింపు చేపట్టామని వివరించారు. అయితే, దుండగుడి మాజీ ప్రేయసి, ఆమె బంధువులు, కొత్త ప్రియుడు బాధితుల్లో ఉన్నట్లు స్థానిక మీడియా తెలిపింది.

న్యూజిలాండ్‌లో కొండచరియలు విరిగి ఇద్దరు మృతి.. పలువురు గల్లంతు

ఆక్లాండ్: న్యూజిలాండ్‌లో కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా కొందరు గల్లంతయ్యారు. వెల్కమ్ బే ఏరియా నివాస ప్రాంతంలోని ఓ ఇంటిపై గురువారం ఉదయం 4.50 గంటల సమయంలో కొండచరియ విరిగి పడింది. ఘటనలో ఇద్దరు త్రుటిలో తప్పించుకోగా, మరో ఇద్దరు మట్టి పెళ్లల కింద సజీవ సమాధి అయ్యారు. సహాయక సిబ్బంది అనంతరం రెండు మృతదేహాలను వెలికితీశారు. అక్కడికి సమీపంలోని మౌంట్ మౌంగానుయి నుంచి విరిగిపడ్డ బండరాళ్లు, చెట్లు, మట్టిపెళ్లల హాలిడే పార్కులోని ఉన్న వాహనాలపై పడ్డాయి. అందులో ఎందరున్నారనే విషయం కచ్చితంగా తెలియడం లేదని అధికారులు తెలిపారు. సహాయక చర్యలు రాత్రయినా కొనసాగుతాయని చెప్పారు.

జపాన్ అణు రియాక్టర్ మళ్లీ మూసివేత

టోక్యో: 2011లో ప్రమాదం తర్వాత మూతబడిన జపాన్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద పుకుషిమా అణు రియాక్టర్‌ను ప్రారంభించిన కొద్ది గంటల్లోనే తిరిగి మూతబడింది. బుధవారం రాత్రి ప్రారంభించిన కషివాజాకి–కరివా ప్లాంట్‌లో ఆరో నంబర్ రియాక్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో గురువారం మూసివేశామని అధికారులు తెలిపారు. అణు రియాక్టర్‌ను 14 ఏళ్ల తర్వాత తిరిగి సురక్షితంగా ప్రారంభించేందుకు వీలుగా అందులోని న్యూట్రాన్లను గ్రహించే కంట్రోల్ రాడ్స్‌ను తొలగిస్తుండగా లోపం తలెత్తిందన్నారు. అయితే, దీనివల్ల ఎటువంటి ప్రమాదం లేదని స్పష్టం చేశారు. లోపాన్ని గ్రహించి సరిచేసిన తర్వాతే రియాక్టర్‌ను తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ఇది రెండ్రోజుల్లో తేలే వ్యవహారం కాదని అధికారులు వ్యాఖ్యానించారు.

ఛత్తీస్‌గఢ్‌లోని స్టీల్ ప్లాంట్‌లో పేలుడు

ఆరుగురు కార్మికులు మృతి, ఐదుగురికి గాయాలు

బలోదబజార్: ఛత్తీస్‌గఢ్‌లోని బలోదబజార్– భటపారా జిల్లాలోని ఉక్కు కర్మాగారంలో గురువారం పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. ఐదుగురు గాయపడ్డారు. భటపారా గ్రామీణ ప్రాంతంలోని బకులాహి గ్రామంలోని రియల్ ఇస్పాత్ అండ్ పవర్ లిమిటెడ్‌లో ఈ సంఘటన జరిగింది. యూనిట్‌లోని డస్ట్ సెటిల్లింగ్ చాంబర్ (డీఎస్‌సీ)లో పేలుడు సంభవించింది. వేడి దుమ్ము పడటంతో కార్మికులకు తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ, రక్షణ చర్యలను చేపట్టారు. గాయపడిన ఐదుగురు కార్మికులను బిలాస్‌పూర్‌లోని ఛత్తీస్‌గఢ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేర్పించారు. ఈ సంఘటనపై ఆరోగ్యశాఖ మంత్రి శ్యామ్ బిహారీ జైస్వాల్ స్పందించారు. సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, సమగ్ర దర్యాప్తు చేసి, బాధ్యులపై త్వరితగతిన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని, అవసరమైన సహాయం అందిస్తామన్నారు.

సమానత్వ హక్కును సూచించే ఆర్టికల్?

ప్రభుత్వ గొప్పదనం అనేది అది ప్రజలకు కల్పించే హక్కులపై ఆధారపడి ఉంటుందని ప్రఖ్యాత రాజనీతి శాస్త్రజ్ఞుడు హెచ్.జె. లాస్కీ వ్యాఖ్యానించారు. హక్కు అనేది రాజనీతిశాస్త్ర అధ్యయనంలో ఒక ప్రాథమిక రాజకీయ భావన. ప్రజలు కోరుకునే, ప్రభుత్వం గుర్తించిన అధికారాన్నే హక్కుగా పేర్కొనవచ్చు. హక్కు అంటే అవకాశం, అధికారం కలిగి ఉండటం అని కూడా చెప్పవచ్చు. హక్కులు.. ప్రభుత్వ నిరపేక్ష అధికారాలపై పరిమితులు. ఒక వ్యక్తి తన శక్తి, తెలివితేటల ఆధారంగా ఔన్నత్యం, సంపూర్ణ వికాసం పొందడానికి దోహదపడే పరిస్థితులనే హక్కులుగా అభివర్ణించవచ్చు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగంలోని మూడో భాగంలో ప్రకరణలు 12 నుంచి 35 వరకు ప్రాథమిక హక్కుల గురించి తెలుపుతాయి. ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగంలోని అత్యంత ముఖ్యమైన లక్షణంగా పేర్కొంటారు. వీటిని అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం నుంచి గ్రహించారు. అమెరికా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను 'బిల్ ఆఫ్ రైట్స్' రూపంలో పొందుపరిచారు. చట్టబద్ధమైన హక్కులకు రాజ్యాంగంలో స్థానం కల్పించి, ప్రత్యేక ప్రతిపత్తితో గుర్తిస్తే వాటిని 'ప్రాథమిక హక్కులు'గా పేర్కొంటారు. వ్యక్తి వికాసానికి ఇవి కనీస అవసరాలు. దేశ ప్రాథమిక శాసనమైన రాజ్యాంగంలో గుర్తించడం వల్ల వీటిని 'ప్రాథమిక హక్కులు' అని అంటారు.

ప్రాథమిక హక్కుల నేపథ్యం

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సుదీర్ఘ చారిత్రక నేపథ్యం ఉంది. లోకమాన్య బాలగంగాధర తిలక్ 1895లో 'స్వరాజ్య బిల్లు'లో మొదటిసారిగా ఈ హక్కులను ప్రతిపాదించారు. ఆ తర్వాత..

- 1911లో కలకత్తాలో నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో హక్కులపై తీర్మానాన్ని ఆమోదించారు.
- 1922లో మహాత్మా గాంధీ సాధారణ ప్రజల హక్కుల గురించి 'యంగ్ ఇండియా'లో ప్రస్తావించారు.
- 1925లో అనిబీసెంట్.. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లులో, ఐర్లాండ్ రాజ్యాంగంలో ప్రస్తావించిన విధంగానే భారతీయులకూ ప్రాథమిక హక్కులు ఉండాలని ప్రతిపాదించారు.
- 1927లో మద్రాసులో ఎం.ఎ. అన్సారీ అధ్యక్షతన జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో భావి రాజ్యాంగానికి ప్రాథమిక హక్కులు ప్రాతిపదిక కావాలనే తీర్మానాన్ని ఆమోదించారు.
- 1928లో మోతీలాల్ నెహ్రూ కమిటీ వెల్లడించిన నివేదికలో 'ప్రాథమిక హక్కులకు ఆమోదం పొందడం పౌరుల అవసరం'గా పేర్కొన్నారు.
- 1931లో కరాచీలో వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన కొంతమంది ప్రముఖులు ప్రాథమిక హక్కుల గురించి డిమాండ్ చేశారు. మన రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను చేర్చడానికి వీరి నివేదికే ప్రాతిపదిక అయింది.
- 1931లో నిర్వహించిన రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీ భావి భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను చేర్చాలని కోరారు.
- 1945లో తేజ్ బహదూర్ సప్రూ నాయకత్వంలో ఏర్పడిన పార్టీ రహిత మేధావుల సంఘం కూడా ప్రాథమిక హక్కులు కావాలని డిమాండ్ చేసింది.

రాజ్యాంగ పరిషత్తు - ప్రాథమిక హక్కులు

హక్కులను రాజ్యాంగంలో చేర్చి, వాటికి ఒక నిర్దిష్ట స్వరూపాన్ని కల్పించడానికి రాజ్యాంగ పరిషత్తు 1947 జనవరి 24న సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన 54 మంది సభ్యులతో ఒక సలహా సంఘాన్ని నియమించింది. ఈ సలహా సంఘం ప్రాథమిక హక్కుల పరిశీలన కోసం 1947 ఫిబ్రవరి 12న ఆచార్య జె.బి. కృపలాని అధ్యక్షతన ఒక ఉప సంఘాన్ని నియమించింది.

ఉప సంఘం సూచన మేరకు రాజ్యాంగ పరిషత్ సలహాదారు బి.ఎన్. రావు హక్కులపై ఒక ముసాయిదా తయారు చేశారు. ఈ ముసాయిదాలో హక్కులను.. న్యాయ సంరక్షణ ఉన్న హక్కులు, న్యాయ సంరక్షణ లేని హక్కులుగా వర్గీకరించారు.

ప్రాథమిక హక్కులు - లక్షణాలు

- ప్రవేశికలో పేర్కొన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అనే తాత్విక ఆదర్శాలకు వాస్తవికతను చేకూర్చే విధంగా ప్రాథమిక హక్కులను పొందుపరిచారు.
- ప్రాథమిక హక్కులకు న్యాయ సంరక్షణ (Justiciable) ఉంది. ఇది అత్యంత ముఖ్యమైన లక్షణం. వీటి రక్షణ, అమలుకు రాజ్యాంగంలో న్యాయపరమైన ఏర్పాట్లు ఉన్నాయి.
- ప్రాథమిక హక్కులు ప్రభుత్వ నిరపేక్ష అధికారాల (Absolute Authority)పై పరిమితులు. ప్రభుత్వాలు తమ అధికారాలను రాజ్యాంగానికి లోబడి, ప్రజల హక్కులకు భంగం కలిగించకుండా వినియోగించాలి.
- కొన్ని ప్రాథమిక హక్కులు నకారాత్మకమైనవి (Negative). అంటే ఇవి ప్రభుత్వ అధికారితపై పరిమితులు.

ఉదా: నిబంధనలు 14, 15, 16, 20, 21 మొదలైనవి. ఇవి ప్రభుత్వం ఏయే అంశాలను చేయకూడదో సూచిస్తాయి.

- మరికొన్ని హక్కులు సకారాత్మకమైనవి (Positive). ఇవి ప్రభుత్వ బాధ్యతలను సూచిస్తాయి.

ఉదా: నిబంధన 17లోని అస్పృశ్యత నిషేధం, నిబంధన 24లోని బాల కార్మిక వ్యవస్థ నిషేధం.

- ప్రాథమిక హక్కులన్నింటినీ జాతీయ అత్యవసర పరిస్థితుల్లో రద్దు చేయవచ్చు. నిబంధనలు 20, 21 మాత్రం రద్దుకావు.
- ప్రాథమిక హక్కులన్నీ స్వతహాగా అమల్లోకి వస్తాయి. కానీ, నిబంధనలు 17, 23, 24లో ప్రస్తావించిన అంశాలు స్వతహాగా అమల్లోకి రావు (Non self-executory). వీటి అమలు కోసం పార్లమెంటు ప్రత్యేక చట్టాలు చేయాల్సి ఉంటుంది.
- ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు ఉంది. దీని కోసం రాజ్యాంగ సవరణ అవసరం. కానీ, సవరణ పేరుతో వీటి స్ఫూర్తికి భంగం కలిగించకూడదు.
- కొన్ని ప్రాథమిక హక్కులు కొన్ని వర్గాలు, సాయుధ బలగాలు, పోలీసులు, ఖైదీలు, అత్యవసర సర్వీసుల్లో పనిచేస్తున్నవారికి పరిమితంగా వర్తిస్తాయి.
- కొన్ని ప్రాథమిక హక్కులు పౌరుల చర్యలకు వ్యతిరేకంగా కూడా లభిస్తాయి.

ఉదా: ప్రకరణ 17 – అస్పృశ్యత నివారణ, ప్రకరణ 23 – వెట్టిచాకిరి రద్దు, ప్రకరణ 24 – బాలకార్మిక వ్యవస్థ రద్దు.

- కొన్ని హక్కులను అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలు కాపాడి, జాతీయ సమగ్రత నిలపడానికి ఉద్దేశించారు.

ఉదా: మతస్వేచ్ఛ హక్కు, విద్యా సాంస్కృతిక హక్కు.

- ప్రాథమిక హక్కుల్లో పేర్కొన్న నిషేధాలు/ వివక్షలు.. ప్రభుత్వాలు, పౌరులకు సమానంగా వర్తిస్తాయి.

ఉదా: జాతి, మత, కుల, లింగ, జన్మ సంబంధ వివక్షలను ఎవరూ పాటించకూడదు.

ప్రాథమిక హక్కుల వర్గీకరణ

భారత రాజ్యాంగంలో 7 రకాల ప్రాథమిక హక్కుల గురించి తెలిపారు.

1. సమానత్వ హక్కు (Right to Equality): ప్రకరణలు 14–18.
2. వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్య హక్కు (Personal Freedoms): ప్రకరణలు 19–22.
3. పీడనాన్ని నిరోధించే హక్కు (Right against Exploitation): ప్రకరణలు 23, 24.
4. మత స్వాతంత్ర్య హక్కు (Right to Religion): ప్రకరణలు 25–28.
5. సాంస్కృతిక, విద్యా హక్కులు (Cultural & Educational rights): ప్రకరణలు 29, 30.
6. ఆస్తి హక్కు (Right to Property): ప్రకరణ 31.
7. రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies): ప్రకరణ 32.

ప్రత్యేక వివరణ

పైన పేర్కొన్న ప్రాథమిక హక్కుల్లో అత్యంత వివాదాస్పదమైన ఆస్తి హక్కు (ప్రకరణ 31)ను, ఆస్తి సంపాదన విషయంలో వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన 19(1)(f)ను 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. వీటిని 12వ భాగంలోని 300(ఎ)లో చేర్చారు. ప్రస్తుతం ఆస్తి హక్కు రాజ్యాంగబద్ధ హక్కు (Constitutional Right) మాత్రమే. దీన్ని ఒక చట్టబద్ధమైన హక్కుగానూ పరిగణిస్తున్నారు.

ప్రకరణ 12 - రాజ్యం నిర్వచనం

ప్రాథమిక హక్కులను మౌలికంగా రాజ్యం నిరపేక్ష అధికారాలకు వ్యతిరేకంగా పొందుపరిచారు. రాజ్యాంగంలో రాజ్యం అనే పదాన్ని చాలా చోట్ల ప్రయోగించారు. అయితే రాజ్యం నిర్వచనాన్ని మాత్రం ప్రకరణ 12లో పేర్కొన్నారు. రాజ్యం అనే పదానికి విస్తృతమైన నిర్వచనాన్ని ఇచ్చారు. ప్రాథమిక హక్కులను రాజ్యం లేదా ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా గుర్తించారు. కాబట్టి ఏయే సంస్థలు రాజ్య పరిధిలోకి వస్తాయి? అనే అంశాన్ని స్పష్టంగా నిర్వచించకపోతే కొన్ని సంస్థలు ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినా వాటిపై న్యాయస్థానంలో ప్రశ్నించే అవకాశం ఉండదు. అందువల్ల దీనికి విస్తృతమైన నిర్వచనం అవసరం. దీని ప్రకారం రాజ్యం అంటే..

ఎ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు; కేంద్ర, రాష్ట్ర శాసనసభలు

బి. స్థానిక ప్రభుత్వాలు (మున్సిపాలిటీలు, పంచాయతీలు, జిల్లా బోర్డులు, ట్రస్టులు)

సి. ప్రభుత్వ ఆదేశాల ద్వారా ఏర్పాటైన చట్టబద్ధ, చట్టేతర సంస్థలు (ఎల్.ఐ.సి., ఓ.ఎన్.జి.సి., ఎన్.టి.పి.సి. మొదలైనవి)

డి. న్యాయవ్యవస్థ కూడా రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు తన తీర్పుల్లో తెలిపింది. అదేవిధంగా ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న ప్రైవేట్ సంస్థలు కూడా రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తాయని పేర్కొంది.

పైన పేర్కొన్న సంస్థలతో పాటు ఎలాంటి ఇతర సంస్థలు రాజ్య పరిధిలోకి వస్తాయనే అంశాన్ని సుప్రీంకోర్టు వివిధ కేసుల తీర్పుల సందర్భంగా స్పష్టపరిచింది. అవి:

అజయ్ సహాయ్ వర్సెస్ ఖలీద్ ముజీద్ (1981): సుప్రీంకోర్టు ఈ కేసు తీర్పులో ఒక సంస్థను రాజ్యం అనే నిర్వచనంలోకి చేర్చడానికి కింది ప్రాతిపదికలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది.

- మూలధనంలో ప్రభుత్వ వాటా ఉండాలి.
- ఆ సంస్థ మొత్తం ఖర్చును ప్రభుత్వం భరించాలి.
- ఆ సంస్థపై సంపూర్ణ పరిపాలనా నియంత్రణ ఉండాలి.
- ఆ సంస్థ ఆర్థిక లావాదేవీలు ప్రభుత్వ నియంత్రణలో ఉండాలి.

న్యాయస్థానాలు రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తాయి - సుప్రీంకోర్టు తీర్పులు

ఎ.ఆర్. అంతూలే వర్సెస్ ఆర్.ఎస్. నాయక్ కేసు (1988): న్యాయస్థానాల కొన్ని చర్యలు రాజ్య నిర్వచనంలోకి వస్తాయని ఈ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది. దీనికి రాజ్యాంగంలో స్పష్టమైన ఆధారాలున్నాయి.

ప్రకరణ 145, 146 ప్రకారం సుప్రీంకోర్టు సొంత నియమ, నిబంధనలను రూపొందించుకోవచ్చు. అదేవిధంగా తన సిబ్బందిని నియమించుకునే అధికారం కూడా సుప్రీంకోర్టుకు ఉంది. ఈ చర్యలు కార్యనిర్వాహకపరమైనవి. వీటివల్ల పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు వాటిని న్యాయస్థానంలో ప్రశ్నించవచ్చు.

కాబట్టి న్యాయశాఖ కార్యనిర్వాహక విధులను నిర్వర్తిస్తున్నప్పుడు మాత్రమే రాజ్యమనే పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు ప్రకటించింది.

రాజ్యం నిర్వచనం - మినహాయింపులు

సహకార సంఘాలు; బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా; ప్రభుత్వ ధన సహాయం పొందని ప్రైవేట్ విద్యాసంస్థలు; ప్రభుత్వ పరిపాలన, ఆర్థిక నియంత్రణ లేని ఇతర సంస్థలు రాజ్యం నిర్వచనం పరిధిలోకి రావు.

ప్రకరణ 13 – చట్టం నిర్వచనం, ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైన చట్టాలు – న్యాయ సమీక్షాధికారం

ప్రకరణ 13(1) ప్రకారం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వెంటనే అంతవరకు అమల్లో ఉన్న చట్టాలు ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైతే.. అవి చెల్లకుండా పోతాయి.

ప్రకరణ 13(2) ప్రకారం ప్రాథమిక హక్కులను హరించే లేదా పరిమితం చేసే చట్టాలు, ఆదేశాలు చెల్లవు.

ప్రకరణ 13(3)లో పేర్కొన్న చట్టం నిర్వచనం కిందకి వచ్చే అంశాలు:

- కేంద్ర, రాష్ట్ర శాసనసభలు రూపొందించిన శాసనాలు.
- రాష్ట్రపతి, గవర్నర్ జారీ చేసిన ఆదేశాలు, ఆర్డినెన్స్‌లు.
- ప్రభుత్వ రూల్స్, రెగ్యులేషన్స్, నోటిఫికేషన్స్, ప్రకటనలు.
- ప్రభుత్వం గుర్తించిన, చట్టబద్ధత ఉన్న ఆచార వ్యవహారాలు.

ప్రత్యేక వివరణ

1971లో 24వ రాజ్యాంగ సవరణ ద్వారా.. నిబంధన 368 ప్రకారం రాజ్యాంగానికి చేసిన సవరణలను నిబంధన 13లో పేర్కొన్న 'చట్టం' నిర్వచన పరిధి నుంచి మినహాయించారు. ఈ అంశాన్ని గోలక్‌నాథ్ కేసు(1967)లో సుప్రీంకోర్టు తీర్పును అధిగమించడానికి చేర్చారు. కానీ, సుప్రీంకోర్టు 1973లో కేశవానందభారతి కేసులో ఈ సవరణ చెల్లదని తీర్పు చెప్పింది. కాబట్టి రాజ్యాంగ సవరణ కూడా చట్టం నిర్వచన పరిధిలోకి వస్తుంది.

పేస్‌మేకర్ దేనికి సంబంధించింది?



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

బయాలజీ

జనరల్‌సైన్స్ విభాగం నుంచి గతంలో వచ్చిన ప్రశ్నలు

1. మానవ శరీరంలో ఎన్ని ఎముకలుంటాయి? (ఏఈఈ-2007)
   1) 330 2) 280 3) 206 4) 220
2. మానవ శరీరంలో అతి కఠిన భాగం? (ఏఎస్‌వో-2008)
   1) గోర్లు 2) ఎముకలు 3) కొమ్ములు 4) ఎనామిల్
3. చెవుల్లోని మొత్తం ఎముకల సంఖ్య? (ఏఎస్‌వో-2008)
   1) రెండు 2) నాలుగు 3) ఆరు 4) ఎనిమిది
4. దంతక్షయాన్ని అరికట్టడానికి నీటి సరఫరాలో కలిపే రసాయన పదార్థం? (గ్రూప్-2, 2000)
   1) క్లోరైడ్ 2) ఫ్లోరైడ్ 3) బ్రోమైడ్ 4) సల్ఫైడ్
5. పాలలోని చక్కెర? (జె.ఎల్.-2007)
   1) ఫ్రక్టోజ్ 2) గ్లూకోజ్ 3) సుక్రోజ్ 4) లాక్టోజ్
6. పాలు అంటే ఏమిటి? (గ్రూప్-1, 2002)
   1) కొవ్వు విస్తరించి ఉన్న రక్తం
   2) కొవ్వు విస్తరించి ఉన్న నీరు
   3) నీరు విస్తరించి ఉన్న కొవ్వు
   4) నీరు విస్తరించి ఉన్న చమురు
7. పాలలో కొవ్వు శాతం ఏ సమయంలో తగ్గుతుంది? (ఏఈఈ-2009)
   1) చలికాలం 2) వేసవికాలం 3) వర్షాకాలం 4) ఏదీకాదు
8. ఆవు పాలు పసుపు రంగులో ఉండటానికి కారణం? (గ్రూప్-2, 2012)
   1) జాంతోఫిల్ 2) మాల్టోజ్ 3) రైబోఫ్లావిన్ 4) కెరాటిన్
9. కండరాలకు వచ్చే కేన్సర్ ఏది? (గ్రూప్-1, 2003)
   1) లింపోమా 2) ల్యూకేమియా 3) సార్కోమా 4) అనీమియా
10. నేత్రదానంలో దాత తన కంటిలోని ఏ భాగాన్ని దానం చేస్తాడు? (గ్రూప్-1, 2003)
    1) కార్నియా 2) లెన్స్ 3) రెటీనా 4) పూర్తి కన్ను
11. పాలిష్ చేసిన బియ్యాన్ని ఎక్కువగా తీసుకుంటే ఏ విటమిన్ లోపిస్తుంది? (డిప్యూటీ ఈవో-2008)
    1) A 2) B_2 3) D 4) B_1
12. ఏ విటమిన్‌లోపం వల్ల చిగుళ్ల నుంచి రక్తస్రావమవుతుంది?
    1) A 2) D 3) K 4) C
13. తాడు రక్తం (Cord Blood) అంటే ఏమిటి? (గ్రూప్-2, 2005)
    1) కూతుళ్లకు తండ్రి దానం చేసే రక్తం
    2) కృత్రిమ రక్తం
    3) గుండె కాండ కణాల నుంచి వృద్ధి చేసిన రక్తం
    4) మాయ కాండ కణాల నుంచి వృద్ధి చేసిన రక్తం
14. హిమోగ్లోబిన్‌లో ఉండే లోహం? (గ్రూప్-1, 1987-88)
    1) మెగ్నీషియం 2) ఇనుము 3) కోబాల్ట్ 4) మాంగనీస్
15. పేస్‌మేకర్ దేనికి సంబంధించింది? (గ్రూప్-1, 2010)
    1) గుండె 2) ఊపిరితిత్తులు 3) కాలేయం 4) కిడ్నీ
16. రక్తం ఒక..? (గ్రూప్-1, 2010)
    1) ద్రావణం 2) కొల్లాయిడ్ 3) తరల పదార్థం 4) జెల్
17. శిశువు పితృత్వాన్ని నిర్ధారించేందుకు ఏ పరీక్ష నిర్వహిస్తారు? (సివిల్స్-2010)
    1) ఆమ్నియో సెంటాసిస్
    2) డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్
    3) జన్యు స్ప్లైకింగ్ 4) ఏదీకాదు
18. AB రక్త గ్రూపునకు చెందిన ఒక వ్యక్తిని విశ్వగ్రహీత అని ఎందుకంటారు? (గ్రూప్-1, 2007)
    1) ప్రతిరక్షక జనకాలు లేనందువల్ల
    2) ప్రతిరక్షకాలు ఉన్నందువల్ల
    3) ప్రతిరక్షకాలు లేనందువల్ల
    4) ప్రతిరక్షకాలు – ప్రతి రక్షక జనకాలు లేనందువల్ల
19. సిరా రక్తాన్ని ఆక్సిజన్ కోసం ఊపిరితిత్తులకు చేరవేసేది? (గ్రూప్-2, 2008)
    1) పుపుస సిరలు 2) పుపుస ధమనులు 3) కుడి జఠరిక 4) మహాధమని
20. చాలా కీటకాలు గాలిని సంగ్రహించే పద్ధతి?
    1) చర్మం ద్వారా 2) మొప్పల ద్వారా
    3) ట్రాకియల్ వ్యవస్థ ద్వారా
    4) లంగ్స్ ద్వారా
21. బయోగ్యాస్‌లోని ప్రధానాంశం? (గ్రూప్-1, 1987)
    1) ఈథేన్ 2) మీథేన్ 3) బ్యూటేన్ 4) ఎసిటలిన్
22. ఆక్సిజన్ లేకుండా ఒక జైవిక పదార్థాన్ని విచ్ఛిన్నం చేయడం ద్వారా ఏ వాయువును ఉత్పత్తి చేయొచ్చు? (గ్రూప్-2, 2001)
    1) బొగ్గుపులుసు వాయువు
    2) నత్రజని
    3) SO_2 4) మీథేన్
23. ఆల్కహాల్‌ను తయారు చేయడానికి ఏది అవసరం? (గ్రూప్-2, 2001)
    1) ప్రోటోజోవా 2) శిలీంధ్రాలు – ఈస్ట్ 3) బ్యాక్టీరియా 4) వైరస్
24. పురుషుడి గొంతు కంటే స్త్రీ గొంతు కీచుగా ఉంటుంది. ఎందుకంటే? (గ్రూప్-2, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్- 2009)
    1) అధిక పీడన వ్యాప్తి
    2) అల్ప పీడన వ్యాప్తి
    3) అధిక కంపన పరిమితి
    4) అల్ప కంపన పరిమితి
25. సిలికోసిస్ వ్యాధి ఏ అవయవానికి సంక్రమిస్తుంది?
    1) మూత్రపిండాలు 2) కాలేయం 3) నరాలు 4) ఊపిరితిత్తులు
26. మొదటిసారిగా కృత్రిమంగా తయారు చేసిన జీవ సమ్మేళనం? (గ్రూప్-2, 2008)
    1) మీథేన్ 2) బెంజీన్ 3) గ్లూకోజ్ 4) యూరియా
27. సాధారణంగా మూత్రం ద్వారా విసర్జితమయ్యే పదార్థం? (గ్రూప్-2, 2003)
    1) పంచదార 2) గ్లూకోజ్ 3) క్రియాటిన్ 4) ప్రోటీన్
28. మానవ కిడ్నీల్లో ఏర్పడే రాళ్లలో అధికంగా ఉండేది?
    1) కాల్షియం ఆక్జలేట్
    2) సోడియం ఎసిటేట్
    3) మెగ్నీషియం సల్ఫేట్
    4) సోడియం సిట్రేట్
29. మూత్రపిండాల్లోని ఏ భాగంలో మూత్రం వడపోత అవుతుంది? (డీఎల్-2012)
    1) వృక్కం 2) మూత్ర కోశం 3) ప్రసేకం 4) వృక్క సిర
30. మానవ మూత్రంలోని యూరియా తయారయ్యే భాగం? (గ్రూప్-2, 2000)
    1) మూత్రపిండాలు 2) పెద్దపేగు 3) కాలేయం 4) మూత్రాశయం
31. కృత్రిమంగా మూత్రపిండాలు వ్యర్థ పదార్థాలను శుద్ధి చేయడాన్ని ఏమంటారు? (గ్రూప్-2బి, 1984)
    1) పనోరిసిస్ 2) మానోమీటర్ 3) డయాలసిస్ 4) డయామెంటేషన్
32. చక్కెర వ్యాధిగ్రస్థుని మూత్ర నమూనాలో ఉండేది? (ఏఈఈ-2009)
    1) లాక్టోజ్ 2) మాల్టోజ్ 3) గ్లూకోజ్ 4) సుక్రోజ్
33. క్లోమం ఒక ..? (గ్రూప్-1, 1999)
    1) అంతస్స్రావ గ్రంథి 2) బహిస్స్రావ గ్రంథి
    3) అంతస్స్రావ – బహిస్స్రావ గ్రంథి
    4) ఏదీకాదు
34. శరీరంలో తాప నియంత్రణను కలిగి ఉన్న గ్రంథి? (గ్రూప్-1, 2007)
    1) పీనియల్ గ్రంథి
    2) పిట్యూటరీ గ్రంథి/ హైపోథలమస్
    3) థైరాయిడ్ 4) అడ్రినలిన్
35. మానవ శరీరంలో 'ఆడమ్స్ ఆపిల్' అని పిలిచే గ్రంథి? (గ్రూప్-1, 2007)
    1) అడ్రినల్ గ్రంథి 2) లివర్/కాలేయం
    3) థైరాయిడ్–బాలగ్రంథి
    4) థైమస్–బాలగ్రంథి
36. తన జాతి జీవులపై ప్రభావం చూపే, జీవి శరీరం నుంచి బాహ్యంగా స్రవించే సమ్మేళనాన్ని ఏమంటారు? (గ్రూప్-1, 1995)
    1) సబ్ హార్మోన్ 2) న్యూరో హార్మోన్ 3) ఫిరామోన్స్ 4) న్యూరో ట్రాన్స్‌మీటర్
37. పాల పొదుగు నుంచి – చూషణ ద్వారా పాలను స్రవించేందుకు తోడ్పడే హార్మోన్? (సివిల్స్-1989)
    1) ప్రోలాక్టిన్ 2) ఆక్సిటోసిన్ 3) అడ్రినలిన్ 4) థైమోసిన్
38. రక్తపోటు(బ్లడ్ ప్రెజర్)కు కారణమైన హార్మోన్? (అసిస్టెంట్ తెలుగు ట్రాన్స్‌లేటర్-2010)
    1) కాలేయం 2) థైమోసిన్ 3) అడ్రినలిన్ 4) సెక్రిటిన్
39. కణం శక్తి గృహం (కణ శక్తి భాండాగారం) అని పిలిచే కణాంగం? (గ్రూప్-1, 1994, ఎ.ఎం.వి.ఇన్‌స్పెక్టర్- 2009)
    1) క్లోరోప్లాస్ట్ 2) మైటోకాండ్రియా 3) గ్రానా 4) ప్రోటోప్లాజమ్
40. తుమ్ములు, మింగడం, వాంతులు, వెక్కిళ్లు దేని నియంత్రణలో ఉంటాయి? (గ్రూప్-1, 1990)
    1) మజ్జాముఖం 2) మస్తిష్కం 3) అనుమస్తిష్కం 4) హైపోథాలమస్
41. అనుమస్తిష్కం (సెరిబెల్లమ్) దేనికి సంబంధించింది? (టౌన్ ప్లానింగ్ - 2010)
    1) కండరాల కదలిక సమన్వయం
    2) గ్రాహకాంగం 3) జ్ఞాపక శక్తి 4) దృష్టి
42. జంతు రాజ్యంలో అతిపొడవైన కణం? (గ్రూప్-1, 2010)
    1) ఆస్ట్రిచ్ అండం 2) శుక్రకణం 3) నాడీకణం 4) మైకోప్లాస్మా
43. మెదడును కప్పి ఉంచే లోపలి పొర? (డీఎల్-2012)
    1) ప్లూరా 2) డ్యూరామ్యాటర్
    3) పియామ్యాటర్
    4) అరాకినాయిడ్ మెంబ్రేన్
44. పార్కిన్సన్ వ్యాధి ఏ అవయవానికి వస్తుంది? (ఏఈఈ-2006)
    1) గుండె 2) కాలేయం 3) మెదడు 4) చర్మం
45. శరీరంలో వార్తలను గ్రహించి సమన్వయ పరిచే కేంద్రం? (జె.ఎల్.-2007)
    1) గుండె 2) మెదడు 3) మూత్రపిండాలు 4) పీయూషగ్రంథి
46. మెదడులో ఏ భాగం జ్ఞాపకశక్తికి మూలం? (జె.ఎల్.-2004)
    1) మస్తిష్కం 2) అనుమస్తిష్కం 3) దవ్వ 4) అథోపర్యంకం
47. కిందివాటిలో జీర్ణక్రియా ఎంజైమ్ కానిది? (సివిల్స్-2007)
    1) ట్రిప్సిన్ 2) పెప్సిన్ 3) టయలిన్ 4) గ్యాస్ట్రిన్
48. హెపటైటిస్ వ్యాధి దేనికి సంబంధించింది? (గ్రూప్-2, 2000)
    1) కాలేయంలో మంట
    2) గుండెలో మంట
    3) మూత్రపిండాల్లో మంట
    4) పేగులో మంట
49. బేరియాట్రిక్ శస్త్ర చికిత్స అంటే ఏమిటి? (గ్రూప్-1, 2004)
    1) గుండె బైపాస్ శస్త్ర చికిత్స
    2) పొట్ట బైపాస్ శస్త్ర చికిత్స
    3) మెదడు సర్జరీ
    4) సియామీ కవలలను విడదీసే సర్జరీ
50. కోసిన తర్వాత 2–3 వారాల్లోనే తన పూర్వ స్థితిని తిరిగి దాదాపు 85 శాతం వరకు పెంచుకునే సామర్థ్యం ఉన్న మానవ శరీర అవయం ఏది? (గ్రూప్-1, 2004, ఏఈఈ-2008)
    1) మెదడు 2) మూత్రపిండాలు 3) కాలేయం 4) ఊపిరితిత్తులు
51. మానవుని సొల్లు (సెలైవా)లో ఉండే ఎంజైమ్? (గ్రూప్-2, 2003)
    1) రెనిన్ 2) అమైలేజ్ 3) లైపేజ్ 4) టయలిన్
52. 'రూట్ కెనాల్ థెరపీ' వేటికి సంబంధించిన చికిత్స? (గ్రూప్-2, 2000)
    1) దెబ్బతిన్న పళ్లు
    2) దెబ్బతిన్న మూత్రనాళం
    3) రక్తనాళాలు 4) గోర్లు
53. మానవుడిలో అతిపెద్ద గ్రంథి? (ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్-2012)
    1) కాలేయం 2) ఊపిరితిత్తులు 3) ప్లీహం 4) క్లోమం
54. మానవ ఉదరంలో ఉత్పత్తి అయ్యే ఆమ్లం? (గ్రూప్-1, 2012)
    1) ఎసిటికామ్లం 2) హైడ్రోక్లోరికామ్లం 3) ఫార్మికామ్లం 4) నైట్రికామ్లం
55. కిందివాటిలో సరైన వరస క్రమం ఏది?
    1) గడ్డి–తోడేలు–జింక–గేదె
    2) గడ్డి–కీటకం–పక్షి–పాము
    3) బ్యాక్టీరియా–కీటకం–పాము–జింక
    4) బ్యాక్టీరియా–గడ్డి–కుందేలు–తోడేలు
56. అండోత్పత్తి స్థానం నుంచి అండాలు గర్భాశయంలోకి ప్రవేశించడానికి ఏ భాగం సహాయపడుతుంది? (గ్రూప్-1, 2004)
    1) సెర్విక్ 2) యోని 3) జరాయువు 4) ఫెల్లోపియన్ నాళాలు

సమాధానాలు

1) 3; 2) 4; 3) 3; 4) 2; 5) 4; 6) 2; 7) 2; 8) 3; 9) 3; 10) 1; 11) 4; 12) 4; 13) 4; 14) 2; 15) 1; 16) 2; 17) 2; 18) 3; 19) 2; 20) 3; 21) 2; 22) 1; 23) 2; 24) 4; 25) 4; 26) 4; 27) 3; 28) 1; 29) 1; 30) 3; 31) 3; 32) 3; 33) 3; 34) 2; 35) 3; 36) 3; 37) 2; 38) 3; 39) 2; 40) 1; 41) 1; 42) 3; 43) 3; 44) 3; 45) 2; 46) 1; 47) 4; 48) 1; 49) 2; 50) 3; 51) 4; 52) 1; 53) 1; 54) 2; 55) 2; 56) 4.

రాజాపేట కోటను ఎప్పుడు నిర్మించారు?

స్వాతంత్ర్యం రాక ముందు భారతదేశంలో 562 సంస్థానాలు ఉండేవి. తెలంగాణ ప్రాంతంలోనూ అనేక సంస్థానాలున్నాయి. కాకతీయులు, కుతుబ్‌షాహీలు, అసఫ్‌జాహీల కాలంలో ఇవి ఆవిర్భవించాయి. వీటిలో ఆత్మకూరు, బోరవెల్లి, సిర్నవెల్లి, దుబ్బాక, దొంతి, దోమకొండ, గద్వాల, జటప్రోలు, పాల్వంచ, పాపన్నపేట, నారాయణపురం సంస్థానాలు ప్రధానమైనవి. సైనిక చర్య అనంతరం నిజాం రాష్ట్రంతో పాటు ఇవి భారత దేశంలో విలీనమయ్యాయి.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ హిస్టరీ

తెలంగాణలో ముఖ్యమైన సంస్థానాలు

తెలంగాణ సంస్కృతి నిర్మాణంలో, సాహిత్య వికాసంలో సంస్థానాల పాత్ర మరువలేనిది. ఆంధ్ర ప్రాంతంలో నాయక రాజులు పోషించిన పాత్రను తెలంగాణలో సంస్థానాలు పోషించాయి.

ఆత్మకూరు సంస్థానం

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆత్మకూరు సంస్థానం వైశాల్యం 190 చ.కి.మీ. దీని తొలి రాజధాని తివుడంపల్లి. వర్ధమానపురం పాలకుడైన గోన బుద్ధారెడ్డి తిరుపతి వెళ్లినప్పుడు చంద్రగిరికి చెందిన గోపాలరెడ్డి అతడికి సకల సౌకర్యాలు కల్పించాడు. గోపాలరెడ్డి ఆతిథ్యానికి ముగ్ధుడైన బుద్ధారెడ్డి అతణ్ని మగతలనాడు గౌడ పదవిలో నియమించాడు. ఇతణ్నే ఈ సంస్థాన స్థాపకుడిగా చెప్పవచ్చు. ఇతడి చిన్న కుమారుడు చినగోపిరెడ్డి యుద్ధాల్లో బహమనీ సుల్తాన్లకు సహకరించాడు. ఇందుకు ప్రతిఫలంగా ముజఫర్ పరగణాలో నాడగౌడ, సర్‌నాడ గౌడ, దేశ్‌ముఖ్, దేశ్‌పాండ్య, దేశాయిగిరి పదవులను పొందాడు.

చినగోపిరెడ్డి మనవడు రెండో గోపిరెడ్డి. ఇతడు అబ్దుల్లా కుతుబ్‌షా సమకాలీనుడు. రెండో గోపిరెడ్డి కుతుబ్‌షా దగ్గర నుంచి అల్లిపురం జాగీర్‌ను పొందాడు. గోపిరెడ్డి సోదరుడు సాహెబ్‌రెడ్డి. కడేచూరు, మగతల సీమలను పాలించేందుకు సాహెబ్‌రెడ్డికి కుతుబ్‌షా అనుమతిచ్చాడు. గోపిరెడ్డి తర్వాత సర్వారెడ్డి ఈ సంస్థానాన్ని పాలించాడు. సర్వారెడ్డి మనవడు రెండో సర్వారెడ్డి. ఇతడు యుద్ధాల్లో ఔరంగజేబుకు సహకరించి దుప్పల్లి జాగీర్‌ను పొందాడు. ఇతడి కుమారుడైన మొదటి తిమ్మారెడ్డి తర్వాతి కాలంలో రాజ్యాన్ని పాలించాడు. తిమ్మారెడ్డి మనవడు రెండో సాహెబ్‌రెడ్డి. ఇతడు కర్ణాటక దండయాత్రల్లో అసఫ్‌జాహీలకు సహకరించి 'సవైరాజా' బిరుదును పొందాడు. ఈ వంశంలో రెండో సాహెబ్‌రెడ్డి తర్వాత ఏడో తరానికి చెందినవాడు పెద వెంకటరెడ్డి. ఇతడు నిజాం రాజైన సికిందర్‌జాకు యుద్ధాల్లో సహకరించాడు. ప్రతిఫలంగా అమరచింత, వడ్డెమాను పరగణాల పట్టా పొందాడు. ఇతడు రాజధానిని తివుడంపల్లి నుంచి ఆత్మకూరుకు మార్చాడు. పెద వెంకటరెడ్డి తర్వాత అతడి కుమారుడు బాలకృష్ణారెడ్డి, మనవడు సోమభూపాలరావు సంస్థానాన్ని పరిపాలించారు. సోమభూపాలరావు అమరచింత, వడ్డెమాను పరగణాలను శాశ్వతంగా బిల్‌మఖ్తాగా పొందాడు. సోమభూపాలుడి కుమారుడు రాజా సీతారామభూపాలరావు. ఇతడి కుమారుడైన సవైరాజా రామభూపాలరావు బల్వంత్ బహద్దూర్ సంస్థానాన్ని పరిపాలించాడు. ఇతడు ప్రజలకు ఉపయోగపడే అనేక నిర్మాణాలను చేపట్టాడు. ఇతడి మరణానంతరం భార్య భాగ్యలక్ష్మమ్మ నిజాం నుంచి పరిపాలనా అనుమతి పొందింది. ఈమె కాలంలోనే ఈ సంస్థానం హైదరాబాద్ రాష్ట్రంలో విలీనమైంది.

నారాయణపురం, రాజాపేట

ఇవి నల్లగొండ జిల్లాకు చెందిన చిన్న సంస్థానాలు వీటికి సొంత అధికారాలు ఉండేవి కావు. నిజాం ఉల్‌ముల్క్ కాలంలో నల్లగొండ జిల్లా గట్టుప్పల్ ప్రాంతంలో ఒక గజదొంగ దురాగతాలకు పాల్పడేవాడు. మంచల్‌రెడ్డి అనే వ్యక్తి ఆ దొంగను చంపి, నారాయణపురం ప్రాంతాన్ని ఇనామ్‌గా పొందాడు. ఇతడి సోదరుడు సోమిరెడ్డి నారాయణపురం పటేల్‌గా నియమితుడయ్యాడు. తర్వాత మంచల్‌రెడ్డి కుమారుడైన రాయన్‌రెడ్డి పాలకుడయ్యాడు. నిజాంను ధిక్కరించిన ఒక సామంతరాజును ఇతడు బంధించి తెచ్చాడు. ఈ చర్యకు మెచ్చిన నిజాం ఇతడికి సర్‌మన్నెవార్, సర్దేశ్‌ముఖ్, సర్దేశ్‌పాండే, సర్‌నాడగౌడ బిరుదులు ఇచ్చి గౌరవించాడు. తర్వాత ఇతడిని రాచకొండ, భువనగిరి, అడవిమఱ్రి, షాద్‌నగర్, నర్సికొండ, ఇందుర్తి, ఇంద్రియాల, ఇబ్రహీంపట్నం పరగణాల మీద అధికారం కల్పించాడు.

రాయన్‌రెడ్డి 1775లో రాజాపేట కోటను నిర్మించాడు. 1782లో ఇతడి కుమారుడు వెదిరె వెంకట నారాయణరావు పాలకుడయ్యాడు. ఇతడే నారాయణపురం సంస్థానాన్ని స్థాపించాడు. ఇతడి కుమారుడైన రాయన్న మీర్ లాయక్ అలీ, సాలార్జంగ్ లాంటి గొప్ప వారితో కలిసి చదువుకున్నాడు. ఇస్లాం మతాన్ని స్వీకరించాడు. ఇతడికి ఆరుగురు భార్యలు. చివరి భార్య హుస్సేన్ బేగంకు మాత్రమే ఒక కూతురు జన్మించింది. ఆమె పేరు జహీరున్నీసా బేగం. ఆమే ఈ సంస్థాన చివరి పాలకురాలు. రాజాపేట సంస్థానం పరిధిలో కుర్రారం, నమిలె, మాసాయిపేట, కోరుకొండ, పెదపాడు, సాదువెల్లి, చల్లూరు, వెంకిర్యాల, రాజాపేట గ్రామాలుండేవి.

వనపర్తి సంస్థానం

తెలంగాణలోని పెద్ద సంస్థానాల్లో మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి సంస్థానం ఒకటి. ఈ సంస్థానం సాహిత్యంలో మేటి. దీని పరిధిలో 124 గ్రామాలుండేవి. నూగూరు రాజధానిగా పాలించారు కాబట్టి వీరిని నూగూరు సంస్థానాధీశులని పిలిచేవారు. వీరి పూర్వీకులు నంద్యాలకు చెందినవారు. ఈ సంస్థాన స్థాపకుడు జనుంపల్లి వీరకృష్ణారెడ్డి. ఈ వంశంలో నాలుగో తరం వాడు వేమడి వెంకటరెడ్డి(1625–53). నెల్లూరు, ఉదయగిరి దుర్గాలను జయించడంలో అబ్దుల్లా కుతుబ్‌షాకు ఇతడు సహాయపడ్డాడు. ఈ వంశంలో అష్టభాషా గోపాలరావు ప్రసిద్ధుడు. ఇతడు రెండో వెంకటరెడ్డి కుమారుడు. ఈ వంశంలో బహరీ బిరుదును పొందిన తొలి వ్యక్తి గోపాలరావు. ఇతడు 8 భాషల్లో ప్రసిద్ధుడు. ఇతడు రామచంద్రోదయం అనే కావ్యాన్ని, బాణం అనే సంస్కృత గ్రంథాన్ని రచించాడు. మిన్‌జానీబ్ సర్కారు తరఫున గోపాలరావు రెండేళ్లపాటు జటప్రోలు సంస్థానాన్ని పాలించాడు. ఇతడి దత్తపుత్రుడు మూడో వెంకటరెడ్డి. ఢిల్లీ సుల్తాన్ ఇతడికి సవై బిరుదును ఇచ్చాడు. వెంకటరెడ్డి తన తండ్రి పేరు మీద గోపాలపేట సంస్థానాన్ని స్థాపించాడు.

నూగూరు సంస్థానంలోని 12 గ్రామాలను అందులో చేర్చి, దానికి తన సోదరుడైన రంగారెడ్డిని పాలకుడిగా నియమించాడు. ఈ కాలంలో మొగలుల పరిస్థితి దిగజారింది. ఇదే అదనుగా వెంకటరెడ్డి పన్ను ఎగ్గొట్టాడు. దీంతో సుల్తాన్ సైన్యం ఇతడిపై దండెత్తింది. ఈ దాడిలో ఓడిపోయిన వెంకటరెడ్డి 1711లో ఆత్మహత్య చేసుకున్నాడు. గోపాలరావు కాలంలో ముద్రించిన నూగూరు సిక్కాలు (నాణేలు) సంస్థానానికి ఎంతో పేరు తెచ్చాయి. కానీ 'నూగూరు వెట్టి' వల్ల ఈ సంస్థానం అప్రతిష్ఠ పాలైంది. తర్వాతి కాలంలో ఈ వంశంలో చెప్పుకోదగిన వ్యక్తి మొదటి రామకృష్ణారావు (1807–1822). ఇతడు సంస్థానాన్ని వనపర్తికి మార్చాడు. నిజాం ఇతడికి 1817లో రాజబహద్దూర్ బిరుదునిచ్చాడు. ఇతడు మంచి పండితుడు. చాలా మంది ఫకీర్లు ఇతడి స్నేహితులుగా ఉండేవారు.

ఈ సంస్థానంలో అందరిలోకెల్లా ప్రసిద్ధి చెందినవాడు రాజా రామేశ్వరరావు. ఇతడిలో ఆధునిక భావాలు మెండు. ఆంగ్ల విద్య ఆవశ్యకతను గుర్తించిన రామేశ్వరరావు మద్రాస్ వెళ్లి ఆంగ్లం నేర్చుకున్నాడు. 1802లో రెవెన్యూ సెటిల్‌మెంట్ భూమిని కొలిచి సర్వే నంబర్లు వేశాడు. రైతులకు పట్టాలు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాడు. తెలంగాణలో రైతులకు పట్టాలు ఇచ్చిన తొలి సంస్థానం ఇదే. సాలార్జంగ్ కంటే ముందే ఇక్కడ సంస్కరణలు చేపట్టారు. అందుకే సాయుధ పోరాటం ఇక్కడ ప్రభావం చూపలేదు. రాజా రామేశ్వరరావు కులాంతర ప్రేమ వివాహం చేసుకోవడానికి సిద్ధపడ్డాడు. సంస్థానంలో ఆధునిక సిద్ధాంతాలను ప్రవేశపెట్టి నిజాం సర్వసైన్యాధ్యక్ష పదవి పొందాడు. బ్రిటిషర్లు ఇతడికి 'హిస్ హైనెస్' అనే బిరుదును ప్రకటించారు. మూడో రామేశ్వరరావు కాలంలో ఈ సంస్థానం హైదరాబాద్ రాష్ట్రంలో విలీనమైంది.

పాపన్నపేట సంస్థానం

పాపన్నపేట అతి ప్రాచీన సంస్థానం. ఇది ఒకప్పుడు అన్ని సంస్థానాల కంటే పెద్దది. మెదక్ జిల్లా మొత్తం ఈ సంస్థాన పరిధిలో ఉండేది. రాణి శంకరమ్మ పాలనా కాలం నుంచి సంస్థాన చరిత్ర తెలుస్తోందని బి.ఎస్.శాస్త్రి తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి కూడా గోల్కొండ పత్రికలో ఈ సంస్థాన చరిత్రను రాశారు. అందులో రాణి శంకరమ్మ, సదాశివరెడ్డి గురించి మాత్రమే పేర్కొన్నారు. తర్వాతి కాలంలో కొన్ని గ్రంథాల ద్వారా ఈ సంస్థాన చరిత్ర కొంత వెలుగులోకి వచ్చింది.

చిదిరె వంశీయులు ఈ సంస్థాన రాజపురోహితులు. ఈ వంశానికి చెందిన చిదిరె లక్ష్మణశాస్త్రి 1928–29లో సంస్థాన చరిత్రను రచించాడు. ఇందుకోసం రాణి లింగాయమ్మ రాసిన మా పూర్వ వంశావళి, రాజా వెంకట నరసింహారెడ్డి ఉర్దూలో రాసిన మా వంశ చరిత్ర, వెంకటాద్వరి రచించిన మా సంస్థాన చరిత్ర, లింగాయమ్మ చరిత్ర; తిరుమలాచార్యుల శౌర్యరాజ్య వంశావళి, ముదిగొండ రామకృష్ణ కవి శ్రీమజ్జోగినాథ చరిత్ర అనే గ్రంథాలను ఆధారంగా చేసుకున్నాడు. వీటితోపాటు తమ పూర్వీకులు చెప్పిన విషయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాడు. లక్ష్మణశాస్త్రి సంస్థాన చరిత్ర రాతప్రతిని సురవరం, బిరుదురాజు రామరాజుకు ఇచ్చాడు. కానీ కొన్ని కారణాల వల్ల దాన్ని తిరిగి పొందలేదు. దీంతో తన వద్దనున్న చిత్తుప్రతి ఆధారంగా 1979–80లో మెదక్ రాజుల చరిత్రను ముద్రించాడు. ముడుంగ రంగ కృష్ణమాచార్యులు 2006–07లో 'ఆందోల్–జోగిపేట', 2012లో 'శౌర్యవీర్యరెడ్డి త్రయం' అనే పుస్తకాలు రాశాడు.

ఆందోల్ రాజుల చరిత్ర, మెదక్ రాజుల చరిత్ర, రంగంపేట చరిత్ర అనే వివిధ పేర్లతో పాపన్నపేట సంస్థాన రాజుల చరిత్ర వ్యవహారంలో ఉంది. కాకతీయుల సేనానుల్లో అనంతరెడ్డి ఒకరు. కాకతీయ రాజ్య పతనం తర్వాత ఇతడు సంగారెడ్డి సమీపంలోని కల్పగూరు వచ్చి స్థిరపడ్డాడు. ఇతడు నాటి పాలకులకు సాయం చేసి, వారి నుంచి కల్పగూరు పరగణాను పొందాడు. ఇతడే ఈ వంశ స్థాపకుడు. తర్వాత ఇతడి మనవడైన రామినేడు 1398లో పట్టాభిషిక్తుడయ్యాడని ఆందోల్ తహశీల్దార్ రాసిన మెదక్ చరిత్రలో ఉంది. రామినేడు ఆందోల్ కోటను నిర్మించాడు. 1418లో ఆందోల్‌ను రాజధానిగా చేసుకున్నాడు. కొండాపూర్, ఓంకారపురం, పాటన్ చెర్వు (పటాన్ చెరువు), తెలంగాణాపురం, రుద్రారం, మెతుకు, కాపాల, అతినగరం, డాకూరు మొదలైనవి ఇతడి సంస్థానంలో భాగంగా ఉండేవి. తర్వాత భువనగిరి, నిజాంపేట, చందంపేట, దేవరకొండ, నర్సాపూర్, దౌల్తాబాద్ తదితర ప్రాంతాలు కూడా ఇతడి సంస్థానంలో భాగమయ్యాయి.

రామినేడు తర్వాత ముసలారెడ్డి, పెద్దరెడ్డి, అల్లమయ్య చౌదరి, రామిరెడ్డి, మొదటి సదాశివరెడ్డి, పెద్దనరసింహారెడ్డి, లింగాయమ్మ, లింగారెడ్డి తదితరులు ఈ సంస్థానాన్ని పరిపాలించారు. రామదుర్గా వెంకట నరసింహారెడ్డి (1720–60) కాలంలో ఈ సంస్థాన పరిధి తగ్గి చిన్న సంస్థానంగా మారింది. శంకరమ్మ పరాక్రమం చూసిన నరసింహారెడ్డి ఆమెను వివాహమాడాడు. నరసింహారెడ్డి మరణం తర్వాత శంకరమ్మ సంస్థాన పాలన బాధ్యతలను చేపట్టాల్సింది. కానీ ఒక కుట్ర వల్ల రెండో లింగాయమ్మ రాణి అయింది. ఈమె 1760–64 వరకు సంస్థానాన్ని పాలించింది. మహారాష్ట్ర పీష్వాలు నిజాం రాజ్యంపై దండెత్తారు. కానీ శంకరమ్మ తన శక్తియుక్తులతో వారిని ఓడించింది. దీంతో నిజాం ఆమెకు రాయ్‌భాగన్ (ఆడ సింహం లాంటి రాణి) అనే బిరుదునిచ్చి రాణిగా నియమించాడు. 1764లో అధికారంలోకి వచ్చిన శంకరమ్మ రాజ్యాన్ని పునర్ నిర్మించింది. తన తండ్రి పేరు మీద సంగారెడ్డిని, తల్లి పేరు మీద రాజంపేటను నిర్మించింది. తన పేరు మీద శంకరంపేటను, మీరెల్లి పాపన్న పేరు మీద పాపన్నపేటను నిర్మించింది. ఈమె గొప్ప పరాక్రమవంతురాలు, పరిపాలనాదక్షురాలు. శంకరమ్మ పేరు మీద అనేక జానపదులు, వీరగాథలు ప్రచారంలో ఉన్నాయి. అందుకే చరిత్రకారులు ఈమెను రుద్రమదేవి, అహల్యాబాయితో పోల్చారు. వ్యవసాయాభివృద్ధికి శంకరమ్మ అనేక చెరువులు నిర్మించింది. ఈమె గొప్ప సంస్కరణశీలి. దళితుడైన నీరుడి పాపన్నను దళపతి చేసింది.

శంకరమ్మకు సంతానం లేదు. అందువల్ల పేద బాలుడైన సదాశివరెడ్డిని దత్తత తీసుకుంది. 1774లో ఈమె మరణించింది. దీంతో సదాశివరెడ్డి రాజ్యానికి వచ్చాడు. గద్వాల సంస్థానాధీశుడైన సోమనాథ భూపాలుడు ఇతడి ధైర్య సాహసాలకు ముగ్ధుడయ్యాడు. అందుకే ఇతడికి తన కుమార్తె అయిన పార్వతీదేవినిచ్చి వివాహం చేశాడు. సదాశివరెడ్డి కూడా మరాఠా పీష్వాలను ఓడించి నిజాం అలీఖాన్ (రెండో అసఫ్‌జా)కు సహాయం చేశాడు. నిజాం అలీఖాన్ పెద్ద కుమారుడు అక్బర్ అలీ. ఇతడు తండ్రి మీద తిరుగుబాటు చేసి సదాశివరెడ్డి, గాలిబ్‌జంగ్ సహాయం కోరాడు. ఈ సందర్భంగా జరిగిన మూడు యుద్ధాల్లో సదాశివరెడ్డి గెలుపొందాడు. కానీ చివరి యుద్ధంలో ఓటమిపాలై హత్యకు గురయ్యాడు. తర్వాత ఇతడి భార్య పార్వతీదేవి అధికారంలోకి వచ్చింది. రాజా రామచంద్రారెడ్డి బహద్దూర్ ఈ సంస్థాన చివరి పాలకుడు. ఇతడి కాలంలోనే పాపన్నపేట సంస్థానం హైదరాబాద్ రాష్ట్రంలో విలీనమైంది.

Common nouns followed by 'of'...

BANK EXAMS
GENERAL ENGLISH

NOUNS

We use nouns to refer to animals, people, places and things.

Kinds and uses

» **Proper nouns:** The specific names by which we know an individual animal, a person, a place, such as an institution, a building or a town, or something such as a month, a day of the week, a season or a festival.

E.g. Smith; Delhi; India Gate; January; Sankranthi.. etc.

Note: that all proper nouns begin with a capital letter.

» **Common nouns:** words that name people, animals, places and things of the same kind Dog (as in my dog, Goldie), doctor (as in Satish, a doctor), library (as in central library), spoon(as in a plastic spoon)

Note: that all common nouns]\ begin with a lower-case letter.

» **Common nouns are countable when:**

» We use a / an in front of them.

A bag, an orange, a shirt, an engineer

» We can talk about many of them using their plural forms, with or without numbers in front of them.

Ships, two books, seven women, many sheep, a few lemons.

» We can use them in questions that begin with 'how many'.

How many pens do you need? How many children are present today?

» **Common nouns are uncountable when:**

» We do not use a/an in front of them.

Not a slat, but salt; not an oil, but oil.

» We do not use their plural forms, with or without numbers in front of them, to specify what quantity we are talking about.

Not a sugar, two sugars, many milks, but a grain of/two spoons of/four bags of/ ten kilograms of / many packets of / a lot of sugar, a little milk.

» We do not use them in questions that begin with 'how many', but only in those that begin with 'how much'.

Not How money do you owe him? but How much money do you owe him? not A How many plastic is manufactured in a day?, but How much plastic is manufactured in a day?

» **Note:** that some nouns can be used both as countables, when they refer to a thing, and as uncountables, when they refer to the substance or material it is made up of.

There are three glasses on the tray. ('glasses', countable noun).

The tray is made of glass. ('glass', uncountable noun).

Some countable nouns are concrete and represent people, things or activities that can be seen, touched or heard, for example rose, table, basket. Other countable nouns are abstract and represent states, feelings or qualities, which can only be felt or imagined, for example hop, ambition, joy. Similarly, some uncountable nouns are concrete, for example cotton, clothing, bread, while others are abstract, for example peace, pain, anger.

» **Collective nouns:** common nouns followed by 'of' and referring to groups of people or things.

A team of players, an army of soldiers, a bouquet of flowers.

» **Note:** that when using collective nouns, you will usually have to use the complete expression in order to make sense. For example, the collective noun 'bunch' by itself would not tell people what you are talking about because it could be used for grapes, roses or letters. Exceptions to this are, for example, 'an army', 'a bouquet' and 'a gang', which are usually used for soldiers, flowers and thieves respectively.

Plural forms of nouns

We use plural forms of nouns to talk about people, places and things that are more than one in number, for example 'two trolleys', 'a box of brushes', 'a few monkeys'.

Regular forms: You can follow the patterns below to form the plural forms of most nouns.

1. **Add-s in the case of most nouns:** mugs, pets, beds, cups, tubs, chiefs, cans, sums, teachers, dolls, months, smiles, tongues, days, windows.
2. **Add-es after nouns ending in:**
   -s: glasses, classes, passes, masses.
   -x: boxes, taxes, faxes.
   -**ch**: matches, clutches, stitches.
   -**sh**: wishes, bushes, dishes.
3. **Add-s after nouns ending in -ay, -ey,-oy, -uy:** rays, keys, toys, guys.
4. **In nouns ending in a consonant letter+-y, replace the final-y with 'ies':** countries, cities, ladies, babi es.
5. **In nouns ending in-fe, replace the letters with-ves:** knives, lives, wives.

Irregular forms: There are some nouns for which you cannot find the plural forms by following the patterns above. You will have to learn the plurals of these nouns through reading or by looking them up in a standard dictionary Look at some plurals that do not follow the usual pattern.

1. **Nouns ending in-f forms plurals:**
   » **With a final -f :** roof/ roofs, chief/ chiefs, proof/ proofs.
   » **With a final -ves in place of the -f :** calf/calves, loaf/loaves, leaf/ leaves.
   » **With either a final-s or a final -ves:** dwarf/ dwarfs or dwarves, hoof / hoofs or hooves, scarf/ scarfs or scarves.
2. **Nouns ending in -o form plurals:**
   » **Always with a final-oes:** potatoes, tomatoes, echoes.
   » **With either a final-oes or-os:** buffaloes/ buffalos.
   » **Always with a final-os:** kilos, radios, videos, photos.
3. **Nouns whose plural forms are formed by adding-en/-ren:** oxen, children
4. **Nouns whose plural forms are formed by changes in letters within the singular form:** foot/feet, mouse/mice, man/men.

Tips to remember

» The following words are countable and are normally used in singular form only. The indefinite article a/an should not be used with them.

» The words such as measles, mumps, ethics, maths, politics, phonetics, rickets, billiards and innings look like plural nouns but give singular meaning. So, they take singular form of verbs.

» Some nouns have the same form whether singular or plural.

Sheep, deer, service, series, species, apparatus.

» The following nouns are always used in the plural form only.

Cattle, scissors, spectacles, electorate, binoculars, crackers, clergy. These are used with plural form of verbs.

» Add**'s'** to the main word in compound noun to make it plural.

Sister-in-law, sister's- in-law

» The possessive case of a compound noun is formed by adding**'s'** to the last word.

Father-in-law's property.

» After the phrases *one of, some of, each of, either of, neither of, any of, none of,* a plural form of a noun is used.

» Nouns indicating numerals should be used in singular form.

A dozen eggs/ two dozen oranges.

» After collective noun either a singular or plural form of verb is used.

» An apostrophe and 's' is used with living beings only to show possession.

» When two nouns are connected by **'and'** and are closely related add an apostrophe and **s** to the last noun.

» Collective nouns, such as ***family, majority, audience,*** and ***committee*** are singular when they act in a collective fashion or represent one group. They are plural when the members of the collective body act as individuals. Collective nouns will usually be singular in Sentence Correction sentences.

A majority of the shareholders wants the merger.

This sentence is grammatically correct - but confusing. To determine whether a confusing noun requires a singular or plural verb, it might be helpful to visualize what's actually going on in the sentence. Is the sentence talking about something that acts as a *singular entity*? Or is it talking about the individual elements *within* that entity?

In the sentence here, there is no indication that the sentence is referring to the *individuals within* the majority. The "majority" acts as one - as a singular entity - and therefore requires a singular verb, "wants."

Again, the "flock of birds" is referred to as a singular group - we're not talking about *each bird's* direction of flight, but the direction of the flock as a whole - thus it requires the singular verb "is" not the plural verb "are".

The team are always fighting amongst themselves.

This is an example of a collective noun that requires a ***plural*** verb. While 'team' is often used as a singular collective noun, in this case, the sentence describes the fighting that occurs *between the individual members of the team.* "Team" therefore refers to several *individual members*, and requires a plural verb, "are," as a result.

The key to these questions is simplicity: recognize the collective noun, visualize what's going on in the sentence, and proceed.

Directions (Q. 1-15): *Each question below has a blank, indicating that something has been omitted. Choose the word from the five options for the blank that best fits the meaning of the sentence as a whole.*

1. The work increases our ___ about how the body fights disease.
   1) knowledge 2) knowledges
   3) knowledgably 4) acknowledge
   5) knowledgeable
2. They are doing some fascinating- _________ into the language of dolphins.
   1) Researches 2) researcher
   3) research 4) re searches
   5) re search
3. In our family, we share the ______ between us.
   1) Houseworks 2) housework
   3) houses works 4) house works
   5) house working
4. The first task is to clean up the _____ left behind by the factories.
   1) Pollutions 2) pollution
   3) polluting 4) pollute
   5) polite
5. They are suffering from _____ lack of medical supplies.
   1) a serious 2) serious
   3) seriously 4) seriousness
   5) series
6. He's starting to get a few grey _____ now.
   1) Hair 2) heirs 3) heir
   4) hairs 5) hairy
7. Would you like some more ___ on your plate?
   1) Cauliflower 2) cauliflowers
   3) the cauliflowers
   4) a cauliflowers
   5) an cauliflowers
8. The doctor said that she was making _____ and she would probably be out of hospital by next week.
   1) a good progress
   2) good progress
   3) good progresses
   4) better progress
   5) good progressing
9. The book has ______ at the end of every chapter.
   1) Exercises 2) exercise
   3) excess 4) exceed
   5) execute
10. Do you want any help in bringing your ______ from the van?
    1) stuffs 2) stuff 3) stuffing
    4) stuffy 5) stuffed
11. _____ was the ideal punishment for her.
    1) A prison 2) Prison 3) prisons
    4) the prisons 5) an prison
12. Emily ate six _____ and two eggs for breakfast.
    1) bacons 2) rashers of bacon
    3) bacon 4) rash of bacon 5) bake
13. Is there _____ for all of us to fit in?
    1) a room 2) rooms 3) room
    4) the room 5) room's

Key

1) 1 2) 3 3) 2 4) 2 5) 1
6) 4 7) 1 8) 2 9) 1 10) 2
11) 2 12) 1 13) 3